ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM ,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
1-5-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 90, పేజీలు : 10+6 వెల : 6.50

'మహా' మార్కెట్ కమిటీ ఎన్నికల్లో చతికిలబడ్డ బిఆర్ఎస్

ఎన్సీపి నాయకునికే మహారాష్ట్ర సిఎం పీఠం!

13లో

# ప్రతి పేదకు ఆస్తిహక్కు


- గ్రామ, పట్టణ, నగరప్రాంత పేదలకు సొంతింటి పథకం
- ప్రభుత్వ సహకారంతో ఇళ్ల నిర్మాణం
- ప్రజా దర్బార్ల ద్వారా వినతులు ఇచ్చే అవకాశం : సిఎం జగన్



**విజయవాడ,ఏప్రిల్30,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబానికి ఆస్తిహక్కును కల్పించాలన్న సిఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. పేదలకు ఉచిత నివేశన స్థలాలు, ఇళ్లు ఇచ్చేందుకు ఇప్పటికే ప్రభుత్వం కార్యాచరణను సిద్ధం చేసింది. పేదలకు అయిదు లక్షల ఇళ్ల నిర్మాణ పూర్తి చేసి అందివ్వనున్నది, ప్రభుత్వ సహకారంతో నిర్మించే ఇళ్లపై వారికే ఆస్తి హక్కు సిఎం జగన్ కల్పిస్తామని తెలిపారు. పేదవాడికి సొంతిల్లు ఉండాలనే సిఎం లక్ష్యం నేరవేరే దిశలో ప్రణాళికయుత్తం పనులు కొనసాగుతున్నారు. ఈ క్రమంలోనే అర్బన్ ప్రాంత పేద, సామాన్య మధ్యతరగతి వర్గాల కుటుంబాలకు సొంత నివేశనస్థలం, ఇంటి సదుపాయాన్ని కల్పించే దిశలో ఎపి ప్రభుత్వం చర్యలను చేపట్టింది. గ్రామీణ ప్రాంతాల్లో మాదిరిగానే పేద, సామాన్య. మధ్య తరగతి వర్గాలకు ఇళ్ల సదుపాయాలను కాలనీలు నిర్మించాలని భావిస్తోంది.

గ్రామీణ ప్రాంతాల్లో గాని, పట్టణాల్లోగాని గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలకు నిత్యం అర్జీలు తీసుకుంటారు. అందులో నివేశనస్థలాలు, ఇళ్ల నిర్మాణం వంటి అంశాలను కీలకంగా తీసుకుంటారు. నిర్దిష్ట కాల వ్యవధిలో ఆ సమస్య పరిష్కరిస్తారు. నవరత్న పథకాల సోషల్ ఆడిట్ సమయంలోనే అర్హులైన వారి పేర్లు రాలేదని గుర్తించిన వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అయినప్పటికి ఏవరైనా అర్హులు మిగిలిపోతే పథకం అమలు చేసిన తేది నుంచి నెల రోజుల పాటు వారు దరఖాస్తును చేసుకునే అవకాశం ఇవ్వాలన్నారు. తరువాత నెలల్లో వెరిఫికేషన్ చేయాలన్నారు. వాటిని వెంటనే పరిష్కరించి, మూడు నెలల్లో వారికి నిధుల విడుదల చేయాలన్నారు. అప్పటితో ఆ స్కీం సంపూర్ణంగా ముగిసినట్లు అవుతుందన్నారు. దరఖాస్తు చేసిన 90 రోజుల్లో ఇంటి పట్టా అందాలన్నారు. నిర్ణీత సమయంలోగా ఇంటి పట్టా అందించాల్సిన బాధ్యత అధికారులదేనన్నారు. దరఖాస్తు చేసిన 90 రోజుల్లోగా ఇంటి పట్టా అందించాలన్నారు. ఈ విషయంలో అవినీతికి తావులేకుండా పూర్తి పారదర్శకతతో వ్యవహరించాలన్నారు. పట్టణాల్లో తక్కువ ధరలకు సామాన్య మధ్యతరగతి వర్గాలకు ఇళ్లు కేటాయిస్తామన్నారు. వార్డు/గ్రామ సచివాలయాలు, కాల్ సెంటర్లు, వెబ్ అప్లికేషన్, మొబైల్ యాప్, ప్రజా దర్బార్లు ద్వారా గాని వినతులు ఇచ్చే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. వెబ్‌లింకు ద్వారా 1902 కాల్‌చేసి లేని పక్షంలో గ్రామ సచివాలయాల ద్వారా తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. నవరత్న పథకాల సోషల్ ఆడిట్ సమయంలోనే అర్హులైన వారి పేర్లు రాలేదని గుర్తించిన వెంటనే ≫2

## కోట్లాది భారతీయులను చేరువ చేసిన 'మన్ కి బాత్'




ప్రజల మనసుల్లోని భావాలు చెప్పే వేదిక

వేలాది లేఖలను చదవగలిగిన ఓ పవిత్ర సందర్భం

మన్ కి బాత్ నాకు ఓ తపస్సు

100వ ఎపిసోడ్‌లో ప్రసంగించిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:** మన్‌కీబాత్ కార్యక్రమంలో కోట్లాదిమంది సామాన్యులకు చేరువకాగలిగానని ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. అంతేకాకుండా ఈ కార్యక్రమంతో వేలాదిగా వచ్చిన సందేశాలను కూడా చదవగలిగానని, సామాన్యుల మనసులోని మాటలను అర్థంచేసుకోగలిగానని ప్రధానిపేర్కొన్నారు. ప్రతినెలా చివరి ఆదివారం చేపట్టే మన్‌కీబాత్ కార్యక్రమం 100వ ఎపిసోడ్‌లో ప్రధానిమోడీ ప్రసంగించారు. ఈ కార్యక్రమం ప్రారంభం కాకముందువరకూ తనలో ఏదో శూన్యం ఆవహించేదని, మన్ కీ బాత్‌తో అదికాస్తా దూరంఅయ్యాయని, కోట్లాది భారతీయుల మనసులోని భావాలను తెలుసుకోగలిగానని ఆయన అన్నారు. ఇది కేవలం ఒక కార్యక్రమం మాత్రమే కాదని, తనవరకూ ఇది ఒక నమ్మకం, విశ్వాసంతో కూడిన పవిత్ర యాత్ర అని పేర్కొన్నారు. మన్‌కీబాత్ ఒక తపస్సులాంటిదని ఇదే స్ఫూర్తితో కొనసాగిస్తానని అన్నారు. భారతీయుల సానుకూల దృక్పథం, ప్రజల ఆలోచనా ధోరణుల వేదిక మన్‌కీబాత్ అని అన్నారు. వేలాదిగా వచ్చిన లేఖలే ఇందుకు నిదర్శనమని అన్నారు. కోట్లాది భారతీయుల మనసుల్లోనిమాటకు ప్రతిరూపమే మన్‌కీబాత్ కార్యక్రమమని, వారి మనసుల్లోని ≫2

## చెన్నకేశవ కాదు.. క్యాష్ కేశవ!

వందల ఎకరాలు కబ్జా చేశాడు: బహిరంగ సభలో లోకేష్ ఫైర్



ఆదివారం ఎమ్మిగనూరు బహిరంగ సభలో మాట్లాడుతున్న లోకేష్

**ఎమ్మిగనూరు, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు అధికార పార్టీ ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డి కాదు..క్యాష్ కేశవ అని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బహిరంగ సభలో ఎద్దేవ చేశారు. ఆదివారం నారా లోకేష్ చేపట్టిన యువ గళం పాదయాత్రం 85వ రోజున ఎమ్మిగనూరులో సాగింది. సాయంత్రం 5గంటలకు వీవర్స్ కాలనీ క్రీడా మైదానంలో బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈసంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డి నాలుగు బ్రాంచ్‌లు ఏర్పాటు చేసుకున్నాడని మొదటి బ్రాంచ్‌లో ఆయనే ఎండి, రెండవ బ్రాంచ్‌లో తన కుమారుడు, మూడవ బ్రాంచ్‌లో తన అల్లుడు, నాలుగవ బ్రాంచ్‌లో తన అనుచరులు ఎండి అని ఆరోపించారు. సామాన్యంగా వయస్సు పెరిగే కొద్ది డబ్బుపై వ్యామోహం తగ్గుతుంది, కాని ఎమ్మెల్యే వయస్సుతో పాటు డబ్బులు కూడ లాగేస్తున్నాడని తెలిపారు. ప్రశాతంగా ఉన్న ఎమ్మిగనూరును భూ కబ్జాలు, కమీషన్లు, దాడులు చేసే ప్రాంతంగా తయారు చేశాడన్నారు. తన సొంత ఊరులో వంద ఎకరాల భూమిని కబ్జా చేసి దోచుకున్నాడని ఆరోపించాడు. ఆదేవిధంగా దేవుడి భూమిని కూడ వదలడం లేదని అవినీతిని బట్టబయలు చేశాడు.

నందవరం మండలంలో నాగలదిన్నె గ్రామంలో స్మశాన భూమిని కూడ వదల్లేదు. ఎమ్మిగనూరు పట్టణంలో అభివృద్ధి పనుల కోసం టెండర్ వేయాలన్నా 10శాతం వాటా లేనిదే ఏ పని జరగడం లేదన్నారు. అదేవిధంగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు వెంచర్లు వేయాలన్నా ముందుగా క్యాష్ కేశవ కుమారుడికి కప్పం కడితేనే ఇక్కడ వెంచర్లు వేసుకునే పరిస్థితి నెలకొందన్నారు. టిడిపి ప్రభుత్వ హయంలో ఎమ్మిగనూరు అభివృద్ధిలో నెంబర్ వన్‌గా ఉంటే.. ప్రస్తుతం అధికార పార్టీ అవినీతిలో నెంబర్ వన్ స్థానంలో ఉందన్నారు. అదేవిధంగా ఎమ్మిగనూరు మునిసిపాలిటీలో ఉండాల్సిన 5కోట్ల నిధులను మింగేశాడు క్యాష్ కేశవ, దీంతో మునిసిపాలిటీకి కరెంట్ బిల్లు కట్టే పరిస్థితి లేదన్నారు. అదేవిధంగా వీవర్స్ కాలనీ మైదన స్థలాన్ని కూడ కబ్జా చేసి అందులో షెడ్లు వేయడం కళ్లారా చూస్తున్నాం అని పేర్కొన్నారు. కావున రాబోయే ఎన్నికల్లో టిడిపి పార్టీని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బివి.జయనాగేశ్వర రెడ్డి, జిల్లా అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ మంత్రి భూమా అఖిల ప్రియా, బిటి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు మండల పరిధిలోని ఎర్రకోట గ్రామంలో యువగళం ప్లెక్సీలను ఎమ్మెల్యే అనుచరులు తగలబెట్టినట్లు సమాచారం.

ఆదివారం బహిరంగ సభలో స్థానిక ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవ రెడ్డిపై టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చెన్నకేశవ కాదు..క్యాష్ కేశవ అని ఎద్దేవ చేయడంతో ఎమ్మెల్యే అనుచరులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్లెక్సీలను తగలబెట్టినట్లు సమాచారం.

## విశాఖ, కాకినాడ,తిరుపతి, కడపలో జీవ వైవిధ్య పార్కులు

**విజయవాడ,ఏప్రిల్30 ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్రంలోని 13జీవ వైవిధ్య (బయోడైవర్సిటీ) పార్కులను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది. ప్రతి ఉమ్మడి జిల్లాలకు ఒక బయోడైవర్శిటి పార్కు ఏర్పాటు చేసే దిశలో చర్యలను వేగవంతం చేసింది. ఇందుకు సంబంధించి ఇప్పటికే పూర్వరంగాన్ని సిద్ధం చేసింది. జీవ వైవిధ్య పార్కులు ద్వారా ఆహ్లాదకర వాతావరణంతో పర్యావరణాన్ని పరిరక్షించాలని ప్రభుత్వ భావిస్తోంది. సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలకు అనుగుణంగా విశాఖ, కాకినాడ, తిరుపతి, కడపలో జీవ వైవిధ్యపార్కులు ఏర్పాటు చేస్తోంది.

ఈ బయో డైవర్శిటీల ద్వారా ప్రజల్లో పర్యావరణం పట్ల ఆసక్తిని పెంచడమే కాకుండా పరిరక్షణ ఆవశ్యకతపై అవగాహన కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అందువలన మొత్తం 13 ఉమ్మడి జిల్లాల ప్రజలకు ప్రయోజనం కలిగించే దిశలో ఆలోచన చేస్తోంది. 26 జిల్లాల్లో తొలిదశలో విశాఖపట్నం, కాకినాడ, తిరుపతి, కడపలో నాలుగు పార్కుల్ని ఏర్పాటు చేయడానికి సౌకర్యాలను ప్రభుత్వం కల్పించనున్నది. అందుకు అనుగుణంగా రాష్ట్ర జీవ వైవిధ్య మండలి ప్రణాళిక రూపొందించింది. వీటి ఏర్పాటుకు ఇప్పటికే ≫2

## 'రైల్వే వీక్' అవార్డుల ప్రక్షాళన

భారీగా తగ్గిన పురస్కారాలు

**గుంతకల్లు రైల్వే, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** భారతీయ రైల్వే 170 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంలో, రైల్వే శాఖ ఏటా నిర్వహించే రైల్వే వారోత్సవ వేడుకలు ఈ ఏడాదిలో ఒక వేడుక కూడా నిర్వహించకనే ఏప్రిల్ మాసం కాస్త ముగిసిపోయింది. మనదేశంలో 1853 ఏప్రిల్ 16 నాటి పాలకులు ముంబై-థానేల మధ్య 34 కిలోమీటర్ల రైలు మార్గంలో తొలి రైలు సర్వీసు ప్రారంభించారు. స్వాతంత్ర్యానంతరం 1952 ఏప్రిల్ నుంచి రైల్వే రవాణా వ్యవస్థను భారత ప్రభుత్వంలో విలీనంచేశారు. గత 67 సంవత్సరాల నుంచి రైల్వే శాఖ, జాతీయ స్థాయిలో, జోనల్, డివిజన్ స్థాయిల్లో ప్రతి ఏటా ఏప్రిల్ 10 నుంచి 16ల మధ్య రైల్వే వారోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తూ, ప్రతిభా సామర్థ్యాలను కనబర్చిన సిబ్బందికి ప్రోత్సాహ కంగా నగదు అవార్డులతోపాటూ, ప్రశంసా పత్రాలను అందజేయడం అనాధిగా వస్తున్న సంప్రదాయం.

**రైల్వే వారోత్సవాల ప్రక్షాళన..**

ఈ ఏడాది నుంచి రైల్వే వారోత్సవ వేడుకలకు నిర్వహణకు సంబంధజంచి భారీగా మార్పులు, చేర్పులు చేసి ప్రక్షాళన చేశారు. గతంలో రైల్వే బోర్డు అవార్డులో ఇస్తున్న స్వర్ణ పతకానికి బదులుగా ఈ ఏడాది నుంచి వెండి పతకాన్ని అందజేస్తారు.

అలాగే జాతీయస్థాయిలో, జోనల్ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ సామర్థ్యాలను కనబర్చిన సిబ్బందికి మంజూరు చేసే, ఇచ్చే రోల్ ఓవర్ ఫీల్డ్ విధానాన్ని యదావిధిగా కొనసాగిస్తూనే విధి నిర్వహణలో మృతి చెందిన రైల్వే కార్మికుడి కుటుంబానికి మాత్రం రూ.50వేల నగదుతోపాటు ప్రశంసా పత్రతాన్ని బాధిత కార్మికుడి కుటుంబానికి అందజేశారు. అదే విధంగా అన్ని విభాగాల ప్రిన్సిపల్ పిహెచక్షడి, వర్క్‌షాపులు, యూనిట్ కార్యాలయాల్లో నిర్వహించే రైల్వే వారోత్సవాల వార్షిక వేడుకలను, గ్రూప్ అవార్డులను నిలిపివేశారు.

**తాజాగా అవార్డు వివరాలు :**

గత ఏడాది వరకు మంజూరు చేసిన జాతీయ రైల్వే అవార్డుకు, అతి విశిష్ట రైల్వే పురస్కార్‌గా పేరు మార్చారు. జాతీయ స్థాయిలో ప్రధానం చేసే అవార్డుకు.. సెంట్రల్ రైల్వే జోన్‌కు-24, ఈస్ట్రన్ రైల్వేకు-26, తూర్పు మధ్య రైల్వే-21, తూర్పు తీర రైల్వేకు-12, నార్దన్ రైల్వే-33, నార్త్ సెంట్రల్ రైల్వే-16, ఈశాన్య రైల్వేకు-12, ఉత్తర సరిహద్దు రైల్వే-14, నార్త్ ఫ్రంటైర్ రైల్వే(సి)-01, ఉత్తర పశ్చిమ రైల్వే-12, సదరన్ రైల్వే-20, దక్షిణ మధ్య రైల్వే-20, ఆగ్నేయ రైల్వే-20, ఆగ్నేయ మధ్య రైల్వే-12, నైరుతి రైల్వే-09, పశ్చిమ రైల్వే-23, పశ్చిమ సెంట్రల్ రైల్వే-14, మెట్రో రైల్వే-01, సిఎల్‌డబ్ల్యూ, బిఎల్‌డబ్ల్యూ, ఐసిఎఫ్, ఆర్‌సిఎఫ్‌లకు రెండేసి చొప్పున, అలాగే పిఎల్‌డబ్ల్యూ, ఆర్‌డబ్ల్యూపి, ఆర్‌డబ్ల్యూఎఫ్, ఎంసిఎఫ్, కోర్, ఆర్‌డిఎస్ఓ, నెయిర్, డబ్ల్యూఓలకు ఒక్కొక్కటి చొప్పున జాతీయ స్థాయిలో మొత్తం వంద పురస్కారాలను కేటాయించారు.

## తెలంగాణలో కొత్త సచివాలయం ఆరంభం

కొత్త సెక్రటేరియట్‌లో కీలక ఫైళ్లపై తొలి సంతకాలు చేసిన సిఎం, మంత్రులు



కొత్త సచివాలయం ప్రారంభోత్సవం కార్యక్రమకంలో ప్రసంగిస్తున్న తెలంగాణ సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,ఏప్రిల్30:** రాజధాని నడిబొడ్డున హుస్సేన్‌సాగర్‌తీరాన ఠీవీగా రాజసం ప్రదర్శిస్తున్న సమీకృత సచివాలయ భవనం ప్రారంభమైంది. అత్యంత అట్టహాసంగా ఆదివారం జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్ర పాలనా సౌధాన్ని ప్రారంభించారు. అనంతరం సచివాలయ ప్రాంగణంలో జరిగిన సమావేశంలోపాల్గొన్న సిఎంకెసిఆర్... మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించారు. కొత్త సచివాలయం ప్రారంభం సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు, సచివాలయ ప్రారంభం నాచేతుల మీదుగా ప్రారంభించడం గొప్ప అదృష్టమని పేర్కొన్నారు. తెలంగాణ పునర్నిర్మాణంపై కొందరు అవాకులు, చెవాకులు పేలారని, పునర్నిర్మాణ కాంక్షను జీర్ణించుకోలేని పిచ్చివాళ్లు కొందరు కారుకూతలు కూశారని, కొన్ని పిచ్చివాంతులు కూడా చేసుకున్నారని దుయ్యబట్టారు. తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణమంటే మొత్తం కూలగొట్టి మళ్లీ కడతరా? మొత్తం తెలంగాణనే కూలగొట్టి మళ్లీ కడుతారా అని విపరీతమైనటువంటి దుర్మార్గమైనటువంటి కొందరు కురుచ వ్యక్తులు, మరుగుజ్జులు చిల్లర వ్యాఖ్యలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్త సచివాలయం తెలంగాణ పునర్నిర్మాణానికి నిలువెత్తు సాక్ష్యమని పేర్కొన్నారు. సమ్మిళిత అభివృద్ధితో ప్రగతి పథంలో సాగుతున్న తెలంగాణయే పునర్‌నిర్మాణానికి నిదర్శమని స్పష్టం చేశారు. అద్భుత ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ రూ.3,00,017లతో తలసరి ఆదాయం దేశంలో నంబర్ వన్‌లో ఉండటమే తెలంగాణ ≫2

## స్వామి సేవ.. దొంగ బుద్ధి!



వెంకన్న పరకామణిలో 900 యుఎస్ డాలర్లు కరెన్సీచోరీ

కెమెరాలకు దొరికిపోయిన కాంట్రాక్టు ఉద్యోగి

**తిరుమల,ఏప్రిల్ 30ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామికి భక్తులు పవిత్రంగా మొక్కుబడుల కానుకలు సమర్పించే హుండీ లెక్కింపు చేపట్టే పరకామణి భవనంలో సేవచేస్తూ చేతివాటంతో 900 యుఎస్ డాలర్లు కాజేసిన కాంట్రాక్టు ఉద్యోగి నిఘా నేత్రాలకు దొరికిపోయాడు. శనివారం సాయంత్రం జరిగిన ఈ ఉదంతం ఆదివారం ఉదయం బయటకు పొక్కింది. స్వామివారిచెంత భక్తిభావంతో విశ్వాసంగా సేవచేయాల్సిన కాంట్రాక్టు ఉద్యోగి ఏకంగా అత్యంత భద్రత వలయంలో సాగే పరకామణిలో విదేశీ కరెన్సీ యుఎస్ డాలర్‌లు 9నోట్లను కాజేసి ఎవరికీ అనుమానం రాకుండా మలమార్గం వద్ద దాచేశాడు.

విధులు ముగించుకుని వెలుపలకు వెళుతున్న అతనిని పరకామణి విజిలెన్స్ విభాగం అధికారులు పట్టుకున్నారు. తిరుమలలో నూతన పరకామణి భవనం అత్యంత భద్రత నడుమ పూర్తిగా నిఘానేత్రాల వలయంలో ఉంది. చీమచిటుక్కుమన్నా తక్షణం కనిపెట్టే సిసికెమెరాల ఏర్పాటు, కమాండ్ కంట్రోల్ ద్వారా 24గంటలూ అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ పర్యవేక్షిస్తారు. ఇలా శనివారం విధుల్లో ఉన్న కాంట్రాక్టు ఉద్యోగి సివి రవికుమార్ దొంగతనం వెలుగుచూసింది. వివరాల్లోకి వెళితే..... తిరుమలలోని పెద్దజీయంగారిమఠంలో కాంట్రాక్టు విధానంలో గుమస్తాగా సేవలందిస్తున్న సివి రవికుమార్ గత ఐదునెలలుగా పరకామణిలెక్కింపుసేవలో పాల్గొంటున్నాడు. ఎప్పటిలాగే శనివారం ఉదయం కూడా పరకామణి విధులకు హాజరయ్యాడు. మధ్యాహ్నం సమయంలో విదేశీ కరెన్సీలను లెక్కిస్తూ చేతివాటం చూపాడు. ఏకంగా 900 యుఎస్ డాలర్లు (మన దేశంలో రూపాయి విలువ 72వేల రూపాయలతో సమానం)కరెన్సీ నోట్లను కాజేశాడు. వాటిని ఎవరికీ అనుమానం రాకుండా మలమార్గంవద్ద దాచేశాడు. సాయంత్రం 4గంటల ప్రాంతంలో విధులు ముగించుకుని బయటకు వస్తుండగా విజిలెన్స్ అధికారులు తనిఖీ చేశారు. ఈ తనిఖీలో మలమార్గం వద్ద దాచుకున్న యుఎస్ డాలర్లును నోట్లను గుర్తించారు. అదుపులోకి తీసుకుని విచారణ చేశారు. శనివారం రాత్రి 11గంటలకు పరకామణి ఏవిఎస్ఓ వై.సతీష్ కుమార్ తిరుమల 1టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తిరుమల 1టౌన్ సిఐ పి.జగన్మోహన్‌రెడ్డి కేసు నమోదు చేశారు. కాగా పరకామణిలో చోరీ చేసి పట్టుబడిన కాంట్రాక్టు ఉద్యోగి గతంలోనూ ఇలాంటి ≫2

## పంజాబ్‌లో గ్యాస్ లీక్ 11 మంది మృతి

2లో



## ఇక మూడోదశ ఉద్యమం

ఎపిజెఎసి అమరావతి చైర్మన్ బొప్పరాజు

**విజయవాడ,ఏప్రిల్30,ప్రభాతవార్త ప్రతినిధి:** ఉద్యోగుల న్యాయపరమైన డిమాండ్ల పరిష్కారం కోసం తమ ఉద్యమం దశల వారిగా కొనసాగుతునే ఉంటుందని ఎపిజెఎసి అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వరరావు మీడియాకు తెలిపారు. ఇందులో భాగంగా ఇప్పటికి రెండు దశల ఉద్యమం పూర్తయిందన్నారు. ఎపిలో ఉన్న 13లక్షల మంది ఉద్యోగుల డిమాండ్ల పరిష్కారం కోసం ఎపిజెఎసి తరపున రెండు దశల్లో ఈ ఉద్యమం నిర్వహించామన్నారు. మూడో దశఉద్యమంలో ఉద్యోగ సంఘాలతో పాటు కార్మిక సంఘాల నేతలతో రౌండ్ టెబుల్ సమావేశం నిర్వహించామన్నారు. ఈ సమావేశానికి ముందు రోజు రాష్ట్ర మంత్రివర్గ ఉప సంఘం చర్చలకు పిలిచిందన్నారు. ఈ భేటీలో ఏ అంశం తేలకపోవడంతో రౌండ్ టెబుల్ సమావేశం నిర్వహించామన్నారు. కార్మికసంఘాలు ఈ సమావేశంలో తమకు పూర్తి మద్దతు తెలిపాయన్నారు. ఇకపై తాము సమస్యలు పరిష్కా ≫2

01-05Pg2exHMNWJQE:Layout 1 5/1/23 12:47 AM Page 1





లుధియానాలో గ్యాస్ లీకయిన ప్రాంతంలో సహాయకచర్యలు చేపడుతున్న సిబ్బంది

# పంజాబ్‌లో గ్యాస్ లీక్ 11 మంది మృతి

**లుధియానా, ఏప్రిల్ 30:** పంజాబ్‌లో ఆదివారం ఘోర ప్రమాదం జరిగింది. లుధియానాలోని గియాస్‌పుర పారిశ్రామిక ప్రాంతంలో గ్యాస్ లీకైన ఘటనలో 11మంది చనిపోయారు. మరో నలుగురు తీవ్ర అస్వస్థకు గురయ్యారు. ప్రస్తుతం వారు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. లీకైన గ్యాస్ ఏమిటన్నది ఇంకా నిర్ధారించలేదు. గ్యాస్ లీక్ గురించి తెలియగానే జాతీయ విపత్తు స్పందన దళాలను(ఎన్‌డిఆర్ఎఫ్) సంఘటనా స్థలానికి తరలించి సహాయక చర్యలు చేపట్టారు. స్థానిక ప్రజల్ని సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఎన్‌డిఆర్ఎఫ్ బృందంలో పలువురు గ్యాస్‌లీక్ ఘటనల పట్ల అవగాహన ఉన్న నిపుణులు ఉన్నారు. వారు అక్కడి శాంపిళ్లను తీసుకొని పరిశీలిస్తున్నారు.

ఈ దుర్ఘటనపై పంజాబ్ సిఎం భగవంత్‌మాన్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. బాధితులను అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు, అస్వస్థకు గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నవారికి రూ.50 వేల చొప్పున పరిహారం ఇవ్వనున్నట్లు ఆ రాష్ట్ర ఆరోగ్యమంత్రి బల్బీర్‌సింగ్ తెలిపారు. ఈ ఘటనపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# దొంగ బుద్ధి!

నేరాలు చేశాడా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు సాగిస్తున్నారు. దేవుని సేవకు వచ్చి దొంగతనం చేయడంతో నిందితుడ్ని తిరుమల పోలీసులు అరెస్టు చేశారు.

**పకడ్బందీనిఘాతో రక్షణవలయంలో పరకామణి:** దేశవిదేశాల నుంచి తరలివస్తున్న భక్తులు తమ మొక్కుబడుల్లో భాగంగా కోర్కెలు తీరిన తరువాత ముడుపులను స్వామివారి హుండీలో సమర్పిస్తుంటారు. ఇలా రోజువారీగా 80వేలమంది వరకు భక్తులు సమర్పించుకునే కానుకలు సరాసరి 4కోట్ల రూపాయల వరకు చేకూరుతుంది. ఇందులో దేశీయ కరెన్సీ నోట్లు, చిల్లరనాణేలతోబాటు విదేశీ కరెన్సీ నోట్లు, చిల్లరనాణేలు ఉంటాయి. వీటన్నిటినీ వేరుచేసి లెక్కించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం ప్రత్యేకంగా అధునాతన పూర్తిస్థాయిలో రక్షణవలయంలో పరాకమణి భవనం నిర్వహిస్తోంది. సిసి కెమెరాల నిఘా ఏర్పాటుతో ఆలయంలోపల నుంచి హుండీలు పరకామణి తరలించడం, ఆ తరువాత లెక్కింపు, ఉద్యోగులు, సిబ్బంది, సేవకుల కదలికలు అనుక్షణం గమనిస్తుంటారు. ఎక్కడ చిన్నపాటి నాణెం తీసుకున్నా సిసికెమెరాలు గమనించి కమాండ్ కంట్రోల్‌కు సమాచారం అందిస్తుంది. వెంటనే విజిలెన్స్ సిబ్బంది అప్రమత్తమై తనిఖీలు చేపడతారు. ఇలా శనివారం రవికుమార్ అనే కాంట్రాక్టు ఉద్యోగి యుఎస్ డాలర్లు 900నోట్లను అపహరించడం, ఆపై కెమెరాలకు దొరికిపోయి పట్టుబడటం జరిగిపోయింది. దీనిపై తిరుమల పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:30/04/23

DAY - SINGAM SERIES Dr No:184
1st Prize Rs.100000/- 255647
2nd Prize Rs.7000/- 01997
3rd Prize Rs.3500/-
19916 22481 32443 52292 52324
57667 74108 76396 84940 98158
4th Prize Rs.200/-
0602 0793 0929 1125 1321 1581 3615
8471 8758 9396
5th Prize Rs.100/-
0058 1152 1286 4728 5532 5979 6432
7379 7631 7887
6th Prize Rs.50/-
0079 1174 3476 4643 6322 7755 9392
0089 1328 3522 4772 6338 7767 9395
0140 1593 3528 4817 6676 7937 9444
0176 1812 3571 4948 6685 8352 9446
0192 1869 3671 5061 6761 8386 9574
0244 1897 3865 5308 6783 8423 9854
0407 2373 3892 5372 6797 8468 9878
0594 2403 3921 5566 6804 8598 9936
0650 2444 4067 5735 6805 8837 9953
0753 2596 4068 5820 7149 8852 9961
0862 2668 4091 5971 7194 8901
0944 2839 4149 6026 7371 9069
1019 3213 4243 6054 7411 9095
1026 3343 4314 6167 7506 9184
1121 3348 4439 6285 7539 9207

DAY - KUIL SERIES Dr No:184
1st Prize Rs.100000/- 127293
2nd Prize Rs.7000/- 90849
3rd Prize Rs.3500/-
15915 22818 44847 46082 47746
53720 64279 64741 92170 92474
4th Prize Rs.200/-
0445 1337 1802 3138 7135 7289 8035
8152 8754 8918
5th Prize Rs.100/-
1045 2279 2342 3074 4519 5466 5776
6067 7626 8175
6th Prize Rs.50/-
0007 1083 2831 4000 6196 7394 8964
0167 1116 2965 4467 6297 7520 9034
0298 1258 2979 4663 6342 7694 9170
0377 1577 3004 4725 6514 7775 9268
0379 1704 3075 5113 6519 7956 9320
0598 1747 3110 5145 6618 8068 9414
0653 2124 3454 5191 6641 8432 9419
0773 2133 3694 5451 6723 8454 9673
0861 2281 3826 5565 6820 8552 9761
0880 2410 3827 5595 7094 8603 9809
0943 2458 3869 5869 7169 8612
0950 2475 3920 5920 7206 8716
0961 2483 3937 5956 7255 8739
1001 2566 3943 5977 7296 8812
1034 2607 3989 6140 7328 8846

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:30/04/23

DAY - ROSA SERIES Dr No:184
1st Prize Rs.100000/- 739384
2nd Prize Rs.7000/- 34560
3rd Prize Rs.3500/-
18167 22237 44298 48337 51241
53932 55725 66911 88610 96555
4th Prize Rs.200/-
1354 1423 2218 4181 4497 5802 6104
7843 9414 9861
5th Prize Rs.100/-
0433 0981 1768 2681 5409 6083 6645
7584 8917 9504
6th Prize Rs.50/-
0003 1603 3249 4168 5472 7009 8870
0018 1734 3394 4416 5473 7022 8910
0060 1779 3420 4643 5520 7152 8958
0338 2103 3439 4730 5628 7179 9022
0432 2139 3513 4837 5708 7246 9154
0483 2226 3547 4951 5764 7341 9198
0589 2535 3553 5035 6327 7346 9204
0627 2552 3607 5057 6436 7717 9419
0828 2617 3766 5100 6440 8040 9615
1054 2624 3845 5219 6483 8044 9637
1123 2895 3920 5221 6635 8152
1145 3007 3954 5334 6700 8359
1378 3112 4021 5345 6730 8664
1382 3232 4137 5377 6755 8706
1397 3244 4150 5442 6934 8830

DAY - DEAR SERIES Dr No:184
1st Prize Rs.100000/- 487929
2nd Prize Rs.7000/- 26479
3rd Prize Rs.3500/-
00145 06788 07705 27963 29658
34165 78831 83089 88532 98526
4th Prize Rs.200/-
1086 1497 2219 2337 3358 4573 5004
7211 8289 8649
5th Prize Rs.100/-
2304 4278 4658 5797 6585 7125 7220
7826 8575 9780
6th Prize Rs.50/-
0045 1141 3456 5080 7030 8296 9141
0058 1317 3457 5167 7129 8324 9177
0183 1566 3603 5280 7154 8401 9214
0318 1579 3675 5433 7358 8443 9370
0338 1897 3716 5514 7395 8497 9409
0398 2418 3806 5647 7444 8525 9416
0405 2586 4002 5912 7585 8551 9564
0469 2657 4170 5978 7598 8679 9643
0687 2697 4254 6155 7699 8761 9674
0698 2720 4418 6157 7823 8797 9823
0828 2721 4558 6301 7846 8807
0830 2741 4632 6402 7853 8847
0910 2927 4674 6514 7984 8857
0960 3239 4713 6895 8140 9034
1122 3401 4845 6995 8272 9041

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:30/04/23

DAY - THANGAM SERIES Dr No:184
1st Prize Rs.100000/- 542631
2nd Prize Rs.7000/- 12420
3rd Prize Rs.3500/-
00570 20731 23661 27804 33919
36849 61312 67729 70691 85954
4th Prize Rs.200/-
0676 1836 3388 3612 4180 5507 6343
6916 8733 9536
5th Prize Rs.100/-
1563 4454 5407 5963 5994 6334 6843
7084 7231 8735
6th Prize Rs.50/-
0064 1869 3345 4749 6375 7795 9452
0068 1990 3410 4972 6446 7825 9498
0328 2125 3588 5034 6644 7957 9570
0485 2167 3765 5036 6786 8002 9578
0498 2228 3857 5052 6794 8090 9598
0606 2398 3862 5067 6802 8141 9664
0625 2430 3971 5110 6839 8353 9720
0689 2456 3997 5299 6899 8391 9739
0705 2778 4046 5384 6913 8394 9784
0709 2825 4174 5625 7162 8504 9942
0906 2829 4361 5992 7282 8650
0939 2896 4398 6086 7405 8685
1049 3131 4577 6185 7537 8900
1075 3203 4653 6191 7609 9116
1293 3254 4744 6219 7712 9400

DAY - VAIRAM SERIES Dr No:43
1st Prize Rs.50000/- 659815
2nd Prize Rs.7000/- 72673
3rd Prize Rs.3500/-
22682 29900 49087 51747 55185
68977 71083 74292 83724 92298
4th Prize Rs.200/-
0367 1608 2040 2974 3599 4154 5676
6323 7026 7799
5th Prize Rs.100/-
0013 1451 1644 2360 3422 5102 7399
8145 8718 9793
6th Prize Rs.50/-
0058 1441 2763 4930 6684 7994 9215
0090 1446 2808 5139 6802 7996 9246
0117 1516 3035 5422 6847 8234 9256
0142 1664 3232 5578 6877 8355 9371
0480 1787 3670 5678 6908 8414 9574
0516 1828 3790 5765 6923 8478 9619
0559 1913 3801 6090 7082 8492 9792
0676 1968 4034 6132 7183 8592 9819
0805 2043 4137 6142 7373 8602 9836
0935 2044 4332 6202 7588 8641 9868
1088 2222 4420 6223 7707 8882
1282 2486 4613 6355 7709 9012
1377 2576 4829 6444 7737 9023
1384 2690 4836 6504 7932 9113
1417 2748 4918 6545 7961 9155

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:30/04/23

DAY - NALLANERAM SERIES Dr No:184
1st Prize Rs.50000/- 958604
2nd Prize Rs.7000/- 37080
3rd Prize Rs.3500/-
35224 40363 42911 47089 59048
73612 74008 93084 96854 99739
4th Prize Rs.200/-
0187 0940 3461 5266 5344 5845 6952
7925 8197 9433
5th Prize Rs.100/-
0649 0689 1269 6621 7244 7271 8916
9066 9549 9956
6th Prize Rs.50/-
0017 1566 2860 4209 5634 6702 8977
0159 1676 2864 4231 5654 6980 9061
0263 1746 2948 4241 5828 7394 9158
0358 1750 2963 4682 5849 7476 9180
0501 1958 3058 4806 5874 7640 9358
0566 1961 3063 4867 5979 7779 9464
0909 2011 3268 5068 6094 7976 9630
0948 2116 3360 5084 6110 8163 9825
0997 2194 3384 5173 6222 8228 9855
1149 2405 3424 5196 6229 8254 9959
1324 2495 3493 5199 6240 8322
1364 2570 3575 5255 6253 8394
1425 2646 3668 5282 6378 8632
1452 2679 3698 5346 6523 8809
1536 2856 4194 5519 6550 8838

DAY - MANI SERIES Dr No:43
1st Prize Rs.50000/- 885538
2nd Prize Rs.7000/- 67967
3rd Prize Rs.3500/-
16952 26188 27013 28144 40556
41634 42941 59998 80781 87772
4th Prize Rs.200/-
0579 1641 2419 4125 4689 5112 5347
6544 8245 9508
5th Prize Rs.100/-
0087 0726 2768 3733 6013 6926 7209
8274 9470 9754
6th Prize Rs.50/-
0059 1840 3231 5037 6784 8105 9552
0118 1956 3303 5163 6856 8258 9584
0292 2030 3556 5329 6881 8307 9586
0387 2068 3622 5468 6941 8409 9616
0596 2149 3671 5515 7075 8534 9618
0600 2158 3677 5564 7435 8666 9656
0741 2315 3709 5721 7493 8676 9711
0787 2335 3740 5952 7545 8744 9886
0931 2650 3884 5957 7618 9017 9911
0995 2770 4029 6109 7719 9095 9936
1012 2846 4244 6255 7721 9152
1034 2859 4435 6279 7788 9224
1089 3035 4583 6507 7895 9320
1171 3053 4800 6568 7908 9342
1257 3229 4890 6720 7926 9391

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:30/04/23

DAY - KUMARAN SERIES Dr No:184
1st Prize Rs.50000/- 472501
2nd Prize Rs.7000/- 66308
3rd Prize Rs.3500/-
11927 42824 47443 55120 66443
71825 81868 84401 92455 93304
4th Prize Rs.200/-
0863 1055 3378 3585 4747 4781 4875
6877 7374 8588
5th Prize Rs.100/-
0074 1343 2605 3535 4574 5084 5383
5414 8349 9226
6th Prize Rs.50/-
0021 1780 3014 4513 6289 7962 9168
0344 1872 3048 4710 6398 8019 9283
0551 2076 3265 4866 6409 8098 9329
0595 2079 3310 4884 6537 8122 9397
0659 2150 3420 5098 6575 8166 9400
0740 2215 3424 5105 6755 8195 9568
0879 2296 3495 5121 6849 8265 9616
0925 2320 3497 5213 7117 8273 9621
1180 2367 3758 5399 7149 8397 9785
1420 2472 3830 5499 7174 8481 9840
1526 2602 4002 5646 7311 8624
1542 2641 4031 5723 7439 8687
1611 2669 4209 5952 7469 8901
1678 2856 4220 5976 7558 8927
1745 2888 4488 6254 7791 8980

DAY - VISHNU SERIES Dr No:184
1st Prize Rs.50000/- 748403
2nd Prize Rs.7000/- 34805
3rd Prize Rs.3500/-
28711 30515 42854 59344 62088
62233 64279 79771 81098 90055
4th Prize Rs.200/-
0475 1803 2181 3459 4354 7485 7695
7775 7932 9733
5th Prize Rs.100/-
0666 1637 1673 2660 2876 2999 3495
7107 7120 9491
6th Prize Rs.50/-
0030 1007 3139 4283 6234 7472 9485
0076 1061 3287 4483 6281 7503 9597
0079 1064 3411 4553 6321 7551 9719
0250 1178 3418 4954 6396 7605 9796
0294 1198 3476 5016 6583 7821 9804
0344 1304 3529 5128 6592 7942 9806
0356 1553 3551 5156 6808 7948 9869
0542 1675 3615 5167 6820 7968 9878
0652 1752 3681 5218 6881 7997 9885
0692 1899 3717 5399 7015 8016 9959
0758 2096 3735 5488 7158 8658
0772 2139 3827 5569 7205 9203
0774 2209 3933 5721 7321 9312
0787 2882 4167 5935 7374 9359
0869 2971 4271 6055 7454 9379

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:30/04/23

SWARNALAXMI SERIES Dr No:184
1st Prize Rs.50000/- 351745
2nd Prize Rs.7000/- 73845
3rd Prize Rs.3500/-
16434 27937 38228 38628 49136
51262 62522 73348 84237 95599
4th Prize Rs.200/-
0391 1140 1590 3945 4538 7230 8467
8517 9387 9428
5th Prize Rs.100/-
0697 1328 1400 2535 3232 3304 6739
8080 8960 9418
6th Prize Rs.50/-
0101 1743 3003 4936 6228 7898 8942
0189 1773 3041 5107 6340 8076 8994
0221 1887 3070 5166 6523 8136 9052
0254 1902 3201 5169 6534 8179 9070
0559 1913 3233 5235 6714 8189 9224
0615 2032 3478 5345 6720 8192 9599
0631 2082 3623 5363 6736 8239 9679
0661 2206 3702 5384 6789 8282 9807
0952 2234 3888 5506 7103 8288 9911
1122 2238 4273 5623 7232 8335 9962
1172 2240 4315 5871 7351 8384
1303 2380 4338 5956 7444 8398
1522 2423 4414 6109 7509 8511
1547 2834 4924 6159 7570 8644
1636 2893 4929 6190 7637 8853

DAY - LION SERIES Dr No:43
1st Prize Rs.50000/- 126426
2nd Prize Rs.7000/- 61784
3rd Prize Rs.3500/-
15492 26945 37261 48184 48990
59808 61358 72379 83766 94601
4th Prize Rs.200/-
1138 1226 1247 3972 4648 6104 6550
9090 9402 9469
5th Prize Rs.100/-
0616 3189 4380 5241 5618 5829 6115
6846 7049 7881
6th Prize Rs.50/-
0078 1331 2786 3878 5293 6820 9179
0173 1332 2887 3911 5307 6992 9188
0367 1536 2906 3975 5338 7046 9306
0391 1672 3036 4075 5363 7165 9448
0401 1700 3058 4183 5398 7572 9510
0412 1811 3084 4197 5461 7596 9625
0510 1839 3174 4266 5702 7598 9835
0699 1915 3249 4342 6253 7720 9840
0754 1945 3255 4367 6364 8197 9875
0766 1981 3282 4445 6416 8441 9884
0858 2242 3390 4476 6424 8529
0895 2246 3395 4869 6513 8547
1029 2490 3399 4921 6585 8627
1056 2630 3486 5000 6651 8696
1140 2638 3814 5240 6793 9071

# ప్రతి పేదకు ఆస్తిహక్కు

అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.అయినప్పటికీ ఏవరైనా అర్హులు మిగిలిపోతే పథకం అమలు చేసిన తేది నుంచి నెల రోజుల పాటు వారు దరఖాస్తును చేసుకునే అవకాశం ఇవ్వాలన్నారు. తరువాత నెలల్లో వెరిఫికేషన్ చేయాలన్నారు.వాటిని వెంటనే పరిష్కరించి,మూడు నెలల్లో వారికి నిధుల విడుదల చేయాలన్నారు.అప్పటితో ఆస్కీం సంపూర్ణంగా ముగిసినట్లు అవుతుందన్నారు. దరఖాస్తు చేసిన 90 రోజుల్లో ఇంటి పట్టా అందాలన్నారు.నిర్ణీత సమయంలోగా ఇంటిపట్టా అందించాల్సిన బాధ్యత అధికారులదేనన్నారు. దరఖాస్తు చేసిన 90 రోజుల్లోగా ఇంటి పట్టా అందించాలన్నారు.ఇది ప్రభుత్వ కృతనిశ్చయంగా వెల్లడించారు. ఈ విషయంలో అవినీతి తావులేకుండా పూర్తి పారదర్శకతతో వ్యవహరించాలన్నారు.వెబ్‌సైటు ద్వారా 1902 కాలేసేసి లేని పక్షంలో గ్రామ సచివాలయాల ద్వారా తెలుసుకునే అవకాశం ఉండాలన్నారు. పట్టణాల్లో తక్కువ ధరకు సామాన్య మధ్యతరగతి వర్గాలకు ఇళ్ల కేటాయిస్తారు.ఈ విషయంలో సంబంధిత అధికారులతో సిఎం జగన్మోహనరెడ్డి ఇంటరాక్ట్ అవుతూ వారి వలు కీలకాదేశాలు ఇస్తున్నారు. ఇళ్ల నిర్మాణం, స్థలాల కేటాయింపుపై ఇందుకోసం పట్టణాల నగరాల్లో 100 నుంచి 150 ఎకరాల స్థలం సేకరించాలన్నారు. ఒకే కుటుంబానికి ఒకే ప్లాటు వంతున ఎంఐజి -1లో 150 గజాలు,ఎంఐజి-2లో 200గజాలు,ఎంఐజి-3లో 240 గజాలు కేటాయించడం జరుగుతుందన్నారు.గ్రామ/వార్డు సచివాలయాలు,కాల్ సెంటర్లు, వెబ్ అప్లికేషన్,మొబైల్ యాప్,ప్రజా దర్బార్లు ద్వారాగాని వినతులు ఇచ్చే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంలో సిఎం జగన్ అధికారులతో నవరత్నాల పథకాల అమలుపై అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నారు. నవరత్నాల్లో ప్రతి పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలన్నారు.నాడు,నేడు పనులకు సంబంధించి నిధుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నిర్దేశించిన లక్ష్యంలోగా పనులు పూర్తయ్యేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. భూసేకరణలోగాని, ఇతరత్రా ఏ విషయంలోనైనా సమస్యలు వస్తే వెంటనే తన దృష్టికి తీసుకురావాలన్నారు.అప్పటికప్పుడు వాటిని పరిష్కరించే దిశలో చర్యలు తీసుకుందామన్నారు. ప్రస్తుతం ఉన్న ఆస్పత్రులు, కొత్తగా నిర్మాణం అవుతున్న ఆస్పత్రులు, బోధనాస్పత్రుల నిర్వాహణపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు.ఎవరైనా ఆస్పత్రులకు వెళ్లేటప్పుడు ఎలాంటి సదుపాయాలు, సౌకర్యాలు కోరుకుంటామో అన్నీ కూడా ప్రభుత్వ ఆస్పత్రుల్లో పేదవాడికి లభ్యం కావాలన్నారు. బెడ్‌షీట్లు దగ్గర నుంచి, శానిటేషన్ సహా అన్ని అంశాల్లోను ఉత్తమ ప్రమాణాలు పాటించాలన్నారు. పేషెంట్‌కు ఇచ్చిన గది,పడక దీంతో పాటు ఆస్పత్రి వాతావరణం,రోగులకు అందిస్తోన్న భోజనం ఈ మూడు అంశాల్లో మార్పులు కచ్చితంగా కనిపించాలని తెలిపారు. ఎక్కడా కూడా లవలేశమైనా తేడా కన్పించ కూడదన్నారు.ఇందుకు అనుగుణంగా తీసుకోవాల్సిన చర్యలు, అమలు చేయాల్సిన విధానాలపై ఎస్ఓపీలను తయారు చేయాలని తెలిపారు.విత్తనాలను, ఎరువులను,పురుగు మందులను గవర్నమెంట్ టెస్ట్ చేసి, గ్యారంటీ ఇచ్చిన ఈ-క్వాలిటీ స్టాండర్డ్ మీద గవర్నమెంట్ స్టాంప్ వేసి,వాటిని గ్రామాల్లో రైతుల దగ్గర ఆర్డర్ ప్లేస్ చేసిన వెంటనే 48గంటల నుండి 72 గంటల్లోపు పూర్తిగా అందుబాటులోకి తీసుకుని వచ్చి గ్రామాల్లోనే రైతులకు వచ్చే పరిస్థితి కన్పిస్తున్నదన్నారు. తద్వారా కల్తీలేని విత్తనాలు, పురుగుమందులు, ఎరువులు రైతు లకు ఇవ్వాలనే తాపత్రయంతోనే అత్యంత పకడ్బందీగా రైతు భరోసా వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చినట్లు వివరించారు.

ఇప్పుడు ప్రతి గ్రామంలో రైతు భరోసా కేంద్రాలు కన్పిస్తున్నాయన్నారు.ఇదే ఆర్బీకేల్లో వ్యవసాయ సహాయ కులు అందుబాటులో ఉంటున్నారన్నారు.ఈ- క్రాపింగ్ విధానం ఇక్కడ నుంచే జరుగుతుందన్నారు.ఇదే కేంద్రాల పరిధిలోని ఏ పంటలకు కనీస గిట్టుబాటు ధరలు మార్కెట్‌లో లభిస్తున్నా యనే అంశంపై అవగాహన కల్పిస్తున్నారన్నారు.సోను నుంచి ఉత్తర్వు వరకు వ్యవసాయదారుని దృష్టిలో ఉంచుకుని గిట్టుబాటు ధర ఉంటుందన్నారు.ఇందుకు అనుగుణంగా ప్రతి రైతు భరోసా కేంద్రంలో గిట్టుబాటు ధరలను వివరించే పోస్టరు అందుబాటులో ఉంటుందన్నారు. ఎవ్వరైనా రైతు ఆ గ్రామంలో గిట్టుబాటు ధర లకు భిన్నంగా తక్కువ ధరకు పంటను అమ్ముకోవాల్సిన పరిస్థితి ఉంటే, మార్కెటింగ్ శాఖ జోక్యం చేసుకుని గిట్టుబాటు ధరను ఇప్పిస్తోందన్నారు.అలా కాని పక్షంలో గిట్టుబాటు ధరకు మార్కెటింగ్ శాఖ నేరుగా కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు.లోక్‌సభా నియోజకవర్గానికి ఒకటి చొప్పున రాష్ట్రంలో 25 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు కోసం భూములను గుర్తించాలన్నారు. ఉద్యాన పంటలు,పండ్ల ఉత్పత్తులకు గిరాకిని పెంచే దిశలో ప్రభుత్వం ఈచర్యలు చేపట్టిందని.ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో ఒక యూనిట్ చొప్పున ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.ఇళ్ల పట్టాలతో సహా అన్ని సంక్షేమ కార్యక్రమాలు లబ్ధిదారులకు అందించే కార్యక్రమం నిరంతర ప్రక్రియ కావాలన్నారు.ఎప్పటికప్పుడు దరఖాస్తులు స్వీకరించాలన్నారు. గ్రామాల్లో అత్యవసర వైద్యచికిత్సలను,తరుణవ్యాధులతో పాటు సాధారణ రుగ్మతలకు వైద్య అందుబాటులో ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేసారు.ఒక ఇంటి నుంచి కూతవేటు దూరంలో వైద్యసేవలు అందుబాటులో ఉండాలన్నది ఆయన ఆలోచన.అందుకు అనుగుణంగా ప్రతి గ్రామసచివాలయానికి అతి దగ్గరల్లో విలేజీ క్లినిక్కులు ఏర్పాటు చేయాలని సీఎం జగన్ ఆదేశాలు జారీ చేసారు.



ఆదివారం న్యూఢిల్లీలో మన్ కి బాత్ 100వ ఎపిసోడ్‌ను ప్రదర్శించిన కార్యక్రమానికి హాజరైన ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ కుమార్ సక్సేనా తదితరులు

# సచివాలయం ఆరంభం

పునర్నిర్మాణమని పేర్కొన్నారు. పునర్నిర్మాణ మంటే చెరువులన్నింటినీ పునరుద్ధరించి... ఎండ కాలంలో కూడా మత్తెడులు దూకే చెరువులే పునర్నిర్మాణానికి భాష్యం అని తెలిపారు. చెక్‌డ్యామ్‌లు, మంజీరా, మానేరు, హల్దీ, గూడవెల్లి వగైరా ఉపనదుల మీద నిర్మించిన చెక్‌డ్యామ్‌లు ఏప్రిల్,మే నెలల్లో కూడా మత్తెడులు దుంకడమే కళ్లుండి చూడలేని కబోధులకు పునర్నిర్మాణానికి భాష్యం అని చెప్పారు.

అనాటి సమైక్యరాష్ట్రంలో గోదావరి నదిలో రాగి నాణెం వేద్దామంటే నీళ్ల ఎక్కడున్నాయో వెతుక్కొని బ్రిడ్జిమీద నడిచి ఎక్కడో ఉన్న చిన్నపాటి గుంతలో రామగుండం దగ్గర రూపాయి బిల్లులు వేసే దుస్థితి అని పేర్కొన్నారు. తెలంగాణ ఇంజనీర్లు చేసినటు వంటి అద్భుతమైనటువంటి ఇంజనీరింగ్‌మ మార్వెల్ ఇన్ ది వరల్డ్... మల్టీ పర్పస్ లిఫ్ట్ ఇరిగే షన్ స్కీం కాళేశ్వరం ప్రాజెక్టుస్పెషల్ చీఫ్ సెక్రటరీ, ఇరిగేషన్ సెక్రటరీ రజత్‌కుమార్ ఇంజనీరింగ్ బృందం ఆధ్వర్యంలో ఈ రోజు శిఖరాయమానంగా ప్రపంచానికి తలమానీకంగా వెలిగిందని, ఇదీ పునర్నిర్మాణమని పేర్కొన్నారు. లక్షల ఎకరాల పంట చేలల్లో ఆ పొలాలు వెదజల్లుతున్న హరిత క్రాంతి ప్రభలే తెలంగాణ పునర్నిర్మాణమని పేర్కొన్నారు. ఈ రెండో యాసంగి పంటలో దేశంలో ఉన్న వరి పైరు 94లక్షల ఎకరాలు... అందులో 56లక్షల ఎకరాలు ఒక్క తెలంగాణలోనే ఈ రెండో పంటలో పంట పండుతున్నదని, ఆ పొల్లాల్లో కనిపిస్తున్న హరిత క్రాంతే తెలంగాణ పునర్నిర్మాణమని తెలిపారు. వలసలు వెళ్లిన పాలమూరు బిడ్డలు వెనక్కి రావడం పునర్నిర్మాణమే అన్న కెసిఆర్, ఆచారణాత్మక విధానాలతో 33 జిల్లాలు ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. ఐటీలో బెంగుళూరును దాటి తెలంగాణ దూసుకుపోతుందని, పదేళ్లలో ఒక చిన్న అల్లర్లు కూడా లేకుండా శాంతిభద్రతలు కాపాడామని పేర్కొన్నారు. యాదాద్రి.. భూలోక వైకుంఠంగా విరాజల్లుతోందని, యాదాద్రి పునర్నిర్మాణం తెలంగాణ పునర్నిర్మాణంలో భాగమే అన్నారు.

తెలంగాణ పునర్నిర్మాణమంటే... ఒక కాళేశ్వరం, పాలమూరు ఎత్తిపోతల, సీతారామ ప్రాజెక్టు అన్నారు, కరెంటు వెలుగులతో విరాజిల్లుతున్న తెలంగాణయే పునర్నిర్మాణమం, కంటి నిండా కునుకు తీస్తూ నిద్రబోతున్నవంటి మా తెలంగాణ రైతన్న దర్పణమే తెలంగాణ పునర్నిర్మాణమన్నారు. గ్రామాలు, పట్టణాలు ఎంత అద్భుతంగా అలరారుతున్నాయో ఎన్ని అవార్డులు గ్రామాలు సొంతం చేసుకుంటున్నాయో అందరికీ తెలిసిందేనన్నారు. దేశంలోనే ఆల్‌టైమ్ రికార్డుగా హరిత శోభను వెదజల్లుతూ పునర్జీవనం అవ్వడమే తెలంగాణ పునర్నిర్మాణమని తెలిపారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లో ఏంవస్తయో.. ఆదిలాబాద్ గోండ్లగూడేలలో కూడా అదే నీళ్ల అందిస్తున్న మిషన్ భగీరథ తెలంగాణ పునర్నిర్మాణమేన నన్నారు. తెలంగాణ అవతరించిన తర్వాత కూడా పునర్నిర్మాణంలో అంకితభావంతో అడుగేసిన సంద ర్భంలో కొందరు అర్భకులు,తెలంగాణ భావాన్ని అర్థాన్ని, పునర్నిర్మాణకాంక్షను జీర్ణించుకోలేనటు వంటి కారుకూతలు కూశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కొత్తలో అంతకు ముందు చాలా వాదవివా దాలు, వాదోపవాదాలు,అనేక చర్చలు పెట్టారని పేర్కొన్నారు. తెలంగాణ సాధించిన ప్రగతి శిఖరాయమానంగా,శోభాయమానంగా నిలబడి ఉన్నటు వంటి మన పరిపాలనా భవనం, సచివాలయం ఇందులో ప్రతి ఒక్కరి కృషి ఇమిడి ఉందన్నారు. ఇక్కడ సెక్రటేరియట్ ఎంత అద్భుతంగా ఉందో, తెలంగాణ పల్లెలుకూడా అంతే అద్భుతంగా అల రారుతున్నాయన్నారు. తెలంగాణ ప్రజాప్రతి నిధులు, అధికారులు సమన్వయంతో కృషి చేసి ఒక అద్భుతమైన తెలంగాణను రూపొందించుకున్నామన్నారు. సెక్రటేరియట్ వెలుగులకు ధీటైన తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దినటువంటి ప్రతి ప్రజాప్రతినిధికి, మంత్రులు,ఎమ్మెల్యేలు మొదలు కొని సర్పంచ్‌లవరకు చీఫ్ సెక్రటరీనుంచి అటెండర్లు, డ్రైవర్ల వరకూ అందరికీ కూడా ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు.

# చేరువ చేసిన 'మన్ కి బాత్'

భావాలను వెల్లడించేందుకు సరైన వేదికగా నిలిచిందన్నారు. స్వచ్ఛభారత్, ఖాదీ, ఆజాదికా అమృత్ మహోత్సవ వంటి అంశాలను మన్‌కీబాత్‌లోప్రస్తావించగలిగానని, ప్రజా ఉద్యమాలుగా మారాయని ఆయన గుర్తుచేసారు. నెలవారీ రేడియో ప్రసారం రాజకీయాలకు అతీతంగా కొనసాగిందని పేర్కొన్న ప్రధాని ఈ ప్రత్యేక కార్యక్రమంతో తాను నిరంతరం ప్రజలకు చేరువగా ఉన్నానన్న భావన కలిగించిందని పేర్కొన్నారు. 100వ ఎపిసోడ్‌లోకూడా ప్రధాని కొందరు శ్రోతలతో టెలిఫోన్ సంభాషణలు కూడాచేసారు. 2014 అక్టోబరు మూడవ తేదీప్రారంభించామని, పవిత్ర దినం విజయదశమిరోజు ప్రారంభించిన ఈ మన్‌కీబాత్ దుర్గామాత ఆశీస్సులతో ఆరంభం అయిందని మోడీ అంటూ దేశప్రజల సానుకూలదృక్పథానికి నిదర్శనంగా నిలిచిందన్నారు. గుజరాత్‌లోని ఆర్ఎస్ఎస్‌నేత అయిన లక్ష్మణ్‌రావు ఇనామ్‌దార్ తనకు ఎప్పుడూ చెపుతుంటేవారని ఇతరుల మంచి లక్షణాలను ఆరాధించాలని, గౌరవించాలని, శతృవులయినా సరే వారి లక్షణాలను గౌరవించాలని చెపుతుండేవారని, మన్‌కీబాత్‌లో కూడా తానుప్రజలనుంచి ఎన్నో మంచి అంశాలను నేర్చుకోగలిగానని మోడీ అన్నారు. గుజరాత్‌ముఖ్యమంత్రిగా ఉన్న కాలంనుంచే తనకు సామాన్య ప్రజలను కలుసుకోవడం వారితో మాట్లాడటం అలవాటని అన్నారు. అయితే 2014లో ఢిల్లీకి వచ్చినతర్వాత ఇదంతా విభిన్న వాతావరణంగా కనిపించిందని, ఇక్కడ పనివిధానం కూడా వేరుగా ఉందని, బాధ్యతలు వేరుగా ఉన్నాయని, పరిస్థితులకు అనుగుణంగాను, భద్రతా కారణాలపరంగాను కొన్ని పరిమితులకు లోబడి పనిచేయాల్సి వస్తోందన్నారు. తొలినాళ్లలో తనకు కొంత శూన్యత ఆవహించినా రానురాను క్రమేపీ అలవాటుపడినట్లు మోడీ చెప్పారు.మొక్కలు నాటడం, స్వచ్ఛత, నిరుపేదలను విద్యావంతులుచేయడం వంటి స్ఫూర్తిదాయక ప్రతినిధులను కలుసుకోగలిగానన్నారు. మన్‌కీబాత్‌లో తానుప్రస్తావించిన ప్రముఖులందరూ దేశ హీరోలేనని వారివల్లనే ఈమన్‌కీబాత్ ఇప్పటికీ సజీవంగా నిలుస్తున్నదన్నారు.

మన్‌కీబాత్ 100వ ఎపిసోడ్‌ను దేశవ్యాప్తంగా నాలుగు లక్షల ముఖ్యకూడళ్లలో వీక్షించేవిధంగా బిజెపి చర్యలుచేపట్టింది. పార్టీ జాతీయ అధ్యక్షుడు జెపినడ్డా ఇందుకు సంబంధించి అన్న ఏర్పాట్లుచేసారు. 100వ ఎపిసోడ్ చరిత్రలో నిలిచిపోయేవిధంగా జెపినడ్డా ఏర్పాట్లు స్వయంగా పర్యవేక్షించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భారతీయులందరూ వినేలా ఏర్పాట్లుచేసారు. అన్ని రాష్ట్రాల రాజ్‌భవన్లు, బిజెపి కార్యాలయాలు, మిత్ర పక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లోని సిఎంల నివాసాల్లోకూడా వందవ ఎపిసోడ్‌ను వినిపించారు. రాజ్‌భవన్‌లకు పద్మ అవార్డుల గ్రహీలను కూడా ఆహ్వానించారు. ఐక్యరాజ్యసమితిప్రధాన కార్యాలయంలో భారత కాలమానంప్రకారం ఆదివారం ఉదయం 11 గంటలకు ప్రసారం అయ్యేటట్లు కూడా ఏర్పాట్లుచేసారు. లండన్‌లోని భారత రాయబార కార్యాలయంలోకూడా మన్‌కీబాత్‌నుప్రసారంచేసారు. అమెరికాలోని న్యూయార్క్, వాషింగ్టన్ ప్రవాసభారతీయులు ఎక్కువ ఉన్న నగరాల్లోకూడా మన్‌కీబాత్‌ప్రత్యక్షప్రసారం ఏర్పాట్లుచేసారు. కేంద్రమంత్రి అమిత్‌షా ముంబయినుంచి, రాజ్‌నాథ్‌సింగ్ ఢిల్లీనుంచి జెపినడ్డా కర్ణాటకనుంచి ప్రజలతోపాటు భాగస్వాములయ్యారు. పార్టీ పాలన సాగిస్తున్న రాష్ట్రాలముఖ్యమంత్రులు, గవర్నర్లు ఇతర ప్రముఖులతోకలిసి మన్‌కీబాత్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జీవ వైవిధ్య పార్కులు

రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం లభించింది. విశాఖలోని ఆంధ్రా యూనివర్శిటీ క్యాంపస్‌లో 6 ఎకరాలు,కాకినాడలోని ఆదికవి నన్నయ్య యూనివర్శిటీ క్యాంపస్‌లో 7.5 ఎకరాలు, తిరుపతిలోని తుడా పరిధిలో ఉన్న వెంకటాపురంలో 6 ఎకరాలు, కడప నగరంలో ఏపిఐఐసికి చెందిన 6 ఎకరాలను ఇప్పటికే పార్కుల కోసం కేటాయించారు. ఆ భూములను త్వరలో జీవవైవిధ్య మండలికి అప్పగించేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. భూమి అప్పగించిన వెంటనే పార్కుతో పాటు మ్యూజియం ఏర్పాటు చేసేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. పార్కుకు రూ.కోటి, మ్యూజియానికి రూ.50లక్షల చొప్పున జీవ వైవిధ్య మండలి మంజూరు చేయనుంది. ఏపి గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ పర్యవేక్షణలో వీటిని ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నారు. మిగిలిన జిల్లాల్లోను పార్కులు, మ్యూజియంల ఏర్పాటుకు అవసరమైన భూమిని కేటాయించాలని జీవవైవిధ్య మండలి ఇప్పటికే కోరింది. కర్నూలు, అమరావతి, అనంతపురం జిల్లాల్లోను త్వరలో భూమిని కేటాయించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

# మూడోదశ ఉద్యమం

రమయ్యే వరకు నల్లబ్యాడ్జీలు ధరించే ఉంటామని, మే8వ తేదిన ఉపాధ్యాయులపై అక్రమ కేసులు ఉపసంహరించాలని గ్రీవెన్స్‌లో కలెక్టరు వినతి పత్రం అందజేస్తామన్నారు.9వ తేది నుండి ప్రాంతీయ సదస్సులు నిర్వహిస్తాన్నారు.మొదటి సదస్సును శ్రీకాకుళం నుండి ప్రారంభిస్తామన్నారు.ఈ సదస్సుకు విజయనగరం,శ్రీకాకుళం, మన్యం జిల్లా ఉద్యోగులు హాజరవుతారన్నారు. మే12 నుంచి 19వ తేది వరకు ఉద్యోగుల ఆవేదన చెబుతామనే కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో ఉన్న 175 మంది ఎమ్మెల్యేలకు,25 మంది ఎంపీలకు వినతి పత్రాలు అందిస్తామన్నారు. రెండో ప్రాంతీయ సదస్సు అనంతపురం, మూడో ప్రాంతీయ సదస్సు ఏలూరులో నిర్వహిస్తామన్నారు.మే 30వ తేదిన రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కేంద్రాల్లో ఒక రోజు నిరాహారదీక్ష చేపడతామన్నారు,నాలుగోవ ప్రాంతీయ సదస్సును గుంటూరులో నిర్వహిస్తామన్నారు. 53 రోజుల నుండి ఉద్యమం చేస్తున్నా, ప్రభుత్వం కనీసం స్పందించడం లేదన్నారు.సమస్యల పరిష్కారం కోసం న్యాయబద్ధంగా రోడ్లపైకి వచ్చి ఆందోళన చేస్తుంటే ఉద్యోగులు,ఉపాధ్యాయులు, కార్మికులపై అక్రమకేసులు పెడుతున్నారన్నారు. ఇకపై ఇటువంటి అణచివేత చర్యలను సహించమన్నారు.

## వారం - వర్జ్యం

**1-5-2023 సోమవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
వైశాఖ మాసం, శుక్ల పక్షం, కార్తె భరణి
ఏకాదశి రా.08-27; పుబ్బ సా.04-28
వర్జ్యం రా.12-15 ల 01-58
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** ఖర్చులు అధికం. భాగస్వామ్య వ్యాపారులకు లాభదాయకంగా ఉంటుంది.

**వృషభం:** వృత్తి ఉద్యోగాల్లో ప్రతికూలతలుంటాయి. ఓర్పుతో ఉండండి.

**మిథునం:** గృహ రుణాలు లభిస్తాయి ఉత్సాహంగా గడుస్తుంది.

**కర్కాటకం:** ప్రత్యర్థుల వ్యూహాలను చాకచక్యంతో ఎదుర్కొంటారు.

**సింహం:** ముఖ్యమైన పనులు పూర్తి. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**కన్య:** ఖర్చులు అధికం. ఆరోగ్య సమస్యలుంటాయి. చర్చలు వాయిదా.

**తుల:** విలువైన వస్తువులు కొనుగోలు. బాల్య మిత్రులను కలుసుకుంటారు.

**వృశ్చికం:** జాయింటు వ్యవహారాలు సానుకూలం. ఆర్థిక సమస్యలు పరిష్కారం.

**ధనుస్సు:** ఉత్సాహంగా గడుస్తుంది. దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి.

**మకరం:** అకారణంగా ఆందోళన చెందుతారు. సమస్యలు పరిష్కారమవుతాయి.

**కుంభం:** వాహన ప్రాప్తి. సంయమనంతో వ్యవహరించడం మంచిది.

**మీనం:** మొండి బాకీలు వసూలవుతాయి. క్రయ-విక్రయాలు సామాన్యం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



## అశ్వవాహనంపై పెళ్లిమండపానికి శ్రీనివాసుడు

### రెండోరోజు వేడుకగా పద్మావతి పరిణయం

**తిరుమల,ఏప్రిల్ 30ప్రభాతవార్తప్రతినిధి:**తిరుమలకొండపై నారాయణగిరి ఉద్యానవనంలో శాస్త్రోక్తంగా సాంప్రదాయంగా జరుగుతున్న పద్మావతిపరిణయోత్స వాల్లో రెండవరోజు ఆదివారం సాయంత్రం ఏడుకొండలవాడు అశ్వవాహనంపై కల్యాణవేదికకు చేరుకున్నారు. సాయంత్రం అమ్మవార్లు బంగారు తిరుచ్చిపై, స్వామివారు అశ్వవాహనంపై ఛత్రచామర మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా నారాయణగిరిఉద్యానవనంలోని కల్యాణమండపానికి వేంచేశారు. ఇక్కడ ఆలయ అధికారులు, అర్చకులు వేదోక్తంగా స్వామివారికి,అమ్మవార్లకు నూతన వస్త్రాలను ధరింపజేశారు. పూలమాలలు మార్చుకుని పూలబంతులను వేసుకున్నారు. చివరగా ప్రసాద వితరణ చేశారు. ఊంజల్‌మండపంలో ఉభయదేవేరులతో మలయప్ప వయ్యారంగా ఊగి భక్తులను కటాక్షించారు. ఈ వేడుకల్లో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఛైర్మన్ సతీమణి స్వర్ణలతరెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, వసతి కల్పన విభాగం డిప్యూటీ ఇఒ హరీంద్రనాథ్, ఆలయ అర్చకులు, అధికారులు, భక్తులు పాల్గొన్నారు. వైశాఖమాసంలో ఏకాదశి ఘడియలకు ముగిసేలా మూడు రోజులు వైభవంగా పద్మావతి పరిణయం జరిపించడం ఆనవాయితీ. అనంతరం రాత్రి అక్కడ నుంచి తిరిగి స్వామివారు ఆలయానికి చేరుకున్నారు.

## పరీక్షల్లో ఫెయిల్ అయ్యాననే మనస్తాపంతో విద్యార్థి ఆత్మహత్య



ఉదయ్‌కుమార్ గౌడ్(ఫైల్)

**కోడుమూరు,ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** కోడుమూరు పట్టణంలోని కెవిఆర్ జూనియర్ కళాశాలకు చెందిన ఇ.ఉదయ్‌కుమార్ గౌడ్ (17) ఆదివారం తెల్లవారు జామున ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివరాలు ఇలా ఉన్నాయి. ఇటీవల ప్రక టించిన ఇంటర్ పరీక్షా ఫలితాల్లో ఉదయ్‌కుమార్ ఫైయిల్ అయ్యాడు. ఇంటర్‌లో సిఇసి గ్రూపు చదువుతున్నాడు. మొదటి, ద్వితీయ శ్రేణిల్లో చదువుతున్నా పరీక్షల్లో వరుసగా ఉత్తీర్ణత సాధించ లేక పోయ్యాడు. దీంతో పరీక్షల్లో రాణించలేదని తీవ్ర మనస్తాపానికి లోనయ్యాడు. దీనిని అవమానంగా బావించిన ఆ విద్యార్థి నేటి తెల్లవారు జామున ఇంట్లో ఎవరిలేని సమయంలో ఉదయ్‌కుమార్ ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకొని మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న విద్యార్థి తల్లిదం డ్రులు అనీల్‌గౌడ్,సువర్ణమ్మలు ఇంట్లో ఫ్యాన్‌కు వెలాడుతున్న ఉదయ్‌ని చూసి నిర్ఘాం తులయ్యారు. అలాగే వారు ఉంటున్న ఇరుగుపొరుగుతో పాటు ఉదయ్ తోటి స్నేహి తులు అంతా వెంటనే అక్కడికి వచ్చి నిన్నటి వరకు అందరితో పలకిరించిన ఉదయ్ ఉదయమే శవమై కనిపించడంతో తీవ్రంగా విలపించారు. పరీక్షల్లో పాస్ కాక పోయిన అదే పరీక్షలను మళ్లీ కట్టుకొని పరీక్షలు రాయమని చెప్పామని తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమయ్యారు. ఈ విషయం తెలుసుకున్న కోడుమూరు పోలీసులువెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. అనంతరం శవం పోస్టు మార్టుం నిమ్మిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## వేగవంతంగా తిరుపతి రైల్వేస్టేషన్ అప్‌గ్రేడేషన్ పనులు



**తిరుపతి,ఏప్రిల్ 30ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం, యాత్రాస్థలం తిరుపతినగరంలో అంతర్జాతీయ స్థాయిలో రైల్వేస్టేషన్‌గా రూపాంతరం చెందడం, స్మార్ట్‌సిటీగా అడుగులు పడటంతో అదే స్థాయిలో తిరుపతి రైల్వేస్టేషన్‌ను 300 కోట్ల రూపాయల అంచనాతో అప్‌గ్రేడేషన్ పనులు చురుగ్గా సాగుతున్నాయి. వేగంగా జరుగుతున్న ఈ విస్తరణ పనులు 2025 ఫిబ్రవరినాటికి పూర్తిచేయాలని లక్ష్యంతో ప్రాజెక్టును నిర్వహిస్తున్నారు. ఇప్పటికే తిరుపతి యాత్రా స్థలం ప్రాధాన్యత, ప్రత్యేకత అవసరాల దృష్ట్యా రోజుకు 50వేలమంది వరకు యాత్రికులు 70 వరకు వివిధ రాష్ట్రాలు, ప్రాంతాల నుంచి నడిచే రైళ్ళలో చేరుకుంటున్నారు. రైళ్ళ సంఖ్య పెరగడం, ప్రయాణీకులైన యాత్రికుల సంఖ్య రెట్టింపవడంతో తిరుపతి రైల్వేస్టేషన్ విస్తరణ, సకల సదుపాయాలు, యాత్రికులకు సౌకర్యాలు కల్పించే దిశగా కేంద్రప్రభుత్వం దృష్టి సారించింది. ప్రత్యేకంగా 300 కోట్ల రూపాయలు నిధులు మంజూరుచేసింది.

ఇప్పటికే తిరుపతినగర నడిబొడ్డున ఉన్న రైల్వేస్టేషన్ ప్రాంగణానికి దక్షిణంవైపుగా కొత్తస్టేషన్ భవనాలు రానున్నాయి. జియోలాజికల్ సర్వే పూర్తిచేయడం, క్యాంప్ ఆఫీసు ఏర్పాటు ,కాంక్రీట్ ల్యాబ్ ,స్టోరేజీ షెడ్లు, రాబోయే స్టేషన్ భవనాల కోసం పునాదుల పనులు పూర్తయ్యాయి. వందశాతం బేస్మెంట్ పనులుపూర్తయ్యి, మిగిలిన పనులు వేగంగా సాగుతున్నాయి. గ్రౌండ్‌ఫ్లోర్ నుంచి రెండవ అంతస్తు వరకు పిల్లర్ల నిర్మాణం పనులు పురోగతిలో ఉన్నాయి.రోజుకు 24లక్షల లీటర్లసామర్థ్యంతో మురుగునీటి శుద్ధి ప్లాంట్ నిర్మాణం పనులు 30శాతం పూర్తిచేశారు. ఈ పనుల నిర్మాణంలో మరింత నాణ్యత, అప్రమత్తత పాటించేలా తిరుపతిరైల్వే స్టేషన్ డైరెక్టర్ కుప్పాల సత్యనారాయణ ప్రత్యేక చోరవ తీసుకున్నారు. దక్షిణమధ్యరైల్వేజనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్‌జైన్ కూడా ఈపనులను ఇటీవలే పర్యవేక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు. తిరుపతి ప్రపం చ ప్రఖ్యాతిగాంచిన పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతుండటంతో మోడల్ రైల్వేస్టేషన్‌గా అప్‌గ్రేడేషన్ పనులు నిర్ణీత గడువులోపు పూర్తిచేస్తామని సత్యనారాయణ తెలిపారు.

## నడికుడి - శ్రీకాళహస్తి రైలు మార్గానికి 86.95 కోట్లు నిధులు

### విజయవాడ డివిజన్‌లో భారీగా ఫుట్ ఓవర్‌బ్రిడ్జిలు

### 63.92 కోట్లతో గుంటూరు, తెనాలితో సహా 8 బ్రిడ్జిలు నిర్మాణం

**రాజంపేట అర్బన్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** నడికుడి – శ్రీకాళహస్తి కొత్త బ్రాడ్‌గేజ్ లైన్ పనుల్లో భాగంగా స్టేషన్ భవనాల నిర్మాణానికి 86.95 కోట్ల నిధులు కేటాయిస్తూ దక్షిణమధ్య రైల్వే నిర్ణయించింది. ఈ రైలుమార్గంలో పనులు చేపట్టేందుకు టెండర్లను కూడా ఆహ్వానించింది. దేగలకొండ క్రాసింగ్‌స్టేషన్, దర్శి క్రాసింగ్ స్టేషన్, రాజంపల్లె, మల్లవరం, పొదిలి, గౌతువారిపల్లె, గార్లపేట, కనిగిరి క్రాసింగ్‌స్టేషన్‌లలో పనులు చేపట్టేందుకు 86.95 కోట్లతో తాజాగా టెండర్లు పిలిచారు. ఈ నిధులతోనే ఫ్లాట్‌ఫాం, పెన్సింగ్‌వాల్, సబ్‌వే, కాంపౌండ్‌వాల్ పనులను కూడా చేపడతారు. అలాగే అమృత్‌భారత్ ప్రాజెక్టు కింద 63.92 కోట్ల వ్యయంతో ఫుట్ ఓవర్‌బ్రిడ్జిలను విజయవాడ డివిజన్‌లో నిర్మించాలని నిర్ణయించారు. అలాగే అనకాపల్లె, నడదవోలు, తాడేపల్లెగూడెం, తెనాలి, సింగరాయకొండ, గుంతకల్ డివిజన్‌లో కడప, గుంటూరు డివిజన్‌లో రేపల్లె, దొనకొండల్లో 63.92 కోట్ల వ్యయంతో ఫుట్ ఓవర్‌బ్రిడ్జిలను నిర్మిస్తారు. ఈ పనులకు కూడా తాజాగా దక్షిణమధ్య రైల్వే టెండర్లు పలిలిచింది. అమృత్‌భారత్ ప్రాజెక్టు, రైల్వే అభివృద్ధి పనులకు వరంగా మారింది.

# ప్రజలను జాగృతం చేసిన 'మన్‌కీ బాత్'

### గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్

**విజయవాడ,ఏప్రిల్30,ప్రభాతవార్తప్రతినిధి:**సామాన్యులను అనేక అవసరంశాలపై ప్రధాని నరేంద్రమోడీ మన్ కీ బాత్ కార్యక్రమం ద్వారా నేరుగా మాట్లాడి, చైతన్యపరిచారని ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ వ్యాఖ్యానించారు.మన్‌కీబాత ప్రధానిని ప్రజలకు దగ్గరకు చేసిన ఒక మంచి కార్యక్రమన్నారు.ప్రజల మనోభావాలను విశ్లేషించుకునేందుకు ప్రధాని ఈ కార్యక్రమాన్ని మహోత్తరంగా నిర్వహించారన్నారు. ఆదివారం రాజ్‌దర్బర్ హాల్‌లో ప్రధాని 100వ మన్‌కీబాత్ ప్రత్యేక ప్రదర్శన జరిగింది.పరిమిత సంఖ్యలో ఎంపిక చేసిన అతిథులు ఈ కార్యక్రమానికి ఆహ్వానించబడ్డారు.ఈ ప్రత్యేక ప్రదర్శనకు హాజరైన గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ మన్‌కీబాత్ ద్వారా ప్రజల్లో చైతన్యం కలిగించడంలో ప్రధాని నరేంద్రమోడీ సఫలమయ్యారన్నారు.ఈ కార్యక్రమం ఎంతో స్ఫూర్తిదాయకంగా జరుగుతుందన్నారు. దేశం ఇప్పుడు ఎదుర్కొంటున్న వివిధ సవాళ్ళను ఎలా అధిగమించాలో ప్రధాని వివరిస్తున్నారన్నారు. కోవిడ్ సమయంలో ప్రధాని నిర్వహించిన మన్ కీ బాత్ కార్యక్రమం చాలా మందికి వ్యాక్సినేషన్ విషయంలో అవగాహన కలిగించిందన్నారు.ప్రజలకు ఏ విషయాలపై అవగాహన,జాగృతం అవసరమో అవే అంశాలపై ప్రధాని నరేంద్రమోడీ మాట్లాడటం సంతోషించదగిన విషయం అన్నారు.తాను సైతం తన ఆలోచనలకు మన్‌కీబాత్ ద్వారా మరింత పదును పెట్టగలిగానన్నారు.ఈ కార్యక్రమం 100 ఎపిసోడ్‌లు పూర్తి చేసుకోవడం సంతోషమన్నారు.



ఆదివారం మన్‌కీబాత్ ప్రత్యేక ప్రదర్శనకు వచ్చిన అతిధులను ఉద్దేశించి మాట్లాడుతున్న గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్

# స్వచ్ఛ తిరుమలలో అందరూ శ్రమదానం!

### చీపుర్లు పట్టి, చెత్తబుట్టలు ఎత్తి కార్మికులుగా ఉద్యోగులు

**తిరుమల,ఏప్రిల్ 30ప్రభాతవార్తప్రతినిధి:** ఎప్పుడూ హడావిడిగా తిరుగుతూ...కార్లలో ప్రయాణిస్తూ,ఏసి గదుల్లో ఉంటూ భక్తులకు సేవలందించడంలో క్రిందిస్థాయి సిబ్బంది చేత పనిచేయించుకునే అధికారులు,ఉద్యోగులు అందుకు భిన్నంగా ఆదివారం ఉదయం 7గంటల సమయంలో చేతుల్లో చీపుర్లు పట్టారు. మరో చేతిలో





చెత్తబుట్టలు ఎత్తుకుని కార్మికులుగా అవతారమెత్తారు. ఇంకేముంది తిరుమలకొండపై పూర్తిగా పద్మావతి విచారణ కార్యాలయాలు, ఎంబిసి గదుల కేటాయింపు ప్రాంతాలు,కాటేజీలు పరిసరాలు, వెంకన్న ఆలయం పరిసరాలు, సిఆర్ఒ ,రాంభగీచా ప్రాంతాలు, పిఎసిల వద్ద రోడ్లు, కాటేజీల గదుల వద్ద చెత్తాచెదారం ఊడుస్తూ కనిపించారు. సామాన్యభక్తులు బసచేసే గదులను శుభ్రం చేశారు. ఈ శ్రమదానంలో ఏకంగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, జెఇఒ సదాభార్గవి, వీరబ్రహ్మం,సివిఎస్ఒ నరసింహకిశోర్, ఎఫ్ఎసిఎఒ బాలాజీ, డిప్యూటీ ఇఒలు, సూపరింటెండెంట్‌లు, ఉద్యోగ సంఘాల నాయకులు,ఉద్యోగులు ఒకరేమిటి అధికారుల నుంచి అటెండర్‌ల వరకు దాదాపు ఐదువేలమంది చీపుర్లుచేతబట్టారు. తిరుమలఅంతటా శుభ్రం చేశారు. మురికికాలువలను శుభ్రం చేసి, ఇరుక్కుపోయిన చెత్తను,చెదారాలను తొలగించారు. ఇదంతా తిరుమలలో పారిశుధ్యకార్మికులుగా పనిచేసిన సులభ్‌కాంట్రాక్టుకు చెందిన 3వేలమంది ఏకంగా నిరవధిక సమ్మెచేయడంతో శ్రీవారి భక్తులకు ఎలాంటి ఆటంకం కలగకుండా పరిశుభ్రంగా ఉండేలా చేశారు. శ్రీవారి భక్తులే ఉద్యోగులకు భగవంతులుగా భావించే టిటిడి అధికారులు, ఉద్యోగులు తిరుమలలో అన్ని ప్రాంతాలను, స్థానికులుండే బాలాజీనగర్ వీధులను శుభ్రం చేశారు. ప్రతి ఒక్కరూ భాగస్వాములై సొంత ఇంటి పనిలా కార్యోన్ముఖులయ్యారు. అంతేగాక తిరుమలలో పారిశుధ్య నిర్వహణ కోసం ఇప్పటికే ఐదు ఏజెన్సీలకు వర్కుఆర్డర్ ఇచ్చామని, వీరు వివిధ జిల్లాలు,రాష్ట్రాల నుండి కార్మికులను సమీకరించి తీసుకు వస్తున్నారని ఇఒ ధర్మారెడ్డి తెలిపారు. వీరికి కనీస వేతనాలు, అన్ని సౌకర్యాలు కల్పించడంతోబాటు శ్రీవారి దర్శనం, సబ్సిడీపై లడ్డూప్రసాదాలు అందించేందుకు చర్యలు తీసుకుం టు న్నామన్నారు. ప్రస్తుతం భక్తులకు ఏమాత్రం ఇబ్బంది లేకుండా టిటిడి అధికారులు, ఉద్యోగులు, శ్రీవారిసేవకులు పారిశుధ్య పనుల్లో పాల్గొంటున్నామని చెప్పారు. కష్ట సమయంలో టిటిడి యాజమాన్యానికి సహకరించిన ఉద్యోగులకు, మీడియా మిత్రులకు, మీడియా యాజమాన్యాలకు, శ్రీవారి సేవకులకు కృతజ్ఞతలు తెలిపారు. కాగా తిరుమలలో పారిశుధ్యం నిర్వహణకు కార్మికులుగా మారి శ్రమదానం చేసిన అధికారులు, ఉద్యోగుల విషయం ఇప్పుడు రాష్ట్రంలోనేగాక ఇతర రాష్ట్రాల్లో ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులకు ఒక మేల్కొలుపుగా మారింది. టిటిడిలో అధికారులు, సిబ్బంది, ఉద్యోగుల సేవలను వేలాదిమంది భక్తులు అభినందించారు.

# ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో రాజీలేదు :సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి విషయంలో ఎలాంటి పరిస్థితులున్నా వాటితో రాజీపడే ప్రసక్తే లేదని, ప్రజలకు మేలుచేసేందుకే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అహరహం శ్రమిస్తున్నారని ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని ఆర్టీసి కాలనీలో ఎంపి నిధులు రూ.70 లక్షలతో చేపడుతున్న స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్ర భవన నిర్మాణానికి ఆదివారం ఉదయభాను శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివద్ధి క్రమంలో చిల్లకల్లు రోడ్డులో దాదాపు రూ.3 కోట్ల టిటిడి నిధులతో కళ్యాణ మండపం నిర్మిస్తున్నామని, అలాగే కోదాడ రోడ్‌లో 74 సెంట్లజిల్లాపరిషత్ స్థలంలో షాదీఖానా ఏర్పాటుచేస్తున్నామని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోవుండగా నిర్లక్ష్యం చేసిన ప్రజల అవసరాలను గుర్తించి వాటిని ప్రాధాన్యతా క్రమంలో నిర్మాణాత్మకంగా చేపడుతున్నామని అన్నారు.

**పద్మశాలీల కమ్యూనిటీ భవనానికి స్థలం కేటాయిస్తాం:** జగ్గయ్యపేట పట్టణంలో పెద్ద సంఖ్యలోవున్న పద్మశాలీల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం పూర్తి సహాయ, సహకారాలను అందిస్తుందని, వారు కోరిన విధంగా కమ్యూనిటి భవనానికి 25 సెంట్ల స్థలాన్ని ఏర్పాటుచేస్తామని ప్రభుత్వవిప్ ఉదయభాను వాగ్ధానంచేశారు. ఆదివారం సంఘ నాయకులు ఉదయభానును కలుసుకుని వినతిపత్రం సమర్పించి శ్మశాన స్థలంలో అవసరాలను గుర్తించి వాటి నిర్మాణానికి రూ.35 లక్షల నిధులు మంజూరుచేయించాలని కోరారు. స్పందించిన ఉదయభాను తక్షణమే రూ.20 లక్షల నిధులు మున్సిపాల్టీ ద్వారా కేటాయిస్తామని, అందకు అవసరమైన అంచనాలను రూపొందించాలని మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్రకు సూచించారు. కమ్యూనిటీ భవన ఏర్పాటుకు చిల్లకల్లు మార్గంలో స్థలం ఏర్పాటుచేసేందుకు కృషి చేస్తానన్నారు. ఉదయభాను సానుకూల స్పందనపై సంఘ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.



ఎంఎల్ఏ సామినేని ఉదయభానుకు వినతి పత్రం అందజేస్తున్న జగ్గయ్యపేట పద్మశాలీ సంఘ నాయకులు

కాగా ఈకార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్ ఛైర్మన్ తుమ్మల ప్రభాకర్, పద్మశాలీ సంఘ అధ్యక్షులు వెలిమేటి చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి భారత జగన్, సంఘ ప్రతినిధులు నక్కా రాములు, మేకా వెం కటేశ్వర్లు, చెరుపల్లి నాగరాజు, గోసిక శ్రీనివాసరావు, కర్నాటి రాజేశ్వరి, బొడ్డు వెం కటలక్ష్మి, అల్లి రవిచంద్, మెటికల శ్రీనివాసులు, అల్లి లక్ష్మీకిషోర్, యలదండి శ్రీనివాసరావు, సంగెపు రాజశేఖర్, కుప్పడపు సురేష్, పొట్టాబత్తిన రఘునాధ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజస్థాన్ రాయల్స్‌పై ముంబయి ఇండియన్స్ విక్టరీ

### ఆరు వికెట్ల తేడాతో రాజస్థాన్ ఓటమి

**ముంబయి:** ఐపిఎల్ 2023 సీజన్‌లో 43వ మ్యాచ్ అత్యంత ఉత్కంఠభరితంగా సాగింది. రాజస్థాన్ రాయల్స్‌తో ముంబయి ఇండియన్స్ తలపడిన మ్యాచ్ ఆద్యంతరక్తికట్టించింది. తొలుత బ్యాటింగ్‌చేసిన రాజస్థాన్ రాయల్స్ జట్టు ఏడు వికెట్ల నష్టానికి 212 పరుగులు భారీ స్కోరు నమోదుచేసింది. రాయల్స్ యంగ్ ఓపెనర్ యశస్విజైస్వాల్ 62 బంతుల్లోనే సెంచరీ బాదేశాడు. 124 పరుగులుచేసి మూడో యువ బ్యాటర్‌గా నిలిచాడు. మొత్తం 16 ఫోర్లు, ఎనిమిది సిక్స్‌లు సాధించి ఐపిఎల్ చరిత్రలోనే అత్యంత పిన్నవయస్కుడిగా నిలిచాడు. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్‌చేపట్టిన రాజస్థాన్ జట్టు ఏడు వికెట్ల నష్టానికి 212పరుగులుచేసింది. కాగా లక్ష్యఛేదనలో ముంబయి ఇండియన్స్ నాలుగు వికెట్ల నష్టానికి 214 పరుగులు చేసి ఫ్యాన్స్ ఉత్కంఠ మధ్య మ్యాచ్‌ను గెలిచింది. నిర్ణీత 20 ఓవర్లలో మూడు బంతులు మిగిలి ఉండగానే ముంబయి ఇండియన్స్ విజయం సాధించింది. ఇక రాజస్థాన్ టీమ్‌లో జైశ్వాల్ తప్ప మిగిలినవారు ఎవ్వరూ కూడా కనీసం చెప్పుకోదగిన స్కోరునమోదుచేయలేకోయారు. ముంబయి ఇండియన్స్ బౌలర్లలో అర్షద్‌ఖాన్ మూడు వికెట్లుతీస్తే పియూష్ చావ్లా రెండు జోఫ్రా ఆర్చర్ రిలే మెరాడిత్‌లు చెరొక వికెట్‌తీసారు. ఐపిఎల్ 2023సీజన్‌లో ఇప్పటికే కోల్‌కత్తా నైట్‌రైడర్స్ బ్యాటర్ వెంకటేశ్ అయ్యర్ 104, సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓపెనర్ హ్యారీబ్రూక్ 100 సెంచరీలుసాధించారు. ఇపుడు అదేకోవలోకి యశస్విజైశ్వాల్‌చేరాడు. రాయల్స్ కెప్టెన్ సంజుశాంసన్ ముందు బ్యాటింగ్ ఎంచుకున్నాడు. దాంతో జైశ్వాల్‌తో కలిసి ఇన్నింగ్‌న ప్రారంభించిన జోస్‌బట్లర్ 18 పరుగులు మాత్రమేచేసాడు. తర్వాత వచ్చిన కెప్టెన్ సంజుశాంసన్ 14, దేవదత్ పడిక్కల్ రెండు, జేసన్ హోల్డర్ 11 సిమ్రాన్ హెట్మెయిర్ ఎనిమిది, ధ్రువ్‌జురేల్ రెండు వరుసగా తక్కువ స్కోర్లకే క్రీజును వీడివెళ్లారు. ఒక ఎండ్‌లో వికెట్లు పడుతున్నా చివరివరకూ పట్టుదలతోక్రీజులో నిలిచిన జైస్వాల్‌మరింత దూకుడుగా ఆడి జోఫ్రా ఆర్చర్‌కి బ్యాక్‌టుబ్యాక్ సిక్సర్లు బాదాడు. సహచరులనుంచి లభించిన కొద్దిపాటిసాయంతోనే రాజస్థాన్‌కు అత్యంత మెరుగైన స్కోరును అందించాడు. జైశ్వాల్ ఈమ్యాచ్‌లో అత్యంత పిన్నవయసులోనే సెంచరీచేసిన నాలుగోప్లేయర్‌గా నిలిచాడు. 21 ఏళ్ల 123రోజుల జైశ్వాల్ కంటే ముందు మనీశ్‌పాండే టాప్‌లో ఉన్నాడు. మనీశ్ 19 ఏళ్లవయసులోనే శతకం బాదాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో ఆడకుండానే సెంచరీ బాదేసిన ఐదో ప్లేయర్‌గా కూడా జైస్వాల్ నిలతిచాడు. అలాగే ముంబయి పై రాజస్థాన్ టీమ్‌చేసిన అత్యధిక స్కోరు ఇదేకావడం గమనార్హం.



# కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం తథ్యం!

### ఎన్నికల పరిశీలకుడిగా పిసిసి కోఛైర్మన్ చిట్టిబాబు



**తిరుపతి,ఏప్రిల్ 30ప్రభాతవార్తప్రతినిధి:** కర్ణాటక రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఆ రాష్ట్రప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించి, అభ్యర్థులను గెలిపిస్తారని ఆంధ్రప్రదేశ్ పిసిసి ఎస్సీసెల్ విభాగం కో ఛైర్మన్ గౌడపేరు చిట్టిబాబు ఆకాంక్షించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు తధ్యమని జోస్యం చెప్పారు. కర్ణాటక ప్రజలకు మాయమాటలు చెబుతున్న బిజెపికి ఘోరపరాజయం తప్పదని అన్నారు. తిరుపతికి చెందిన పిసిసి ఎస్సీసెల్ కో ఛైర్మన్ చిట్టిబాబును కర్నాటక ఎన్నికలకు దేవనహళ్ళి ఎస్సీ అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడిగా నియమిస్తూ ఏఐసిసి ఎస్సీ విభాగం ఛైర్మన్ రాజేష్ లిలోతియా ఉత్తర్వులు ఇచ్చారు. బిజెపి కేంద్రంలో, కర్నాటలో అధికారం చేపట్టిన తరువాత పేదల సంక్షేమాన్ని,ముఖ్యంగా దళితులను విస్మరించిందని ఆరోపించారు. కేవలం బడా కార్పొరేటర్లకు అండగా నిలిచి వారికి అనుకూలంగా నిర్ణ యాలు తీసుకుంటూ అధికార దుర్వినియోగానికి పాల్పడిందన్నారు. కాంగ్రెస్‌పార్టీకి ప్రజల్లో వస్తున్న ఆదరణ, అభిమానం చూసి తట్టుకోలేక పార్టీ జాతీయనాయకుడు రాహుల్‌గాంధీపై కక్షసాధింపు చర్యలకు ఉపక్ర మించిందని వాపోయారు. నిత్యావసర వస్తువుల ధరలు, పెట్రోల్‌డీజిల్ ధరలు పెంచి ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నారని మండిపడ్డారు. దీనిపర్యవసానంగా కర్నాటక ఎన్నికల్లో బిజెపి ఓటమిని మూటగట్టు కోనుందని చిట్టిబాబు జోస్యం చెప్పారు. దేవనహళ్ళిలో అన్ని వర్గాల ప్రజలను కలుసునిపనిచేసి కాంగ్రెస్ గెలుపు సునాయాసమయ్యేలా విస్తృత ప్రచారం చేస్తామని అన్నారు. పిసిసి ఎస్సీవిభాగం ఛైర్మన్ సాకేశంకర్, మాజీ ఛైర్మన్ కొరివి వినయ్‌కుమార్ సహకారంతో కర్నాటక ఎన్నికల్లో తెలుగు ఓటర్లను కాంగ్రెస్ ఆకట్టుకుంటుందన్నారు.



షేక్ కరిముల్లాను సత్కరిస్తున్న నిర్వాకులు

## ప్రేమతత్వమే సాహిత్యం అంతిమ లక్ష్యం కావాలి

### ఆంధ్రప్రదేశ్ ముస్లిం రచయితల సంఘం వ్యవస్థాపకుడు, కవి షేక్ కరిముల్లా

**గుంటూరు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగు సాహిత్యంలో ఎన్నో రకాల వాదాలున్నప్పటికీ అంతిమంగా కవుల లక్ష్యం మనిషితనం, మానవత్వమేనని సుప్రసిద్ధకవి, ఆంధ్రప్రదేశ్ ముస్లిం రచయితల సంఘం వ్యవస్థాపకుడు షేక్ కరిముల్లా అన్నారు.నవ్యాంధ్ర రచయితల సంఘం, డాక్టర్ పట్టాభి కళా పీఠం ఆధ్వర్యంలో ఆదివారం బ్రాడీపేట సర్వీసు హెల్త్ ఆర్గనైజేషన్ సమావేశ మందిరంలో శ్రీశ్రీ జయంతి -మేడే సందర్భంగా 'కవిమిత్రుల కలయిక-కవి సమ్మేళనం' కార్యక్రమం జరిగింది.. ముఖ్యఅతిథిగా కరిముల్లా మాట్లాడారు. ప్రేమను ,ప్రేమతత్వాన్ని మించి గ్రంథం కానీ మత గ్రంథం కానీ లేదన్నారు. ఎదుటి వ్యక్తి యొక్క మనసుని ముక్కలు చేయటం ప్రేమతత్వం కాదన్నారు. నేడు సాహిత్యరంగంలో ప్రేమతత్వం కంటే ఇగోయిజమే ప్రధానపాత్ర పోషిస్తోందన్నారు. ముక్కలవుతున్న సమాజాన్ని కలిపి కుట్టాల్సిన సాహిత్యరంగమే దురదృష్టవశాత్తూ కులాలుగా మతాలుగా చిలికిపోతున్న విపత్కర పరిస్థితులను చూడాల్సి వస్తోందన్నారు.. కవులు, రచయితలు కులాల దగ్గర మతాల దగ్గర ఆగిపోకూడదని అన్నారు. సర్వమానవ సౌభ్రాతృత్వమే సాహిత్యం అంతిమ లక్ష్యం కావాలన్నారు. శ్రీశ్రీ కలలుగన్న సామ్యవాదం అదేనన్నారు.. సీనియర్ జర్నలిస్టు నిమ్మరాజు చలపతిరావు మాట్లాడుతూ, తెలుగు భాష అంతరించిపోతున్న తరుణంలో కవులు, రచయితలు భాషకోసం ఉద్యమాలు చేయాల్సి ఉందన్నారు.. సాహిత్యకార్యక్రమాలకు విద్యార్థులు రాలేకపోతున్నారని అన్నారు. కాబట్టి రచయితల సంఘాలు విద్యార్థుల దగ్గరకే కార్యక్రమాలను తీసుకెళ్లాలన్నారు.. శ్రీశ్రీ బంధువు, రచయిత,కవి డాక్టర్ రమణ యశస్వి మాట్లాడుతూ, శ్రీశ్రీ అనే రెండక్షరాలు సమసమాజ నిర్మాణానికి ఎక్కుపెట్టిన రెండు బాణాలు అన్నారు. సమాజాన్ని నిరంతరం కాపలా కాసేరక్షణ కవచాలని అన్నారు. కార్యక్రమంలో కాలంసాక్షిగా' షేక్ అబ్దుల్ హకీమ్ రాసిన అబాబీలు నూతన కవితా ప్రక్రియ పుస్తకాన్ని సుప్రసిద్ధ కవయిత్రి షేక్ బషీరున్నీసాబేగం సమీక్షించారు.. తొలుత బండికల్లు జమదగ్ని స్వాగతం పలికిన సభకు నవ్యాంధ్ర రచయిత సంఘం గుంటూరుజిల్లాశాఖ అధ్యక్షుడు డాక్టర్ తూములూరి రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షత వహించారు. సీనియర్ జర్నలిస్టు బండారు సురేష్ శ్రీశ్రీ రాసిన' కవితా ఓ కవితా' పూర్తి కవితను చూడకుండా చదివి సభికుల్ని ఆశ్చర్యపరిచారు. అనంతరం జరిగిన కవి సమ్మేళనంలో షేక్ బషీరున్నీసాబేగం, తాటికోల పద్మావతి, పింగళి భాగ్యలక్ష్మి, విజయ్ గోలి, అనిల్ దార్వేముల, బషీర్, ఖాదర్ బాషా, అబ్దుల్ హకీం జానీ తదితర కవులు శ్రీశ్రీగురించి, శ్రీశ్రీ సాహిత్యం గురించి కవితలు విన్పించారు. అనంతరం ముఖ్యఅతిథి షేక్ కరిముల్లాను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు.

## ఆదిరెడ్డి కుటుంబానికి టిడిపి అండగా నిలుస్తుంది

### కాకినాడ జిల్లా పార్లమెంటు టిడిపిఅధ్యక్షుడు జ్యోతుల నవీన్‌కుమార్, హరీష్ బాలయోగి

**రాజమహేంద్రవరం బ్యూరో, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** ఆదిరెడ్డి అప్పారావు, వాసు కుటుంబానికి అన్ని విధాలా తెలుగుదేశం పార్టీ అండగా నిలుస్తుందని కాకినాడ జిల్లా పార్లమెంటు టిడిపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్‌కుమార్, అమలాపురం పార్లమెంటు టిడిపి ఇంచార్జి హరీష్ బాలయోగి అన్నారు. ఆదిరెడ్డి భవానిని పరామర్శించి అధైర్యపడవద్దని అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. అనంతరం సిఐడీ కార్యాలయం వద్దకు చేరుకుని పరిస్థితిపై ఆరా తీశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి నేతలు ఆదిరెడ్డి అప్పారావు, వాసులది అందరికీ తెలిసిన చిట్‌ఫండ్ వ్యాపారమేనని రాజమండ్రిలో బలమైన నాయకుడుగా ఆదిరెడ్డి కుటుంబం నిలుస్తుండటంతో చూసి ఓర్వలేక అక్రమ అరెస్టులు చేసారని విమర్శించారు. అరెస్టులతో ప్రజాభిమానాన్ని విడదీయలేరని దుయ్య బట్టారు. సీఎం జగన్ అభివృద్ధిని ప్రక్కన పెట్టి ప్రతిపక్ష నేతల అరెస్టులతోనే ప్రభుత్వాన్ని నడుపుతున్నారని డైరక్షన్ అంతా సజ్జలతోనే నడుస్తోందని జగన్ రెడ్డికి హోంమంత్రికి పాలనతో సంబంధం లేదని అంతా సజ్జలమయం అన్నారు. చంద్రబాబు, లోకేష్ సభలకు వస్తున్న జనాన్ని చూసి ఓర్వలేకే అక్రమ అరెస్టులతో భయపెట్టాలని జగన్‌రెడ్డి ఆలోచన అని ఆరోపించారు. నవీన్ వెంట కాకినాడ పార్లమెంట్ ఉపాధ్యక్షుడు కోర్పు సాయితేజ, తదితరులు ఉన్నారు.



1-5Pg4 :Layout 1 5/1/23 12:45 AM Page 1



వార్త

అర్హత లేనివారే పొగడ్తలంటే అత్యాశపడతారు.

-ప్లూటార్క్

# తెగని వివాదం 'డోక్లాం'

భారత్, చైనా, భూటాన్ దేశాలమధ్య కీలకంగా ఉన్న డోక్లాం ఇపుడు మూడు దేశాలమధ్య కేంద్ర బిందువుగా మారింది. ఐదేళ్లక్రితం ఇదే ప్రాంతంలో భారత్, చైనా సైన్యం మధ్య 72 రోజులపాటు నెలకొన్న ఉద్రిక్తతలు, ప్రతిష్టంభన ఆపై ఇరుసేనలు వెనుదిరిగిన సంఘటన ఇప్పటికీ అంతర్జాతీయ చిత్రపటంపై కొనసాగుతూనే ఉంది. ఇపుడు ఆ ప్రాంతం స్వాధీనంకోసం భూటాన్‌తో ఉన్న సరిహద్దు ఒప్పందంపై పరిష్కారంచేసుకోవాలంటూ భూటాన్‌పై చైనా ఒత్తిడిని పెంచుతోంది. ఈ ఒత్తిడివల్ల ఇపుడు భూటాన్ భారత్‌ను ఒప్పించాల్సి వస్తోంది. అయితే అందుకు భారత్ అంగీకరించే అవకాశం ఎంతమాత్రంలేదు. ఎందుకంటే డోక్లాం ఉన్న ప్రాంతం ఈ మూడుదేశాలకు కీలకమైన ప్రాంతంలో ఉంది. ఈ ప్రాంతంనుంచి ఎవ్వరైనాసరే సిలిగురి కారిడార్ మీదుగా భారత్‌లోకి సులువుగా ప్రవేశించవచ్చు. ఇప్పటికే భారత్‌ను నలువైపులా దిగ్బంధం చేయాలన్న కుట్రలతో నిలువెల్లా కసరత్తులు చేస్తున్న డ్రాగన్ ఇపుడు డోక్లాం సరిహద్దు ప్రాంతంపైనే ఎక్కువ ఫోకస్‌పెట్టిందంటే అటు భూటాన్, ఇటు భారత్‌కు అంతర్గత భద్రత ముప్పు ఎదురవుతుందని చెప్పడంలో ఎలాంటి సందేహంలేదు. ఇప్పటికే భూటాన్, భారత్‌లోని అరుణాచల్‌ప్రదేశ్‌ప్రాంతాలు తమవేనని చెపుతున్న చైనా మేమే వాటికి స్వయంప్రతిపత్తిని కల్పించామని కల్లబొల్లి వాదనలు వినిపిస్తోంది. దక్షిణచైనా భూభాగంలోనిదే అరుణాచల్‌ప్రదేశ్ అంటూ అంతర్జాతీయ వేదికలపై వల్లె వేస్తోంది. అయినా కూడా భారత్ ఇస్తున్న ప్రతిఘటనలతో చైనా అవకాశం కోసం నక్కిఉంటోంది. ఇపుడు సరిహద్దు ఒప్పందం జరగాలంటే భూటాన్ భారత్‌ను ఒప్పించాల్సి ఉంటుంది. అత్యంత మిత్రదేశంగా కొనసాగుతున్న భూటాన్‌కు లక్షల మిలియన్ డాలర్ల ఆర్థిక సైనిక సాయం అందిస్తున్న భారత్ డోక్లాం సరిహద్దు చైనాకు వెళుతుందంటే ససేమిరా అంగీకరించదన్నది తెలిసిందే. అందుకోసమే ఇపుడు భూటాన్‌పైనే ఒత్తిడిపెంచి చాపకిందనీరులా డ్రాగన్ తన కుయుక్తులను ప్రయోగిస్తోంది. డోక్లాంకు సమీపంలోనే భారత్‌లోని ఈశాన్య ప్రాంతంలో కీలకమైన సిలిగురి కారిడార్ ఉంది. ఈ సరిహద్దును వదిలేస్తే భారత్‌కు అంతర్గతముప్పు ఎదురవుతుంది. భారత ప్రధాన భూభాగాన్ని ఈశాన్య రాష్ట్రాలతో కలిపేలా 22 కిలోమీటర్ల నిడివికలిగిన ఈ కారిడార్‌పైనే ఇపుడు డ్రాగన్ దృష్టి మళ్లించింది. అందుకోసమే ఇపుడు భూటాన్‌పై సరిహద్దు పరిష్కారంకోసం ఒత్తిడిని పెంచుతోంది. సరిహద్దుసమస్య అనేది మూడుదేశాల సమస్య అని, రెండు పెద్దదేశాలు కలిసివస్తేనే ఈ సమస్యకు పరిష్కారం అవుతుందని ఇటీవలే భూటాన్‌ప్రధాని లోటే త్సేరింగ్ వెల్లడించిన సంగతి తెలిసిందే. 50ఏళ్లనుంచి చైనా భూటాన్‌ల మధ్య ఈ చర్చలు కొనసాగుతూనే ఉన్నాయి. అంతేకాకుండా చైనా తమభూభాగంలోకి రాలేదంటూ వెనకేసుకు వచ్చిన భూటాన్‌ప్రధాని వ్యాఖ్యలు భారత్‌ను కలవరపెట్టాయి. చైనాకు దగ్గరవుతున్నట్లుగా ఆయన వ్యాఖ్యలున్నాయి. దీనితో డోక్లాం ట్రైజంక్షన్ పరంగా భూటాన్ తన వాదనలను బలంగా వినిపించడంలేదని భారత్‌లోని విదేశాంగ నిపుణులుసైతం పేర్కొంటున్నారు. గతంలో కూడా 1996లో చైనా భూటాన్‌ల మధ్య సరిహద్దుం ఒప్పందం దాదాపుగా ఖరారయినట్లే భావించారు. డోక్లాం పరంగాభారత్ జోక్యంతో ఆ ఒప్పందం ఆనాడు నిలిచిపోయింది. భూటాన్ పరిసరాల్లో 3488 కిలోమీటర్ల సరిహద్దు ఉందని భారత్ చెపుతోంటే రెండువేల కిలోమీటర్ల సరిహద్దు ఉందని చైనా వాదిస్తోంది. ఇరుదేశాల సరిహద్దు లద్దాక్ నుంచి మొదలై అరుణాచల్‌ప్రదేశ్‌వరకూ ఉంది. అరుణాచల్ ప్రదేశ్‌ను చైనా తమ పరిధిలోని దక్షిణ టిబెట్ అని ఈప్రాంతంపూర్తిగా మాదేనంటూ చెపుతున్న చైనాతరచూ వాదనలకు సైతం దిగుతోంది. 1949లోనే భారత్ భూటాన్‌లు ప్రత్యేక ఒప్పందంపై సంతకాలుచేస్తూ భారత్ భద్రత అంశాలను కూడా వీటిలో చేర్చారు. 2007లో చేసిన సవరణ ఒప్పందం భూటాన్‌కు విదేశాంగవిధానం, సైనిక కొనుగోళ్లపరంగా స్వేచ్ఛను పొందుపరిచారు. భూటాన్ బలగాలకు భారత సైనికులు ఇప్పటికీ శిక్షణ ఇస్తూనే ఉంటారు. ఆదేశ ప్రధాన మిలిటరీ కేంద్రం డోక్లాంకు 20 కిలోమీటర్లదూరంలోని 'హా' పట్టణంలోనే ఉంది. డోక్లాంపై భారత్ చూసీచూడనట్లుంటే భూటాన్ చైనాతో ఒప్పందానికి సై అంటుంది అందువల్ల అలాంటి ఒప్పందానికి ఆస్కారమే లేదని భారత్ ఇప్పటికీ చేస్తున్న వాదనలను అలాగే కొనసాగిస్తే తప్ప మన అంతర్గత భద్రత మరింత పటిష్టం కాబోదని స్పష్టంఅవుతోంది. అందువల్ల డోక్లాం నిర్వహణ అనేది భూటాన్‌కే వదిలేస్తే చైనా పరం అయిపోతుందన్నది నగ్నసత్యం అందుకోసమే అక్కడ భారత్ తన బలగాలను మోహరించింది. ఆనాడు భూటాన్ సైనిక మద్దతు కోరడంవల్లనే డోక్లాం ట్రైజంక్షన్‌లో భారత్ సైనికులు తమ సాహసాన్ని ప్రదర్శించగలిగారు. తూర్పు లడక్‌లో కూడా ఇదేపరిస్థితిని చైనా తెచ్చినప్పటికీ శిక్షణ పొందిన మన వీర జవాన్ల సాహసంతో డ్రాగన్ మూకలు వెనుదిరగక తప్పలేదు. ఒకపక్క తైవాన్ మరోపక్క అరుణాచల్‌ప్రదేశ్ ఇపుడు భూటాన్ ఇలా సరిహద్దులను చెరిపేసే ప్రక్రియకు చైనా అత్యంత ప్రాధాన్యతనిస్తుండటం పొరుగుననే ఉన్న భారత్‌లాంటి దేశాలకు ప్రమాదమే. నిత్యం ఇప్పటికీ సరిహద్దు వివాదాలతో రెండు దేశాలు పరస్పరం వాదులాడుకుంటున్న నేపథ్యంలో ఇపుడు డోక్లాం జంక్షన్ కోసమే సరిహద్దు వివాదంపై ఒప్పందానికిపట్టుబడుతున్న చైనా ఆ జంక్షన్ సాధించుకున్నదంటే అటు భూటాన్, ఇటు భారత్‌కు సైతంఎంతోముప్పు కలుగుతుందనడంలో ఎలాంటి సందేహంలేదు. అదేజరిగితే ఈశాన్యప్రాంతంలోని సిలిగురి కారిడార్‌కు మరింతగా భద్రతపెంచుకోవాలి. సైనిక బలగాలను మరింతగా మోహరించాలి. అరుణాచల్‌ప్రదేశ్ సరిహద్దుప్రాంతంలో భారత్‌మరింతగా బలగాలను మోహరించి అంతర్గతభద్రతను మరింతగా కట్టుదిట్టం చేసుకోవాల్సిన అవసరాన్ని సూచిస్తోంది.

నిరంతరం ఎదుటివారి మెప్పుకోసం తాపత్రయపడేవాడు తన సహజగుణాలు, మనశ్శాంతి కోల్పోతాడు.



ఖాండేకర్

పుస్తక పఠనానికి మించిన చౌకైన వినోదం, కలకాలం నిలిచే ఆనందం మరొకటి లేదు.



రవీంద్రనాథ్ ఠాగూర్

## ప్రజావాక్కు



### చెప్పడానికేనా నీతులు?

అవినీతి అంతం మా పంతం అంటూ 2014లో అధికారంలోకి వచ్చింది బిజెపి. అప్పటి నుంచి ఈ మాట చెబుతూ కాంగ్రెస్ పార్టీతో ఒక ఆటాడుకుంటూ వినోదిస్తోంది. దాన్నో అవినీతి పార్టీగా ముద్ర వేయడంలో విజయం సాధించింది. కాంగ్రెస్ పార్టీని బలహీనపరచి మరో విజయం సాధించింది. క్రమక్రమంగా వివిధరాష్ట్రాల్లో అధికారంలోఉన్న ప్రాంతీయ పార్టీలను కూడా బలహీనపరిచే ప్రయత్నాలను మొదలు పెట్టింది. వాటినే అవినీతి పార్టీలంటూ ప్రచారం చేస్తోంది. ఏదో ఒక సాకు చూపుతూ ప్రతిపక్ష ప్రభుత్వాలకు చెందిన మంత్రులను, ఎమ్మెల్యేలను, ఎంపిలనుఇబ్బందులకు గురిచేస్తోంది. అరెస్టులు చేయిస్తోంది. అయితే అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా చెప్పుకునే జగన్మోహన్ రెడ్డి జోలికి మాత్రం వెళ్లడం లేదు. ఆయన్ని పల్లెత్తు మాట అనటంలేదు. అరవింద్ కేజ్రీవాల్‌లాగా ధిక్కార ధోరణిని ప్రవర్తించి ఉంటే జగన్ పని ఎప్పుడో అయిపోయి ఉండేది. ఆయనమరోసారి కటకటాల వెనక్కి వెళ్లవలసి వచ్చేది. అదానీ, అంబానీలే కాదు జనగన్ లాంటి కోటీశ్వరులెందరో మోడికి స్నేహితులు. ఇదే జగన్‌కు క్షేమం.

-మిథునం, హైదరాబాద్

### బస్సుల కొరతను తీర్చాలి

తెలంగాణ బార్డర్ గ్రామాలలో బస్సుల కొరత అధికంగా వేధిస్తున్నది. ఉమ్మడిగా ఉన్నప్పుడు తెలంగాణ బార్డర్ గ్రామాలలో ఆంధ్రప్రదేశ్ బస్సులు ఎక్కువ సంఖ్యలో తిరిగేవి. తెలంగాణ ఏర్పడిన తరువాత ఆంధ్రప్రదేశ్ బస్సులు బార్డర్ గ్రామాలలో తిప్పడంలేదు. ఇక తెలంగాణబస్సులు తిరుగుతున్నప్పటికీ అవి అరకొరగానే తిరుగుతున్నాయి. సాయంత్రం ఐదు దాటితే బస్సుల కొరకు చాలా సేపు పడిగాపులు కాయాల్సి వస్తుంది. బార్డర్‌గ్రామాలలో బస్సులకొరతను అధిమించవలసిన అవసరం ఉంది. ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోవాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### మరమ్మతులు చేపట్టాలి

శ్రీకాకుళంజిల్లా మత్స్యలేశంలో బ్రిటిష్ హయాంలో నిర్మించిన ఆర్అండ్‌బి బంగ్లా శిథిలావస్థకు చేరింది. గతంలో ఇక్కడ బీచ్‌ను సందర్శించేందుకు వచ్చే పర్యాటకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ బంగ్లాలో కొద్దిసేపు విశ్రాంతి తీసుకొనేవారు. తర్వాత కాలంలో పర్యాటకాభివృద్ధిలో భాగంగా బీచ్‌లో ప్రభుత్వం గెస్ట్‌హౌస్ నిర్మించి అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ నేపథ్యంలో ఈ రహదారి బంగ్లాను వదిలేయడంతో శిథిలావస్థకు చేరుకుంది.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### గంజాయి ముప్పు!

రాష్ట్రంలో గంజాయి రవాణా, వినియోగం గణనీయంగా పెరుగుతున్న వైనం ఆందోళన కలిగిస్తున్నది. ఈ గంజాయి అక్రమ రవాణా, అమ్మకాల్లో పలువురు అధికార పార్టీ నేతలు పట్టుబడుతున్న వార్తలు నిత్యం పత్రికల్లోవస్తున్నాయి. మరోవైపు ఇలా పట్టుబడిన గంజాయి, రవాణా వాహనాలు పోలీసు అధికారులు దుర్వినియోగం చేస్తున్న వైనాలు వెలుగుచూస్తున్నాయి. రాష్ట్రంలో తగినంత మంది పోలీసు సిబ్బంది లేకపోవడం, ఉన్న సిబ్బందిరాజకీయ ఒత్తిళ్లకు లొంగి పనిచేయడంతో అసాంఘిక, అక్రమ, చట్టవిరుద్ధ కార్యక్రమాలను అదుపు చేయడం, సాధ్యం కాదని స్పష్టమవుతుంది. ఉపాధి, ఉద్యోగ అవకాశాల్లేక యువత పెడదారి పట్టడం కూడా సమస్యను తీవ్రం చేస్తున్న వైనం పాలకులు గుర్తించాలి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### సామాన్యులు బలి

ప్రభుత్వం పేరుతో కొన్ని రాజకీయ పార్టీలు వాటిని స్థాపించిన అధినేతలు సంక్షేమం పేరు చెప్పి శాశ్వత అధికారం కోసం ఎన్నికల్లో ఉచిత పథకాలకు శ్రీకారం చుట్టి ప్రభుత్వ ఏర్పాటుకి తమ బెర్తును ముందే ఖాయం చేసుకుంటున్నారు. అమాయక జనానికి పచ్చనోట్లను ఎరగావేసి తమ సమీప ప్రత్యర్థిని ఓడించడానికి పరోక్షంగా రాజకీయ హత్యలకు పాల్పడుతున్నారు. ఒకవేళ ప్రజాబలంతో గెలిచిన అభ్యర్థులను అదే ప్రజాధనాన్ని ఎరగా వేసి, ఫిరాయింపుల పేరుతో తమ పార్టీలో కలుపుకుని ప్రజాస్వామ్యాన్ని, అసెంబ్లీ, పార్లమెంట్ వేదికగా ఖూనీ చేస్తూ ఎన్నికలను అపహాస్యం చేస్తున్నారు. సామాన్యులు పన్నులు కట్టే బానిసలుగా మాత్రమే మిగిలిపోతున్నారు. ఇప్పటి ఎమ్మెల్యేలు, ఎంపిలు తాము ప్రజాప్రతినిధులమని ఎప్పుడో మరచిపోయారు. అడుగడుగునా రాజ్యాంగ ఉల్లంఘనలు. రాజకీయ ముసుగులో జరుగుతున్న ఆర్థిక ఉగ్రవాదం. ఇప్పటికైనా మేలుకోకపోతే శాశ్వతంగా కట్టుబానిసలుగా మిగిలిపోవాల్సిందే.

-బి.రెడ్డి, వెంపల్లి

### పెరుగుతున్న విద్యార్థుల ఆత్మహత్యలు

ఇటీవల విద్యార్థుల ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయి. ఒత్తిడి కారణంగా ఆత్మహత్య చేసుకుంటున్నారు అనితెలుస్తోంది. కొన్ని కళాశాలలు మార్కులు ఎక్కువ రావాలని విద్యార్థులను ఒత్తిడికి గురిచేస్తున్నాయి. కొంతమంది అధ్యాపకులు విద్యార్థులను తమ తోటి విద్యార్థుల ముందే కొట్టి వారిలో నిరాశ కలిగిస్తున్నారు. ఇటువంటి కళాశాలల నుండి వేరే కళాశాలలకు మారడం మంచిది. అంతేగాని ఆత్మహత్య పరిష్కారం కాదు.

-ఎస్.కె.యాకుబ్ పాషా, ఖమ్మం

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# సర్కారు చదువులపై చిన్నచూపెందుకు?

**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 12శాతం నిధులు విద్యకు కేటాయించగా సాధించుకున్న స్వరాష్ట్రం లో అందుకు భిన్నంగా కేవలం ఆరుశాతం కంటే తక్కువ నిధు లను ఖర్చు చేస్తూ ప్రభుత్వ విద్యారంగాన్ని నాశనం చేసే కుట్ర పూరిత చర్యలకు పాల్పడుతుంది. భవిష్యత్తులో ప్రభుత్వ విద్యకు తగినంత నిధులు కేటాయించకపోతే ప్రభుత్వ విద్యావ్యవస్థను కాపాడుకోలేకపోతే పేద, మధ్యతరగతి బలహీనవర్గాల ప్రజలు విద్యకు దూరమయ్యే అవకాశాలు లేకపోలేదు. భవిష్యత్ తరాలకు మేలైన శాస్త్ర,సాంకేతిక, ప్రజాస్వామిక, లౌకిక విలువలతో కూడిన ప్రభుత్వ విద్యను సాధించుకునే విధంగా ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రస్తుతం అందరిపై ఉంది.**

కామగోని శ్రావణ్

ఆధునిక ప్రపంచం మొత్తం విద్యారంగంలో శాస్త్రా, సాంకేతికతను అందిపుచ్చుకొని ముందుకు దూసుకెళ్తున్న తరుణంలో భారత విద్యావ్యవస్థపై మనం సమాలోచన చేయవలసిన సమయమిది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యావ్యవస్థపై తీసుకునే అనైతిక చర్యల వలన ప్రభుత్వ విద్యారంగ వ్యవస్థ ప్రమాణాలు రోజురోజుకూ దిగజారుతున్నాయనడంలో సందేహం లేదు. అమృత్ మహోత్సవాల్లతో విద్యకు ఒరిగిందేమీలేదు. 75 సంవత్సరాల మన స్వతంత్ర భారతదేశ అక్షరాస్యత రేటు కేవలం 77శాతం మాత్రమే. ప్రపంచ దేశాల అక్షరాస్యతతో మన భారతదేశ స్థానం 95వ ర్యాంకులో ఉన్నామంటే సంపూర్ణ అక్షరాస్యతను సాధించడంలో మనం ఎంత వెనుకబడి ఉన్నామో అర్థమవుతుంది. గతేడాది కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం 75 సంవత్సరాల భారత స్వతంత్ర వజ్రోత్సవాల సందర్భంగా సంవత్సరకాలం పాటు ఆజాదీకా అమృత్ మహోత్సవాలు అలాగే హర్ ఘర్ తిరంగా పేరుతో ప్రతి ఇంటిపై జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. కానీ ఈ 75 సంవత్సరాల భారత స్వతంత్ర్యంలో మన విద్యావ్యవస్థలో సాధించిన విజయాలు పురోగతి గూర్చి ఒకసారి మనకు మనం అంతర్మథనం చేసుకోవాలి. విద్యావ్యవస్థ ఏమేర మార్పు చెందింది, ఎంతవరకు శాస్త్ర సాంకేతికతను అందిపుచ్చుకుంది అనే విషయంపై లోతుగా చర్చించాలి. 2014 ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ భారత విద్యావ్యవస్థను అభివృద్ధి చేస్తామని మేఖాలే విద్యావిధానానికి బదులుగా నూతన అధ్యయనాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. కానీ అందుకు పూర్తి విరుద్ధంగా యూనివర్సిటీలలో భూతవైద్యం, సంస్కృతం, పురాణాల వంటి కోర్సులను ప్రవేశపెట్టడం, యుజీసీని నిర్వీర్యం చేస్తూ ఆర్‌జెఎన్‌ఎఫ్ ఫెలోషిప్లను రద్దు చేయడం, కేంద్రీయ విశ్వవిద్యాలయాలలో అధ్యాపక పోస్టులు వేల సంఖ్యలో ఖాళీగా ఉన్నాయి. అవి పార్లమెంట్ సాక్షిగా ప్రభుత్వ గణాంకాలతో చెప్పింది. కానీ ఖాళీలను భర్తీ చేయడంలో తీవ్ర జాప్యం చేస్తుంది. మరోపక్క పాఠ్యాంశాలలో భారత స్వతంత్ర అమరవీరుల చరిత్రను తొలగించడం, స్వాతంత్ర పోరాటంతో సంబంధం లేని వార్లను స్వాతంత్ర్య పోరాట యోధులుగా కీర్తిస్తూ పాఠ్యాంశాలలో చేర్చడం జరుగుతుంది. నూతన జాతీయ విద్యావిధానం పేరుతో ఒక నూతన విద్యావిధానాన్ని రూపొందించి దీనిపై ఎలాంటి చర్చకు తావులేకుండా కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పార్లమెంటులో ఏకపక్షంగా వ్యవహరించి ఆమోదించుకుంది. ఈ నూతన జాతీయ విద్యావిధానాన్ని ఖచ్చితంగా అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ఆయా రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. కనీసం ఎన్ఈపిపై సరైన మార్గదర్శకాలు విడుదల చేయకుండా నూతన జాతీయ విద్యావిధానాన్ని అమలుపరచాలని



కేంద్రం ముక్తకంఠంతో నొక్కి చెప్పడంపై ఆయా రాష్ట్రాలు నూతన జాతీయ విద్యావిధానాన్ని అమలుపరచడంలో తర్జనభర్జన పడుతున్నాయి. కర్ణాటక షోషల్ స్టడీస్‌లో భగత్‌సింగ్‌కు సంబంధించిన పాఠ్యాంశాలను తీసివేయడం, సిబిఎస్ఈ పదవ తరగతి పాఠ్య ప్రణాళికలో డార్విన్ జీవ పరిణామం సిద్ధాంతాన్ని తొలగించడం భవిష్యత్తులో ఇంకా ఎలాంటి చర్యలకు పాల్పడుతారోనని మేధావులు విద్యావేత్తలు ఆందోళన చెందుతున్నారు. పాఠశాల విద్యావ్యవస్థ నుండే విద్యార్థులు మెదళ్లలో మతతత్వపు విషబీజాలు ఎక్కించే ప్రయత్నాలు చాపకింద నీరులా ముమ్మరంగా జరుగుతున్నాయి. 65 సంవత్సరాల ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కల నెరవేరి స్వరాష్ట్రంలో మా బతుకులు బాగుపడతాయని అనుకున్న ప్రజల ఆకాంక్ష కలగానే మిగిలిపోయింది. తెలంగాణ ఉద్యమ సమయంలో అప్పటి తెరాస అధినేత ప్రస్తుత సిఎం కెసిఆర్ తెలంగాణ వస్తే కార్పొరేట్ విద్యావ్యవస్థను మూసివేస్తామని ప్రగల్భాలు పలికిన ముఖ్యమంత్రి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో విద్యావ్యవస్థపై సవతి తల్లి ప్రేమ కనబరుస్తున్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో కేజి నుండి పిజి ఉచిత నిర్బంధ విద్యను అందిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కెసిఆర్ దాదాపు 17 వేలపై చిలుకు ప్రభుత్వ పాఠశాలలను మూసివేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ యూనివర్సిటీలకు సరిపడా నిధులు ఇవ్వకుండా వాటిని నిర్వీర్యం చేస్తూ మరోపక్క ప్రైవేట్ యూనివర్సిటీలకు ఎర్రతివాచీలను పరుస్తున్నారు. రాష్ట్రంలోని యూనవర్సిటీలు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయకుండా వాటికి సరైన నిధులు కేటాయించకపోవడం వలన విద్యావ్యవస్థ, విద్యాప్రమాణాలు రోజురోజుకు దిగజారిపోతున్నాయి. రాష్ట్రంలో ప్రభుత్వ విద్య సమస్యల పుట్టగాఉన్నా మరోపక్క ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాల్లో ఆకాశాన్ని తాకే ఫీజులు ఉండడంతో పేద, మధ్య బలహీనవర్గాలు చదువుకు దూరం అయ్యే అవకాశాలున్నాయి. రాష్ట్రంలో సగానికిపైగా రెసిడెన్షియల్ పాఠశాలలు అరకొర వసతులతో కూడిన అద్దెభవనాలలో నడుస్తున్నాయి. వాటికి పూర్తిస్థాయి భవనాలు ఎప్పటికీ అందుబాటులోకి వస్తాయో కూడా తెలియని పరిస్థితి ప్రస్తుతం ఉంది. కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి జిడిపిలో ఆరుశాతం నిధులు కేటాయించాల్సి ఉన్నా కేవలం 0.38 శాతం నిధులనే కేటాయించి కేంద్రప్రభుత్వం చేతులు దులిపేసుకుంది. కొఠారి కమిషన్ ప్రకారం రాష్ట్రాలు తమబడ్జెట్లో 30శాతం నిధులు విద్యకు ఖర్చు చేయాల్సి ఉంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 12శాతం నిధులు విద్యకు కేటాయించగా సాధించుకున్న స్వరాష్ట్రంలో అందుకు భిన్నంగా కేవలం ఆరుశాతం కంటే తక్కువ నిధులను ఖర్చు చేస్తూ ప్రభుత్వ విద్యారంగాన్ని నాశనం చేసే కుట్ర పూరిత చర్యలకు పాల్పడుతుంది. భవిష్యత్తులో ప్రభుత్వ విద్యకు తగినంత నిధులు కేటాయించకపోతే ప్రభుత్వ విద్యావ్యవస్థను కాపాడుకోలేకపోతే పేద, మధ్యతరగతి బలహీనవర్గాల ప్రజలు విద్యకు దూరమయ్యే అవకాశాలు లేకపోలేదు. భవిష్యత్ తరాలకు మేలైన శాస్త్ర,సాంకేతిక, ప్రజాస్వామిక, లౌకిక విలువలతో కూడిన ప్రభుత్వ విద్యను సాధించుకునే విధంగా ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రస్తుతం అందరిపై ఉంది. ●

# జిన్‌పింగ్ నోట శాంతి వచనాలు!

కనుమ ఎల్లారెడ్డి

నవ్వు కుందురంటే ఇదే. రష్యా ఉక్రెయిన్ యుద్ధ పరిష్కారానికి చైనా ముందుకు రావడం ఆహ్వానించదగ్గదే. అయితే హఠాత్తుగా శాంతియుత ధోరణిలో జిన్‌పింగ్ మాట్లాడడం సమంజసంగా లేదు. శాంతి చర్చలు జరగాలని, ఇరు పక్షాలకు అంగీకారమయ్యే విధానాలతోనే ఇది ముగింపు దశకు చేరుకోగలదని భారత్ ఎప్పుడో ఉటంకించింది. తగుదునమ్మా అంటూ చైనా ఇప్పుడు శాంతి అనే మాట పలకడం నివ్వెరపరుస్తోంది. ఒకపక్క భారత్ సరిహద్దులో, మరోపక్క అరుణాచల్‌ప్రదేశ్‌లో సమస్యలు సృష్టించి అక్కడ గ్రామాలకు పేర్లు మారుస్తూ పలు సమస్యలు సృష్టించింది. దీనికి భారత్ ధీటుగా స్పందించే సరికి వెనక్కు తగ్గింది. ఇప్పుడేమో మేము ఎప్పుడూ శాంతిపక్షమే అని అనడం దేనికి సంకేతమో తెలియడం లేదు. శాంతి చర్చలకు చైనా కట్టుబడి ఉంటుందని చెప్పడం నమ్మశక్యంగా లేదు. నీకు అంత చిత్తశుద్ధి ఉంటే ప్రస్తుతం జరుగుతున్న యుద్ధాన్ని నిలుపుదల చేసి చైనా ఎప్పుడూ యుద్ధానికి వ్యతిరేకం అనే మాట నిలుపుకోవాలి. విశ్వంలోని పలు దేశాలు రష్యా, ఉక్రెయిన్ యుద్ధం నిలుపుదల చేయాలని గగ్గోలు పెడుతున్నాయి. భారత్ ప్రప్రథమంలోనే ఇది యుద్ధాలా యుగం కాదని శాంతితో మనం ముందుకుపోవాలని భారత్ ప్రధాని నరేంద్రమోడీ చెప్పడం గమనించదగ్గ విషయం. ఇటీవలే జిన్‌పింగ్ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో టెలిఫోన్‌లో సంభాషిస్తూ సంక్షోభానికి రాజకీయ పరిష్కారం చూపాలని అణువస్త్రాలపై అందరూ సమన్వయం పాటించాలని కోరారు. చైనాతో ఉక్రెయిన్‌కు సంబంధాలు నెలకొన్న పరిణామాలపై ఇరువురు తమతమ అభిప్రాయాలు పంచుకున్నారు. రష్యా, ఉక్రెయిన్ యుద్ధం మానవాళిని భయపెడుతోందని దాని నివారణకు చైనా తన ప్రభుత్వం ప్రత్యేక ప్రతినిధిని ఉక్రెయిన్ ఇతర దేశాలలో పర్యటించడానికి పంపుతున్నట్లు చెప్పారు. రెండు దేశాల మధ్య నుంచి సహకారం, సంబంధాలు, దౌత్య విధానాలు కొనసాగుతున్నాయన్నారు. 31ఏళ్ల ద్వైపాక్షిక సంబంధాలు, భాగస్వామ్యం అనేది అభివృద్ధికి నిదర్శనమని మామధ్య సంబంధాలు ఎప్పుడూ నిరాశజనకంగా లేవు. రెండు దేశాలు పరస్పర సహకారానికి




కృషి చేస్తాయని జెలెన్‌స్కీ చేసిన వ్యాఖ్యలను జిన్‌పింగ్ ప్రశంసించారు. సార్వభౌమాధికారం అనేది ఒక దేశపు హక్కు. ప్రాదేశిక సమగ్రత, ఒకరి అంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకోవడం కూడాతప్పు. అటువంటిది ఇక జరగదని జిన్‌పింగ్ వ్యాఖ్యానించారు. మేము ఉక్రెయిన్‌తో సంబంధాలు మెరుగుపరుచుకుంటామని చైనా చెప్పడం గమనార్హం. అయితే చైనాను ఇప్పుడు నమ్మేస్థితిలో ఉక్రెయిన్ లేదు. ఒకపక్క రష్యాతో స్నేహం నెరపుతూనే ప్రత్యర్థి దేశం సార్వభౌమాధికారం, సమగ్రత అనే అంశాలు తెరపైకి తెచ్చి శాంతిపక్షమే మనం ఉండాలి అని చెప్పడం ఉక్రెయిన్ పట్ల అయినా ఎటువంటి ఆలోచన కలిగి ఉందో అర్థం అవుతోంది. ఈ వ్యాఖ్యలన్నీ రష్యాకు ఎప్పుడో తెలుసు. ఐక్యరాజ్యసమితిలో భద్రతామండలిలో ఇద్దరు దేశాలు శాశ్వత సభ్యదేశాలుగా ఉన్నందువల్ల రష్యా కూడా శాంతి మార్గమే అని ఎప్పుడో చెప్పింది. కాని ఉక్రెయిన్ మాత్రం నాటోలో చేరడం పెద్ద తప్పు అని చాలా రోజులకు ఉక్రెయిన్ తెలుసుకోగలిగింది. ఈ విషయం ముందుగానే చైనా, ఉక్రెయిన్‌కు చెప్పిఉంటే బాగుండేది. నాటోలో చేరకు, అది నీ భవిష్యత్తుకు దెబ్బ అని ఎందుకు చెప్పలేకపోయింది? ఇప్పుడేమో చర్చలు, సంప్రదింపులతోనే ఉక్రెయిన్ సంక్షోభానికి పరిష్కారమని శాంతివచనాలు పలకడం ఆశ్చర్యమనిపిస్తోంది. ఉక్రెయిన్, చైనాకు సంబంధాలు ఉన్నా అవి అంతా లోలోపలే. వాస్తవానికి చైనా, రష్యాపక్షమే. అమెరికాను ఎదుర్కోవాలంటే రష్యాతో జతకట్టాలి అనే మిషతోనే చైనా, రష్యాను దగ్గరకు చేర్చుకుంటుంది. గతంలో రెండు దేశాల మధ్య సంబంధాలు అంతగా లేవు. అగ్రదేశానికి వ్యతిరేకంగా ఉన్న దేశాలన్నీ చైనాకు మిత్రపక్షమే. వాస్తవంగా విశ్వంలో ఎన్నో సంఘటనలు జరుగుతున్నాయి. సూడాన్‌లో తిరుగుబాటు, ఆఫ్రికాలోని కొన్ని దేశాలలో ఆకలి, కరవు మొదలైన సమస్యలున్నాయి. వీటి నివారణ కోసం చైనా ఎందుకు కృషి చేయలేదు. సూడాన్‌లో చైనీయులు కూడా ఉన్నట్లు భోగట్ట. భారత్ అడుగుముందుకు వేసి ఆపరేషన్ కావేరి పేరుతో సూడాన్‌లో చిక్కుకున్న భారతీయులను రక్షిస్తోంది. ఏదిఏమైనా చైనా, ఉక్రెయిన్‌తో శాంతిచర్చలు జరగాలి అనుకోవడం కేవలంభ్రమ. ఇప్పుడు పరిస్థితి మించిపోయింది. తాడో, పేడో అన్నట్లుగా రెండు దేశాలున్నాయి. ఒకవేళ యుద్ధం ఆగాలంటే అమెరికానే చొరవ తీసుకుని ఉక్రెయిన్‌తో ఏమైనా సంభాషిస్తే కాస్త ఫలితం ఉంటుంది. కాని అగ్రరాజ్యం ఆ పనిచేస్తుందా అనేది ఎవరికీ అంతుబట్టని విషయం. ●

# శ్రామిక శక్తి దోపిడీని నియంత్రించాలి

కోట దామోదర్

దేశ శ్రేయస్సు కోసం ఎండనకా, వాననకా, కాలాలకు అతీతంగా అహ ర్నిశలు శ్రమిస్తున్న శ్రామికులు ఈ దేశ ప్రగతికి మూలాలు. శ్రామిక శక్తిని మించిన ఆస్తి లేదు. కార్మికుల స్వేదం చిందించకపోతే ఏ దేశం ప్రగతిశీల మార్గంలో నడవబోదనడంలో అతిశయోక్తి లేదు. గుండు పిన్ను నుంచి విమానం వరకు ప్రతి వస్తువు తయారీకి శ్రామికుల శ్రమ ఎంతో అవసరం. కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరు కార్మికులే. శ్రమనే నమ్మేకుని పనిచేసే ప్రతి ఒక్కరుశ్రామికులే. దేశ భవిష్యత్తు నిర్మాణంలో కార్మికుల శ్రమ వెలకట్టలేనిది. 19వ శతాబ్దంలో పారిశ్రామిక విప్లవం కారణంగా అమెరికా, ఐరోపాలో అనేక పెద్ద పరిశ్రమలు స్థాపించబడ్డాయి. ఈ పరిశ్రమల్లో పనిచేయడానికి అసంఖ్యాక కార్మికులు అవసరం. దీంతో ఉత్పత్తిరంగంలో పెట్టుబడిదారులు, కార్మికులు అనే రెండు వర్గాలు ఏర్పడ్డాయి. పెట్టుబడిదారులు అధిక లాభాల కోసం కార్మికుల శ్రమను విచక్షణారహితంగా దోపిడీ చేయడం ప్రారంభించారు. కార్మికులతో రోజుకు కనీసం 16 గంటల నుంచి 20 గంటల వరకు పనిచేయించేవారు. 1806లో అమెరికాలోని పిలడెల్ఫియా నగరంలో ప్రేరణ పొందిన కార్మికులు మెకానిక్స్ యూనియన్ పేరుతో మొదటి ట్రేడ్ యూనియన్ స్థాపించారు. పనిగంటలు తగ్గించాలని, న్యాయబద్ధంగా వేతనాలు చెల్లించాలని ట్రేడ్ యూనియన్లను గుర్తించాలని కర్మాగారాలలో కనీస వసతులు కల్పించాలని, తగినంత విశ్రాంతి నివ్వాలని కోరుతూ కార్మిక వర్గం విప్లవశంఖం పూరించింది. ఆ పోరాట జ్వాలలు అన్ని దేశాల ప్రాంతాలకు వ్యాపించాయి. 1886 మే1న అమెరికాలో చికాగోలో 8 గంటల పని విధానాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ 18గంటల పని వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం ప్రారంభించారు. ఆ ఉద్యమంలో ఎందరో కార్మికులు మరణించి తమ హక్కులు సాధించుకున్నారు. దేశ ప్రగతిని ముందుకు తీసుకెళ్లడమే కాకుండా దేశ ప్రజలకు అవసరమైన ప్రతి వస్తువును ఉత్పత్తి చేస్తూ వారు శ్రమ దోపిడీకి గురవుతున్నారు. నేటికీ శ్రామికశక్తి అసంఘటిత రంగంలోనే ఉండడం మరింత బాధాకరం. కార్మికుల చట్టాల్లో ఎన్నోమార్పులు వస్తున్నా వారి వేతనాలు, జీవితాల్లో మాత్రం ఎలాంటి మార్పు రావడం లేదు. చట్టాలు అమలవుతున్నా, ఆచరణలో మాత్రం వెనుకడుగు వేస్తున్నాయి. తత్ఫలితంగా కార్మికుల శ్రమకి తగ్గవేతనం ఇవ్వకుండా, పనిలో రక్షణలు లేకుండా, సమ్మె హక్కులు లేకుండా కనీసం వారు ఆరోగ్యంగా ఉండటానికి కనీసం భద్రత కల్పించకుండా వారిచేత వెట్టిచాకిరి చేయించుకున్నారు. బ్రిటిష్ పాలనలోని అమానవీయ కార్మిక విధానాలను, బానిస చట్టాలను స్వాతంత్ర్యానంతరం అనేక మంది కార్మికులు పోరాడి కార్మిక సంక్షేమమే ధ్యేయంగా 44 కార్మిక చట్టాలను రూపొందించుకున్నారు. ఈ 44 కార్మిక చట్టాల వల్ల కొంతమేరకు కార్మికులకు లాభం చేకూరిందన్న విషయం మనందరికీ తెలిసిందే. అయితే ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం మాత్రం 44 చట్టాలు రద్దు చేస్తూ కొత్తగా నాలుగులేబర్ కోడ్‌లు రూపొందించింది. ఈనాలుగు చట్టాల వల్ల కార్మికులు తమ హక్కులను కోల్పోయే అవకాశముందని, జీతాలలో వ్యత్యాసముందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పారిశ్రామిక సంబంధాల కోడ్ కార్మిక హక్కులను దెబ్బతీస్తుందని కార్మిక సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. కార్మికుల డిమాండ్లపై సమ్మె నోటీసు ఇవ్వడానికి కేంద్రం ఒకప్పుడున్న 14 రోజుల గడువును 60 రోజులకు పొడిగించింది. సమ్మెకు




వ్యతిరేకంగా న్యాయస్థానానికి వెళ్లేందుకు యజమానులకు అవకాశం కల్పించారు. దీంతో న్యాయస్థానంలో కేసు ఉన్నంత వరకు కార్మికులు సమ్మెకు దిగలేని పరిస్థితి ఏర్పడుతుంది. అంతేకాకుండా ఇంతకుముందు 10మంది కంటే ఎక్కువమంది ఉద్యోగులు పనిచేస్తున్న సంస్థలను పరిశ్రమలుగా పరిగణించేవారు. ఇప్పుడు ఆసంఖ్యను 20కి పెంచగా చిన్నపరిశ్రమల కార్మికులు చట్టబద్ధమైన ఆరోగ్యం, భద్రత, సంక్షేమ పథకాల నుండి మినహా యించబడే ప్రమాదం ఉంది. పాతచట్టం ప్రకారం యాజమాన్యం యూనియన్‌లను గుర్తించే నిబంధన లేదు. ఏ యూనియన్‌అయినా కార్మికుల డిమాండ్లపై యాజమాన్యంతో చర్చలు జరిపే అవకాశం ఉండేది. కొత్త నిబంధనల ప్రకారం పరిశ్రమల్లో 51 శాతం లేదా అంతకంటే ఎక్కువమంది కార్మికులు ఉన్నట్లయితేనే యూనియన్‌గా పరిగణించబడుతుంది. వేతనాల కోడ్ నిబంధనల ప్రకారం ఉద్యోగుల వేతన విధానంలో పలు మార్పులు సంతరించుకున్నా యి. తత్ఫలితంగా కార్మికుడి టేక్‌హోమ్ పే తగ్గుతుందనికార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేతనాల కోడ్ చట్టంప్రకారం ఉద్యోగి ప్రాథమిక జీతంకంపెనీ ఖర్చులో 50శాతం కంటే తక్కువ ఉండ కూడదు. ప్రస్తుతం చాలా కంపెనీలు బేసిక్ వేతనాన్ని తగ్గించి పై నుంచి ఎక్కువ అలవెన్సులు ఇస్తూ కంపెనీపై భారాన్ని తగ్గించు కుంటున్నాయి. దీంతో ఉద్యోగికి తీవ్ర నష్టం వాటిల్లుతుంది. బేసిక్ వేతనం తగ్గడంవల్ల కార్మికుడి రిటైర్మెంట్ తరువాత జీవన ఉపాధికి చెల్లించబడే గ్రాట్యుటీ, పిఎఫ్, పెన్షన్‌లు భారీగాతగ్గే అవకాశముంది. ఈ వేతనాల కోడ్ వల్ల కార్మికుడికి తీవ్ర నష్టమే తప్ప లాభం లేదు. ఎందరో త్యాగాల ఫలితంగా కొట్లాడి సాధించుకున్న 8 గంటల పని విధానానికి స్వస్తి చెప్తూ యాజమాన్యం కోరితే 10 నుంచి 12 గంటల పాటు పనిచేయాలని, అందుకు ఎలాంటి ఓటీ (ఓవర్ టైమ్) వేతనాలను చెల్లించాల్సిన అవసరం లేదని చట్టం పేర్కొన్నది. ప్రైవేట్ రంగంలో 40ఏళ్లు పనిచేసిన వారికి ప్రభుత్వం ఇచ్చే పింఛను 2500లోపే. అది కూడా ముప్పైవేల జీతంతో పదవీ విరమణ చేసిన వారికి ప్రభుత్వం ఇచ్చే పింఛను. ప్రస్తుత పరిస్థితుల్లో అత్యవసర నిత్యావసర వస్తువుల రేట్లు పెరగడం వల్ల మనిషి జీవన వ్యయం పెరిగింది. పెన్షన్ మాత్రం పెరగడం లేదు. 2500తో రిటైర్డ్ కార్మికులు ఏవిధంగా జీవనం కొనసాగించాలి. దేశంలోని ప్రజాప్రతినిధులు వారిజీతాలు, పెన్షన్స్ పెంచుకుంటున్నారు తప్ప కార్మికులకు ఎలాంటిన్యాయం చేయలేకపోతున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా ప్రైవేట్ రంగంలోని కార్మికులకు సరైన పింఛను, కనీస వేతన పథకాన్నిఅమల్లోకి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కరోనా మహమ్మారి ప్రభావం ప్రపంచ ఆర్థిక వ్యవస్థను, మానవాళిని విపత్తులోకి నెట్టింది. కరోనా కారణంగా ఇప్పటికీ కోలుకొని పరిశ్రమలున్నాయనే చెప్పొచ్చు. కరోనా ప్రభావం వల్ల నష్టాలలో ఉన్నపరిశ్రమలు కార్మికులకు యేటా జీతాలు పెంచలేమని కొన్ని పరిశ్రమలు వెల్లడించాయి. అయితే కొన్ని లాభదాయక పరిశ్రమలు కూడా కరోనా ప్రభావం సాకుతో జీతాలు పెంచలేమని చెబుతూ కార్మికులకు తీవ్ర నష్టం కలిగిస్తున్నాయి. కరోనా ప్రభావంతో పరిశ్రమలు కాకుండా కార్మికులు ఎక్కువగా నష్టపోయారన్నది నమ్మలేని నిజం. పారిశ్రామిక రంగాల్లో పనిచేసే కార్మికులకు ఆరోగ్య సమస్యలతోపాటు ఆర్థిక సమస్యలు ఎక్కువగా ఉంటాయి. తమకు వచ్చే జీతం తక్కువగా ఉండడంతో పిల్లలను చదివించేందుకు కుటుంబ పోషణకు అనేక ఇబ్బందులు పడుతున్నారు. అనుకోకుండా అనారోగ్య సమస్యలు ఎదురైతే కుటుంబ సభ్యులకు ఈఎస్ఐ దిక్కు. వేరే మార్గం లేదు. ఉద్యోగం ఉన్నంతకాలం ఇఎస్ఐపైనే ఆధారపడుతున్నారు. ఇక రిటైర్మెంట్ తర్వాత కార్మికుడి పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించలేం. గ్రాట్యూటీ, పిఎఫ్, పెన్షన్ అన్నీ తక్కువ. కార్మికుడు ఎలా బతకగలడు. కావున ప్రభుత్వం కార్మికుల గురించి ఆలోచించి పదవీ విరమణ తర్వాత కూడా కార్మికులకు ఈఎస్ఐ సౌకర్యం కల్పించాల్సిన అవసరం ఉంది. ●

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త




# వై.వి.సుబ్బారెడ్డికి బర్తడే ముందస్తు శుభాకాంక్షలు తెలిపిన ఆడారి

విశాఖపట్నం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

టీటీడీ చైర్మన్, ఉమ్మడి విశాఖ జిల్లా ఇన్‌చార్జి వై.వి.సుబ్బారెడ్డి పుట్టిన రోజు సందర్భంగా విశాఖ డెయిరీ చైర్మన్, పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. విశాఖలోని ఐటీ సెజ్ ప్రాంతంలో ఉన్న వై.వి.సుబ్బారెడ్డి స్వగ్రహానికి ఆదివారం వైసీపీ కోఆర్డినేటర్ ఆడారి ఆనంద్‌కుమార్ వెళ్లి సోమవారం వైవి సుబ్బారెడ్డి పుట్టినరోజు కావున ఆదివారం ముందస్తుగా కేక్ కట్ చేయించి మిగతా 11లో






LUCKY™
shopping mall
• JAGADAMBA CENTRE • GOPALAPATNAM
• DABAGARDENS • GAJUWAKA • ANAKAPALLI

## గవరవరం బ్రిడ్జిని ప్రారంభించిన సుబ్బారెడ్డి

### మెరుగుపడిన రహదారి రవాణా సౌకర్యాలు



7లో



## సొమ్ములు ఇచ్చుకో అక్రమ అంతస్తు వేసుకో....

-జీవీఎంసీ 86వ వార్డు ప్లానింగ్ సెక్రటరీ అవినీతి లీలలు...

-జీవీఎంసీ ఆదాయానికి గండి....జోన్ 6 ఏసిపి అండదండలు

- కమిషనర్ దృష్టి సారిస్తే నిజాలు నీగు తెలుస్తాయి




11లో

## నేతన్న నేస్తం-చేనేతకు ఊతం

### ఎంపీ విజయసాయిరెడ్డి

11లో











# లిక్కర్ ద్వారా నెలకు 840 కోట్లు బ్లాక్ మనీ జగన్ జేబులోకి

## రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత జగన్‌పై ఘాటైన విమర్శలు



పాయకరావుపేట, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

పేదవాడిరక్తాన్ని లిక్కర్ రూపంలో జగన్ దోచేస్తున్నాడని లెక్కలతోసహా తనదగ్గర ఆధారాలు ఉన్నాయని టిడిపిరాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, పోలిట్ బ్యూరో సభ్యురాలు వంగలపూడి అనిత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిపై ఘాటైన విమర్శలు చేసారు. రోజుకు రూ28 కోట్లు చొప్పున నెలకు 840 కోట్లు నిరుపేదల రక్తం దోచుకుంటున్నట్లు విమర్శించారు. గతనాలుగేళ్ళ పరిపాలనా కాలంలో లక్షలాదికోట్లకుపైగా లిక్కర్‌ద్వారా బ్లాక్‌మనీ సియం జగన్మోహన్‌రెడ్డి ఖాతాలో పడుతున్నట్లు ఆరోపించారు. దేశంలోనే అత్యంత ధనవంతుల్లో సీఎంగా జగన్మోహన్‌రెడ్డిని కేంద్రప్రభుత్వం ప్రకటించిందన్నారు. అంతేకాక ప్రస్తుతం ఉన్న అందరి సీఎంల సొమ్ము అంతా కలిపినా జగన్‌కు ఉన్న ఆస్తులతో సమానం కాదన్నారు. ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా స్థానిక చెక్కానగర్‌లో జరిగిన సమావేశంలో వంగలపూడిఅనిత మాట్లాడుతూ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిపనులపై సెల్ఫీ చాలెంజ్‌కు తాను సిద్ధమన్నారు. ఎమ్మెల్యే గొల్లబాబూరావు ఈ నాలుగేళ్ళలో ఏమైనా అభివృద్ధి చేసి ఉంటే తమ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధితో పోల్చితే శూన్యమని దమ్ముంటే అభివృద్ధిపై బహిరంగసభ సాక్షిగా సెల్ఫీచాలెంజ్ ఎమ్మెల్యేకు చేస్తున్నానని దమ్ముంటే ఎమ్మెల్యే ఈచాలెంజ్‌కు సిద్ధపడాలని అన్నారు. జగన్ పాలనలో ఉద్యోగులకు నెలవారీ జీతాలు లేకుండా పోయాయని ఎప్పుడు జీతాలు వస్తాయో తెలియని పరిస్థితి నెలకొందని దీంతో ఉద్యోగుల పరిస్థితి దయనీయంగా తయారైందని అన్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా నిత్యావసరసరుకుల ధరలు విపరీతంగా జగన్ ప్రభుత్వంలో పెరిగిపోయాయని మహిళలు అంతా జగన్‌పై విసిగెత్తి పోయారన్నారు. 6 కోట్లతో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు శాంక్షన్ చేయించిన మెయిన్‌రోడ్ ఇప్పటివరకూ పనులు మొదలుపెట్టకపోవడం సిగ్గుచేటన్నారు. గతనాలుగేళ్ళకాలంలో ఒక్క వేసవికాలంలోనే కాదని జనం ప్రతి సీజన్‌లోనూ జగన్ పరిపాలనవల్ల జనం ఉక్కపోతకు గురవుతున్నట్లు విమర్శించారు. ఈసంధర్భంగా జిభాస్కర్ చౌదరి, సతీష్‌ల ఆధ్వర్యంలో అనేకమంది మాజీఎమ్మెల్యే అనిత సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరందరికీ అనిత కండావాకప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. పేటమండలపార్టీ పెదిరెడ్డి చిట్టిబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పట్టణపార్టీఅధ్యక్షులు పెదిరెడ్డిశ్రీను, జూరెడ్డిప్రసాద్, పల్లా విలియంకేరి, చింతకాయల రాంబాబు, సూరాసుబ్రహ్మణ్యం, కంకిపాటివెంకటేశ్వరరావు, వేములపూడి అప్పారావు, బొందుకాశీవిశ్వనాధం, లెక్కలగోవిందు, పెదిరెడ్డిపండు, దాసరిఅప్పారావు, రమాకుమారి, శాంతమ్మ, సన్యాసమ్మ, బోడపాటిశ్రీను, ఆది, గంపలచినరాజు, సూర్యనారాయణ, మంజులూరి దుర్గాప్రసాద్, నక్కపల్లిపార్టీనాయకులు కొప్పిశెట్టివెంకటేష్, మాజీఎంపిపి వినోద్‌రాజు, జానకిశ్రీను, అబద్దం, కొప్పిశెట్టిబుజ్జి తదితరులు పాల్గొన్నారు.



# ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం



నక్కపల్లి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

మండలంలో సమస్యలంటూ గ్రామాల్లో రాకుండా ప్రజా ప్రతినిధులు అందరికి కలిసికట్టుగా పనిచేద్దామని ఒక వేళ వస్తే ఆ సమస్యలు సకాలంలో పరిష్కరించే విధంగా సంబంధిత అధికారులతో చర్చించి నిర్ణయాలు తీసుకుందామని ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం అన్నారు. మండలపరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ రత్నం మాట్లాడుతూ అధికారులు పూర్తిస్థాయిలో గ్రామాల్లో ప్రజలకు సహకరించే విధంగా కృషి చేయాలని, అక్కడ ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేస్తూ నడవాలన్నారు. ఉపాధి హామీ కూలీల విషయంలో వేసవిని దృష్టిలో ఉంచుకుని జాగ్రత్తలు తీసుకోవాలని, ఎక్కడా మంచినీటి కొరత రాకుండా చూడాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అభివృద్ధి అంటే ఏమిటో గ్రామాల్లో కనిపించేటట్లు చూపిస్తున్నారని, ఏ ఒక్కపథకం అర్హత ఉన్న వారికి చేరలేదు అనే మాట రాకుండా చూడాలని జెడ్పీటీసీ గోసల కాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, అదనపు ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు, ఎండివో దెందుకూరి సీతారామరాజు, తహశీల్దార్ నీరజ, ఇవో ఆర్టీ వెంకటనారాయణ, సీనియర్ అసిస్టెంట్ జ్యోతి, మూర్తిలు ఉన్నారు.



# దివీస్‌లో ముగిసిన భద్రత మాసోత్సవాలు



భీమునిపట్నం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

కర్మాగారాల్లో పనిచేసే ప్రతీ కార్మికుడి భద్రతకు చర్యలు తీసుకోవడం సాధారణంగా అన్ని యాజమాన్యాలు చేస్తాయని కానీ ప్రతీ కార్మికుడికి భద్రతపై అవగాహన కలిగించడం, అసాధారణ పరిస్థితులు ఏర్పడినప్పుడు తీసుకోవాల్సిన చర్యలు, విపత్తులే జరగకుండా అనుక్షణం అప్రమత్తత కలిగి ఉండేలా చేయడం దివీస్ లేబోరేటరీస్ లిమిటెడ్ లాంటి నిబద్ధత కలిగిన యాజమాన్యాలు మాత్రమే చేస్తాయని కర్మాగారాల శాఖ డైరెక్టర్ జి.చంద్రశేఖర్ వర్మ అన్నారు. గత నెల రోజులుగా దివీస్ లేబోరేటరీస్ లిమిటెడ్ నందు జరిగిన భద్రత మాసోత్సవాల ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం క్రమం తప్పకుండా భద్రత ఉత్సవాలను నిర్వహించడంతో కాకుండా రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా అత్యున్నత ప్రమాణాలతో భద్రత వ్యవస్థను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కర్మాగారంలోని ప్రతీ విభాగం నుంచి కార్మికులను ప్రోత్సాహిస్తూ వివిధ రకాలైన పోటీలను నిర్వహించడం, ముఖ్యంగా కర్మాగారంలో పనిచేసే మహిళా ఉద్యోగులను సైతం భద్రత సంబంధిత విషయాల్లో భాగస్వాములను చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దివీస్ డైరెక్టర్ మధుసూదనరావు దివి మాట్లాడుతూ భద్రతా ప్రమాణాలు నెలకొల్పడంలో, వాటా యాజమాన్యం పెద్ద మొత్తంలో నిధులు కేటాయిస్తుందని, కర్మాగారంలో పనిచేసే ప్రతీ వ్యక్తి భద్రతపై ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామని అన్నారు. ప్రతీ సంవత్సరం నాణ్యతా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు శ్రద్ధ వహిస్తున్నామన్నారు. కర్మాగారం భద్రతపై ప్రచురించిన [illegible] చంద్రశేఖర్ వర్మ, మధుసూదనరావు దివి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ ఆఫ్ ఫ్యాక్టరీస్ డి. శివశంకర్‌రెడ్డి, దివీస్ ఉపాధ్యక్షులు ఎస్.దేవేందర్ రావు, ఎన్.వి.రమణ, జనరల్ మేనేజర్లు, కె.సుబ్రహ్మణ్యం, వైఎస్. కోటేశ్వరరావు, ఎంఎస్ఎన్‌రాజు, భద్రతా విభాగపు అధికారులు చంద్రశేఖర్, ఐవిఎల్ ప్రసాద్, ఉదయ్‌కుమార్ పాల్గొనగా భద్రతపై ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆలోచింపచేశాయి.



# ఘనంగా శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి జన్మదిన వేడుకలు



గాజువాక, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

గాజువాక శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ఆదివారం అమ్మవారి జన్మదినోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు, హోమాలు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం భారీ అన్నసమారాధన జరిగింది. వివిధ ప్రాంత భక్తులు పెద్దఎత్తున పాల్గొని అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో గాజువాక ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు గుంపిన రఘునాథగుప్తా, ఏపీఎస్ఎన్ గుప్తా, గునిశెట్టి భాస్కరనారాయణగుప్తా, ఉడా వరహాలశెట్టి, పబ్బతి సూర్యనారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



# పరవాడ ప్రాంతంలో మే 3న విద్యుత్ సరఫరాకు అంతరాయం

పరవాడ, ఏప్రిల్30, ప్రభాతవార్త

33కెవి లైన్లు రిపేర్లు, 220కెవి సబ్‌స్టేషన్లక్ ఫీడర్ రిపేర్లు నిర్వహిస్తున్నందున మే3వ తేది బుధవారం పరవాడ, వాడచీపురుపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం9 గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ఏపిఈపిడిసియల్ ఎఇ శేషసాయి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇ భోనంగి 220 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్‌లో 33కెవి ఎ.బి స్విచ్ మార్పు, విద్యుత్ లైన్లు సరి చేయడం మరియు లైన్ల క్రింద ఉన్న చెట్టు కొమ్మలు తొలగింపు చేయడానికి విద్యుత్ నిలుపుదల చేసి పూర్తి స్థాయిలో లైన్లు సక్రమంగా చేయడానికి ఏర్పాట్లు చేసారని తెలిపారు. బుధవారం ఉదయం నుండి సాయంత్రం వరకు పరవాడ , వాడచీపురుపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో ఉండే వినియోగదారులు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నందున ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని సూచిస్తున్నామని తెలిపారు.

# 'వాల్తేరు'లో వాలీబాల్ వికసించేనా?

## - కనుమరుగవుతున్న క్రీడ - కానరాని క్రీడాకారుల తర్ఫీదు - పదవులకే పరిమితమవుతున్న పెద్దలు



గోపాలపట్నం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

వాలీబాల్... ఒకప్పటి క్రేజీ క్రీడ. విశాఖ నగర నలుమూలలా పదుల సంఖ్యలో శిక్షణా కేంద్రాలతో, వందలాది మంది క్రీడాకారులతో అలరారేది. రాష్ట్రంలోనే విశాఖ జట్లకు ప్రత్యేక గుర్తింపు వుండేది. వివిధ సంస్థలలో అనేకమంది క్రీడాకారులు ఉపాధి పొందేందుకు దోహదం చేసిన వాలీబాల్ నేడు నిరాదరణకు గురయ్యి అంతరించిపోయే దుస్థితికి దాపురించింది. జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులకు పుట్టినిల్లయిన విశాఖ నేడు కనీసం జిల్లా స్థాయి క్రీడాకారులను తీర్చిదిద్దడంలో ఘోరంగా విఫలమవుతూ వస్తూంది. దీనికి ప్రధాన కారణం వాలీబాల్ అసోసియేషన్ పెద్దల నిర్లక్ష్యం అన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గతమెంతో ఘనం - నేడు కనుమరుగువుతున్న వైనంః గత చరిత్ర చూసుకుంటే సుమరుగా రెండు దశాబ్దాల క్రితం వాలీబాల్ క్రీడలో విశాఖకు ప్రత్యేక గుర్తింపు వుండేది. గోపాలపట్నం, పెందుర్తి, రాంపురం, పెదగాడి, పినగాడి, మర్రిపాలెం, కంచరపాలెం, నక్కవానిపాలెం, డిఎల్‌బి క్వార్టర్స్, గాజువాక, అనకాపల్లి ఇలా విశాఖ జిల్లాలోని దాదాపు అన్ని ప్రాంతాలల్లో వాలీబాల్ క్రీడా కేంద్రాలు వుండేవి. వందల మంది క్రీడాకారులు వాలీబాల్ క్రీడను అభ్యసించేవారు. ఇదే ప్రాంతాల నుంచి జిల్లా, జాతీయ, యూనివర్సిటీ స్థాయి క్రీడాకారులు పుటు ్టకొచ్చేవారు. విశాఖ పోర్టు, రైల్వే, పోస్టల్, ఇన్‌కంటాక్సు, కస్టమ్స్ వంటి కేంద్ర ప్రభుత్వ ఉధ్యోగాలలో చాలా మంది విశాఖ వాలీబాల్ క్రీడాకారులు ఉపాధి పొందారు. రాష్ట్రంలోనే విశాఖ జట్లకు ప్రత్యేక గుర్తింపు వుండేది. ఇంతటి ఘన చరిత్ర వున్న వాలీబాల్ కాలక్రమేణా క్షీణ దశకు చేరుకుంది. నగరంలో ప్రస్తుతం ఎన్ఎస్‌టిఎల్, రైల్వే గ్రౌండ్స్‌ల తప్పా మరెక్కడా వాలీబాల్ కోర్టులు కానరాని దుస్థితి వుంది. ఆ రెండు మైదానాలు కూడా పరిమితమైన ప్రదేశాలు కావడంతో సాధారణ క్రీడాకారులు ప్రవేశించడానికి అవకాశం లేదు. ఇటువంటి దుస్థితిలో వాలీబాల్ క్రీడ పూర్తిగా నిరాధరణకు గురయి నేడు కనీసం పదుల సంఖ్యలో కూడా క్రీడాకారులు పుట్టుకు వచ్చే అవకాశం లేని దారుణ పరిస్థితికి చేరువయ్యింది. వేలాది మంది చిన్నారులు, యువకులు క్రికెట్, షటిల్ బాడ్మింటన్, బాక్సింగ్, అథ్లెటిక్స్ వంటి క్రీడల పట్ల ఆకర్షితులవుతున్నారే తప్పా వాలీబాల్ క్రీడ గురించి ఆలోచించడం లేదన్నది గమనార్హం. అలంకార ప్రాయంగా పదవులుః వాలీబాల్ అసోసియేషన్‌లో గత కొంత కాలంగా పదవులు నిర్వహిస్తున్న కొందరు పెద్దలు సదరు క్రీడను అభివృద్ధి చేసేందుకు ఆసక్తి చూపకపోవడమే కారణమని తెలుస్తుంది. పదవుల వెలగబెడుతూ తమ ప్రాభవాన్ని పెంచుకుంటున్న సదరు సోకాల్డ్ కార్యవర్గం క్రీడాకారులకు తర్ఫీదు అందించడం, క్రీడను అభివృద్ధి చేయడంలో వెనుకంజ వేస్తున్నట్టు వినికిడి. ఎవరికి వారే యమునా తీరే అన్న చందాన భాధ్యతలను భుజానికెత్తుకోవడంలో పక్కకు తప్పుకుంటూ హక్కుల కోసం వెంపర్లాడుతూ వాలీబాల్ క్రీడకు ద్రోహం చేస్తున్నారన్న విమర్శలు వినవస్తున్నాయి. దీనికి తోడు సీనియర్లను పక్కన పెట్టడం, కనీసం వారికి సమాచారం అందించడం, వారి సలహాలను పాటించడం వంటి విషయాలను పూర్తిగా గాలికొదిలేయడంతో ఈ పరిస్థితి దాపురించిందన్న వాఖ్యానాలు వెల్లువెత్తుతున్నాయి. ఆర్థికంగా శూన్యం - క్రీడాకారులకు ధైన్యం ఏళ్ళ తరబడి కొనసాగుతున్న వాలీబాల్ అసోసియేషన్‌లో కనీసం ఒక్క రూపాయి కూడా బ్యాలెన్స్ లేనట్టుగా తెలుస్తుందంటే ఎంత నిర్లక్ష్యం దాగి వుందనేది అర్థమవుతుంది. ఏదైనా సంఘం కాని, సంస్థలు గాని ఎంతోకొంత నగదు నిల్వలను వుంచేలా కృషి చేయడం సర్వసాధారణం. మహామహులున్న కాని విశాఖ వాలీబాల్ సంఘంలో కనీస నగదు నిల్వలు లేనట్టుగా వినవస్తుందంటే ఈ క్రీడకు పట్టిన దుర్గతి అర్థమయితీరుతుంది. రైల్వే స్టేషన్లోనే నిద్ర! గత ఏడాది డిసెంబరులో సబ్‌జూనియర్స్ జిల్లా జట్టుకు ఎంపికైన ఏజెన్సీ ప్రాంతాలకు చెందిన చిన్నారులు దయనీయ పరిస్థితిలో వారం రోజుల పాటు విశాఖ రైల్వే స్టేషన్‌లోనే రాత్రి పూట బస చేసిన వైనం ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశమయ్యింది. ఎటువంటి వసతి సదుపాయాలు కల్పించకపోవడంతో ఏడుగురు చిన్నారులు రాత్రి పూట రైల్వే స్టేషన్లోనే పడుకుని, చాలీ చాలనంత ఆహారాన్ని భుజిస్తూ శిక్షణను కొనసాగించారని, ఇది నిజంగా అమానుషమని సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు వాపోతున్నారు. వాలీబాల్ క్రీడ ద్వారా ఉద్యోగాన్ని పొందిన ఒక సీనియర్ వాలీబాల్ క్రీడాకారుడు, శిక్షకుడు తన సొంత సొమ్ము 1500 రూపాయలు వారికి అందించి వారిని ఆదుకున్నట్టుగా తెలుస్తుంది. ఇటువంటి దుస్థితి భవిష్యత్తులో మరే ఇతర వాలీబాల్ క్రీడాకారులకు రాకుండా వుండేలా కార్యవర్గ పెద్దలు తగిన ప్రణాళికలు రూపొందించాలని, అలాగే వాలీబాల్ క్రీడను అభివృద్ధి పరిచేందుకు చర్యలు చేపట్టాలని పలువురు వాలీబాల్ అభిమానులు కోరుతున్నారు.

# విశాఖ వాలీబాల్ సంఘం నూతన కార్యవర్గం




గోపాలపట్నం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా వాలీబాల్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు అధ్యక్షునిగా కొనసాగుతున్న సంఘానికి కార్యదర్శిగా కెఆర్.ఆనంద్‌కుమార్, కోశాధికారిగా కె.చంద్రశేఖర్‌లను ఎంపక చేసారు. మిగిలిన కార్యవర్గాన్ని త్వరలో ఎన్నుకుంటామని ఈ సంధర్భంగా తెలియజేశారు. సమావేశంలో రాష్ట్ర వాలీబాల్ ఫెడరేషన్ సభ్యుడు పివి.భగవాన్‌దాస్, ముమ్మన సత్యనారాయణ, జివివి.ప్రసాద్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

# సామరస్య పూర్వకంగా స్వీకరించాలి : వీసం నానాజీ

## అధికారుల జవాబుదారీగా పనిచేయాలి



నక్కపల్లి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

పలు సమస్యలు విషయంలో అధికారులు కొంత నిర్లక్ష్యంగా ఉంటున్నారని, దాని వలన సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని మండలంలోని ఎంపీటీసీ సర్పంచ్‌లు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం అధ్యఓతన సమావేశం జరిగింది. ముందుగా ఎండివో దెందుకూరి సీతారామరాజు గతంలో లెవనెత్తిన సమస్యలు, పరిష్కారం విషయాన్ని వివరించారు. ఈ మేరకు పలు సమస్యలపై చర్చించిన ఎంపీటీసీలు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న గృహ నిర్మాణాల బిల్లులు విషయంలో కొంత మేరకు సచివాలయంలో ఉన్న వర్క్ సిబ్బంది, ఇంజనీరింగ్ వారు లబ్ధిదారులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, ఎంపీటీసీ ఆకేటి గోవిందరావు, కుంచే మధులతో పటు పలువురు ఎఇ రాజును నిలదీశారు. స్పందించిన ఎఇ రాజు విదుల్లో చేరి మూడు నెలలు కావస్తున్నప్పటికీ పూర్తిస్థాయిలో దృష్టి సారించలేదని, అలా ఇబ్బందులు పెట్టేవారిని క్షమించేదిలేదని చెప్పారు. సంతృప్తి చెందని నానాజీ ఈ పరిస్థితి చక్కదిద్దక పోతే జిల్ల కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని చెప్పారు. రాత్రి చవుళ్ల మట్టి, గ్రావెల్ అక్రమంగా తరలిస్తుంటే వారిపై చర్యలేవని తహశీల్దార్ నీరజను ప్రశ్నించిన ఎంపీటీసీ అకేటి గోవిందరావు, కుంచే మధులతోపాటు ఓసిపలిల అప్పలస్వాములు అడగ్గా స్పందించిన ఆమె ఇప్పటి వరకు అటువంటి వారిపై చర్యలు తీసుకున్నామని, ఎవరికైనా ఆ విధంగా తెలిస్తే తక్షణమే తెలియజేయాలని నీరజ చెప్పారు. వేంపాడు కొత్తూరులో జలజీవన్ మిషన్ పనులు ఎందుకు చేపట్టలేదని ఎఇ నాగభూషణంను ఎంపీటీసీ మధు ప్రశ్నించగా కొది రోజుల్లో మొదలు పెడతామని చెప్పారు. నా ్యయంపూడి సర్వే 105లో 35 సెంట్లు ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమైందని, సర్వేయర్ దీనిపై మాటా ్లడకపోవడం దారుణమని అకేటి గోవిందరావు, సభ దృష్టికి తీసుకువచ్చారు. పరిశీలిస్తామని తహశీల్దార్ నీరజ తెలిపారు. ఒకానొక దశలో చెరువులో మట్టి త్రవ్వతున్నారనరి, అది నేను చేస్తున్నట్లు ఎందుకు ఫిర్యాదు చేశావని చినతీనార్ల సర్పంచ్ ఎరిపల్లి ముసలయ్య, ఎంపిటిసి అప్పలస్వామిపై మండిపడటంతో కలుగజేసుకున్న ఉపాధ్యక్షులు వీసం నానాజీ సభామర్యాదలు పాటించాలని, చేయకపోతే నిరూపించకోవాలే తప్ప దానిపై విరుచుకుపడడం భావ్యం కాదన్నారు. ఎంపీటీసీలు కుంచే మధు, మేరుగు నాగేశ్వరరావు, అకేటి గోవిందరావులు, పద్ధతులు మంచివికావని ముసలయ్యకు చెప్పారు. అధికారులు, నానాజీ కలుగజేసుకుని శాంతింపచేశారు. అనంతరం పలు ప్రభుత్వ శాఖలపై పెద్ద ఎత్తున చర్చించారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ గోసల కాసులమ్మ మండల పరిషత్ అదనపు ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు, ఇవో ఆర్డీ (ఇన్‌చార్జి) మజ్జి శ్రీను, సీనియర్ అసిస్టెంట్ జ్యోతి, జూనియర్ అసిస్టెంట్ మూర్తిలతో పాటు మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు లొడగల చంద్రరావు, కొంఢ్ర కనకారావు తంగెళ్ల కృష్ణలతో పాటు పలువురు సర ్పంచ్‌లు, అధికారులు ఉన్నారు.



# ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతనతో జీవించాలి



జగదాంబ,ఏప్రిల్ 30,ప్రభాతవార్త

రైల్వేస్టేషన్ సమీపంలో గల రైల్వేకార్టర్స్ లోని శ్రీరామాలయంలో శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి జయంతి ఉత్సవాన్ని శ్రీవాసవాంబిక ఆర్యవైశ్య సంఘం ఘనంగా నిర్వహించింది. ముందుగా మహిళలు విశ్వజనని శ్రీకన్యకాపరమేశ్వరి అమ్మవారికి సామూహికంగా కుంకుమార్చనలు ప్రత్యేక పూజలునిర్వహించారు. తదుపరి ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్ పాల్గొని ఆధ్యాత్మిక ప్రసంగిస్తూ భూమిపై జీవించే ప్రతి ఒక్కరూ ఆధ్యాఇ్మక చింతనతో జీవించాలన్నారు.సంరతరం ఎవరైతే భగవన్నామస్మరణచేస్తూ ఆధ్యాత్మికంగా జీవిస్తారో వారికి దైవానుగ్రహం తప్పకుండాకల్గుతుందన్నారు. అనంతరం కమిటీ సభ్యులూధ్యాత్మికవేత్త ఎంవిరాజశేఖర్‌నుఘనంగా సత్కరిఆంచా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీవాసవాంబిక ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు జి.సంజీవరావు, కార్యదర్శిఎస్.నాగేశ్వరరావు, కోశాధికారి కె.నాగేశ్వరరావు,యలమర్తిగణేష్ మహిళా సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జెఇఇ మెయిన్ ఫలితాల్లో శశి వైజాగ్ విద్యార్థుల ఆధిక్యత











భీమునిపట్నం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

జెఇఇ మెయిన్ ఫలితాల్లో శశి వైజాగ్ క్యాంపస్‌కు చెందిన విద్యార్థులు వివిధ కేటగిరిల్లో తమ ఆధిక్యత కొనసాగించారని శశి విద్యా సంస్థలచైర్మన్ బూరుగు పల్లి వేణుగోపాలకృష్ణ తెలిపారు. కె.అభిరామ్ 99.93 సర్సంటైల్, కె.సాయిరామ్ 99.91 పర్సంటైల్‌తో పాటు ఎస్.రామహర్షిణి ఆలిండియా 82వ ర్యాంకు, కె.అభిరామ్ ఆలిండియా 139 ర్యాంకు, పి.సాయిరామ్ ఆలిండియా 194వ ర్యాంకు, పి.రాజ్‌కుమార్ ఆలిండియా 224వ ర్యాంకు, ఎం.సతీష్ ఆలిండియా 251వ ర్యాంకు, బి.కావ్య ఆలిండియా 327వ ర్యాంకు, విఎస్.ఎస్.గుణ్వంత్ ఆలిండియా 450వ ర్యాంకు సాధించారని ఆయన తెలిపారు. 1000 లోపు 7 ర్యాంకులు, 2000 లోపు 18 ర్యాంకులు, 3000 లోపు 20 ర్యాంకులు, 5000 లోపు 34 ర్యాంకులు, పర్సంటైల్ ప్రకారం 99 పైన పర్సంటైల్ 49 మంది, 95 పైన పర్సంటైల్ 58 మంది సాధించారని శశి విద్యాసంస్థల వైస్ చైర్మన్ మేకా నరేంద్ర కృష్ణ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ క్రాంతి సుధ తెలిపారు.

# మహోన్నతమైన మనసు..పరోపకారమే వారికితెలుసు

## క్రీ.శే.అప్పన శ్రీరాములు, రమణాజీల ద్వితీయ వర్ధంతిలో నేతలు



కొయ్యూరు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

పరోపకారమే వారికి తెలుసునని, వారిద్దరిదీ మహోన్నతమైన మనసు అనీ దివంగత టిడిపినేత, మాజీసర్పంచ్ అప్పన శ్రీరాములు, అతని సోదరుడు దివంగత అప్పన రమణాజీలను ఉద్ధేశించి పలువురు వక్తలు కొనియాడారు. ఆదివారం మండలంలోని బాలారం గ్రామంలో దివంగత అప్పనశ్రీరాములు, అప్పన రమణాజీల ద్వితీయవర్ధంతిని శ్రీరాములు కుమారుడు అప్పన ఆనంద్, ఇతర కుటుంబీకులు ఘనంగా నిర్వహించారు. ఈ వర్ధంతి కార్యక్రమానికి హాజరైన టిడిపినేత, జిసిసిమాజీ చైర్మన్ ఎంవివి ప్రసాద్, టిడిపియువనేత అనిశెట్టిచిరంజీవి, కురుజుశ్రీనుబాబు, కాకూరుచంద్రరావు తదితరులు హాజరై క్రీ.శే. అప్పన శ్రీరాములు, అప్పనరమణాజీలకు ఘననివాళులర్పించారు. ఈ సంధర్భంగా అప్పనశ్రీరాములు, రమణాజీలతో తమకుగల అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. పార్టీకి,ప్రజలకు వారిద్దరులేనిలోటు తీర్చలేనిదన్నారు. ఆపదంటూ తమను ఆశ్రయించిన ప్రజలకు ఎటువంటి స్వార్థప్రయోజనాలను ఆశించకుండా సేవచేయడమే వారిద్దరు అన్నదమ్ములకు అలవాటని కొనియాడారు. ఈ ద్వితీయ వర్ధంతి సంధర్భంగా గ్రామంలో వాల్‌బాల్‌టోర్నమెంటు నిర్వహించి విజేతలకు ప్రధమ,ద్వితీయబహుమతులు అందజేసారు. ఈ వర్ధంతిసంధర్భంగా బాలారం పంచాయితీప్రజలేకాక, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు దివంగత అప్పనశ్రీరాములు, రమణాజీలను గుర్తుచేసుకుని కన్నీటిపర్యంతమయ్యారు.



# పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ఆదేశాలతో..

## చింతవానిపాలెంలో 'జగనన్న మా భవిష్యత్'



కొయ్యూరు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

వైసిపి అధిష్టాన పిలుపుమేరకు, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లిభాగ్యలక్ష్మి ఆదేశాలమేరకు గతకొద్ది రోజులుగా మండలంలోని పలుగ్రామాల్లో మండల వైసిపినేతలు, ప్రజాప్రతినిధులు ఎంపిపి బడుగురమేష్, జెడ్పీటిసి వారా నూకరాజు, వైస్‌ఎంపిపి అప్పన వెంకటరమణ, వైసిపి మండల పార్టీ అధ్యక్షుడు జల్లిబాబులు, కొప్పుల వెలమ కార్పోరేషన్ డైరెక్టర్ గాడినాగమణి, చింతపల్లి ఎఎంసి చైర్మన్ జైతిరాజులమ్మ నేతలు గాడి సత్యనారాయణ, బిడిజనఅప్పారావు, సురేష్‌పట్నాయక్, కొత్తపల్లిగంగాధర్, సుధాకర్, అలాగే పలువురు సర్పంచులు, ఎంపిటిసిలు నేతృత్వంలో మండలంలోని పలు గ్రామాల్లో 'జగనన్నే మా భవిష్యత్, నువ్వే మా నమ్మకం జగన్' కార్యక్రమాలు నిర్వహిస్తున్న విషయం విధితమే. ఇందులోభాగంగా ఆదివారం కొయ్యూరు పంచాయితీ, చింతవానిపాలెంలో ఎంపిటిసి మల్లిఖార్జున్, వైసిపి నేతలు లాలంశేఖర్, సూరెడ్డి నర్సింహమూర్తి, సురబోయిన సత్యారావు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించి ఇంటింటికివెళ్లి ప్రభుత్వ పధకాలను వివరించారు. రానున్న ఎన్నికల్లోనూ మరలా సిఎంగా జగన్‌ను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఇంకా జర్తాదేవి, జర్తాచెల్లయ్య, పి.మోహన్, వాలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'అప్పన్న'సన్నిధిలో అరకు ఎంపి మాధవి దంపతులు



కొయ్యూరు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

ఆదివారం సింహాచలం శ్రీశ్రీశ్రీ అప్పన్నస్వామిని అరకుఎంపి గొడ్డేటిమాధవి, శివప్రసాద్ దంపతులు దర్శించుకున్నారు. ఈ సంధర్భంగా ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆలయ అర్చకులు అరకుఎంపిమాధవి, శివప్రసాద్ దంపతులకు ఆశీర్వచనంచేసి స్వామివారి తీర్థప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు జిల్లా గ్రీవెన్‌సెల్ అధ్యక్షులు గొడ్డేటిమహేష్, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

# అల్లూరి సీతారాయరాజు యువజన సంఘం నేతృత్వంలో

## 'అల్లూరి' స్మారకోత్సవాలకు స్మారకమందిర ముస్తాబు



కొయ్యూరు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

మేనెల 7న మండలంలోని మంప అల్లూరిస్మారకమందిరంవద్ద స్మారకోత్సవాలను నిర్వహించేందుకు అల్లూరి సీతారామరాజు యువజనసంఘం ఆధ్వర్యంలో ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. గత ఏడాది ఈ యువజనసంఘం ఆధ్వర్యంలో మంప స్మారక మందిరం వద్ద 18 అడుగుల భారీ అల్లూరి విగ్రహాన్ని ఏర్పాటుచేయడం జరగ్గా, ఈ ఏడాది సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు పడాల వీరభద్రరావు ఆదేశాలతో విగ్రహానికిముందు భారీ ముఖద్వారం(ఐరన్‌గేటు) ఏర్పాటు చేసారు. కాగా ఈ స్మారకోత్సవాల సంధర్భంగా స్మారకమందిరం వద్ద భారీఎత్తున అన్నసంతర్పణ నిర్వహించి, మహిళలకు చీరలుపంపిణీ చేయనున్నట్టు సంఘ కార్యనిర్వాహక కార్యదర్శి శ్యామలవరలక్ష్మి తెలిపారు. ఈ ఏర్పాట్లు కార్యక్రమంలో మంప సర్పంచ్ ఇంగువత్రినాధ్‌పడాల్, సంఘకార్యదర్శులు లక్కాకులబాబ్జీ, మాకాడబూర్గులయ్య, కార్యవర్గసభ్యుడు అప్పకొండ తదితరులు పాలుపంచుకున్నారు.

# శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మం 310వ ఆరాధన, పూజా కార్యక్రమాలు



గాజువాక, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

జీవీఎంసీ 87వ వార్డు పరిధిలో గల కణితి గ్రామంలో విశ్వబ్రాహ్మణ సేవ సంఘం ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మం 301వ ఆరాధన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పాల్గొని వీర బ్రహ్మం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అలాగే అన్నసమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో వార్డు వైసీపీ అధ్యక్షులు బొడ్డ గోవింద్, చిత్రాడ వెంకటరమణ, ఎల్ఐసీ నాయుడు, కమిటీ సభ్యులు సామోజు నాగేశ్వరరావు, కొమ్మోజు కోటేశ్వరరావు, కణితి నాగేశ్వరరావు, శృంగవరపు బ్రహ్మాజీ, కణితి రమణ, పెదపాటి సత్తిబాబు, నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అనాధాశ్రమంకు నిత్యావసర సరుకులు అందజేత



గాజువాక, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

మంత్రి సేవా ట్రస్టు ఆధ్వర్యంలో మంత్రి కృష్ణారావు జ్ఞాపకార్థం ఆయన కుమారులు మంత్రి రాజశేఖర్, మంత్రి శంకర్‌నారాయణ అనాధాశ్రమంకు నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి రాజశేఖర్ మాట్లాడుతూ తమ తండ్రి కృష్ణారావు ఎల్లప్పుడూ సమాజసేవలోనే ఉండేవారని ఆయన అడుగుజాడల్లోనే తాము నడుస్తున్నామని అన్నారు. ఎవరికి ఎటువంటి సహాయం కావాలన్న తమను నేరుగా సంప్రదించవచ్చని చెప్పారు. కార్యక్రమంలో మంత్రి గోపి, మంత్రి నరసింహమూర్తి, రామచంద్రరావు, పీవీ నగేష్, మంత్రి అఖిల్, పల్లం గోపి, యల్లాజీ, నంబారు అప్పలరాజు, ఎండా చిన్న, దేముడు, రమణ, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

# మనకీబాత్ కార్యక్రమం ప్రజల్లో నాటుకుపోతుంది

## బిజెపి కన్వీనర్ ధూళి నూకరాజు



నక్కపల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మనకీబాత్ (మనసులోమాట) కార్యక్రమం ప్రజల్లో బాగా నాటుకుపోతుందని పాయకరావుపేట నియోజకవర్గ బిజెపి కన్వీనర్ ధూళినూకరాజు తెలిపారు. ఆదివారం ఎస్‌రాయవరం మండలం కొత్తపోలవరం గ్రామంలో గల తన నివాసగృహం వద్ద నూకరాజు దూరదర్శన్‌లో ప్రధాని మనసులో మాట కార్యక్రమాన్ని పార్టీనాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు వీరంతా ఆద్యంతం వీక్షించారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ మనకీబాత్ కార్యక్రమం 100వ ఎపిసోడ్ పూర్తిచేసుకుందని ధూళినూకరాజు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ తనమనసులో మాటను కీలకఅంశాలతో పూర్తివిశ్లేషణతో తెలియచేసారన్నారు. 2014 అక్టోబర్ 3వతేదీన విజయదశమి రోజున ప్రధానిగా తనబాధ్యతను చేపట్టిన నాటినుంచి మనకీబాత్ కార్యక్రమం ప్రారంభించారని 100వ ఎపిసోడ్ పూర్తిచేసుకుందని ధూళినూకరాజు ఈ సంధర్భంగా తెలియచేసారు.

# విద్యార్థులకు వేసవి శిక్షణాశిబిరం

నక్కపల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త



విశాఖజిల్లాగ్రంధాలయ సంస్థ కార్యదర్శి ఆదేశాలమేరకు పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు వేసవి శిక్షణా శిబిరం నిర్వహించారు. హెచ్ఎం వైఅప్పారావు ఉపాధ్యాయులు వీరంతా సమ్మర్‌క్యాంపు కార్యక్రమం పట్ల తెలియచేసారు. అలాగే అన్నిపాఠశాలల విద్యార్థులు అందరికీ కూడా ఈ కార్యక్రమం వచ్చేనెల 8వ తేదీ నుండి జూన్16వ తేదీవరకూ నిర్వహించనున్నట్లు తెలియచేసారు. అలాగే పిల్లలు అందరికీ కథలు వినడం పుస్తకాలను చదివించడం పుస్తకసమీక్ష, స్పోకెన్ ఇంగ్లీషు, డ్రాయింగ్, పెయింటింగ్‌పేపర్ క్రాఫ్టు డాన్సు డ్రామా బొమ్మలు తయారుచేయడం వివిధ కార్యక్రమాలను నిర్వహించడం ఉంటుందని నక్కపల్లి మండలం చిన్నదొడ్డిగల్లు గ్రంధాలయ అధికారి కెజనార్ధన్ ఈ సంధర్భంగా పిల్లలకు తెలియచేసారు.

# సంగీతం మనసుకు హాయిని నింపుతుంది

## -గాయకుడు మహమ్మద్‌కాన్ విశాఖ నగరానికే గర్వకారణం

## -మేయర్ గొలగాని హరివెంకటకుమారి

జగదాంబ,ఏప్రిల్ 30,ప్రభాతవార్త

ప్రముఖ గాయకులు,మాజీ పోలీస్ అధికారి (డిఎస్‌పి) మహమ్మద్‌ఖాన్ సంగీత సంస్థ గీత్ సంగీత్ ఆధ్వర్యంలో పది గంటలపాటు, 5 భాషలలో తెలుగు, హిందీ, తమిళ్, మలయాళం, కన్నడ భాషలలో 15 మంది మహిళా గాయనీల మధుర గళాల సహకారంతో 160 సినీ గీతాలను ఆదివారంఉదయం 8.32 గంటల నుండి సాయంత్రం 6.32 నిమిషాల వరకు నిర్విరామంగా ద్వారకానగర్ పౌరగ్రంధాలయం కాన్ఫరెన్స్‌హాల్లో ఆలపించి లిమ్కాబుక్‌ఆఫ్ రికార్డ్సు, ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్, తెలుగుబుక్ ఆఫ్ రికార్డ్స్, ఇండియా బుక్‌ఆఫ్ రికార్డ్స్, ఆసియా బుక్‌ఆఫ్ రికార్డ్స్, సరికొత్త రికార్డునెలకొల్పి గాయకుడు మహమ్మద్‌ఖాన్ తన సుస్థిరస్థానాన్ని ఏర్పారచుకున్నారు.ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్సు కోఆర్డినేటర్ కోరుకొండ రంగారావు, తెలుగు బుక్‌ఆఫ్ రికార్డ్సు కోఆర్డినేటర్ వేముల భాస్కరాచారి, మహమ్మద్‌ఖాన్‌కు రికార్డ్ సర్టిఫికేట్లను అందచేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగాహాజరైన నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి మాట్లాడుతూ సంగీతం మనసునకు ఎంతో హాయినింపుతుందన్నారు. తనకు కూడా ఎంతో వేదన, మనసుబాగులేని సమయంలో సంగీతం వింటు ఎంతో ఉపశమనం పొందుతానని,మహమ్మద్‌ఖాన్ చేపట్టిన ఇటువంటి మహత్తర కార్యక్రమాన్ని అధిగమించి ఐదు రికార్డులు సాధించడం విశాఖనగరానికే గర్వకారణమని ఆమె మహమ్మద్‌ఖాన్‌ను అభినందించారు.ఈ కార్యక్రమంలో కోస్ట్‌గార్డ్ కమాండర్ యోగేంద్రదాకా ఆత్మీయ అతిదుల చేతుల మీదాఉగా ఘన సన్మానం అందుకున్నారు. లైవ్ ఆర్కెస్ట్రాతో జరిగిన ఈ కార్యక్రమానికి సోమేశ్ బృందం వాయిద్యసహకారాన్ని అందచేసింది, మహిళా గాయనీమణులు సత్యవతి, రుషిబెహారా, జ్యోతి, శైలజామీరజ్, భృగ్యలక్ష్మి, మీనాకుమారి, గీత,నాగలక్ష్మి, శేవ్వత, శ్రీదేవి,సూత, సుజాత, మాధురి సుకన్య, సావిత్రచ మల్లికార్ఖాన్‌తో గీతాలను మధురంగా ఆలపించారు. యోగా భాస్కర్ ఆశామధు, గీత ఈ సంగీత కార్యక్రమానికి కో ఆర్డినేర్లుగా వ్యవహరించారు. ఎంవిఆర్ నాగేశ్వరరావు పాటలకు సంబంధించి కోఆర్డినేటర్‌గా తన సేవలందించారు. ఈ కార్యక్రమంలో రైటర్స్ అకాడమి వ్యవస్థాపకుడు, లీడర్‌పత్రికా సంపాదకులు వివి రమణమూర్తి, కళాసంఘాల గౌరవాధ్యక్షుడు కొణతాలరాజు, ఘటసాల స్పోర్ట్స్ అండ్‌కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపకులు చెన్నా తిరుమలరావు, మేలోడి అధ్యక్షుడు సిహెచ్‌వి.సత్యనారాయణ, నాంచారయ్య, ఎంఎంప్రసాద్, సన్‌మూర్తి, యస్‌యస్‌యన్ రాజు, యాదకుమార్, రాధోగణేష్, తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయుడు అచ్చిరాజుకు ఘననివాళి

జగదాంబ, ఏప్రిల్ 30,ప్రభాతవార్త



వివేకానంద స్వచ్ఛంద సంస్థలో సీనియర్ పాత్రికేయులు అచ్చిరాజు 3వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా సంస్థ సభ్యులు అచ్చిరాజు చిత్రపటానికి పూలమాలలువేసి ఘననివాళులర్పించారు. ఆయన వివేకానంద సంస్థకు ఎంతో ఆప్తులని,, సంస్థకు సలహాలు, సూచనలుచేస్తు కార్యక్రమాల్లో పాల్గొని అందరికిసహాయ పడేవారని సంస్థ అధ్యక్షుడునూరాద అప్పారావు కొనియాడారు.అనంతరం అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆటువంటి మంచి వ్యక్తిని కోల్పోవడం సంస్థకు తీరని లోటని అన్నారు. ఈకార్యక్రమంలో సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

# హజ్‌యాత్రకు వెళ్ళే ముస్లింలకు శిక్షణా తరగతులు




జగదాంబ, ఏప్రిల్ 30,ప్రభాతవార్త

హజ్‌యాత్రకు వెళ్ళే ముస్లింలకు యాసీన్ వెల్ఫేర్‌సొసైటీ ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ తరగతులను దొండపర్తిలోని సింహాగార్డెన్ లో నిర్వహించారు. ఈ శిక్షణ తరగతులు ఉదయం పది గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించారు. యాసీన్ మసీదు మదరసా ప్రిన్సిపాల్ మౌలానా ఖుర్షీద్ మాట్లాడుతూ హాజీయాత్రలో పాటించాల్సిన విధి విధానాలను వివరించారు. ట్రైకేట్, మక్కాలో ఆరాఫత్ మైదానంలో చేసే నమాజ్‌లు, మినాలో సైతానుకు కంకర రాళ్ళువిసరడమెలాగ, మక్కాలో ఆచరించాల్సిన విధానాలు కులంకశంగా వివరించారు. ప్రపంచ వ్యాప్తంగా లక్షలది మంది హాజ్ పాల్గొంటారని తెలిపారు. హాజ్‌యాత్ర 30 నుంచి 35 రోజులు ఉంటుందన్నారు. ఈ శిక్షణ తరగతుల్లో విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం నుంచి సుమారు 150 మంది హాజరయ్యారు. ఈ శిక్షణ తరగతులకు హైదరాబాద్‌నుంచి ఆతిధ్యం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాసీన్‌హజ్‌వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు జనాబ్ అహమ్మదుల్లాఖాన్,జనరల్ సెక్రటరీ రెహమతుల్లాఖాన్, ఎంఏ రజాక్, ఎస్‌కె హరూన్, హాజీ మీర్ అజ్మాన్‌హుస్సేన్, హైదరాబాదీనుంచి తదితర సభ్యులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



ఆరిలోవ, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

ఆరిలోవ పోలీసు స్టేషన్ పరిధిలోగల బీఆర్‌టీఎస్ రోడ్డులో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు మేరకు పెందుర్తి బీఆర్‌టీఎస్ రోడ్డు మీదుగా ద్విచక్రవాహనంపై సీతమ్మధార ప్రాంతానికి చెందిన బండారి శ్రీరామ్‌మూర్తి(60) అనే వ్యక్తి .. అదే రోడ్డులో వెళ్తున్న మరో ద్విచక్రవాహనానికి శ్రీరామ్‌మూర్తి బైకు తగలడంతో బైకు అదుపు తప్పి ఫుట్‌పాత్‌ను ఢీకొంది. దీంతో ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందారు. వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని కె.జి.హెచ్ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేశారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

ఆరిలోవ, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



ఆనాటి మధుర స్మృతులను ఎన్నటికీ మరువలేమని ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు అన్నారు. ఈమేరకు ఆదివారం మద్దిలపాలెంలో పార్కులో 1988వ సంవత్సరం 10వ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక అత్యంత ఆనందోత్సాహాలతో పూర్వ విద్యార్థుల సారథులు వై.శ్రీనివాసరావు, ఎస్.జోగారావు, ఆర్.నాగరాజ్ పట్నాయక్, ఎం.వి. గంగాధర్‌ల సారథ్యంలో నిర్వహించారు. భారతదేశంలో వివిధ ప్రాంతాల నుంచి సుమారు 200 మంది ఈ ఆత్మీయ కలయికకు హాజరై చిన్ననాటి అల్లరి చేష్టలు, పాఠశాల కార్యకలాపాల్లో తమ తమ పాత్రలు ఉపాధ్యాయుల ప్రోత్సాహం వంటివి గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా పి.చంద్రశేఖర్, బండారి దేవుడులు వినోద, విజ్ఞా నాత్మక ఆటలను ఆడించి బహుమతులు అందించారు. ఉదయశ్రీ అన్నపూర్ణ, సి.హెచ్. ప్రసాద్, కె.నరసింగరావు, మి.త్రినాధులు, కో-ఆర్డినేషన్ కమిటీకి సారథ్యం వహించారు.

# పోర్టు ట్రాఫిక్ విభాగంలో అసిస్టెంట్ క్యూ ఫోర్‌మెన్ పోస్టులు భర్తీకి రంగం సిద్ధం

జగదాంబ,ఏప్రిల్ 30,ప్రభాతవార్త

విశాఖపట్నం పోర్టు ట్రాఫిక్ విభాగంలో అసిస్టెంట్ క్యూ ఫోర్‌మెన్ (ఎక్సటర్నల్) పోస్టులు భర్తీకి పోర్టుట్రాఫిక్ విభాగం గతంలో నోటిఫికేషన్ విడుదల చేసింది. దాదాపు 12 పోస్టులు భర్తీకోసం అర్హులైన అభ్యర్థుల నుంచి ఈ పోస్టులను పోర్టు యాజమాన్యం భర్తీచేయనుంది. పోర్టులో పనిచేస్తున్న క్యాజువల్, క్యాంపోర్ట్ ఉద్యోగులు వివిధ విభాగాల నుంచి దరఖాస్తు చేసుకున్నారు. ఈ పోస్టుల భర్తీకోసం మేనెల 5వ తేదీ నుంచి స్క్రీమ్మింగ్ (తొలి) పోటీలను ఉన్నదులకు టెక్నికల్ టెస్ట్ స్క్రీమ్మింగ్ టెస్ట్ లో నిర్వహించనున్నారు.పోర్టులో సిఐ, సిఎంఇ, జెఎడి ,సిహెచ్జ విభాగాలలో పనిచేస్తున్న ఉద్యోగులు ధరఖాస్తు చేసుకున్నారు.

# ప్రతి ఒక్కరు కార్మికుల అభివృద్ధి కోసం పాటుపడాలి

జగదాంబ, ఏప్రిల్ 30,ప్రభాతవార్త




మేడే సందర్భంగా గోబడ్డి సంస్థలో పనిచేస్తున్న కార్మికులు,మీడియా మిత్రులను ఆ సంస్థ ఘనంగా సత్కరించింది. సమాజంలో ప్రతి ఒక్కరు కార్మికుల అభివృద్ధి కోసం పాటుపడాలన్నారు. ఈ సందర్భంగాసంస్థప్రతినిధులు పంచాడ నర్సింగరావు, శివకుమార్,రాజుగౌడ్ మాట్లాడుతూ సంస్థ ఫౌండర్ సిఎండి దీపక్ ఆశయాలకు అనుగునంగా వచ్చేనెల నుంచి గోబడ్డి సంస్థను విజయనగరం జిల్లా అనకాపల్లి జిల్లా కాకినాడ రాజమండ్రిలో కూడా అన్ని ప్రాంతాల్లో కూడా ఉత్తమమైన సేవలు అందిస్తామని తెలిపారు. 2024కల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 26 జిల్లాల్లోను కూడా గోబడ్డి సంస్థ సేవలు అందుబాటులోకితీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు. గోబడ్డి యాప్ ద్వారా కస్టమర్లకు ట్వంటీఫోర్ ఇంటు సెవెన్ ఉత్తమమైన సేవలు అందుబాటులో ఉంచడం, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా ముందుకు వెళ్తుందని తెలిపారు.

# ప్రధాని మనకీబాత్ కార్యక్రమం

నక్కపల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త



నక్కపల్లి మండలం మత్సకారగ్రామం అమలాపురంలో బిజెపి నాయకులు తోటనగేష్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ 100వ మనకీబాత్ (మనసులోమాట) కార్యక్రమం నిర్వహించారు. మత్సకారులు, నాయకులు ప్రజలు మనకీబాత్ కార్యక్రమం వీక్షించేందుకు భారీస్క్రీన్ ఏర్పాటుచేసారు. ఈ కార్యక్రమం వల్ల ప్రతిభారతీయుడి మనసులో నరేంద్రమోడీ చోటు సంపాదించుకున్నారని ఈ కార్యక్రమం సుమారు 25కోట్లమంది వీక్షించడం చాలా ఆనందకరమైన విషయం అని అలాగే నరేంద్రమోడీ ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్‌లో ఏటికొప్పాక గురించి ప్రస్థావించడం మనమంతా గర్వించతగ్గ విషయం అని తోటనగేష్ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు స్థానికులు ఉత్తరాంధ్రా ఇంచార్జి పాకలపాటిరవిరాజు, పేట నియోజకవర్గ సమన్వయ కర్త మంచానాగమల్లేశ్వరి, పోలినాటి నానాజీ, కోసూరిశ్రీనివాసరావు, గాంధీ, శ్రీధర్, ఇంజరపుసూరిబాబు, వేములరమణ, పెంకేశ్రీను, వరహాలు తదితరులు పాల్గొన్నారు.

# మైమరపించిన మధుర గీతాలు

జగదాంబ,ఏప్రిల్ 30,ప్రభాతవార్త



నగరంలోని సినీ సంగీత సంస్థ మెలోడి క్రియేటర్స్ సంస్థ ఆధ్వర్యంలో ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలో నిర్వహించిన సినీ సంగీత విభావరి కార్యక్రమం ఆద్యంతం అందరిని మైమరపించింది.ఈ సందర్భంగా సంస్థ సభ్యులు ప్రభాకర్, సాత్విక ఆలపించిన 'రావమ్మా మహాలక్ష్మి రావమ్మా' పాటను అధ్భుతంగా ఆలపించి ప్రేక్షకుల మన్ననలు పొందారు.సంస్థ గాయనీ, గాయకులు పలు చిత్రాల్లోని పాటలను మధురంగా ఆలపించారు. ఈ కార్యక్రమంలో విశాఖ సంగీత సంస్థల గౌరవాధ్యక్షుడు కొణతాలరాజు, చెన్నా తిరుమలరావు, సిహెచ్‌వి సత్యనారాయణ, సన్‌మూర్తి, ఎస్ఎస్ఎన్ రాజు తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి అమర్నాధ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన అనకాపల్లి డిఎస్పీ

అనకాపల్లి,ఏప్రిల్ 30,ప్రభాతవార్త

అనకాపల్లి డిఎస్పీ గా భాద్యతలు స్వీకరించిన వి.సుబ్బరాజు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అన్నాధ్‌ను ఆదివారం మిందిలోని ఆయన క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా వీరు పలు అంశాలపై చర్చించారు. శాంతిభద్రతల పరిరక్షణపై ప్రత్యేక దృష్టిసారించాలని మంత్రి అమర్నాధ్ డిఎస్పీకి సూచించారు. డిఎస్పీ వెంట టౌన్ సిఐ మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ రాష్ట్ర మహిళా నేతకు సత్కారం

నక్కపల్లి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



టీడీపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, పొలిట్‌బ్యూరోసభ్యులు, మాజీ ఎమ్మెల్యే వంగపూడి అనితను నక్కపల్లి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో సంఘ నాయకులు, కమిటీ సభ్యులు సత్కరించారు. మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో కళ్యాణోత్సవాల్లో భాగంగా వీరబ్రహ్మేంద్ర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొమ్మోజు వెంకట్రావు మొల్లేటి రాజు, సత్యనారాయణ, కోసూరు శ్రీను, దవరసింగి అచ్చన్న, లంక సురేష్, శివార్చన కృష్ణ, సత్యనారాయణ, బోయిపాటి త్రిమూర్తులు, కొమ్మోజు నానాజీ, గుంటు ముక్కల సూరిబాబు, గుంట ముక్కల రాజులు ఉన్నారు.

# నేడు గాయకుడు నారాయణరావుకు స్వరనీరాజనం

జగదాంబ, ఏప్రిల్ 30,ప్రభాతవార్త

ఇటీవల మృతిచెందిన గాయకుడు వీరఘట్టం నారాయణరావు మాస్టార్ జయంతిని పురస్కరించుకుని స్వరనీరాజనం పేరిట వైశాఖి మ్యూజికల్ ఎంటర్‌టైనర్స్ ఆధ్వర్యంలో వ్యవస్థాపక అధ్యక్షులు, గాయకులు, ఉపాధ్యాయులు నారాయణరావు మాస్టారు సంస్మరణార్థం ఈ కార్యక్రమాన్ని సోమవారం ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలో సాయంత్రం 5.45 నిమిషాలకు నిర్వహించనున్నట్టు వారి కుమారులు వి.వంశీకృష్ణ, వి.శరత్‌చంద్ర, కుమార్తె విజయశాంతి,కార్యక్రమ నిర్వాహకులు కొణతాలరాజు,సిహెచ్‌వి.సత్యనారాయణ, చెన్నా తిరుమలరావు తెలిపారు.

# లెవీ రూపంలో పోర్టు ట్రాఫిక్‌కు రూ.75 కోట్లు ఆదాయం

## పోర్టు అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ కృష్ణారావు



జగదాంబ, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

విశాఖపట్నం పోర్టుట్రాఫిక్ బిభాగం సిహెచ్ఇకు లేవీ రూపంలో రూ.75కోట్లరూపాయలు దాయం ఆర్జించినట్టు పోర్టుట్రాఫిక్ విభాగం అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ కృష్నిరావు పేర్కొన్నారు. ఆదివారం ఉదయం సిహెచ్‌డి కాల్‌స్టాండ్ ఆవరణలో ఐరన్ అండ్ స్టీల్ లెండెల్‌గా 38 సంవత్సరాలు సర్వీస్ పూర్తిచేసి పదవీ విరమణ చేసున్న ఎ.సత్యనారాయణకు ఘనంగా కార్మికులు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ట్రాఫిక్ విభాగం అసిస్టెంట్ ట్రాఫిక్ మేనజర్ కృష్ణారావు ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిహెచ్ఇ కార్మికులు అంకిత భావంతో విధులు నిర్వహిస్తున్నారని, మరింత అధికంగా కార్గో హ్యాండ్లింగ్ పనులు నిర్వహించి పోర్టు ప్రగతికి దోహదపడాలన్నారు. ఈ కార్యక్రమంలో పోర్టుట్రాఫిక్ విభాగం సిహెచ్ఇ సీనియర్ ఇన్‌స్పెక్టర్లు బి.పడాల్, అసిస్టెంట్ పూపర్‌వైజర్లు జి.వి.నరసింగరావు, జి.వెంకటరావు,జి.దేముడు, ధర్మారావు,జి.సన్యాసిరావు, జి.వెంకటరావు, జి.దేముడు, ధర్మారావు, జి.సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు. ముందుగా పదవీ విరమణ పొందిన సత్యనారాయణు కార్మికులు ఘనంగా సత్కరించారు. కుటుంబ సభ్యులు, తోటి కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజయ్యపేటలో జెట్టీ ఏర్పాటు చేయాలి : వాసుపల్లి

నక్కపల్లి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



సముద్ర తీరప్రాంతంలో 18కిమీ ఉన్న నక్కపల్లి సముద్ర తీరప్రాంతంలో మత్స్యకారు ఆర్థికంగా ఎదుగుదల సాధించాలంటే జెట్టీ అవసరమని, తక్షణమే రాజయ్యపేట వద్ద జెట్టీ ఏర్పాటు చేయాలని జాతీయ మత్స్యకార సంఘం మండల అధ్యక్షులు వాసుపల్లి శివ ప్రభుత్వం స్పందించాలని కోరారు. రాజయ్యపేట, గునుపూడి, డిసి పురం, అమలాపురం, బంగారమ్మపేట, దొండవాక, పెదతీనార్ల, తదితర గ్రామాల ప్రజలు సముద్రం మీద ఆధారపడి జీవిస్తున్నారని అటువంటి మత్స్యకారులకు జెట్టీ నిర్మాణం ఎంతైన అవసరం ఉందన్నారు. సుమారు 3144 మత్స్యకారు కుటుబాలుఒక్క రాజయ్యపేటలో నే ఉన్నారని, అటువంటి గ్రామంలో 524 మంది మత్స్యకారులకు బోటులు లైసెన్సులు ఉన్నాయని శివ అన్నారు. రాజయ్యపేట తీర ప్రాంతంలో మత్స్యకారులు చేపల వేటకు వెళ్లే సమయంలో జెట్టీ లేక ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే ఈ ప్రాంతంలో జెట్టీని నిర్మించాలని డిమాండ్ చేశారు. ఆయనతో పాటు నియోజకవర్గపు జాతీయ మత్స్యకార నాయకులు పిక్కి కోదండరావులు ఉన్నారు.

# నగరంలో సందడి చేసిన నటి నిధి అగర్వాల్

ఆరిలోవ, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



విశాఖ నగరంలో సినీ నటి నిధి అగర్వాల్ సందడి చేసింది. రామ్‌నగర్‌లో ఆదివారం టైం ల్యాండ్ షోరూం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిధిగా విచ్చిన నిధి అగర్వాల్ అభిమానులతో కాసేపు ముచ్చటించి ఫోటోలకు ఫోజులిచ్చింది. ఖాతాదారుల సౌలభ్యం కొరకు ఈ నూతన వాచ్ షోరూం ప్రారంభిస్తున్నట్లు యాజమాన్యం తెలిపారు.

# గవరవరం బ్రిడ్జిని ప్రారంభించిన సుబ్బారెడ్డి

## మెరుగుపడిన రహదారి రవాణా సౌకర్యాలు

చోడవరం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

గవరవరం వద్ద బ్రిడ్జి నిర్మాణంతో రెండు నియోజకవర్గాలకు రహదారి రవాణా సౌకర్యాలు మెరుగుపడినట్లు అయిందని టీటీడీ చైర్మన్ ఉత్తరాంధ్ర వైసిపి రీజనల్ కో-ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి అన్నారు. ఆదివారం సుమారు రూ.15 కోట్ల నాబార్డు గ్రాంట్‌తో రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన బ్రిడ్జిని ఉపముఖ్యమంత్రి మూడు ముత్యాలనాయుడు ప్రభుత్వ విప్పు ధర్మశ్రీ అనకాపల్లి ఎంపీ భీశెట్టి సత్యవతితో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జన్మోహన్‌రెడ్డి ఎన్ని ఇబ్బందులు ఎదురైనప్పటికీ అభివృద్ధి సంక్షేమం ధ్యేయంగా పనిచేస్తున్నారని చెప్పారు. మరోపక్క మాడుగుల అభివృద్ధికి మంత్రి ముత్యాలనాయుడు చోడవరం అభివృద్ధికి విప్ కరణం ధర్మశ్రీ ఎనలేని కృషి చేస్తున్నారని చెప్పారు. వారికి తోడుగా అనకాపల్లి ఎంపీ సత్యవతి నేనున్నానంటూ పార్లమెంట్ పరిధిలో అభివృద్ధికి అండగా ఉంటున్నారని ప్రశంసించారు. బ్రిడ్జి లేకపోవడంతో గత కొన్నాళ్లుగా ఈ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు బ్రిడ్జి ప్రారంభంతో తొలగిపోయాయని ఎమ్మెల్యే ధర్మశ్రీ అన్నారు. విశాఖపట్నం చెందిన వర్ధమాన్ కనస్ట్రక్షన్ నేతృతంలో ఈ బ్రిడ్జి నిర్మాణం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కే.కోటపాడు జడ్పిటిసి ఈర్ల అనురాధ, దేవరాపల్లి జడ్పిటిసి కర్రి సత్యం, బోయి నకింతాడ సర్పంచ్ బూరె బాబురావు, చోడవరం మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక సత్యారావు, వేచలం సర్పంచ్ నాగిరెడ్డి సెటైర్నాయుడు, డా.విష్ణుమూర్తి, డా.బండారు సత్యనారాయణ, నాగులపల్లి రాంబాబు, ఈఈ సిహెచ్ఎస్ఆర్ యువి రమేష్, డిఈఆర్ఈఆర్ ఆర్ విద్యాసాగర్, ఏఈ జ్ఞానేశ్వర్ రావ్, కే.కోటపాడు చోడవరం స్టేషన్ చెందిన సిఐలు ఎస్ తాతారావు, బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# కిడ్నీ రాకెట్ ముఠా అరెస్ట్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలో కలకలం సృష్టించిన కిడ్నీ రాకెట్ కేసును పోలీసులు ఛేదించారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలను లక్ష్యంగా కిడ్నీ రాకెట్ ముఠా నేరాలకు పాల్పడుతున్నట్టు గుర్తించారు. ఈ కేసులో తిరుమల ఆస్పత్రి యజమాని డా.పరమేశ్వరరావుతో పాటు ఐదుగురు దళారులను అరెస్ట్ చేశారు. ఈ కేసుకు సంభందించిన వివరాలను ఆదివారం మధ్యాహ్నం సిటీ పోలీస్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీపీ త్రివిక్రమ వర్మ డీసీపీలు ఆనందరెడ్డి, విద్యసాగర్ నాయుడులతో కలిసి వివరాలను వెల్లడించారు.

### కిడ్నీ కాజేసి డబ్బులు ఎగ్గొట్టారంటూ పోలీసులకు ఫిర్యాదు...

మధురవాడ వాంబే కాలనీకి చెందిన వినయ్ కుమార్ డ్రైవర్‌గా పనిచేస్తూ తన తల్లిదండ్రులతో నివసిస్తున్నారు. అదే ప్రాంతానికి చెందిన మర్రా శ్రీను, అతని భార్య కొండమ్మ ద్వారా వినయకుమార్‌కు ఎలీనా, కామరాజులు పరిచయమయ్యారు. ఈ మేరకు వినయ్ కుమార్‌కు ఉన్న ఆర్థిక ఉబ్బందులను ఆసరాగా తీసుకొని కిడ్నీ ఇస్తే బద్దులు వస్తాయని దళారులు నమ్మించారు. దీంతో అతను తన కిడ్నీని ఇచ్చి రూ.8,50,000లకు తీసుకోవడానికి ఒప్పొందం కుదుర్చుకున్నాడు. గతంలో ఎంఆర్ పేట పీఎస్‌లో కిడ్నీ మార్పిడి కేసులో నిందితుడు, ఆర్గనైజర్ వెంకటేష్‌ను దళారులు వినయ్ కుమార్‌కు పరిచయం చేశారు. నకిలీ డాక్టర్ల పేర్లతో క్లినికల్ టెస్టుల రికార్డును వెంకటేష్ సిద్ధం చేశాడు. అనంతరం శేఖర్ ద్వారా వినయ్ కుమార్‌కి క్లినికల్ టెస్టులకు ఏర్పాటు చేశాడు. వెంకటేష్ విశాఖలో కిడ్నీ ఆపరేషన్ చేసేందుకు వీలైన ఆసుపత్రి కోసం వెతకడానికి రమేష్, పవన్‌లను నియమించాడు. దీంతో గత ఏడాది సెప్టెంబరు-అక్టోబర్ మధ్య తిరుమల నర్సింగ్ హెూమ్, పెందుర్తికి చెందిన డాక్టర్ పరమేశ్వరరావును రమేష్, పవన్‌లు సంప్రదించారు. కిడ్నీ ఆపరేషన్ కోసం ఐసీయూ, థియేటర్‌లను అద్దెకు తీసుకొన్నారు. తిరుమల నర్సింగ్ హెూమ్‌లో కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయడానికి డా.పరమేశ్వరరావుతో ఒప్పందం కుదుర్చుకొన్నారు. ఇదిలా ఉండగా దళారులు ఎలీనా, శ్రీను, కామరాజులు రైల్వే న్యూ కాలనీ నుండి వినయ్‌కుమార్‌ని పికప్ చేసుకొని వెంకటేష్ ద్వారా ట్రాన్స్‌ప్లాంటేషన్ కోసం పెందుర్తి తిరు మల ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఆ తర్వాత గతఏడాది డిసెంబర్ 3వ వారంలో కిడ్నీ మార్పిడి ప్రక్రియ జరిపించారు. అయితే కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్‌కు హాజరైన సమయంలో రూ.5 లక్షలు చూపించినప్పటికీ దళారులు రూ.2,50,000లు మాత్రమే ఇచ్చారు. వినయ్ కుమార్ ఆరోగ్యాన్ని కూడా పట్టించుకోలేదు. మొత్తం సొమ్ము ఇవ్వడానికి దళారులు అంగీకరించలేదు. కిడ్నీ వ్యవహారం నడిపినందుకు గాను దళారులకు ఒక్కొరికి రూ.లక్ష డిమాండ్ చేయడంతో బాధితుడు అంగీకరించక పోలీసులను ఆశ్రయించాడు.

### డా.పరమేశ్వరరావుతో పాటు ఐదుగురు దళారుల అరెస్ట్ ..

కిడ్నీ రాకెట్ కేసును ఛేదించడానికి రంగంలోకి దిగిన పోలీసులు అనీ కోణాల్లో దర్యాప్తు చేశారు. ఈ కేసులో డా.పరమేశ్వరరావు, దళారులు కామరాజు, శ్రీను, శేఖర్, ఎలీనా, కొండమ్మ అనే వ్యక్తులను అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలను ఈ ముఠా లక్ష్యంగా చేసుకుందని వివరించారు. అంతే కాకుండా తిరుమల ఆస్పత్రిలోనే కిడ్నీ ఆపరేషన్లు జరిగాయని, ఇటీవల కూడా 2 ఆపరేషన్లు జరిగినట్లు గుర్తించారు. తిరుమల నర్సింగ్ హెూమ్‌లో ఆపరేషన్ వినయ్ కుమార్‌తో పాటుగా వాసుపల్లి శ్రీనివాస్‌రావు అనే వ్యక్తికి ఆపరేషన్ జరిగినట్టు పోలీసులు గుర్తించారు. కిడ్నీ రాకెట్ కేసులో ఆపరేషన్ చేసిన వైద్యులపై దృష్టిసారించామని ఈ సందర్భంగా సీపీ త్రివిక్రమ వర్మ పేర్కొన్నారు. ఈ ఆపరేషన్లలో ఇద్దరు డాక్టర్లు కీలకంగా వ్యవహరించారనీ, కిడ్నీ సర్జరీలు చేసిన వారిలో నార్ల వెంకటేశ్వరరావు కీలక సూత్రధారి అని స్పష్టం చేశారు. ఆయన గతంలో కిడ్నీ రాకెట్ కేసులో జైలుకు కూడా వెళ్లాడన్నారు. ఈ కేసులో మరింత మందిని అరెస్టు చేసే అవకాశముందని సీపీ పేర్కొన్నారు. నిందితులపై ఐపీసీ 307, 326, 420 కేసులు పెట్టమని సీపీ మీడియా సమావేశంలో వెల్లడించారు. మరో నిందితుడు వెంకటేష్ కిడ్నీ దాతలు, గ్రహీతలు, క్లినికల్ పరీక్షలు, ఆసుపత్రి సౌకర్యాలను ఏర్పాటు చేసినట్టు గుర్తించామన్నారు.

# ఘనంగా కన్యకాపరమేశ్వరి జన్మదినోత్సవం

అనకాపల్లి,ఏప్రిల్ 30,ప్రభాతవార్త

శ్రీకన్యకాపరమేశ్వరి దేవస్థానం సంఘం ఆధ్వర్యంలో శ్రీకన్యకాపరమేశ్వరి అమ్మవారి వైశాఖ శుద్ధ రదశమి జన్మదినం మహోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున అమ్మవారికి పల్లకి ఊరేగింపులో అమ్మవారి నామభజన సంకీర్తనలతో మేళతాళాలు పట్టణ పురవీధి గుండా తిరువీధి మహోత్సవం జరిగింది. ఆలయ ఆవరనలో గోపూజ,న నిత్యప్రార్ధనలు, శ్రీనగరరేశ్వరస్వామి, శ్రీజనార్ధనస్వామివారికి అభిషేకాలు అర్చనలు, అమ్మవారి ఉత్సవ మూర్తికి భక్తులుఇచేచ ఆలయ మండపంలో ధాన్యభిషేకం, అనంతరం అమ్మవారి మూలవిరాట్‌లకు లక్ష మల్లెపూలతో అర్చన, సామూహిక లలిత సహస్రనామ స్తోత్ర పారాయణం, పేదలకు చీరల పంపిణి, అన్నసమారాధన, సాయంత్రం 102 రకాల స్వీట్లు అమ్మవారి సారె ఊరేగింపు, భక్తిసంకీర్తనలు, అమ్మవారి ఊంజల సేవ ఘనంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార ్యక్రమంలో ఆలయ అధ్యక్షులు బిళ్ళపాటి కృష్ణకుమార్, కార్యదర్శి కొరుపోలు జగదీశ్వరరావు, కోశాధికారి శ్రీధరాల సోమరాజు, ఉత్సవ కమిటి చైర్మన్ ఉప్పల శ్రీనివాసరావు,కమిటి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా వాసవి కన్యకాపరమేశ్వరి ఊరేగింపు

## ఆలయంలో ప్రత్యేక పూజలు - తిరువీధుల్లో ఊరేగింపు

నక్కపల్లి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



వాసవి కన్యకాపరమేశ్వరి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని నక్కపల్లిలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం అంగరంగవైభవంగా పలుకార్యక్రమాలు నక్కపల్లితో పాటు రాజయ్యపేటలో నిర్వహించారు. ముందుగా అమ్మవారి చిత్రపటంతో నక్కపల్లి తోటవీధుల్లో ఊరేగింపు నిర్వహించి ఆర్యవైశ్య కళ్యాణమండపంతో నగర సంకీర్తన కార్యక్రమంలో పెద్దఎత్తున మహిళలు మాజీ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. సంఘ అధ్యక్షులు కక్కిరాల సురేష్, కొత్తా సందీప్‌ల సారధ్యంలో స్థానిక 50 పడకలు ఆసుపత్రితో పాటు, రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ పెద్దలు నున్నా నర్సింహమూర్తి, గుప్తా, మన్యం, గణేష్, కొత్తా శ్రీను, సత్తికొండ, బాబా, విశ్వేశ్వరరావు, కొత్తా రాజ్‌కుమార్, నున్నా బాబ్జీ, కుమారి, స్వాతి, ఉన్నారు.

# పేద విద్యార్థులు... చదువులో దిట్ట...

## ఇంటర్‌లో ఏ పేదరికం అడ్డురాదు అని నిరూపించారు. ఇది

## కేజీబీవి నక్కపల్లిలో విద్యార్థినుల ప్రతిభ

నక్కపల్లి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త





పేదరికం చదువుకు ఎన్నడు అడ్డుకాదు పట్టుదల.. ధైర్యం... ఉంటే ఏదైనా సాధించవచ్చు అనేదానికి నిలువుటద్దాలుగా నక్కపల్లి కేజీబివి పాఠశాలలో ఆ పేద విద్యార్థినులు ఇంటర్ పరీక్షల్లో మొదటి, రెండోవ సంత్సరం ఫలితాల్లో వారి ప్రతిభను నిరూపించారు. నాతవరం మండలానికి చెందిన చిన్నపావని చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయింది. ఆ పేద విద్యార్థిని పావనిని ఎలాగైనా చదివించాలనే తపనతో అమ్మమ్మ, పెద్దమ్మ, అక్క, బావల సహకారంతో అల్లిపూడిలో ఉన్న కేజీబీవీలో పదోతరగతి వరకు చదువుకునేందుకు అవకాశం కల్పించారు. అక్కడ మంచి మార్కులు సాధించిన పావని ఇంటర్‌లో బైపీసీ చదవాలనే ఆశతో నక్కపల్లి కేజీబీవీ కళాశాలల్లో జాయిన్ అవ్వడంతో ఉపాధ్యాయులు ప్రోత్సాహం, ప్రిన్సిపాల్ త్రివేణి పర్యవేక్షణలో ఎలాగైనా ఇంటర్‌లో ఉత్తమ మార్కులు సాధించాలని, తల్లిదండ్రులు ఆత్మకి శాంతి చేకూరెలా ప్రోత్సహించిన కుటుంబసభ్యులు సంతోషించే విధంగా వచ్చిన 976/1000 మార్కులు స్ఫూర్తితో ఉన్నత చదువులకు చేరుకుని పేదరికం దేవనికి అడ్డురాదు అనేది నిరూపించాలనేది నా కోరికని భావించి కళాశాలకే కాదు మండలానికే కేజీబివి విద్యార్థినులు మొదటి స్థానంలో నిలిచారు. చిన్నపావని ఉపాధ్యాయులు అభినందించారు. ప్రస్తుతం నీట్ కోచింగ్‌లో ఉన్న పావని ప్రిన్సిపాల్ త్రివేణి కలసి నీట్‌లో మంచి మార్కులు రావాలని ఆశీర్వదించారు. ఇదే కాదు కేజీబీవీలో ఈగల కృష్ణవేణి బైపీసీలో 943/1000 మార్కులు సాధించగా మండలంలోని సీతంపాలెంకి చెందిన విద్యార్థిని కావడం,. మొదటి సంవత్సరం బైపీసీలో 410/470 గొర్ల విజయలక్ష్మి, (సీతంపాలెం -నక్కపల్లిమండలం)కి చెందిన వారు కావడంతో వీరిలోని, వీరి తల్లిదండ్రుల్లోని ఉత్సాహం ఇంతా అంతా కాదు. ఏ నమ్మకంతో కేజీబీవీలో చదివించామో దానికి తగ్గట్టు ప్రతిఫలం పొందగలిగామని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రిన్సిపాల్ త్రివేణి, కళాశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థినులను అభినందించారు. కేజీబీవీ నక్కపల్లి మండలంలోని ఇంటర్ ఫలితాల్లో రెండవస్థానంలో ఉండడం వల్ల ఎంఇవో డివిడి ప్రసాదు అభినందించారు.

## టీడీపీ శ్రేణులు బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేస్తూ భవిష్యత్తు ఎన్నికలకు సిద్ధం అవ్వాలి

### -భీమిలి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ కోరాడ రాజబాబు



భీమునిపట్నం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గం పరిధి చిట్టివలస తగరపువలస శ్రీనివాస కళ్యాణ మండపంలో మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, వార్డు అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలు, కార్పొరేటర్లు, క్లస్టర్ అండ్ యూనిట్ ఇన్‌చార్జిలు, బూత్ కన్వీనర్లు ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం భీమిలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోరాడ రాజబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం నుండి వచ్చిన ట్రైనర్లు విశాఖ పార్లమెంట్ ఐటీడీపీ అధ్యక్షులు కోట నరేష్, విశాఖ పార్లమెంట్ ఐటీడీపీ ప్రధాన కార్యదర్శి పాశర్ల తరుణ్ ఆదిత్య, విశాఖ పార్లమెంట్ ఆర్‌టిఎస్ కో-ఆర్డినేటర్ మహమ్మద్ గౌస్, పోల్ మేనేజ్ మెంట్ కో-ఆర్డినేటర్ వినీత్ తదితరులు శిక్షణ ఇవ్వటం జరిగింది. ఈ సమావేశంలో కోరాడ రాజ బాబు మాట్లాడుతూ నూతన ఓటర్ల చేరిక, ఓటర్ల తొలగింపు అంశాలపై వార్డు పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ అండ్ యూనిట్ ఇన్‌చార్జిలు, బూత్ కన్వీనర్లు ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు. అదేవిధంగా ఓటర్ల హౌస్ హోల్డ్ మాపింగ్ నిర్వహించి, పార్టీ కార్యక్రమాలను, ప్రభుత్వ వైఫల్యాలను వారి దృష్టికి తీసుకువెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. అదేవిధంగా తొలగింపుల జాబితా సరిగా జరిగిందా లేక పార్టీ ఓటర్లు ఎవరైనా అక్రమంగా తొలగింపబడ్డారా అనేది పరిశీలించి అవసరమైతే వారిని తిరిగి చేర్చేలా కృషి చేయాలన్నారు. హౌస్ మ్యాపింగ్ కార్యక్రమాన్ని విజయవంతంగా బూత్ స్థాయి నుంచి ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా తీసుకొని నిర్వర్తించాలని భూత్ ఇన్చార్జిలను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పర్యవేక్షకులు కొట్ని బాలాజీ, రాష్ట్ర వాణిజ్య విభాగ ఉపాధ్యక్షులు కసిరెడ్డి దామోదర్‌రావు, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు కురిమిన లీలావతి, విశాఖ పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ మీసాల సత్యనారాయణ, విశాఖ పార్లమెంట్ కార్యదర్శి పిట్టా సురేష్, నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు తాట్రాజ్ అప్పారావు, రాష్ట్ర సాధికార కమిటీ సభ్యులు వానపల్లి సత్య, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు పతివాడ రాంబాబు, నియోజకవర్గ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు మరుపిల్ల రాజేంద్రప్రసాద్, పద్మనాభం మండల పార్టీ అధ్యక్షులు కోరాడ రమణ, ఒకటో వార్డు అధ్యక్షులు తమ్మిన సూరిబాబు, రెండవ వార్డ్ అధ్యక్షులు బడిగంట నీలకంఠం, వార్డు సెక్రటరీలు పిట్టా వెంకట్రావు, మూడు మండలాల యూనిట్ ఇన్‌చార్జిలు బూత్ ఇన్‌చార్జులు గ్రామ పార్టీ అధ్యక్షులు తదితర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## పద్మనాభంలో పులిజాడ వదంతులు నిజమేనా?

పద్మనాభం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం పద్మనాభం గ్రామంలో వెలసి ఉన్న శ్రీ అనంతపద్మనాభ స్వామి గిరి ప్రాంతంలో పెద్దపులి సంచరిస్తున్నట్లు వచ్చిన వార్తల వదంతులతో గ్రామంలో ఉన్న వృద్ధులు పిల్లలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఎన్నో సంవత్సరాలుగా అనంతనగిరిపై పచ్చిక కోసం పశువులు మేకలు మేతకు వెళుతూ జీవనోపాధితో పాటు పశుపోషణ కూడా భారమై ఇబ్బంది పడుతున్నా మని దూరప్రాంతాల నుండి జిల్లాలను దాటి అనంతగిరిపై ఉన్న పద్మనాభ స్వామి దర్శనానికి వచ్చే భక్తులు పెద్దపులి సంచారం జరుగుతుందన్న వదంతులతో భయభ్రాంతులకు గురై మెట్లమార్గం నుండి కాలినడక వెళ్లేందుకు భయపడుతున్నారని వారి జాడ కనిపించలేదని ఇటువంటి వదంతులపై అటవీశాఖ అధికారులు, స్థానిక పోలీస్ స్టేషన్ వర్గాలు పులి జాడ నిజమేనా లేక తప్పుడు ప్రచారమా అని దృష్టి పెట్టి ప్రజలు భయభ్రాంతుల నుండి తేరుకునేటట్లు చేయవలెనని స్థానిక ప్రజలు, భక్తులు కోరుకుంటున్నారు.

## నేడు శ్రీ అనంత పద్మనాభ స్వామికి పంచామృత అభిషేకం



పద్మనాభం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలంలో పద్మనాభ గ్రామంలో వెలసి ఉన్న శ్రీ అనంత పద్మనాభ స్వామి ఆలయంలో సోమవారం వైశాఖమాస శుద్ధ ఏకాదశి మోహిని ఏకాదశి శుభ సందర్భంగా శ్రీ అనంత పద్మనాభ స్వామికి ఉదయం 5.30గం.కు పంచామృత అభిషేక కార్యక్రమం జరుగునని దేవాలయాల అర్చకులు తెలిపారు. కావున భక్తులందరూ ఈ అభిషేక కార్యక్రమానికి విచ్చేసి అనంత పద్మనాభ స్వామి అభిషేకంలో పాల్గొని స్వామి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి అనుగ్రహాన్ని పొందగలరని తెలిపారు.

## ప్రతిభ కనబరిచిన విద్యార్థికి సన్మానం

ఆనందపురం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



ప్రభుత్వ కళాశాలలో చదివి ఇంటర్మీడియట్ పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని ఆదివారం వెల్లంకి గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. వెల్లంకి గ్రామానికి చెందిన ఉప్పాడ హరిణి 2023 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ పరీక్ష నందు కనబరిచిన ఉత్తమ ప్రతిభకు గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. విశాఖపట్నం ప్రభుత్వ మహిళ కళాశాలలో ఇంటర్మీడియట్ బైపీసీ గ్రూపు నందు 932/1000 మార్కులు సాధించి గ్రామానికి గర్వకారణంగా నిలిచినందుకు గ్రామ పెద్దలు వైఎస్ఆర్‌సిపి పార్టీ నాయకులు పలువురు అభినందించారు. హరిణి మరింత బాగా చదివి వైద్య విద్యను అభ్యసించి ఉత్తమ డాక్టర్‌గా పేదలకు సేవ చేయాల్సిందిగా అందరూ ఆశీర్వదించారు. గ్రామ సర్పంచ్ ఉప్పాడ లక్ష్మణరావు, వైఎస్ఆర్‌సిపి నాయకులు కాకర వెంకటరమణ, పిన్నింటి వెంకటరమణ, కంటి మహంతి చంద్రమౌళి, పడాల రాము, హరిణి తల్లిదండ్రులు నారాయణరావు, కనకమహాలక్ష్మి ఇతర గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## రావణపల్లి రిజర్వాయర్‌లో ముగిసిన చేపలవేట



గొలుగొండ, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

రావణాపల్లి రిజర్వాయర్లో స్వదేశీ మత్యకారుల సంఘం ఆధ్వర్యంలో గత రెండు నెలలుగా చేపల వేట కొనసాగించారు. దీంతో అవ ఉన్న చాపలని పూర్తిగా పెట్టడమే కాకుండా, మీరు మొత్తం పూర్తిగా నిండిపోయింది. దీంతో ఈ ఏడాదికి చేపలవేట పూర్తయింది. ప్రతి ఏడాది మత్యకారుల సంఘం ఆధ్వంర్యంలో చాపపిల్లని విడిచిపెట్టి అనంతరం ఏడాదిలో చేపల వేట కొనసాగిస్తూ వస్తున్నారు. ఈ క్రమంలోనే ఈ యాడాది పూర్తిస్థాయిలో వేట కొనసాగించి మత్యకార కుటుంబాలు అందరూ సమానంగా ప్రతిఫలం పొందారు. ఆవులో ప్రస్తుతం నీటి ఆయనదే కనిపించలేదు. ఈ ఏడాది వర్షాలు ప్రారంభంతో మల్ల ఆవ నిండుకున్న వెంటనే మత్యకారుల సంఘం చేప పిల్లలు విడిచి పెడుతుంది. రావణాపల్లి రిజర్వాయర్లో స్వదేశీ మర్చిపోయాను సంఘ సభ్యులు సుమారు 200 మంది వేట సాగించారు.

## 18 కేజీల గంజాయితో నలుగురు వ్యక్తుల అరెస్ట్

గొలుగొండ, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



ఏ.ఎల్.పురం బస్టాండ్‌లో గంజాయితో నలుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎస్ఐ ఉపేంద్ర తెలిపారు. మేరకు వివరాలు ముందస్తు సమాచారం మేరకు బస్టాండ్‌లో దాడి చేసి నలుగురిని పట్టుకున్నామన్నారు. తమిళనాడుకు చెందిన నలుగురు వ్యక్తులు బస్టాండ్‌లో అనుమాన స్పష్టంగా జరుగుతుండడంతో సిబ్బంది తనిఖీలు చేశారని ఉన్నారు. ఈ తనిఖీల్లో వారి వద్ద గంజాయ్ ఉన్నట్లుగా గుర్తించి వారిని అదుపులోకి తీసుకున్నామన్నారు. మీరు వద్ద 18 కేజీల గంజాయి, 5 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. తమిళనాడుకు చెందిన ఆనంద మూర్తి, శక్తివర్, నూర్ మహమ్మద్, శివశక్తిపై కేసు నమోదు చేసి రొమాంటిక్ తరలించినట్లు లక్ష్మీ తెలిపారు. దారిలో ఏఎస్ఐ సిబ్బంది పాల్గొన్నారు.

## రామలింగం పడాల్ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుంది

### తెదేపా నాయకులు ప్రసాద్, చిట్టిబాబు, లక్ష్మణరావు



చింతపల్లి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

అనారోగ్యంతో మృతి చెందిన తెదేపా నాయకుడు బేరా రామలింగం పడాల్ కుటుం బానికి తెలుగుదేశం పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని ఆ పార్టీ నాయకులు ఎంవివి ప్రసాద్ దుచ్చరి చిట్టిబాబు, చల్లంగి లక్ష్మణరావు అన్నారు. శనివారం మధ్యాహ్నం మృతి చెందిన రామలింగం పడాల్ మృతదేహాన్ని ఆదివారం సందర్శించిన వారు మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుండి మన్య ప్రాంతంలో పార్టీ బలోపేతానికి నిబద్ధతతో పనిచేసిన నాయకుడు రామలింగం పడాల్ అన్నారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన పరిస్థితి విషమించి శనివారం మృతి చెందడం విచారకరమన్నారు. ఆ కుటుం బానికి భగవంతుడు మనో నిబ్బరాన్ని ప్రసాదించాలని వారు కోరారు. అదే క్రమంలో ఆ పార్టీ అరకు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి చల్లంగి జ్ఞానేశ్వరి, పార్టీ మండల అధ్యక్షుడు పూర్ణచంద్రరావు, మరో సీనియర్ నాయకుడు పెదిరెడ్ల బేతాళుడు, బాపూరి కృష్ణంరాజు, షేక్ చిన కాసిం వలి, రీమల ఆనంద్‌లు రామలింగం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## అమ్మవారికి వెండిగంట, పంచపాత్ర బహూకరణ



పాడేరు, ఏప్రిల్ 30,ప్రభాతవార్త

పాడేరు శ్రీ మోద కొండమ్మ అమ్మవారిని భీముని పట్నం వాస్తవ్యులు ఎం.అమర్నాథ్ దంపతులు దర్శించుకున్నారు. అమ్మవారికి భక్తి పూర్వకంగా వెండి గంట, పంచపాత్రను 270.300 గ్రాములు వెండి వస్తువులను ఆలయ ప్రధాన అర్చకులు సుబ్ర మణ్యం శర్మ, ఆలయ కమిటీ సభ్యులు కొట్టగుల్లి రామారావులకు అందజేశారు.

## ఘనంగా వాసవీ కన్యకాపరమేశ్వరి మాత జయంతి

### పాడేరు శ్రీశ్రీశ్రీ నీలకంఠేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, హెూమం

### -పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి, ఏపీ మెడికల్ కౌన్సిల్ మెంబర్ డా.నరసింగరావు దంపతులకు ఘన సత్కారం

పాడేరు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



వాసవీ కన్యకామాత జయంతి సందర్భంగా పాడేరులో శ్రీశ్రీశ్రీ నీలకంఠేశ్వరస్వామి వారి ఆలయంలో ఆదివారం వాసవీక్లబ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, హెూమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన హెూమ కార్యక్రమంలో పాడేరు శాసన సభ్యులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి, ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ సభ్యులు డా.తమర్భ నరసింగరావు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులను వాసవీమాత క్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ ఉడా త్రినాథ్, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్స్ సత్యవరపు సోమరాజు, ఉప్పల వెంకటరత్నం, గవర్నర్ పీఎస్ వరహాలరావు, వైస్ గవర్నర్ వై.నర్సింగరావు, క్యాబినెట్ సెక్రటరీ మధు, కార్యదర్శి స్వామి, ఇంటర్నేషనల్ డైరెక్టర్ త్రినాథు శ్రీను, ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ దివిఎస్ అప్పలరాజు (మూర్తి) ఉత్సవ కమిటీ చైర్మన్ పిన్నయ్య దొర, పాడేరు శ్రీ మోద కొండమ్మ అమ్మవారి ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కొట్టగుల్లి సింహాచలం నాయుడు, ప్రిన్సిపాల్ రమాదేవి దంపతులు, కొట్టగుళ్ళి రామారావు, రాజబాబు, నరేష్, బురెడ్డి రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆపన్న హస్తం అందిద్దాం



ఎస్.రాయవరం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

మన తోటి వారికి ఆపన్నహస్తం అందిద్దామని పూర్వ విద్యార్థులు ముక్తకంఠంతో పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం కొరుప్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1975-80 సంవత్సరంలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక కార్యక్రమం జరిగింది. కొరుప్రోలు గ్రామానికి చెందిన కోరా రామారావు, పెదఉప్పలం గ్రామానికి చెందిన జయ రావు, వైసిహెచ్ ప్రసాద్, ఎంకెఎం గుప్తాల నేతృత్వంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనం మరల తమను టీనేజ్‌లోకి తీసుకు వెళ్ళినట్లు పలువురు పూర్వ విద్యార్థులు తెలిపారు. ఆనాడు తమను తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఉన్నత స్థానాలలో ఉన్న మనమంతా మన జీవితాలకు మార్గ దర్శిగా నిలచిన పాఠశాలకు తమవంతు అండగా నిలవడంతో పాటు తోటి వారికి తమ ఆపన్నహస్తం అందిద్దామని నిర్ణయించారు. ఎవరికి వారు తమ జీవిత విశేషాలను వివరిస్తూనే, చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ప్రతి ఏటా ఏదొక చోట కలుసుకుని కష్టసుఖాలను పాలుపంచుకోవాలని నిర్ణయిం చుకున్నారు. అందరూ కలసి విందుభోజనం ఆరగించారు. ఈ కార్యక్రమంలో అప్పటి ఉపాధ్యాయులు చెల్లూరి భాస్కరరావు, వ్యాయామోపాధ్యాయుడు భీమరాజు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

### ప్రజల మోముపై ఆనంద ఛాయ..

## జగన్ పరిపాలనకు చెదరని ముద్ర : డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు

### మహాత్మా గాంధీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యాన్ని నెరవేర్చిన నేత సిఎం జగన్ : టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి






మాడుగుల, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం నిర్మించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని టీటీడీ చైర్మన్ ఉత్తరాంధ్ర కో-ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి ఆదివారం దేవరాపల్లి మండలంలోని బోయిలకింతాడ గ్రామంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న అయన వివిధ అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రజలంతా ఎంతో సంతోషంగా ఉన్నారని మరలా జగన్ ముఖ్యమంత్రి కావాలని కోరుతున్నారని చెప్పారు. మాడుగుల నియోజకవర్గ అభివృద్ధికి ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడుతో కలసి గడపగడపకు వెళ్ళిన ఆయన ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ విప్, జిల్లా పార్టీ అధ్యక్షుడు కరణం ధర్మశ్రీ కూడా పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ ఈ గ్రామానికి జగనన్న ఇళ్ళు పథకం ద్వారా 111 మందికి 9,73,589 లక్షల రూపాయలు విలువైన ఇంటి స్థలాలు, ఇళ్ళు నిర్మాణ వ్యయం ద్వారా లబ్ధి చేకూరిందన్నారు. 1.45 కోట్ల రూపాయల జలజీవన్ మిషన్ నిధులతో నూతన మంచినీటి ట్యాంకుతో పాటు అతిత్వరలో ప్రతి ఇంటికి కుళాయిలు ఏర్పాటుకు సర్వం సిద్ధం చేసినట్లు చెప్పారు. డ్రైనేజీ, సీసీ రోడ్ల ఆధునీకరణకు చేసేందుకు మంత్రి హామీ ఇచ్చారు. సచివాలయం పరిధిలో ఉన్న అత్యవసర పనులను నిమిత్తం రూ.20లక్షల నిధులు మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు. గ్రామంలో 16 సంక్షేమ పథకాల ద్వారా 2803 మందికి రూ.6,93,23,627 కోట్ల లబ్ధి చేకూరిందన్నారు. రూ.40 లక్షలతో నిర్మించిన నూతన గ్రామ సచివాలయం భవనం ఈ సందర్భంగా మంత్రి ప్రారంభించారు. రూ.22 లక్షలతో నిర్మించిన నూతన రైతు భరోసా కేంద్రం కూడా ప్రారంభించారు. రూ.17.50 లక్షలతో నూతన వైఎస్ఆర్ గ్రామీణ ఆరోగ్యకేంద్రం కూడా ప్రారంభించారు. రూ.15 లక్షలతో నూతన అంగన్వాడీ కేంద్ర భవనం ప్రారంభించడంతోపాటు రూ.20 కోట్లతో గవరవరం నుండి కాశీపురం వరకు రెండు లైనుల (డబుల్ రోడ్) నూతన తారు రోడ్డు నిర్మాణ పనులకు వై.వి సుబ్బారెడ్డి తో కలిసి శంకుస్థాపన చేసి శిలాఫలకం ఆవిష్కరించారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నాడు-నేడు కార్యక్రమంలో రూ.18.89 లక్షలతో అభివృద్ధి చేసిన పాఠశాల భవనాలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాడుగుల నియోజకవర్గ పరిశీలకులు ఉరుకోటి అప్పారావు, జిల్లా వైసిపి పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు అనురాధ, మండల ఎంపిపి కిలపర్తి రాజేశ్వరి భాస్కర రావు, జెడ్పిటిసి కర్రీ సత్యం, సర్పంచ్ బూరె బాబురావు ఎంపిడిఓ సిహెచ్ సుబ్బాలక్ష్మీ పలువురు మండల, గ్రామ స్థాయి నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## చోడవరంలో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ

చోడవరం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



చోడవరంలో ఆదివారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. టిటిడి చైర్మన్ ఉత్తరాంధ్ర రీజనల్ కో-ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి ఆదివారం చోడవరంలో పర్యటించిన నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్, కరణం ధర్మశ్రీ ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికి ర్యాలీగా పట్టణ వీధుల్లో ఊరేగించారు. గవరవరం వరకు ర్యాలీ కొనసాగింది. అక్కడ నూతనంగా నిర్మించిన గవరవరం బ్రిడ్జిని మంత్రి ముత్యాల నాయుడు, విప్పు ధర్మశ్రీ, అనకాపల్లి ఎంపీ బీసీ సత్యవతితో కలిపి ప్రారంభించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాకు సత్యారావుతోపాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేబుల్ ఆపరేటర్లు ధర్నా



చోడవరం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

బుచ్చయ్యపేట మండలం వడ్డాది నాలుగు రోడ్ల కూడలిలో ఆదివారం గ్రామీణ కేబుల్ ఆపరేటర్లు ధర్నా చేసి నిరసన తెలిపారు. టెలికం రెగ్యులేటర్ అథారిటీ (ట్రాయ్), బ్రాడ్కాస్టర్లు ఇటీవల కాలంలో ఛానల్స్‌పై పెంచిన రేట్లు వినియోగదారునికి అధిక మోత కేబుల్ రంగానికి ముప్పు వాటిల్లేలా ఉందని వెంటనే పెంచిన రేట్లు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు బేతి వెంకటరమణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత వినియోగదారులు అధికశాతం వ్యవసాయ కుటుంబాలకు చెందిన వారే ఉంటారని వారిపై అధికభారం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ సంస్థల వల్లే కేబుల్ రంగానికి రేట్లు పెరి గాయని గతంలో రూ.150లుకి 600 ఛానల్స్ ఇవ్వగలిగిన కేబుల్ ఆపరేటర్స్ డిష్ టీవీలు ట్రాయ్‌పై ఒత్తిడి తేవడంతో ప్రతి చానల్‌కి కూడా ఒక రేటు విధించి దానికి జీఎస్టీ యాడ్ చేసి వినియోగ దారులకు అధిక భారం మోపారని వారు ఆవేదన వ్యక్తపరిచారు. కేబుల్ రంగం అంతరించిపోతే కార్పొరేట్ సంస్థ లు శక్తిగా మారి వినియోగదారులపై రూ.500కు కేబుల్ ప్రసారాలు ఇస్తారని, ఇది పేదలకు అధిక భారం అవుతుందన్నారు. గౌరవ అధ్యక్షులు దొండా రమేష్, వైస్ ప్రెసిడెంట్ పాలిసెట్టి సత్తిబాబు, కోశాధి కారి నడిపల్లి నాగేశ్వరరావు, కార్యదర్శి కొప్పురమణ ఎనిమిది మండలాల గ్రామీణ కేబుల్ ఆపరేటర్స్ ఈ నిరసనలో పాల్గొన్నారు.

## మాడుగులలో ఘనంగా వాసవి మాత పుట్టినరోజు వేడుకలు



మాడుగుల, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

ఆర్యవైశ్యుల ఆరాధ్యదైవం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి పుట్టినరోజు వేడుకలు ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మాడుగుల వాసవి క్లబ్ వనిత క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఉదయం నగర సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహించి అమ్మవారిని మేలుకొల్పారు. అనంతరం 10గం.కు మాడుగుల వేణుగోపాల స్వామి వారి ఆలయంలో అమ్మవారికి సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. పార్థసారథి స్వామి ఆలయ అర్చకులు నున్నా శ్రీనివాసచార్యులు నేతృత్వంలో పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారి పల్లకి సేవను పురవీధులలో నిర్వహించి పుర ప్రజలకు ఉచిత ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ వాసవి క్లబ్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ ఎస్ శ్రీనివాసరావు, రీజనల్ సెక్రటరీ మురళీకృష్ణ, వాసవి క్లబ్ అధ్యక్షుడు పి.సర్వారావు, వనిత క్లబ్ అధ్యక్షురాలు పి.మాధవితో పాటు క్లబ్ సభ్యులు పెద్ద ఎత్తున మహిళలు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## మే ఒకటి నుంచి ఉచిత చిత్రలేఖన శిక్షణ

చోడవరం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

చోడవరం చిత్రకళ నిలయం ఆధ్వర్యంలో మే ఒకటో తేదీ నుంచి నెలరోజులపాటు విద్యార్థులకు వేసవి ఉచిత చిత్రలేఖన శిక్షణ తరగతులు నిర్వహించినట్టు చిత్రకళా నిలయం వ్యవస్థాపకుడు కార్యదర్శి బొడ్డేటి సూర్యనారాయణ ఆదివారం తెలిపారు. చోడవరం పిల్లావారితోట వీధిలో గల జాన్ మాస్టర్ చర్చి సమీపంలో గల చిత్రకళ నిలయంలో ఉదయం 9గం.ల నుంచి 11గం.ల వరకు శిక్షణ ఇవ్వబడునని చెప్పారు. ఒకటో తరగతి నుంచి డిగ్రీ స్థాయి విద్యార్థుల వరకు ముందస్తు ప్రవేశ పరీక్ష నిర్వహించి ఎంపిక చేయబడునని తెలిపారు. ఈ శిక్షణలో డ్రాయింగ్ పెయింటింగ్‌తో పాటు అన్ని రకాల చిత్రలేఖన పద్ధతులు నేర్పించబడనని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు తమను సమర్థించాలన్నారు.

## జంపెనలో ఘనంగా వాసవి మాత పుట్టినరోజు వేడుకలు

మాడుగుల, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



ఆర్యవైశ్య ఆరాధ్య దేవత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి పుట్టినరోజు వేడుకలు ఆదివారం కింతలి గాదిరాయి వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి పంచామృత అభిషేకాలు ప్రత్యేక పూజలు పారాయణం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. సుమారు 20గ్రాములకు చెందిన ఆర్యవైశ్య ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడు మేడిశెట్టి అర్జున్‌రావు, ఆలయ కమిటీ చైర్మన్ పుట్ట మోహన్ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రీజనల్ చైర్మన్ అనపగడ్డి హరిబాబు, జోన్ చైర్మన్ శ్రీనాథ్ కన్నయ్య శెట్టి, క్లబ్బు ప్రతినిధులు అనపగడ్డి అప్పారావు, కే.గున్నయ్య శెట్టి, రావాల సతీష్, శ్రీనాథ్ సతీషు, పుట్ట కొండల రావు, అనపగడ్డి శేఖర్, పుట్ట ప్రకాష్, నాచు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి మాత ఆలయంలో ఘనంగా పుట్టినరోజు వేడుకలు



మాడుగుల, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

ఆర్యవైశ్యుల ఆరాధ్య దేవత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి పుట్టినరోజు సందర్భంగా ఆదివారం మాడుగుల వాసవి మాత ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం అమ్మవారికి పంచామృత అభిషేకాలు సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. తదుపరి మధ్యాహ్నం ఆలయం వద్ద పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు సాయంత్రం అమ్మవారి పల్లకి సేవ పురవీధులలో చేపట్టారు. అనేకమంది పుర ప్రజలు భక్తులు ఈ కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు ఆలయం ఆధ్వర్యంలో పుట్టినరోజు ఘనంగా నిర్వహించారు.

## మోదమ్మ ఆలయం వద్ద ప్రారంభమైన అన్నదానం

మాడుగుల, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



ఈ ప్రాంత ఇలవేల్పు శ్రీ మాడుగుల మోదకొండమ్మ అమ్మవారి ఆలయం వద్ద ఆదివారం నుంచి అన్నదాన కార్యక్రమం ప్రారంభమైంది. మాడుగుల చెందిన సీనియర్ న్యాయవాది ఎస్.ప్రసాద్ రావు ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం ఆలయానికి వచ్చే భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించేవారు అయితే కరోనా కాలంలో ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిలుపు చేశారు. పరిస్థితి సద్దుమనడంతో మరల యధాప్రకారం ఈ ఆదివారం నుంచి ప్రతివారం ఆలయానికి వచ్చే భక్తులకు ఉచిత అన్నప్రసాదాన్ని అందిస్తామని న్యాయవాది చెప్పారు.

## పేద మహిళలకు చీరలు పంపిణీ



మాడుగుల, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి పుట్టినరోజు పరిష్కరించుకొని చీడికాడ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో జి.కొత్తపల్లి వాసవి మతాలయంలో పేద మహిళలకు చీరల పంపిణీ చేశారు. అంతకుముందు అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు మహిళలతో సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. వాసవి క్లబ్ అధ్యక్షుడు పుట్ట నానాజీ ఇతర సభ్యులు సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకుడ్ని కూడా సత్కరించారు.

## మేడే బహిరంగ సభను విజయవంతంచేయాలి

### -యూనియన్ అధ్యక్షులు ఉరుకూటి డేవిడ్

జగదాంబ,ఏప్రిల్ 30,ప్రభాతవార్త




తెలుగదేశంపార్టీలో అనుబంధ సంస్థ తెలుగునాడుట్రేడ్ యూనియన్‌కౌన్సిల్ (టిఎన్‌టియుసి) భాగంగా జిల్లా టిఎన్టీయుసి పార్లమెంట్ అధ్యక్షులు నక్కా లక్ష్యంరావు ఆధ్వర్యంలో ముఖ్యఅతిధిగా రాష్ట్ర టిఎన్టీయుసి అధ్యక్షులు గొట్టుముక్కుల రఘురామరాజు ముందుగా స్వర్గీయ ఎన్టీరామారావు విగ్రహానికిపూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్గో హ్యాండ్లింగ పోర్ట్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు ఉరికూటి డేవిడ్ మాట్లాడుతూ కార్మికులపక్షాన ఉండే పార్టీ తెలుగుదేశంపార్టీ అనిజెండాముద్రలో భాగమైన చక్రమే కార్మికుల పక్షాన నిలబడుటకు సూచించిందన్నారు. విశాఖపట్నం పారిశ్రామిక హబ్‌గా ఉండడం, అంతేకాకుండా ఉత్పత్తి రంగానికి ఎగుమతిరంగాల్లో విశాఖ ముందుందన్నారు. రేపు జరగబోయే మేడే బహిరంగ సభను విజయవంతంచేయాలని కోరారు. ఈకార్యక్రమంలో పోర్టు ఎంప్లాయిస్, డాక్‌యార్డ ఎంప్లాయిస్ యూనియన్, బిహెచ్‌పివి ఎంప్లాయిస్ యూనియన్, హెచ్‌పిసిఎల్‌ఎంప్లాయిస్ యూనియన్‌కోరమండల్ ఎంప్లాయస్ యూనియన్ నాయకులు, యూనియన్ ప్రధానకార్యదర్శి నాయుడుబాబు, జయశంకర్,కైలాస్‌తారక్ ,ఆదిభూలోక తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక సభను జయప్రదం చేయండి

### మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీష్

అనకాపల్లి,ఏప్రిల్ 30,ప్రభాతవార్త




మేడే సందర్భంగా మే ఒకటో తేదీన సోమవారం పాత గాజువాక లంక గ్రౌండ్స్ లో సాయంత్రం 4గంటలకు గొట్టుముక్కల రఘురామకృష్ణరాజు నిర్వహించే కార్మిక సభకు సంబంధించిన పోస్టర్‌ను ఆఇవారం రింగురోడ్డులోని జిల్లాపార్టీకార్యాలయంలో టిడిపి జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ బుద్దనాగజగదీష్ నియోజకవర్గఇన్‌చార్జిలు బత్తుల తాతయ్యబాబు, పివిజె కుమార్‌ప్రగడ నాగేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ కార్మిక సభకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చినాయుడు ముఖ్యఅతిధిగా హాజరౌతారన్నారు. ఈ సభకు టిడిపిపోలిట్‌బ్యూరో సభ్యులు, పార్లమెంట్‌సభ్యులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, రాష్ట్రనాయకులు, జిల్లా నాయకులు ఈ కార్యక్రమానికివిచ్చేస్తున్నారు. కనుకీ కార్యక్రమానికి సంఘటిత , అసంఘటిత కార్మిక సోదర, సోదరీమణులంతా విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలనికార్మిక సోదర,సోదరీమణులంతా టిడిపినేతలు తరలివచ్చి జయప్రదం చేయాలని జగదీష్‌కోరారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర టిఎన్‌టియుసి ఉపాధ్యక్షులు ధనాల విష్ణుచౌదరి, జిల్లాటిఎన్టీయుసి నాయకులు పిట్టల రాజు, ఆకుల నానాజీ , కోట్నిరామకృష్ణ , పోలిమేరనాయుడు,బుద్ద భువనేశ్వరరావు, దూలం ప్రసాద్, అక్కిరెడ్డి , రమణబాబు, విల్లూరి సత్తిబాబు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
25 Glorious years
వార్త
సోమవారం, 01 మే 2023

## ఆసరా డబ్బుల కోసం ఆశతో ఎదురుచూస్తున్న మహిళలు



**దత్తిరాజేరు, ఏప్రిల్30 (ప్రభాత వార్త) :** మండలంలోని 975 డ్వాక్రా సంఘాలకు 11375 మంది మహిళలకు ఆసరా డబ్బులు కోసం ఆశతో ఎదురు చూస్తున్నారు. ఏప్రిల్ 3న ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య చేతుల మీదుగా 5,56,13,203 రూపాయల చెక్కును ఇచ్చారు. కానీ నేటికీ మహిళలకు ఒక్క పైసా కూడా అందకపోవడంతో మహిళలు నిరాశకు గురవుతున్నారు. జిల్లాలో కొన్ని మండలాలకు డబ్బులు వచ్చి మన మండలానికి రాకపోవడం ఆశ్చర్యంగా ఉందని పలువురు మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మే 9వ తేదీ లోపు అన్ని సంఘాలకు డబ్బులు జమ చేస్తామని అధికారులు చెప్పారు తప్ప డబ్బులు వేయడం లేదని మహిళలు అంటున్నారు. మాట తప్పను మడమ తిప్పను అన్న ప్రభుత్వాలు ఏ పథకాలకు సరైన టైంలో డబ్బులు అందడం లేదని, నెలలు దాటిస్తున్నారని గ్రామాల్లో మహిళలు చెవులు కురుకుంటున్నారు. సీఎం స్విచ్చులు నొక్కడం తప్ప డబ్బులు జమ అవ్వడం లేదని గ్రామాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి మహిళలకు డబ్బులు ఏకౌంట్‌లో జమ చేయాలని కోరారు.

## టీడీపీని వీడి వైఎస్ఆర్‌సీపీలో చేరికలు

**తెర్లాం ఏప్రిల్ 30 (ప్రభాత వార్త) :**

తెర్లాం మండలం పూనువలస పంచాయతీ పెదపాలవలస గ్రామానికి చెందిన సుమారు 20 కుటుంబాలు సర్పంచ్ రావిపల్లి రమణమూర్తి, కుమా రమ్మ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే స్వగ్రామం పక్కి విచ్చేసి ఆదివారం స్థానిక శాసన సభ్యులు శంబంగి వెంకట చిన అప్పల నాయుడు సమక్షంలో తెలుగుదేశం పార్టీని వీడి వైఎస్ఆర్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి ఎమ్మెల్యే శంబంగి పార్టీ కండువా వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానం పలికారు. గుల్లిపల్లి కృష్ణ మూర్తి, గుల్లిపల్లి సత్యం నాయుడు, కలమటి రాములు, కోడూరు పకీరు తదితరులు వైఎస్ఆర్‌సీపీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వ్యక్తులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు, చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులమై స్వచ్ఛందంగా పార్టీలో చేరమన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంబంగి మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నేరుగా ప్రజలకు అందుతున్నాయని, ప్రజలు అదే విశ్వాసంతో జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నర్సుపల్లి బాబ్జిరావు, వైస్ ఎంపీపీ చేపేన సత్యనారాయణ, మాజీ జడ్పీటీసీ బొమ్మి అప్పలనాయుడు, జడ్పీటీసీ ప్రతినిధి గర్బాపు రామారావు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీలక్ష్మీ గణపతి ఆలయ వార్షికోత్సవం వేడుకలు



**శృంగవరపుకోట ఏప్రిల్ 30 (ప్రభాత వార్త) :** మండలంలోని బొడ్డవరలో శ్రీలక్ష్మీ గణపతి ఆలయం 16వ వార్షికోత్సవం వేడుకలు ఆదివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. తెల్లవారు 6 గంటల నుంచి 9 గంటల వరకు స్వామి వారికి క్షీరాభిషేకం, 10 గంటల నుంచి గరికపూజ, హోమం కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు దంపతులు కూడా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం వాసవిమాత జయంతి వేడుకలను కూడా ఆలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బొడ్డవర వాసవి మాత కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలన్ని ఆలయ అర్చకులు దింతకుర్తి సాయికుమార్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. అనంతరం మధ్యాహ్నం ఆలయం వద్ద భారీ అన్నసంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. మొత్తం మీద శ్రీలక్ష్మి గణపతి ఆలయ వార్షికోత్సవం వేడుకలను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు.

## టీడీపీ నుంచి వైఎస్ఆర్ పార్టీలోకి చేరికలు



**బొబ్బిలి, ఏప్రిల్30 (ప్రభాత వార్త) :** తెలుగుదేశంపార్టీకి చెందిన కొంత మంది ఆదివారం మండలంలో పక్కి గ్రామం వచ్చి వైఎస్ఆర్ పార్టీలో చేరారు. తెర్లాం మండలం పూనువలస గ్రామానికి చెందిన 20 కుటుంబాలు సర్పంచ్ రావు పల్లి రమణమూర్తి కుమారమ్మ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే స్వగ్రామం వచ్చి శంబంగి వెంకటచినప్పలనాయుడు, సోదరులు శంబంగి వేణుగోపాలనాయుడు ఆధ్వర్యంలో వైఎస్ఆర్ పార్టీ తీర్థం పుచ్చుకొన్నారు. వీరికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా స్వాగతించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహనరెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరారని తెలియజేసారు. వచ్చే ఎన్నికలలో పార్టీ గెలుపునకు కృషి చేయాలన్నారు. గులిపల్లి కృష్ణమూర్తి, సత్యంనాయుడు, కలమట రాములు, కోడూరు పకీరు మరో 20మందితో పార్టీ అద్యక్షు నర్సుపల్లి బాబ్జిరావు, వైస్ ఎంపిపి సేపేన సత్యనారాయణ, మాజీ జడ్పీటీసి బొబ్బిలి అప్పలనాయుడు, గర్భాపు రామారావు తదితరులు పాల్గొన్నారు.

### ఛలో హైదరాబాద్ కరపత్రాన్ని ఆవిష్కరించిన

## హుజన్ సమాజ్ పార్టీ నేతలు



**విజయనగరం టౌన్, ఏప్రిల్ 30 (ప్రభాత వార్త) :** ఛలో హైదరాబాద్ కరపత్రాన్ని బహుజన్ సమాజ్ పార్టీ నేతలు ఆవిష్కరించారు. ఆదివారం కంటోన్మెంట్ జిల్లా కార్యాలయం వద్ద జిల్లా అధ్యక్షులు కొమ్ము సోములు అధ్యక్షతన ఛలో హైదరాబాద్ కరపత్రాన్ని ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సోము రాంబాబు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన సందర్భంగా మాట్లాడుతూ బెహెన్ జీ.కుమారి మాయావతి మే 7న తెలంగాణలో జరుగుతున్న బహిరంగ సభకు విచ్చేస్తున్నారని, ఈ సభకు జాతీయ కోఆర్డీనేటర్ ఆకాష్ ఆనంద్, జాతీయ కోఆర్డీనేటర్ రాంజీ గౌతమ్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో సభను నిర్వహిస్తున్నారన్నారు. కావున ఈ బహిరంగ సభకు జిల్లా కార్యవర్గం, నియొజక వర్గ అధ్యక్షులు, నియొజక కార్యవర్గ నాయకులు, కార్యకర్తలు తప్పనిసరిగా హజరై సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## సుబ్బలక్ష్మిచారిటబుల్ ట్రస్టు ఆధ్వంలో నిత్యాన్నదానం



**కొత్తవలస ఏప్రిల్ 30 (ప్రభాత వార్త) :** కొత్తవలస మండల కేంద్ర పరిధిలో ఉన్న సుబ్బలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గంగా నది పుష్కరాల సందర్భంగా ఈ నెల 22 నుండి మే నెల 3వ తేదీ వరకు నిత్య అన్నదానం జరుగుతుందని ట్రస్ట్ చైర్మన్ కనకాల శివ తెలిపారు. పెందుర్తిలో గల లయోల వృద్ధాశ్రమంలో 150 మంది వృద్ధులు మానసిక వికలాంగులు, రోగులు అందరికీ ఈ 12 రోజులు అన్నదానం చేయడం జరుగుతుందన్నారు. బెంగుళూర్‌కి చెందిన విజయశ్రీరామ్, సునీతావేలు, తనూజా రామన్, పి.అరుణ ఆర్థిక సహాయ, సహకారాలు అందించడం జరిగిందన్నారు. ఆర్థిక సహాయం చేసిన వారి అందరికీ ట్రస్ట్ తరపున ధన్యవాదాలు తెలియజేశారు.

## దత్తివలసలో ఇదేమి ఖర్మ మనరాష్ట్రానికి



**గరుగుబిల్లి, ఏప్రిల్30 (ప్రభాత వార్త) :** గరుగుబిల్లి మండలం చిలకాం పంచాయితీ దత్తివలస గ్రామంలో కురుపాం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ దత్తి లక్ష్మణరావు, ఎంపీటీసీ ద్వారపురెడ్డి సత్యం నారాయణ ఆధ్వర్యంలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నేటికీ మూడున్నర సంవత్సరాలు అయినప్పటికీ పూర్తిగా అభివృద్ధి కుంటుపడి గిరిజనులు అభివృద్ధి పూర్తిగా నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత బడుగు బలహీన వర్గాల అభివృద్ధి పూర్తిగా శూన్యమైందన్నారు. గిరిజన గ్రామాలకు కావాల్సిన అన్ని మౌలిక వసతులు కూడా కల్పించలేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం గిరిజనులకు కేటాయించిన ఉప ప్రణాళిక నిధులను ఈ ప్రభుత్వం నవరత్నాలకు దారి మళ్లించి గిరిజన అభివృద్ధిని గాలికి వదిలేసిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఆశావహులు బిడ్డక తమ్మయ్య, బిడ్డక పద్మావతి, పువ్వల లావణ్య, శ్రీరామ భూపతి దొర, రాజాపు విజయ్ కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ ఎంపీపీ రమణమూర్తి, మరడాన వెంకటనాయుడు, మీసాల శశిభూషణ్ రావు, కె.శ్రీనివాస్, చందక రామక్రిష్ణ, యస్.రామారావు, నాగేశ్వరరావు, రాజాను రాము, పంచాయితీ తెలుగుదేశం పార్టీ గ్రామం కమిటీ అధ్యక్షుడు చింతల చిన్నంనాయుడు, యేగిరెడ్డి నారాయణరావు, దాసరి శంకరనాయుడు, యేగిరెడ్డి రమేష్, యేగిరెడ్డి ఎరుకునాయుడు, దాసరి జగదీష్, బంకపల్లి శ్రీరాం, జి.శంఖరావు, యేగిరెడ్డి శ్రీరాం, దాసరి రవి, గుళ్ళ హరి, చింతల వెంకటరమణ, కారు సింహాచలం, దాసరి ప్రసాద్, ఊర్లకు వెంకట్రావు, పల్లమోహనరావు, దాసుబిల్లి రమణ, గోపినాయుడు, గంగునాయుడు, వైస్ ప్రెసిడెంట్ వివిధ గ్రామాల యువకులు పాల్గొన్నారు.


### జెఈఈ మెయిన్స్‌లో ప్రతిభ కనబరిచిన

## విద్యార్థులను అభినందించిన కోలగట్ల



**విజయనగరంటౌన్, ఏప్రిల్30 (ప్రభాత వార్త) :** జేఈఈ మెయిన్స్ 2023, ఇంటర్‌లో ప్రతిభ చూపి అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఏపీ శాసనసభ ఉపసభాపతి కోలగట్ల వీరభద్ర స్వామి అభినందించారు. స్థానిక ప్రదీప్ నగర్‌లో ఉన్న ఎస్.ఎస్.పి. కళాశాల విద్యార్థులు జేఈఈ మెయిన్స్‌లో ఆల్ ఇండియా స్థాయిలో వెయ్యి లోపు రెండు ర్యాంకులను (213, 914) సాధించారు. మొత్తం పదిమంది విద్యార్థులు అర్హత సాధించారు. సీనియర్ ఇంటర్‌లో అత్యధికంగా 982, జూనియర్ ఇంటర్‌లో 464 మార్కులను కళాశాల విద్యార్థులు సాధించారు. ఈ సందర్భంగా ఆదివారం కోల గట్లను వారంతా మర్యాదపూర్వకంగా కలిశారు. భవిష్యత్తులో మరింత బాగా చదివి జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆయన సూచించారు. కళాశాలను ప్రారంభించిన మొదటి సంవత్స రంలోనే తమ విద్యార్థులు ఈ ఘనతను సాధించారని డైరెక్టర్ బూర్లె రవికుమార్ వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు సతీష్ పాల్గొన్నారు.

## ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవం



**గజపతినగరం, ఏప్రిల్30 (ప్రభాత వార్త) :** స్థానిక వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ఆదివారం శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. వీరబ్రహ్మేంద్రస్వామి సమాధి రోజున నిర్వహించే ఈ ఆరాధన మహోత్సవం సందర్భంగా స్వామి వారికి క్షీరాభిషేకం, పంచామృతాభిషేకం, మహా నివేదన పుణ్యాహవాచనం వంటి కార్యక్రమాలతో పాటు వేద పారాయణం, సుప్రభాత సేవ, గణపతి పూజలను పండితులు చేపట్టారు. సాయంత్రం స్వామివారి ఉత్సవ విగ్రహాలను గజపతి నగరంలోని పురవీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. నిర్వాహకులు సతీష్, శివాజీ, కామేష్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రథమ ర్యాంకర్ ఉమను సత్కరించిన డాక్టర్ సుంకరి



**గుర్ల, ఏప్రిల్ 30 (ప్రభాత వార్త) :** మారుమూల ప్రాంతానికి చెందిన విద్యార్థిని జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం కైవసం చేసుకోవడం గర్వకారణమని ఉత్తరాంధ్ర విద్యార్థి సేన వ్యవస్థాపక అధ్యక్షుడు డా.సుంకరి రమణమూర్తి కొనియాడారు. గుర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపీసీ చదివిన మునకాల ఉమ ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో 959/1000 మార్కులు సాధించి, ప్రభుత్వ జూనియర్ కళాశాలల విభాగంలో జిల్లా స్థాయిలో ప్రథమస్థానంలో నిలిచింది. ఈ మేరకు ఉత్తరాంధ్ర విద్యార్థిసేన తరపున డా.సుంకరి రమణమూర్తి ఆదివారం మునకాలపేటకు చేరుకుని విద్యార్థినికి దుశ్శాలువ కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా రమణమూర్తి మాట్లాడుతూ పట్టుదలతో శ్రమిస్తే సాధించనది ఏమీ లేదంటూ విద్యార్థిని ఉమ నిరూపించిందన్నారు. ఆమెను ప్రతీ విద్యార్థి ఆదర్శంగా తీసుకుని భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని సూచించారు. భవిష్యత్‌లో ఆమె ఉన్నత చదువుల కోసం, ఉన్నత స్థాయికి చేరుకోవడం కోసం ఉత్తరాంధ్ర విద్యార్థి సేన బాసటగా ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం కొండగంధ్రేడు సర్పంచ్ సారిక గోవింద్ మాట్లాడుతూ విద్యార్థినిని ఈ స్థాయిలో నిలిపిన ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం అనేక సౌకర్యాలను కల్పిస్తోందని, కావున ప్రతీ విద్యార్థి వాటిని సద్వినియోగం చేసుకుని చదువుల్లో ప్రతిభ కనబరచాలని కోరారు. జర్నలిస్ట్ తిమనాన లక్ష్మునాయుడు మాట్లాడుతూ ఈరోజు మునకాలపేట గ్రామాన్ని జిల్లాకి పరిచయం చేసినట్టు, భవిష్యత్తులో సివిల్స్ ఓరియెంటెడ్‌గా చదివి సివిల్స్‌లో ర్యాంక్ సాధించి దేశ చిత్రపటంలో మునకాలపేటని చూపించాలని ఉమని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, మునకాల అప్పలనాయుడు, మునకాల వెంకటరమణ, గేదెల సూర్యనారాయణ, పొట్నూరు పాపినాయుడు, సుంకరి శ్రీను, మీసాల జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ ఆలయాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే కోళ్ల



**కొత్తవలస, ఏప్రిల్30 (ప్రభాత వార్త) :** మండలంలోని చీపురువలస గ్రామంలోని గ్రామ దేవత శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయ ప్రారంబోత్సవం ఘనంగా జరిగింది. గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు ఆహ్వానం మేరకు శృంగవరపుకోట నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జి కోళ్ల లలిత కుమారి, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం ముత్యాలమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకొని, అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో విశాఖ టీడీపీ పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షులు బొబ్బిలి అప్పారావు, టిడిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి కోళ్ల వెంకటరమణ (శ్రీను), విశాఖ టీడీపీ పార్లమెంట్ కార్యనిర్వహక కార్యదర్శి నక్కరాజు చిన రాము, రాష్ట్ర అయ్యరక సాధికార సమితి కన్వీనర్ బంగారు రమేష్, కొత్తవలస మాజీ ఎంపీటీసీ ఎల్లపు సూరిబాబు, యువ నాయకులు ఎల్లపు రాఘవేంద్ర, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు లాలం అర్జునరావు, గొంప దుర్గా ఉమేష్, పొట్నూరూ వెంకట రత్నాజి, రంధి నాగేశ్వరరావు, బంగారు రామలింగేశ్వరరావు, బంగారు అప్పారావు, గొంప రాంబాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల కలయిక



**సంతకవిటి, ఏప్రిల్30 (ప్రభాత వార్త) :** మండల కేంద్రంలో గల జడ్పిహెచ్ హైస్కూల్లో 1998 టెన్త్ క్లాసు చదివిన విద్యార్థులు ఆదివారం సమావేశమయ్యారు. అందరూ కలిపి గత చరిత్రను ఒకసారి గుర్తు చేసుకున్నారు. అప్పుడు పంచుకున్న అనుభవాలు, తీపి గుర్తులు మరలా నెమరు వేసుకున్నారు. స్టేజి, మైక్ సెట్, భోజనాలు, డాన్సులు వేస్తూ ఉల్లాసంగా గడిపారు. వారి అనుభవాలను స్నేహితులతో పంచుకున్నారు.

## 'జగనాసురుడు' రాక్షసుడిపాలనలో రాష్ట్రం

### – కిమిడి నాగార్జున విమర్శ



**విజయనగరం టౌన్, ఏప్రిల్30 (ప్రభాత వార్త) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని జగనాసురుడు అనే రాక్షసుడు పాలిస్తున్నాడని విజయ నగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు కిమిడి నాగార్జున విమర్శించారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో దుర్మార్గ పాలన సాగుతోందని ఆరోపించారు. ఈ పాలన నుంచి బయటపడాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. బాబాయిని అతిదారుణంగా హత్య చేసి గుండెపోటుగా చిత్రీకరించి తప్పించుకోవాలనుకున్నారని ఆరోపించారు. అయితే వై.ఎస్.సునీతారెడ్డి పోరాట ఫలితంగా వాస్తవాలు బయటకు వస్తున్నాయని వ్యాఖ్యానించారు. హత్యచేసి టీడీపీ మీద నిందను వేశారని, కానీ ప్రజలు అన్నీ గమనిస్తున్నారని చెప్పుకొచ్చారు. వైఎస్ వివేకా హత్యలో ఎవరి ప్రమేయం ఉందో ప్రజలకు అర్థమైందన్నారు. ఫ్యాక్షన్ ఫ్యామిలీ నుంచి వచ్చిన జగన్ ప్రజలను అన్ని విధాలా పీడించుకుతింటున్నారన్నారు. ఆదాయ వనరులు సృష్టించలేక, నిధులు తెప్పించలేక ప్రజలపై భారాలు వేసి పబ్బం గడుపుకుంటున్నారని మండిపడ్డారు. భూ దందాలు, అన్నింటా కమిషన్‌లతో అడ్డంగా దొచుకున్నారని ధ్వజమెత్తారు. వైసీపీ నాలుగేళ్ల పాలనలో అభివృద్ధి జరిగిందా? విశాఖలో రూపురేఖలు మారాయా? అని ప్రశ్నించారు. గతంలో టీడీపీ భోగాపురం విమానాశ్రయానికి శంఖుస్థాపన చేసిందని, ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్ కావాలనే దాన్ని అభివృద్ధి చేయకుండా నిలిపివేశారని కిమిడి నాగార్జున ఆరోపించారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు కె.ఎ.నాయుడు, కోండ్రు మురళీమోహన్, ఐ.వి.పి.రాజు తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా ప్రభుత్వాన్ని గద్దె దింపాలి

### – టిడిపి నేత కరణం శివరామకృష్ణ



**గజపతినగరం, ఏప్రిల్30 (ప్రభాత వార్త) :** రాష్ట్రానికి అరిష్టంగా తయారైన వైకాపా ప్రభుత్వాన్ని ప్రజలు గద్దె దింపాలని తెలుగుదేశం రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కరణం శివరామ కృష్ణ అన్నారు. ఆదివారం సాయంత్రం శివరామకృష్ణ ఆధ్వర్యంలో టిడిపి నాయకులు మండలంలోని మధుపాడ గ్రామంలో ఇదేమి ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి వెళ్లి వైకాపా ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అన్ని రంగాల్లో వైఫల్యం చెందిందన్నారు. ఈ ప్రభుత్వానికి అధికారంలో కొనసాగే అర్హత లేదన్నారు. సామాన్యుడు బతకలేని పరిస్థితి రాష్ట్రంలో నెలకొందన్నారు. మళ్లీ చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే ప్రజల కష్టాలు తీరుతాయన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మిత్తిరెడ్డి వెంకటరమణ, లంక సత్యనారాయణ, లంక చిన్నమనాయుడు, గోవింద, జగ్గినేని సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## భైరెడ్డి సిద్దార్థ్ రెడ్డితో అవనాపు విక్రమ్ భేటీ



**విజయనగరం, ఏప్రిల్30 (ప్రభాత వార్త) :** ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్టేట్ యూత్ వింగ్ ప్రెసిడెంట్ భైరెడ్డి సిద్దార్థ రెడ్డితో అనకాపల్లిలో శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల యువజన విభాగం జోనల్ ఇన్‌ఛార్జ్ అవనాపు విక్రమ్ మర్యాద పూర్వకంగా కలిశారు. అనకాపల్లి జిల్లా పెందుర్తిలో యువజన విభాగం నిర్వహించే ఓ కార్యక్రమానికి హాజరయ్యే ముందు వీరి బేటీ జరిగింది. పార్టీలో యువజన విభాగాన్ని బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఇరువురి మధ్య చర్చ సాగింది. భైరెడ్డిని కలసిన వారిలో అవనాపు విక్రమ్‌తో పాటు పార్వతీపురం మన్యం జిల్లా వై.ఎస్.ఆర్.సి.పి.యూత్ ప్రెసిడెంట్ రంగముద్రి నరేంద్ర, అల్లూరి సీతారామరాజు జిల్లా యూత్ ప్రెసిడెంట్ కిరణ్, యువజన నాయకులు ఉన్నారు.

## గంగా నది పుష్కరాలకు బస్సు సర్వీస్



**విజయనగరం, ఏప్రిల్30 (ప్రభాత వార్త) :** స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద పవిత్ర గంగానది పుష్కరాలకు వెళ్లే భక్తుల కోరిక మేరకు ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్ సర్వీస్‌ను ప్రజా రవాణా అధికారి కె.శ్రీనివాసరావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ ప్రత్యేక సర్వీస్ ఆదివారం ఉదయం బయలుదేరి నేరుగా వారణాసి వెళ్లి 3వ తేదీ తిరిగి విజయనగరం చేరే విధంగా నాలుగు రోజులు పుష్కర యాత్రను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ జె.శ్రీనివాసరావు, అసిస్టెంట్ మేనేజర్ ఆదినారాయణ, ఎస్టే దుర్యోధన, సూపర్‌వైజర్లు కుమార్, అశోక్, శ్యామల రావు తదితరులు పాల్గొన్నారు.

## మండల జేఏసీ నూతన కార్యవర్గం ఎన్నిక



**కురుపాం, ఏప్రిల్30 (ప్రభాతవార్త) :** కురుపాం మండల ఆదివాసి జేఏసీ కమిటీని ఆదివారం మండలంలో గల పి.లేవిడి రబ్బరు తోట వద్ద మన్యం జిల్లా జేఏసీ ఎగ్జిక్యూటివ్ సెక్రటరి రొబ్బ లోవరాజు ఆధ్వర్యంలో కమిటీని ఎన్నుకున్నారు. ప్రెసిడెంట్‌గా బిడ్డిక కడాయి, జనరల్ సెక్రటరీగా ఉలక నాగ భూషణం, సెక్రటరీగా తోట పట్టియ్య, వైస్ ప్రెసిడెంట్లుగా జి.రామారావు, ఎ.గణపతి, కె.తిరుపతి రావు, వి.ముఖలింగం, జాయింట్ సెక్రటరీలుగా వి.ఆనందరావు, కె.కొండలరావు, బి.రాజయ్య, టి.కృష్ణ, బి.సుధాకర్, ట్రెజరర్ లిమ్మక మోహనరావు, అసిస్టెంట్ ట్రెజరీగా ఎ.అడ్డమేశ్వరరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ బి.పుష్ప నాదం, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా కె.అప్పలస్వామి వి.ఆది నారాయణలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రొబ్బా లోవరాజు మాట్లాడుతూ కమిటీ ఏర్పాటు జిల్లా ఆదివాసి జేఏసీ నాయకులు సూచన మేరకు జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బోయ వాల్మీకులను గిరిజన జాబితాలో చేరిస్తూ శాసనసభలో చేసినటువంటి తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ గ్రామీణ స్థాయిలో అవగాహన కల్పించడం కొరకు ప్రతి మండలంలో జేఏసీ కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, బోయ వాల్మీకులను గిరిజన జాబితాలో పూర్తిగా చేర్చినట్లయితే అసలైన ఆదివాసులకు ఉద్యోగ, ఉపాధ్యాయ రాజకీయ రిజర్వేషన్లు కోల్పోయే ప్రమాదం చాలా ఎక్కువగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆదివాసి జేఏసీ నాయకులు నిమ్మక జయరాజు, రిటైర్డ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ హిమరక నీలకంఠం, జేఏసీ నాయకులు పత్తిక లక్ష్మయ్య, తోయక నాగభూషణం, బి.అన్నాజీరావు, ఐ.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ తీర్థం పుచ్చుకున్న వైసీపీ నేతలు



**రాజాం, ఏప్రిల్ 30 (ప్రభాత వార్త) :** సంతకవిటి మండలం కాకరపల్లి పంచాయితీకి చెందిన పలువురు వైకాపా నేతలు ఆదివారం రాజాం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాజాం ఇన్‌ఛార్జ్, మాజీ మంత్రి, కొండ్రు మురళీమోహన్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా కొండ్రు మురళి మాట్లాడుతూ వైసీపీ ప్రభు త్వంలో ప్రజలు విసిగి వేసారి, టిడిపిలోకి వరుసుగా వలసలు కట్టడం చూస్తుంటే జగన్ ప్రభు త్వానికి నూకల చెల్లాయంటూ ఎద్దేవా చేశారు. కేంద్ర ప్రభుత్వం, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కేటాయించిన నిధులను, వేరే పనికిమాలిన పథకాలకు కేటాయించి, గ్రామ అభివృద్ధిని కుంటి పడేలా చేసిన మహా గనుడని ఆయనపై విరుచుకుపడ్డారు. ఈ ప్రభుత్వంలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కరువై, రైతులకు నీటి వనరులు లేక కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి ఏం చేస్తున్నారో అర్థం కాని స్థితిలో రాష్ట్ర ప్రజలు విలపిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ తూర్పు కాపు సంక్షేమ చైర్మన్ కొళ్ల అప్పలనాయుడు, మండల పార్టీ అధ్యక్షులు గట్టి భాను, వావులపల్లి శ్రీనివాసరావు, గురువాన నారాయణరావు, దూబ ధర్మారావు, కర్నేనా మహేష్, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

### నాల్గవ తరగతి ఉద్యోగులు సంఘం

## జిల్లా కార్యదర్శిగా శ్రీనివాసరావు



**విజయనగరంటౌన్, ఏప్రిల్30 (ప్రభాత వార్త) :** ఆల్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 4వ తరగతి ఉద్యోగుల సంఘం భవనంలో జిల్లా అధ్యక్షులు మువ్వల గంగా ప్రసాద రావు అధ్యక్షతన ఆదివారం జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమా వేశంలో రాష్ట్ర కార్యదర్శి పి.చంద్రశేఖర్ రాజు యొక్క ప్రవర్తన సంఘం నియమావళికి విరుద్ధంగా ఉన్న కారణంగా సంఘానికి జిల్లా కార్యదర్శి బాధ్యతలో ఉన్నా ఉద్యోగులకు సేవలో అందించకపోవడంతో పి.చంద్రశేఖర్ రాజుని జిల్లా కార్యదర్శిగా తొలగించడం జరిగిందని జిల్లా కమిటీ సభ్యులకు, రాష్ట్ర ప్రభుత్వ 4వ తరగతి ఉద్యోగులందరికీ తెలియజేయడం జరిగింది. ఆదివారం జరిగిన కార్యదర్శి వర్గ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.చంద్రశేఖర్ రవి యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.శ్రీనివాసరావు సమక్షంలో లోకోఆప్షన్ ద్వారా చందక శ్రీనివాసరావుని కార్యదర్శిగా నియమించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి పి.రామలక్ష్మి, ఉపాధ్యక్షులు ఎం.శ్రీను, జిల్లా సహాయ కార్యదర్శి డి.పైడితల్లమ్మ, ఆర్గనైజింగ్ కార్యదర్శి కె.సూరిబాబు, ఎస్.అప్పనరసయ్య, పట్టణ అధ్యక్షులు ఎం.మంగరాజు, పట్టణ కార్యదర్శి గంగి రమేష్, పట్టణ కోశాధికారి జి.అప్పారావు, బి.జయబాబు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## వాసవి మాతకు సువర్ణ నేత్రాలు సమర్పణ



**గజపతినగరం, ఏప్రిల్30 (ప్రభాత వార్త) :** గజపతినగరంలో వేంచేసి ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి సువర్ణ నేత్రాలు, కనుబొమ్మలు నగరానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త నార్కెడిమల్లి బంగారురాజు, రజిని దంపతులు ఆదివారం సమర్పించుకున్నారు. వాసవి మాత జయంతి సందర్భంగా బంగారు నేత్రములు, కను బొమ్మలు అందజేయాలని భావించామని, ఈ మేరకు ఆలయ అర్చకులు, దేవాదాయశాఖ ఈవో సమక్షంలో వీటిని అందజేయడం జరిగిందని వ్యాపారవేత్త నార్కెడిమిల్లి రాజా తెలిపారు.

## తేదేపాలో పలు కుటుంబాలు చేరిక



**సంతకవిటి, ఏప్రిల్30 (ప్రభాత వార్త) :** సంతకవిటి మండలం కాకరాపల్లి పంచాయతీలో వైకాపాను వీడి తెలుగు దేశం పార్టీ 8 కుటుంబాలు చేరాయి. ఆదివవారరం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ తూర్పు కాపు కార్పొరేషన్ చైర్మన్ కోళ్ల అప్పల నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు గట్టి భాను, మండల తెలుగు యువత అధ్యక్షులు వావిలపల్లి శ్రీనివాస రావు సమక్షంలో వైకాపాను వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. కాకరాపల్లి వైకాపా నాయకుడు ధన్నాన భావనారాయణ, గేదెల సత్యన్నారాయణ, సంతోష్, అప్పలనాయుడు తదితర కుటుంబ సభ్యులకు పార్టీ కండువా వేసి పార్టీలోకి కోళ్ల అప్పలనాయుడు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గట్టి భాను, తెలుగు యువత అధ్యక్షులు వావిలపల్లి శ్రీనివాస రావు, బండారు రామకృష్ణ, వి.మురళి, ఎం.రమేష్, రాంబాబు, బాలరాజు, చంద్రరావు, వీరన్న, జనార్ధన్, సోమేష్, తవిటినాయుడు, అప్పలనాయుడు, కరగాన రామారావు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## శ్రీనివాసరావు సేవలు మరువలేనివి : డీసీఎంఎస్ చైర్‌పర్సన్



**విజయనగరంటౌన్, ఏప్రిల్30 (ప్రభాత వార్త) :** జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ (డీసీఎంఎస్) పురోభివృద్ధికి అసిస్టెంట్ బిజినెస్ మేనేజర్ వైకుంఠం శ్రీనివాసరావు అందించిన సేవలు మరువలేనివని డీసీఎంఎస్ చైర్‌పర్సన్ డాక్టర్ అనవాపు భావన అన్నారు. శ్రీనివాసరావు పదవీ విరమణ చేసిన సందర్భంగా ఆదివారం రాత్రి డీసీఎంఎస్ ప్రధాన కార్యాలయంలో జరిగిన పదవీ విరమణ సభలో ఆమె మాట్లాడుతూ డీసీఎంఎస్ వ్యాపారాభివృద్ధిలో శ్రీనివాసరావు అమోఘమైన కృషి చేశారని తెలిపారు. వైఎస్ఆర్ సీపీ నాయకుడు అవనాపు విక్రమ్ మాట్లాడుతూ డీసీఎంఎస్ వ్యాపారాభివృద్ధికి శ్రీనివాసరావు నిరంతరం కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ బిజినెస్ మేనేజర్ బివిఎస్ సాయికుమార్, డీసీఎంఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామీణాభివృద్ధి నిధులు దారి మళ్లించడం తగునా?

### – మాజీ మంత్రి కోండ్రు



**రేగిడి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** వైసీపీ ప్రభుత్వం నాలుగేళ్ల పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం కుంటుపడిందని మాజీ మంత్రి, తెలుగుదేశంపార్టీ రాజాం నియోజకవర్గం ఇన్‌చార్జ్ కోండ్రు మురళీమోహన్ అన్నారు. ఆదివారం రేగిడి మండలం అంబకండి గ్రామంలో గ్రామస్తులతో కలిసి నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి కేటాయించిన నిధులను వైసీపీ ప్రభుత్వం దారి మళ్లించడంతో గ్రామాలు అభివృద్ధికి నోచుకోక కుంటిపడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో నిత్యావసర ధరలు పెరుగుదల, ఇసుక మాఫియా, త్రాగునీటి సమస్య, రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు నష్టపోతున్నారని, దేశంలోనే ఎక్కువగా అప్పులు బాధలతో ఆంధ్రప్రదేశ్‌లో రైతులు ఆత్మహత్యలు పెరిగాయని కోండ్రు దుయ్యబట్టారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి తన అనాలోచిత నిర్ణయాలతో నియంత పాలనను కొనసాగిస్తూ మౌలిక సదుపాయాలు లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తయారు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి మళ్లీ వచ్చినప్పుడే రైతులకు మంచిరోజులు వస్తాయన్నారు. ఈ వైసీపీ ప్రభుత్వంలో వ్యాపారస్తులు,పారిశ్రామికవేత్తలు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. నిరుద్యోగ సమస్య దేశంలోనే ఏపీలో అత్యధికంగా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి వ్యవస్థను నిర్వీర్యం చేసి ప్రజా స్వేచ్ఛను హరించి రాష్ట్రంలో సంక్షేమాన్ని కుంటుపడేలా చేశారన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో బీసీలకు 25శాతం సబ్సిడీ ఇచ్చి బీసీలకు అధిక ప్రాధాన్యం ఇచ్చారని కోండ్రు గుర్తు చేశారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని కోండ్రు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రేగిడి మండల పార్టీ అధ్యక్షులు అశోక్, మాజీ జెడ్పీటిసీ ఉషారాణి, దూబ ధర్మారావు, సర్పంచ్ శాసపు గోవిందరావు, సత్యంనాయుడు, గురవాన నారాయణరావు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## సీఎంజగన్‌ది అప్రజాస్వామిక పాలన



**వంగర, ఏప్రిల్ 30 (ప్రభాత వార్త) :** రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి అందరిని మోసం చేసి, అప్రజా స్వామికంగా, అస్తవ్యస్తంగా వ్యవహ రిస్తున్నారని రాజాం నియోజక వర్గ బీసీ సెల్ ఉపాధ్యక్షురాలు గంట పద్మ, మాజీ ఏఎంసీ చైర్మన్ పైల. వెంకటరమణ, మండల తెలుగు పార్టీ మాజీ అధ్యక్షులు బెజ్జిపురుపు త్రినాధరావులు వైసీపీ ప్రభుత్వంపై ధ్వజ మెత్తారు. ఆదివారం వారు మెట్ట మగ్గూరులో స్థానిక విలేఖర్లతో మాట్లాడారు. రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి రాక్షస, అసమర్థ పాలన కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన నుండి రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి, రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో తెలుగుదేశం వారిపై లేనిపోని తప్పుడు కేసులు బనాయించి తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. తప్పులను ప్రశ్నిస్తే అక్రమ కేసులు బనాయిస్తున్నారని వారు తీవ్రస్థాయిలో మండి పడ్డారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువతను మోసం చేశారని ద్వజమెత్తారు. రాష్ట్రంలో జగన్ రెడ్డి అప్రజాస్వామ్యంగా వ్యవహరించి, ప్రజాస్వామ్య విలువలను తాకట్టు పెట్టి రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించి, సర్వనాశనం చేశారని మండిపడ్డారు. జగన్మోహన్ రెడ్డి పరిపాలనదుర్మార్గ, దుస్టపరిపాలనాతో ప్రజలను హింసలకు గురిచేస్తున్నారని ద్వజమెత్తారు. ఈ పరిపాలనకు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందని ధ్వజమెత్తారు. రాష్టంలో అన్ని నియోజకవర్గాల్లో పట్టభద్రులు విద్యావంతులు విజ్ఞానవంతులు, ఉపాధ్యాయ సంఘాలు బుద్ధిచెప్పారని, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో జగన్ రెడ్డిని సాగనంపడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.

## బాణా సంచా కేంద్రంలో అగ్ని ప్రమాదం

### – వాచ్ మెన్ మృతి – పూర్తిగా కాలి బూడిదైన షెడ్లు



**గుర్ల, ఏప్రిల్ 30 (ప్రభాత వార్త) :** మండలంలోని గవిడిపేటలో ఉన్న శ్రీ కనకదుర్గ ఫైర్ వర్క్స్‌లో శనివారం రాత్రి ప్రమాదవ సాత్తు సంభవించిన అగ్ని ప్రమాదంలో షెడ్లు పూర్తిగా నెల మట్టం అయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం పనివారు, ఫైర్ వర్క్స్ యజ మాని అందరూ వెళ్లి పోయిన తరువాత వాచ్ మెన్ షెడ్లుకు తాళాము వేసి వస్తున్న సమయంలో ఒక్కసారిగా పెద్ద శబ్దంతో పేలుడు సభవించడంతో వాచ్ మెన్ సీతంనాయుడు మృత్యువాత పడ్డాడు. భార్య రెల్లి సూరమ్మ గెడ్డవైపునకు వెళ్లడంతో ప్రాణాలతో బయట పడింది. పేలుడు ధాటికి షెడ్ తాలూకు తలుపు రెక్కలు ఎగిరి గురునాయుడు పేట గ్రామంలో పడడంతో గవిడి సూరమ్మ గాయాలయ్యాయి. దీనితో ఆమెను చికిత్స కోసం విజయనగరంలో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. సంఘటనా స్థలాన్ని చీపురుపల్లి సిఐ సంజీవిరావు పరిశీలించారు. చీపురుపల్లి ఆర్‌డిఓ ఎం.అప్పారావు, గుర్ల డిటి సూర్యనారాయణ, రెవిన్యూ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. గుర్ల ఎస్ఐ హరిబాబునాయుడు సిబ్బందితో కలసి సంఘటన స్థలానికి చేరుకొని, చీపురుపల్లి అగ్నిమాపక సిబ్బంది సహాయంతో మంటలను అదుపు చేశారు.

## పెద్దగొత్తిలి పంచాయతీలో ఇదేంఖర్మ మన రాష్ట్రానికి



**కురుపాం, ఏప్రిల్30 (ప్రభాత వార్త) :** కురుపాం మండలం పెదగొత్తిలి గ్రామ పంచాయితీ కోలిసగూడ, బారామని గ్రామాల్లో ఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం ఆదివారం జరిగింది. కురుపాం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి తోయక జగదీశ్వరి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ కె.వి.కొండయ్య, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బెజ్జిపురం శంకరరావు, అరకు పార్లమెంట్ యస్.టి.సెల్ అధికార ప్రతినిధి నందివాడ కృష్ణబాబు, క్లస్టర్ ఇన్‌ఛార్జి రంజిత్ కుమార్ నాయికో, మాజీ సర్పంచ్ సుబ్బలక్ష్మి, గిరిజన ఐ.కా.సా.ప్రతినిధి లోవరాజు, ఆరిక సాయి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# తాగునీటికి కటకట..





**వంగర, ఏప్రిల్ 30 (ప్రభాత వార్త) :** జిల్లాలోని మెట్ట మగ్గూరు గ్రామ ప్రజలు మంచినీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. వున్నటువంటి మంచినీటి బావులు, బోర్లు, మంచినీటి పథకం వల్ల గ్రామానికి నీరు సరఫరా నిలిచపోవడంతో మంచినీటి కోసం గతంలో ఎన్నడూ లేని విధంగా నానాతంటాలు పడక తప్పటం లేదు. పూర్తిగా ఎండిన మంచినీటి బావులు, పనిచేయని మంచినీటి బోర్లు, పూర్తిగా నీరురాని మంచినీటి పథకం వల్ల వంగర మండలం మెట్ట మగ్గూరు గ్రామానికి చెందిన వేల మంది ప్రజలు తాగునీటి కోసం ఎన్నో ఇబ్బందు లకు గురికాక తప్పటం లేదు. మండలంలో గల మెట్ట మగ్గూరు గ్రామంలో వున్నటు వంటి ఐదు మంచి నీటి నూతులు నీరు లేక అడుగంటికిపోగా, ఒక్క పెద్ద నూతిలో అంతంత మాత్రంగా నీరున్నటువంటి మంచి నీటి బావి పూర్తిగా మొక్కలతో నిండి పోయి పూర్తిగా పాడై పోయింది. గ్రామంలో వున్నటువంటి మంచినీటి బోర్లు గత కొన్నేళ్లు నుండి పని చేయక మూలన పడున్నాయి. ఇలా అన్నీ పనిచేయకపోయినప్పటికీ ఎవ్వరూ పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పథకాలు వున్నప్పటికీ పనిచేయకపోవడంతో నీటికోసం ప్రజలు పడుతున్న ఇబ్బందులు వర్ణాతీతంగావున్నాయి. మెట్టమగ్గూరు గ్రామంలో వున్నటు వంటి 12 మంచి నీటి బోరుల్లో మూడు తప్ప మిగిలిన బోర్లు గత రెండేళ్లుగా పనిచేయక మూలన పడి ఉన్నాయి.

ఇక మంచి నీటి బావులు నీటి బావులు పూర్తిగా అడుగంటి పోయాయి. మండువేసవికి తోడు వర్షాభావ పరిస్థితులు తోడవ్వటం, మద్దువలస ప్రాజెక్టులో పూర్తిగా నీరులేకపోవటం వల్లనే గ్రామంలో వున్నటువంటి మంచినీటి బావుల్లో నీరు పూర్తిగా అడుగంటికిపోయాయి. వీటి పరిస్థితి ఈ విధంగావుండడం, డ్యాంలో వున్నటువంటి నీరు లేకపోవడం వల్ల గత తొమ్మిది దేళ్లుగా నీరు సరఫరా నిలిచిపోవడమన్నది తెలియని ఈ మంచి నీటిపథకానికి ప్రస్తుతం గత రెండు నెలలుగానిలిచి పోవడం వల్ల మెట్ట మగ్గూరులో వున్నటువంటి 20 మంచినీటి కుళాయిలు ద్వారా మంచినీరు సరఫరా నిలిచి పోయింది. గ్రామంలో వున్నటువంటి బోర్లు, మంచినీటి బావులు అడుగంటి పోవడం వల్లనూ, మంచినీటి పథకం పనిచేయని కారణంగా గ్రామంలో ప్రజలు మంచి నీటి కోసం, రాత్రింబవళ్ళు నీటి కోసం ఎన్నో పడరాని పాట్లుపడుతున్నారు.

గ్రామంలో వున్నటువంటి మంచినీటి నూతులలో పూడిక తీయిస్తే కొంతవరకూ మంచి నీరు వచ్చే అవకాశం వుంది. అంతే కాకుండా మూలకు చేరిన బోర్లుకు అవసరమైన మరమ్మతులు చేపడితే నీరు సరఫరాకు అవకాశం వుంటుందని చెప్పక తప్పదు. అంతేకాకుండా అంతంత మాత్రంగా నీరున్నటువంటి గ్రామంలో 500 మంది ప్రజలకు మంచి నీరు సరఫరా చేసే వీలున్నటు వంటి మంచినీటి (పెద్ద) బావిలో మొక్కలు, చెత్తా, చెదారాన్ని తొలగిస్తే మంచినీటి కొరత తీరే సూచనలున్నాయి. మంచి నీటి పథకం నుంచి ఇప్పట్లో మంచినీటి సరఫరాకు అవకాశం కనిపించటం లేదు. మద్దువలస జలాశయ పథకం నిండితే తప్ప, మెట్ట మగ్గూరు కొండపై నున్నటు మంచినీటి పథకానికి నీరు అందదు. ఇప్పట్లో మంచినీటి పథకం నుండి గ్రామాలకు మంచి నీరు సరఫరా కాదు. ప్రస్తుతం మద్దువలస డ్యాంలో నీరంతా బయటకు విడిచిపెట్టిన సంగతి విదితమే. దీంతో డ్యాం మొత్తం నీరు లేకుండా పూర్తిగా ఎండిపోయింది. డ్యాంలో నుండి నీరందితే తప్ప ఈ మంచినీటి పథకానికి నీరందదు. పథకం పనిచేయదు. ప్రజలకు ఈ వేసవిలో పాట్లు తప్పవు.

## వైభవంగా వాసవీమాత జయంతి ఉత్సవాలు



**విజయనగరం, ఏప్రిల్30 (ప్రభాత వార్త) :** వైశాఖమాస శుక్లపక్ష దశమి శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి సందర్భంగా మూడు రోజులు జయంతి ఉత్సవాలు నిర్వహి స్తున్నట్లు దేవాలయం కమిటీ అధ్యక్షుడు నారాయణం శ్రీనివాస్ తెలిపారు. జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కుమ్మరిగుంట శ్రీనివాసరావు మాట్లాడుతూ దేవాలయం గౌరవ అధ్యక్షులు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి సలహాలు, సూచనలతో మూడురోజుల పాటు అమ్మవారి జయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆదివారం అమ్మవారి జయంతి సందర్భంగా ఉదయం 5 గంటల నుంచి ప్రత్యేక పూజలు, అభిషేకలు, కుంకుమార్చనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శత కలశాభిషేక మహోత్సవాలు, సాయంత్రం 6 గంటలకు 102 గోత్రాలు కలిగిన అమ్మవారికి 102 రకాలు నైవేద్యాలు సమర్పించి, తిరువీధుల్లో అమ్మవారిని వేదపండితులు సమక్షంలో ఊరేగించడం జరుగుతుదన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వెత్స సత్యన్నా రాయణ, కార్యదర్శి గుప్తా, కోశాధికారి విజ్జపు వేంకట శ్రీనివాస్ రావు, వాసవీ క్లబ్ అధ్యక్షుడు కందుల సంతోష్, ఊటీ, ఉపేంద్ర, మురుగన్, వెత్సా శ్రీనివాస్, గుంపిన నారాయణరావు, జనార్ధనరావు, బుడ్డేపు వెంకటరావు, ఎ.వి.కృష్ణారావు, వనిత క్లబ్ అధ్యక్షురాలు పేర్ల రమ్య, పెంటపాటి కుమారి, గుంపిన ఇందిర తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మంగారి ఆలయంలో ఘనంగా ఆరాధనోత్సవాలు



**నెల్లిమర్ల, ఏప్రిల్ 30 (ప్రభాతవార్త) :** నెల్లిమర్లలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక ఆరాధన, పూజా కార్యక్రమాలు ఆదివారం ఘనంగా జరిగాయి. అర్చకులు వెంకటరమణ పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఆలయ కమిటి పెద్దలు రామాచారి మాస్టారితో పాటు కొండపల్లి రమణ, కొండపల్లి అప్పారావు,అరటికట్ల బాబు, పెదగాడ రాజారావు, తదితరులు పూజా కార్యక్రమాలకు హాజరై పర్యవేక్షించారు. అనంతరం భక్తులకు అన్నసమారాధన నిర్వహించారు.

## మోటార్ బైక్‌ను ఢీకొట్టిన కారు..!

### – ద్విచక్ర వాహన దారుడికి తీవ్ర గాయాలు



**పాచిపెంట ఏప్రిల్ 30 (ప్రభాత వార్త) :** ఒరిస్సా నుండి వస్తున్న ద్విచక్ర వాహనాన్ని గుర్తు తెలియని కారు ఢీకొట్టడంతో ద్విచక్ర వాహదారుడుకి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ వెంకటరమణ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పాచిపెంట మండలం పి.కోనవలస ఘాట్ రోడ్డులో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఒడిస్సా నుండి సాలూరు వైపు వస్తున్న టివిఎస్ ఎక్సెల్ ఐసు బండిని రొడ్డవలస మలుపు వద్ద ఒడిస్సా వైపు వెళుతున్న గుర్తు తెలియని కారు బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో రామభద్రపురం మండలం కొట్టక్కికి చెందిన పోతురాజు చిన్నారావుకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని ఆసుపత్రికి తరలించామని, ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఎస్ఐ వెంకటరమణ తెలిపారు.

## హత్యకు పాల్పడిన నిందితులకోసం ముమ్మర గాలింపు



**రామభద్రపురం ఏప్రిల్ 30 (ప్రభాత వార్త) :** మండల పరిధిలోని పంచిమామిడివలసలో జరిగిన హత్య నిందితుల కొరకు గాలింపు చర్యలు ముమ్మరం చేశామని బొబ్బిలి రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ తిరుమలరావు తెలిపారు. ఆదివారం పోలీస్ బృందాలతో హత్య జరిగిన ప్రాంతాన్ని మరోసారి పరిశీలించి నిందితుల ఆచూకీ కొరకు జల్లెడ పడుతున్నామని తెలిపారు. చుట్టుపక్కల గ్రామాల్లో అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తులపై నిఘా ఏర్పాటు చేసి ప్రశ్నిస్తున్నామని తెలిపారు. హత్య ఘటనపై అన్ని కోణాలలో దర్యాప్తు జరుపుతున్నామన్నారు. నిందితులు దొరికితే గాని హత్య ఎందుకు చేశారు, ఎలా చేశారనే విషయాలు తెలుస్తాయన్నారు. మృతుడు తాపీ మేస్త్రిగా జీవనం సాగిస్తుంటాడని బంధువులు తెలిపారు. తెలిసిన వ్యక్తులకు అప్పుల రూపంలో డబ్బులు ఇస్తూ ఉంటాడన్నారు. ఈ హత్య జరగడానికి డబ్బులు వ్యవహారమా, లేక పాత కక్షలు ఏమైనా ఉన్నాయా, లేక ఈ ప్రాంతంలో ఉన్న వ్యక్తితో అక్రమ సంబంధం కలిగి ఉన్నాడా అనే కోణంలో కూడా దర్యాప్తు జరుపుతున్నామన్నారు. సోమవారం సిడిర్ వస్తుందని దీనితో హత్య ఘటన ఒక కొలిక్కి వస్తుందన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల సేవలు నిరుపమానం

### – పారిశుద్ధ్య కార్మికులను సత్కరించిన వాకర్స్ క్లబ్



**విజయనగరం, ఏప్రిల్30 (ప్రభాత వార్త) :** సమాజానికి పారిశుద్ధ్య కార్మికులు నిరుపమానమైన సేవలు అందిస్తున్నారని వాకర్స్ క్లబ్ పూర్వపు గవర్నర్ నాలుగెస్సుల రాజు పేర్కొన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకలలో భాగంగా ఆదివారం పట్టణంలోని గుండాల వారి వీధిలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సత్కరించి వారికి బియ్యం, నిత్యవసర సరుకులు, తువ్వాళ్లను అందజేశారు. వనితా వాకర్స్ క్లబ్ ఫోర్టుశాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వాకర్స్ పూర్వపు గవర్నర్ నాలుగెస్సుల రాజు మాట్లాడుతూ రోడ్లపై చెత్తను తొలగించడంలోనూ, మురికి కాల్వలను శుభ్రం చేయడంలోనూ పారిశుద్ధ్య కార్మికులు అందిస్తున్న సేవలు, వారు పడుతున్న శ్రమ వెలకట్టలేనివని పేర్కొన్నారు. కరోనా సమయంలో వారు ధైర్యంతో చేసిన సేవలకు ఏమిచ్చినా రుణం తీరదని కొనియాడారు. కార్మిక దినోత్సవం రోజున వారిని సత్కరించి, నిత్యవసర సరుకులను అందించడం తనకు ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు. స్వచ్ఛంద సంస్థలు పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని సేవా కార్యక్రమాలను నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ డిప్యూటీ గవర్నర్ ముళ్ళపూడి సుభద్రాదేవి, క్లబ్ అధ్యక్షులు సి.హెచ్.సాయి సంతోషిణి, కార్యదర్శి సి.హెచ్.పార్వతి, ప్రతినిధులు విజయ, రుక్మిణి, సరస్వతి, వాసవి, సూర్యలక్ష్మి, ఆర్.ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి మాత జయంతి వేడుకలు



**దత్తిరాజేరు, ఏప్రిల్30 (ప్రభాత వార్త) :** మానాపురం సంతోట వద్ద శ్రీ వాసవి కళ్యాణ మండపంలో వాసవి మాత జయంతి వేడుకలను ఆర్యవైశ్య సంఘం ఆదివారం ఘనంగా నిర్వహించారు. అర్చకులు వెంకట రమణ శాస్త్రితో పూజలు నిర్వహించారు. గోత్రనామాలు, కుంకుమ పూజలు చేశారు. మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ముప్పిడి వెంకటరమణ దంపతులతో ఈ పూజలు చేయించారు. ఆర్యవైశ్య సంఘం కుటుంబ సమేతంగా వచ్చి వాసవి మాత తీర్థప్రసాదం ఆతిథ్యం స్వీకరించారు.

## పలు కేసులో పట్టుబడిన వాహనాలకు నేడు వేలం పాట

**మక్కువ, ఏప్రిల్ 30 (ప్రభాత వార్త) :** మండలంలోని పలు కేసులలో పట్టుబడ్డ 8 వాహనాలకు నేడు వేలం వేయనున్నట్టు ఎస్ఐ పైడిరాజు తెలిపారు. వేలం పాట పాడాలనుకునే అభ్యర్థులు ఉదయం 10 గంటలకు తమ ఆధార్ కార్డుతో వచ్చి నమోదు చేసుకోవాలని తెలిపారు.

## శ్రీశ్రీశ్రీ ఎర్ని తల్లమ్మ అమ్మవారి తీర్థ మహోత్సవ వేడుకలో డిప్యూటీ సీఎం

దేవరాపల్లి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



మండలంలోని వడ్రపాలెం గ్రామ ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ ఎర్ని తల్లమ్మ అమ్మవారి తీర్థ మహోత్సవం వేడుకకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు హాజరై



అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎడ్లపందాల పోటీ విజేతలకు బహుమతులను ప్రదానం చేసి సన్మానించారు.

## దిబ్బపాలెం సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం

విశాఖపట్నం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



అచ్యుతాపురం మండలం దిబ్బపాలెం సచివాలయం 1, 2 యలమంచిలి ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు (కన్నబాబు) యువనాయకులు సుకుమార్‌వర్మ (తేజ) గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రతి ఇంటికి తిరుగుతూ జగనన్న మూడేళ్ల పరిపాలనలో సంక్షేమా పథకాలు ద్వారా ఆయా కుటుంబాలకు వచ్చిన లబ్ది గురించి వివరిస్తూ ఇంకా మీకు అర్హత వుండి ఏమూ



పథకాలు రాలేదా అని అడిగి తెలుసుకుని ప్రభుత్వ అధికారులను తక్షణమే వారి సమస్యలను పరిష్కరిం చవలసినదిగా అదేశించడమైనది కార్యక్రమం అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వాలంటీర్ల పనితీరును అభినందిస్తూ ఎమ్మెల్యే సొంత నిధులతో కొనుగోలు చేసిన వాటర్ ప్రూఫ్ బ్యాగ్స్‌ను చిరుకానుకగా వాలంటీర్లకు తేజ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, మండల ప్రజాప్రతినిధులు, గ్రామ నాయకులు, సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

**వైసీపీ గాజువాక ఇన్‌చార్జి దేవన్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానికంగా వున్న ప్రజల సమస్యలను గ్రీవెన్స్ ద్వారా ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం నుంచి పలువురు కార్యాలయానికి విచ్చేసి తమ సమస్యలను విన్నవించారు. వారి వద్ద నుంచి సంబంధిత వినతిపత్రాలను దరఖాస్తులను తీసుకుని అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. (విశాఖపట్నం-ప్రభాతవార్త)**



## ఘనంగా శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆరాధన మహోత్సవాలు

విశాఖపట్నం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



కాలజ్ఞాన గ్రంధ కర్త విరాట్ స్వరూపులు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి 320వ నిర్వికల్ప జీవ సమాధి ఆరాధన మహోత్సవాలు ఆదివారం విశాఖ అగ్రహారం వీధి చెంగల్రావుపేటలో ఉన్న స్వామి వారి పూజా మందిరంలో ఘనంగా జరిగాయి. తొలిరోజు సాయంత్రం పంజా జంక్షన్ క్రొత్తరోడ్డు కురుపాం మార్కెట్ టౌన్ హాల్ రోడ్డు మీదుగా అనేకమంది భక్తులతో జయ జయ ధ్వానాలతో స్వామి వారి పల్లకిలో తిరువీధి మహోత్సవాన్ని నిర్వహించారు. రెండువ రోజు స్వామి వారి సుప్రభాత సేవతో పాటూ పంచామృతాలతో విశేషంగా అభిషేకించి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదములను అందజేశారు తదుపరి భక్తుల కన్నులపండుగగా ఉండేటట్లు స్వామి వార్కి



ప్రత్యేక అలంకరణను చేశారు. తదుపరి 38వ వార్డు కార్పొరేటర్ గొడి విజయలక్ష్మీ గొడి నరసింహాచారి చేతుల మీదుగా అఖండ దీపారాధనను చేసి స్వామివారికి ప్రసాదాన్ని నివేదించారు అనంతరం అవేశ భక్త జనావళికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సీతంరాజు సుధాకర్ చేతుల మీదుగా అన్నసమారాధన జరిపారు ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పోటోజు ప్రసాదు, కార్యదర్శి ధర్మవరపు వరం బాబు విశాఖ నగర విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు గురజాపు రవి, కార్యదర్శి పందూరి శేఖర్, కోశాధికారి బక్కపాటి శ్రీను విశాఖనగర స్వర్ణకార సంఘంఅధ్యక్షులు ముదపాక రవి కార్యదర్శి పెదపూడి బ్రహ్మాజీ, కోశాధికారి ఈర్ని ప్రకాష్, స్వర్ణమాత సేవా సంఘం వీరబ్రహ్మేంద్రస్వామి వారి మలాధారణ సేవా సమితి, అధికసంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ మన్ కీ బాత్ 100వ ఎపిసోడ్ కార్యక్రమం

### -ప్రకృతి చికిత్సాలయం - దేశాభివృద్ధి మోడీ లక్ష్యం

విశాఖపట్నం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



విశాఖ నగర భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షురాలు తలాడ గిరిజ ఆధ్వర్యంలో డాక్టర్ ఎస్ శ్రీలక్ష్మీ, ప్రకృతి చికిత్సలయం సహకారంతో ప్రకృతి చికిత్సలయం సహకారంతో ఆవరణలో జరిగిన ఈకార్యక్రమంలో గౌరీ శంకర్, గేదెల శ్రీహరి, నళినీదేవి, వై లక్ష్మి ఎం కృష్ణవేణి, సిహెచ్ విజయలక్ష్మీ మంగ , రమణ, కొండమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తన సినీ కెరియర్‌లోనే ఉగ్రం ఓ మైలు రాయిగా నిలిచిపోతుంది

### చిత్ర హీరో అల్లరి నరేష్

విశాఖపట్నం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



ఉగ్రం చిత్రం తన సినీ కెరియర్ లో ఓ హైలెట్ చిత్రంగా నిలిచిపోతుందని ఆ చిత్ర హీరో అల్లరి నరేష్ స్పష్టం చేశారు ఉగ్రం చిత్రం సూపర్ హిట్ అవుతుందని తనసినీ జీవితంలో ఈ చిత్రం ఓ మైలురాయిగా నిలిచి పోతుందని పేర్కొన్నారు. ఉగ్రం చిత్రం యూనిట్ నగరంలో సందడి చేసింది. నాంది వంటి హిట్ చిత్రం తర్వాత హీరో అల్లరి నరేష్ డైరెక్టర్ విజయ్ కనకమెడల కాంబినేషన్‌లో రూపొందిన చిత్రమే. అల్లరి నరేష్ మాట్లాడుతూ ఇది తనకు 60వ చిత్రం అని చెప్పారు. ఉగ్రంతో మేము ముందుకు వస్తున్నామని ఈ చిత్రం నాంది సినిమాకు మించి ఉంటుందని చెప్పారు. మిస్సింగ్ కేసులు గురించి ఈ సినిమాలో చూపించడం జరిగిందన్నారు లాక్‌డౌన్ సమయంలో 1.5 లక్ష మంది కనిపించకుండా పోయారనే విషయం తెలిసిందేనని వారంతా ఏమయ్యారో ఇప్పటికీ తెలియదంటూ రూపొందించిన ఉగ్రం చిత్రమని చెప్పారు మే నెల ఐదున చిత్రాన్ని విడుదల చేస్తున్నట్లు హీరో అల్లరి నరేష్ తెలిపారు. మిస్సింగ్ కేసులను పరిష్కరించే పోలీసు పాత్రలో నటించానని చెప్పారు. చిత్ర హీరోయిన్ మీర్నామీనన్ తెలుగులో ఇది తనకి రెండో చిత్రమని అన్నారు. చిత్ర హీరో అల్లరి నరేష్ చాలా అద్భుతంగా నటించారని ఎంతో కష్టపడి అనేక సీన్లను రక్తి కట్టించారని చెప్పారు. అల్లరి నరేష్ సరసన నటించిన తనకు ఎంతో సంతృప్తిని కలిగించిందని తెలిపారు. ఈనెల 5న విడుదల అవుతున్న ఈ చిత్రానికి శ్రీచరణ్ పాకాల సంగీతం అందించగా కెమెరామెన్ గా సిద్ అద్భుతంగా తెరకెక్కించారని చెప్పారు.

## ఘనంగా దాసరి శ్రీనివాస్ 25వ వివాహ వార్షికోత్సవం



జగదాంబ, ఏప్రిల్ 30,ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర హెచరీస్ అసోసియేషన్ అధ్యక్షుడు, పవన్ ఆక్వామెరైన్ గ్రూప్ చైర్మన్ దాసరి శ్రీనివాస్, ధనలక్ష్మి దంపతుల 25వ వివాహ వార్షికోత్సవం బంధుమిత్రుల, ఆత్మీయుల మధ్య శనివారం రాత్రి సాయిప్రియ రిసార్ట్స్‌లో ఘనంగా జరిగింది. మాజీ మంత్రి, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు ముఖ్యఅతిధిగా హాజరై దంపతులు ఇరువురిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేయించారు. డాక్టర్ సవీన, డాక్టర్ యోజన, డాక్టర్ భావన, సంజన, వినయ్‌కుమార్, తరుణకుమార్, సుహృత్, స్నేహిత్‌ల ఆధ్వర్యంలో వివిధ వినోద కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దారాశ్రీను, డాక్టర్ మస్తాన్, గోగుల రామారావు, చవేచలపుదొరబాబు, రొంగలి సూర్యనారాయణ, లెక్కల నాయుడుబాబు, బిక్కిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## వై.వి.సుబ్బారెడ్డికి బర్తడే ముందస్తు శుభాకాంక్షలు తెలిపిన ఆడారి

5వ పేజీ తరువాయి

సుబ్బారెడ్డికి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చోడవరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీతో పాటుగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో వైసీపీ సీనియర్ నాయకులు రాష్ట్ర వైసీపీ సిఈసీ మెంబర్ దామా సుబ్బారెడ్డి, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ దామా సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

## సొమ్ములు ఇచ్చుకో అక్రమ అంతస్తు వేసుకో....

విశాఖపట్నం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



అవినీతి లేకుండా పరిపాలన ఉండాలని సచివాలయం ఏర్పాటు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆశయాలను నిర్వీరం చేస్తున్నా‌న టౌన్ ప్లానింగ్ సెక్రటరీ వివరాల్లోకి వెళితే గ్రేటర్ విశాఖ 86వ వార్డు భారత నగర్ సచివాలయం 2 పరిధిలో అనేక అక్రమ నిర్మాణాలు జరుగుతున్న ఈ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ అంతస్తుల నిర్మాణం జరుగుతున్న పట్టించుకున్న నాధుడు కరువయ్యాడు టౌన్ ప్లానింగ్ సెక్రటరీ లక్షల రూపాయలు దండుకుంటూ ఆక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తుందని ఆరోపణ బలంగా వినిపిస్తున్నాయి జీవీఎంసీ ఆదాయాన్ని గండికోడుతూ ఆమె జేబులో మాత్రం నింపుకుంటుందని పలువురు వాపోతున్నారు. మోర్ అపోజిట్‌లో గత రెండేళ్ల క్రితం రెసిడెన్షియల్ అపార్ట్మెంట్ నిర్మించినారు. నేడు రోడ్డు వైపు కమర్షియల్ చేసి ఉన్నారు. దీంట్లో ఆమెకు లక్షల రూపాయలు చేతులు మారాయి బహిరంగంగానే వినిపిస్తున్నాయి ఎక్కడైనా ఏ నిర్మాణం జరిగితే అమ్మవారి చెయ్యి తడపవలసిందే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం అవినీతిని సహించేది లేదని చెబుతున్న ఆమె మాత్రం అవినీతికి మాత్రం రాజమార్గం వెతుక్కుంటున్నారు. వార్డులో పేదవాడు 60 గజాలు ఇల్లు కట్టుకుంటే కూల్చే వరకు నిద్రపోని టౌన్ ప్లానింగ్ సెక్రటరీ బడా బాబుల అవినీతికి మాత్రం ఆజ్యంపోస్తున్నారు. జోన్ 6 లో అవినీతి అధికారులకు టౌన్ ప్లానింగ్ ఏసిపి అండదండలు పుష్కలంగా ఉన్నాయని బహిరంగంగానే విమర్శలు వినిపిస్తున్నాయి ఉన్నతాధికారులు పర్యవేక్షణ లేకపోవడం కింద స్థాయి సిబ్బంది అక్రమ సంపాదన ధ్యేయంగా పనిచేస్తున్నారు. జీవీఎంసీ ఆదాయానికి గండి కొడుతున్నాన టౌన్ ప్లానింగ్ అధికారిపై చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాలు ప్రజలు కోరుతున్నారు.

## నేతన్న నేస్తం-చేనేతకు ఊతం

విశాఖపట్నం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

వైఎస్ఆర్ నేతన్న నేస్తం పథకం ద్వారా మగ్గాలు ఊపిరిపోసుకున్నాయని రాజ్యసభ సభ్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు పలు అంశాలపై ఆయన ట్విట్టర్ వేదికగా ఆదివారం స్పందించారు. చేనేత కార్మికులకు ఏడాదికి రూ. 24,000 చొప్పున నాలుగు విడతల్లో రూ. 96,000 ఆర్థిక సాయం ప్రభుత్వం అందజేస్తుందని చెప్పారు. తద్వారా మగ్గాల ఆధునీకరణ, చేనేత కార్మికులకు ఉపాధి అవకాశాల మెరుగుపడేందుకు దోహదం చేస్తుందని వెల్లడించారు.మగ్గం చప్పుడు ఆగకుండా చేస్తున్న సీఎం జగన్మోహన్‌రెడ్డి తన గుండెచప్పుడు నిలబెట్టారని నేతన్నలు చెబుతున్నారని అన్నారు.

**మా నమ్మకం నువ్వే జగన్ ప్రతి ధ్వనించింది:**

రాష్ట్ర వ్యాప్తంగా ఇంటిటా మా నమ్మకం నువ్వే జగన్ నినాధం ప్రతి ధ్వనించిందని చెప్పారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి మద్దతు పలికి ఆశీర్వదిస్తూ 1.16 కోట్ల కుటుంబాల పరజలు మెగా పీపుల్స సర్వేలు తమ మద్దతు చాటి చెప్పారన్నారు. తద్వారా రాష్ట్రంలో 80శాతానికి పైగా కుటుంబాల ప్రజల సీఎం జగన్మోహన్‌రెడ్డి పాలనకు మద్దతు తెలిపినట్లు స్పష్టమవుతుందని అయన అన్నారు.

## నేడు వైఎస్సార్ పెన్షన్ కానుక పంపిణీకి సర్వం సిద్ధం

**- 63.33 లక్షల మంది పెన్షనర్లకు రూ. 1747.38 కోట్లు విడుదల**

**- 2.66 లక్షల మంది వాలంటీర్ల ద్వారా ఇంటింటికి పెన్షన్ల పంపిణీ - ఐదు రోజుల్లో నూరుశాతం పెన్షన్లను పంపిణీ చేయాలి - డిఆర్‌డిఏ కాల్‌సెంటర్ల ద్వారా పర్యవేక్షణ**

**- ఆర్‌బిఐఎస్ ద్వారా పెన్షనర్ల ఫేషియల్ అథెన్టికేషన్**

**- లబ్ధిదారులకు బయోమెట్రిక్ ఐరిస్ విధానం, ఆధార్ ఆధారిత ముఖ ప్రమాణీకరణ**

విశాఖపట్నం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



వైఎస్ఆర్ పెన్షన్ కానుక కింద 63.33 లక్షల మంది లబ్ధిదారులకు పెన్షన్ల పంపిణీకి ప్రభుత్వం సర్వం సిద్ధం చేసినట్లు రాష్ట్ర గ్రామీణాభివృద్ధి పంచాయితీరాజ్ శాఖ ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు ఒక ప్రకటనలో తెలిపారు ఏప్రిల్ నెల పెన్షన్ మొత్తాలను మే 1వ తేదీన నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దే వారిచేతికి అందించాలన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సంకల్పంలో భాగంగా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు సోమవారం తెల్లవారుజాము నుంచి వాలంటీర్లు పెన్షన్ల పంపిణీ కారయ క్రమాన్ని ప్రారంభిస్తారని అన్నారు. ఈమేరకు పెన్షన్ల కోసం ప్రభుత్వం రూ. 1747.38 కోట్ల రూపాయలను ఇప్పటికే విడుదల చేసిందని తెలిపారు. ఈ మొత్తాలను గ్రామ వార్డు సచివాలయాలకు పంపిణీ చేశామని సచివాలయాల ద్వారా వాలంటీర్లు పెన్షనర్లకు వారి ఇంటి వద్ద నేరుగ పెన్షనర్ల చేతికే పెన్షన్ మొత్తాలను అందజేస్తారని అన్నారు. ఇందుకోసం 2.66 లక్షల మంది వాలంటీర్లు సిద్ధంగా వున్నట్లు లబ్ధిదారులకు పెన్షన్ అందజేసే సందర్భంలో గుర్తింపు కోసం బయోమెట్రిక్ ఐరిస్ విధానాలను అమలు చేస్తున్నామని అలాగే ఆర్‌బిఐఎస్ విధానంను కూడా అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు సాంకేతిక కారణాల వల్ల ఏ ఒక్కరికీ పెన్షన్ అందలేదనే ఫిర్యాదు రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు. పెన్షన్ మొత్తాలను ఐదు రోజుల్లో నూరుశాతం పంపిణీ పూర్తి అయ్యేలా వాలంటీర్లను ఆదేశించామని అన్నారు. పెన్షన్ల పంపిణీ ప్రక్రియలో 15వేల మంది వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్స్ వారు వెల్ఫేర్ డెవలపెమెంట్ సెక్రటరీలు భాగాస్వాములు అవుతారని పేర్కొన్నారు. రాష్ట్రంలోని 26 జిల్లాల డిఆర్‌డిఏ కార్యాలయాల్లోని కాల్ సెంటర్ ద్వారా పెన్షన్ల పంపిణీని పర్యవేక్షిస్తామని తెలిపారు.

## బీచ్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలి

### జిల్లా కలెక్టర్ డా.ఏ మల్లిఖార్జున

విశాఖపట్నం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



సాగర తీర స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా బీచ్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ డా. మల్లికార్జున పిలుపు నిచ్చారు.ఆదివారం ఉదయం జిల్లా కలెక్టర్ సూచన మేరకు ప్రభుత్వ ఉద్యోగులు స్వచ్ఛంద సంస్థల కార్యకర్తలు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో విద్యార్ధులు, జోడుగుళ్ళ పాలెంలో ఉదయం 6గంటల నుంచి 7.30గంటల వరకు బీచ్ క్లీనింగ్



డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. ఎ మల్లికార్జున మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో నగరంలోని సముద్ర తీర ప్రాంతాలను పరిశు భ్రం చేసి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు గత సంవత్సర కాలంగా విశాఖ జిల్లా రోజు రోజుకు అభివృద్ధి చెందుతోందని భవిష్యత్తులో జిల్లా ప్రాముఖ్యత మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని శానిటేషన్‌కు ప్రాముఖ్యత ఇవ్వడం జరుగుతోందన్నారు. ఇప్పటివరకు 11విడతల బీచ్ క్లీన్ కార్యక్రమం నిర్వహించి 258టన్నులకు పైగా ప్లాస్టిక్ వ్యర్థాలు సేకరించి రిసైకిల్ బిన్ కు తరలించడం జరిగిందన్నారు. ప్రతిరోజు టూరిస్టులు విశాఖలోని వివిధ బీచ్ ప్రాంతాల్లో సందర్శిస్తుంటూరని వారు కూడా సింగల్ యూజ్డ్ ప్లాస్టిక్ వినియోగించకుండా సహకరిస్తున్నారని తెలిపారు. ప్లాస్టిక్ వినియోగం శానిటేషన్ పై ప్రజల్లో అవగాహన పెరిగిందని ఇంకా పెంచాల్సిన అవసరముందన్నారు. ప్లాస్టిక్ మరియు చెత్తను డస్ట్ బిన్‌లలో వేసి సహకరించాలని పర్యాటకులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కె యస్ విశ్వనాధన్ జివిఎంసీ కమిషనర్ సీఎం సాయి కాంత్‌వర్మ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జగదీశ్వరరావు రెవెన్యూ, జీవీఎంసీ వైద్య, విఎమ్ఆర్‌డిఏ విద్య, పారెస్ట్ శాఖల సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్ధులు హాజరయ్యారు.

## టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి ముందస్తుగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వైసీపీ శ్రేణులు

విశాఖపట్నం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



టీటీడీ చైర్మన్, మూడు జిల్లాల ఇంచార్జి వై.వి.సుబ్బారెడ్డి ముందస్తుగా విశాఖ ఆయన స్వగృహంలో వైసీపీ శ్రేణులు, ఇతర నాయకులు, కేక్ కట్ చేసి పుష్పగుచ్ఛం అందజేసి సుబ్బారెడ్డి మిక్కిలి వాత్సల్యంతో తినిపించడం జరిగింది. తదుపరి ముందస్తుగా



జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఇలాంటి పుట్టిన రోజులు నిండు నూరేళ్ల ఆయురారోగ్య భోగభాగ్యాలతో జరుపుకోవాలని వైసీపీ శ్రేణులు కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జగన్ ఒక రావణాసురుడు....

### విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా

విశాఖపట్నం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త




రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఒక రావణాసురుడు అని మాజీ మంత్రి ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు.




ఆదివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో గంటా శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ నాలుగేళ్ళ క్రితమే భోగాపురం ఎయిర్‌పోర్ట్ ఆదాని డేటా సెంటర్‌లకు చంద్రబాబు శంకుస్థాపన చేశారు. ఇప్పుడు ఎన్నికలు వస్తున్నాయని వాటినే మళ్ళీ సీఎం జగన్మోహన్‌రెడ్డి భూమి పూజ చేయ్యడం ఏంటి అని ప్రశ్నించారు. విశాఖలో హెచ్‌బిసి వైజాగ్ వదిలి వెళ్లిపోయింది ఎప్పుడైనా సీఎం జగన్ వెళ్లిపోతున్న కంపెనీలతో మాట్లాడారా అని అన్నారు. న్యాయస్థానాలలో 11548 ధిక్కార కేసులతో దేశంలో ఆంధ్రప్రదేశ్‌లో మొదటి స్థానంలో ఉంది కేంద్ర న్యాయ శాఖ మంత్రే స్వయంగా వివరాలు ఇచ్చారు న్యాయస్థానాలు అంటే ఈ వైసీపీ ప్రభుత్వానికి గౌరవం లేదు విశాఖ మెట్రో రైలు అట్టకెక్కింది విశాఖ నుంచి పరిశ్రమలు వెళ్లిపోతున్నాయి విశాఖలో గతంలో చాలా విమాన సర్వీసులు ఉండేవి జగన్‌రెడ్డి పుణ్యమా అని ఇప్పుడు ఒకటి రెండు సర్వీసులు మిగిలాయి రొయ్యలు ఎగుమతి చేసుకోవడానికి రైతులు సిద్ధమైతే విమానం లేకుండా చేశారు. అని అన్నారు. గతంలో ఐటీ హిల్స్‌లో మంచి మౌలిక సదుపాయాలు కల్పిస్తే వాటిని నిర్వీర్యం చేశారు అని అన్నారు. ఒకటో తారీఖు జీతం ఇవ్వలేరు కాని పెద్ద ఎత్తున్న పరిశ్రమలు తెస్తానని ప్రగల్లాలు పలుకుతున్నారు. రాష్ట్ర ప్రజలకు అవినాష్‌రెడ్డి అరెస్ట్‌పై దృష్టి ప్రక్కదారి పెట్టేందుకే విశాఖ పర్యటన చేస్తున్నారు అని అన్నారు. నాలుగేళ్ళలో ఒక అబివృద్ధి కార్యక్రమం జరగలేదు అనుకుంటున్నారా జగనన్న మా నమ్మకం అని ప్రచారం చేసుకుంటున్నారు. జగన్ ఎందుకు నిన్ను నమ్మాలి అని ప్రశ్నించారు. ఎన్నికల ఎడాదిలో హడావిడీ చేస్తే గెలుస్తామనుకోవడం మీ భ్రమ ప్రజలు నమ్మి ఒక్క ఛాన్స్ ఇచ్చిన తర్వాత నాలుగేళ్ళలో ఏమి చేశారో చెప్పాలి కేంద్రం మెడలు ఎలా వంచుతామన్నారు. ఢిల్లీ పెద్దల వద్ద ఎలా సాగిలపడ్డారో చూశాము భోగాపురం ఎయిర్ పోర్టుకు స్థల సేకరణ టిడిపి హయాంలో 90శాతం భూసేకరణ జరిపాము పరిశ్రమలు తరలిపోకుండా సంబందిత సీఈఓలతో ఒక్క సారైనా రివ్యూ చేశారా ఎకో సిస్టమ్ లేకుండా చేశారు. గ్రీన్ ఎనర్జీతో ముందుకు వెళ్లాలని చూశాము దానికి కూడా మీరు అడ్డుపట్టారు విశాఖ జిల్లా తెలుగుదేశ పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ద్రోహిగా జగన్ నిలిచిపోతారని అన్నారు. విశాఖలోనే 43వేల కోట్ల భూములను కాజేశారు అని ఆరోపించారు. ఆదానీకి 130 కోట్లకు గతంలో కన్నా విలువైన భూములను కట్టబెట్టారు అని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా వుండి అబద్దాలు చెప్పడం ఏంటి అని ప్రశ్నించారు. అబద్దాలు నాణ్యత లేని మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటం అడుతున్నారు. ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు మాట్లాడుతూ పది లక్షల కోట్లు అప్పుల భారాన్ని రాష్ట్రంపై పెట్టారు అని అన్నారు. రైతులకు గిట్టుబాటు ధరలు లేవు ఏపీలో ప్రతి రైతుపైనా 2.50 లక్షల అప్పువుంది కౌలు రైతుల ఆత్మహత్యల్లో ఏపి ముందుంది అని చెప్పారు. ఆక్వారంగం కుదేలైంది అని అన్నారు. సమావేశంలో విశాఖ తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు విశాఖ దక్షిణ నియోజకవర్గం ఇన్చార్జ్ గండి బాబ్జి విశాఖ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్, ఉత్తర నియోజకవర్గం చిక్కాల విజయబాబు, 98వ వార్డు కార్పొరేటర్ పివి నరసింహా, విశాఖ పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆళ్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కన్యకాపరమేశ్వరి జయంతి



విశాఖపట్నం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



విశాఖ వన్‌టౌన్ ప్రాంతంలో గల కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో ఆదివారం నాడు వైశాఖ శుద్ధ దశమి సందర్భంగా కన్యకాపరమేశ్వరి అమ్మవారి జయంతి మహోత్సవమును నగరంలోని ఆర్యవైశ్య యువజన సంఘం వాసవి కళ్యాణ మండప సంఘం వాసవి విజ్ఞానమండలి ఆర్యవైశ్య సమాజం ఆర్యవైశ్య వెల్ఫేర్ అసోసియేషన్ మరియు వివిధ వాసవి క్లబ్స్ సంయుక్త సౌజన్యంతో ఘనంగా నిర్వహించినట్లు దేవాలయ సంఘం అధ్యక్ష కార్యదర్శులు అరిశెట్టి దినకర్ గ్రంధి రామకృష్ణారావు ఒక ప్రకటనలో తెలిపారు. 146వ సంవత్సరాల చరిత్ర కలిగిన కన్యకా పరమేశ్వరి ఆలయంలో తెల్లవారుజామున మూడు గంటలకు సుప్రభాతంతో మొదలై ప్రత్యేక క్షీరాభిషేకం స్వర్ణ వస్త్రలంకరణ, స్వర్ణపుష్పములతో ప్రత్యేక పూజా కార్యక్రమం 102మంది మహిళలచే సామూహిక కుంకుమ పూజలు వాసవి కన్యకాపరమేశ్వర అమ్మవారి జీవిత చరిత్ర కథా గానామృతం, వాసవి మూలమంత్ర హోమం వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు మధ్యాహ్నం 12గంటలకు సుమారు 500మంది పేదలకు అన్నదానం నిర్వహించినట్లు కన్యకాపరమేశ్వరి జయంతి మహోత్సవ కమిటీ చైర్మన్ తమ్మన అమరనాథ్ తెలిపారు. ఈ సందర్భంగా సాయంత్రం ఐదు గంటలకు జగదాంబ జంక్షన్ అంబికాబాగ్ నుంచి కరుపాం మార్కెట్ ప్రాంతంలోగల ఆలయం వరకు సుమారు 2వేల మంది ఆర్యవైశ్యులతో అమ్మవారి శోభాయాత్ర నిర్వహించారు శోభాయాత్ర 108 మంది మహిళలు 108 రకాల సుగంధ ద్రవ్యములతో కూడిన కలశములను అమ్మవారికి సమర్పించు సారే దీపములను చేత పట్టుకొని ఊరేగింపులో పాల్గొన్నవారు దేవాలయంలో అమ్మవారి ఉత్సవ విగ్రహమునకు స్వయంగా అభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్‌కామర్స్ అధ్యక్షులు పైడా కృష్ణప్రసాద్ ఆర్యవైశ్య యువజన సంఘం, వాసవి కళ్యాణ మండప సంఘం, వాసవి విజ్ఞాన మండలి వాసవి సమాజం నగరంలోని వివిధ వాసవి క్లబ్స్ సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు ధరాల మధు, కొల్లూరు వెంకట రత్న నల్లాం నూకరాజు విన్న కోట రామమూర్తి పెనుగొండ వెంకట చంద్రశేఖర్ పి వీ కామరాజు, బాలాజీ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

— 35 ఏళ్ళ లోపు వయస్సు
— స్థానికంగా నివాసం
— ఇంటర్ లేదా డిగ్రీ
— ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

**రిపోర్టర్లు కావలసిన కేంద్రాలు**

పెదగంట్యాడ, ఉక్కునగరం

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 06-05-2023 శనివారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

**'వార్త' కార్యాలయము**

ఎన్ఆర్ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం

ఫోన్లు 9848306312, 8500297996

## గృహ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

### గృహ నిర్మాణశాఖ ఏఈ సిహెచ్ కృష్ణారావు



ముంచంగిపుట్టు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

ప్రధానమంత్రి ఆవాస్ యోజన, వైఎస్సార్ గ్రామీణ పథకం ద్వారా 2021-2022 సంవత్సరానికి గాను గృహ నిర్మాణ పథకం ద్వారా లబ్ధిదారులకు మంజూరు చేసిన గృహాలను త్వరితగతిన పూర్తి చేయాలని ముంచంగి పుట్టు హౌసింగ్ శాఖ ఏఈ, వర్క్ ఇన్‌స్పెక్టర్లు లబ్ధిదారులను కోరారు. అందుకు సంబంధించి ఆదివారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటికే మండలంలో మంజూరైన గృహాలను వాటి నిర్మాణ పనులను పరిశీలించడం జరిగిందని వారు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామస్థాయిలో పంచాయితీ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సహకారంతో గృహ నిర్మాణ శాఖ వర్క్ ఇన్స్పెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణాలపై అవగాహన కల్పించడం జరిగిందని వారు తెలిపారు. నిర్మాణ పనులు పూర్తి చేసిన లబ్ధిదారులకు నేరుగా వారి ఖాతాల్లోకి డబ్బులు జమ చేయడం జరుగుతుందని వారు తెలిపారు. ముంచంగిపుట్టు మండలంలో 536 గృహాలు మంజూరు అయ్యాయని వీటిలో లబ్ధిదారులు 483 గృహాలు నిర్మాణాలు ప్రారంభించారని 53 గృహాలు ఇంకా ప్రారంభించవలసి ఉందని వారు తెలిపారు. ఈ విషయాన్ని లబ్ధిదారులు గ్రహించి త్వరితగతిన గృహ నిర్మాణ పనులు పూర్తి చేసి 100% గృహాలు పూర్తి చేసుకునేలా చూడాలని గృహ నిర్మాణ పనులు పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు జాప్యం లేకుండా నిధులు వెనువెంటనే వారి ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ సిహెచ్ కృష్ణారావుతో పాటు వర్క్ ఇన్స్పెక్టర్లు కే.కృష్ణారావు, పి.హేమలత తదితరులు పాల్గొన్నారు.

## సీతం ఎన్.ఎస్.ఎస్.యూనిట్ కొండకరకంలో ప్రత్యేక శిబిరం

మాధవధార, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ఎన్.ఎస్.ఎస్. యూనిట్ కొండకరకం గ్రామంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరం చివరి రోజు కార్యక్రమంలో భాగంగా, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు పాఠశాల విద్యార్థులకు, గ్రామస్తులకు నీటి సంరక్షణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు వేసవిలో నీటి ఎద్దడిని ఎదురుక్కొనే మార్గాలను, ఇంకుడు గుంతలు యొక్క ప్రాధాన్యతను విద్యార్థులకు, గ్రామస్తులకు వివరించారు. సర్పంచ్ రాంబాబు, పాఠశాల హెడ్మాస్టర్ సతీశ్వారావు, కళాశాల ఎన్. ఎస్.ఎస్.యూనిట్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ ఎన్.సతీష్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నందుకు ఎన్.ఎస్.ఎస్. వాలంటీ ర్లను సీతం కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణరావు, కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి.రామమూర్తి అభినందించారు.

## నేడే మేడే... వాడవాడల్లో ముస్తాబైన అమరవీరుల స్థూపాలు



వి.ఆర్.పురం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే, నేడు ప్రపంచ వ్యాప్తంగా జరుగనుంది. ఈ నేపథ్యంలో పట్టణాలు, గ్రామాల్లోని వాడవాడల్లోని అమర వీరుల స్థూపాలకు కార్మిక, కర్షక నేతలు, కార్యాకర్తలు రంగులు వేసి, ఎర్రెర్రనితో తణాలతో మేడే కోసం ముస్తాబు చేశారు. ఇందులో భాగంగా మన్యంలోని కమ్యూనిస్టుల ప్రాభల్యం అధికంగా ఉన్న మండలంలోని వాడవాడలో ఉన్న అమర వీరుల స్థూపాలకు కార్మిక, కర్షక నేతలు, కార్యాకర్తలు ఆదివారం రంగులు వేసి, తోరణాలు కట్టి అలంకరించారు. సోమవారం సిపిఎం, దాని అనుభంధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించెందుకు సన్నద్ధమవుతున్నారు.

**కార్మికుల ప్రాణత్యాగ ఫలితమే 8.గంటల పనిదినాలు......**

చికాగో నగరంలో 1886 సంవత్సరం కార్మికులు చేసిన పోరాటం, ప్రాణ త్యాగం ఫలితంగానే రోజుకు 8.గంటల పనిదినాలు అమల్లోకి వచ్చాయి. కార్మికుల శ్రమదోపిడికి వ్యతిరేకంగా సాగిన నాటి పోరాటంలో, ఎందరో త్యాగమూర్తులు నేల కొరిగారు. నాటి వారి రక్త తర్పణం ఫలితంగా 1923 సంవత్సరంలో చికాగో మేడేను స్మరిస్తు, భారతదేశంలో మే 1న మొదటి సారిగా సింగరవేలు చెట్టియార్ మేడేను పాటించారు. నాటి నుండి ప్రపంచ వ్యాప్తంగా మే 1న అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారి స్మారక స్థూపాలను అలంకరించుకొని కార్మికులు, కర్షకులు పండుగలా ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను జరుపుకుంటున్నారు. నేడు ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సంధర్భంగా ప్రభాతవార్త చికాగో అమరవీరులకు జోహార్లర్పిస్తు, కార్మిక, కర్షకులకు మేడే శుభాకాంక్షలు తెలుపుతుంది.

## ప్రైమరీ గ్రాడ్యుయేషన్ వేడుకలు

యలమంచిలి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



స్థానిక శ్రీ చైతన్య పాఠశాలలో ఆదివారం ప్రైమరీ గ్రాడ్యుయేషన్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ రిషికేశ్ దాస్ మాట్లాడుతూ ప్రైమరీ విద్యార్థులు 5వ తరగతి నుండి 6వ తరగతిలోకి ప్రవేశించిన సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో 5వ తరగతి విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ దుస్తులు ధరింపజేసి పట్టాలు అందజేశారు. విద్యార్థులు ఏ రంగంలో రాణించాలన్నా ఈ దశలోనే ఎంచుకొంటే ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ఉత్తరాంధ్ర జిల్లాల ఏజీఎం సురేష్, పాఠశాల రీజనల్ ఇన్‌చార్జ్ రమణ, అసిస్టెంట్ కో-ఆర్డినేటర్ వెంకటరమణ, డీన్ దత్తు, ఏవో ప్రకాష్, అసిస్టెంట్ డీన్ లోవేశ్వరరావు, ప్రైమరీ ఇన్‌చార్జ్ శ్రీలక్ష్మి, ప్రీ ప్రైమరీ ఇన్‌చార్జ్ శాంతి ఇతర ఉపాధ్యాయ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## డా.కుప్పిలి సురేష్ బాబుకు ఇంటర్నేషనల్ సర్వీస్ లెజెండ్ అవార్డ్ అండ్ కాన్ఫరెన్స్ 2023



పీఎం పాలెం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

సమాజ హితమే తన జీవిత గమనముగా మార్చుకొని గత 18సం.ల నుండి ప్రజలకు ఉచిత వైద్య సేవలు, అనేక రక్తదాన శిబిరాలు, వృద్ధాశ్రమాలకు, అనాధాశ్రమాల కు, గిరిజన జామాల ప్రజలకు, ఉచిత సేవలు అందిస్తున్నందుకు డా.కుప్పిలి సురేష్ బాబు సేవలను గుర్తించి వరాహ వెంకటేశ్వర ఎడ్యుకేషనల్ ట్రస్ట్ అండ్ నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ సంయుక్తంగా సామాజిక ప్రజా వైద్యులైన డా.కుప్పిలి సురేష్‌బాబుకు ఇంటర్నేషనల్ సర్వీస్ లెజెండ్ అమౌంట్ అవార్డ్, ఎక్సలెన్సీ సర్వీసింగ్ మెడికల్ ఫీల్డ్ 2023ను రిటైర్డ్ జడ్జి చంద్రకుమారు, స్టేట్ కన్స్యూమర్ కోర్టు కమిషన్ మెంబర్ జడ్జి సివి సూర్యభాస్కరం, ట్రస్ట్ చైర్మన్ ప్రసాద్ చేతులు మీదుగా ఈ అవార్డును విశాఖ జిల్లా పరిషత్ హాల్లో జరిగిన కార్యక్రమంలో వారి చేతుల మీదుగా సురేష్ బాబుకు అందించారు. ఈ అవార్డును అందుకున్న సురేష్ బాబు మాట్లాడుతూ ఈ అవార్డు తన వైద్య బాధ్యతను మరింత బాగా గుర్తు చేస్తాయని తన సేవలు 24గం.లు అమలులో ఉంటాయని ఈ అవార్డు ఇచ్చినా ట్రస్ట్ సభ్యులందరికీ తమ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఉచిత పాలిటెక్నిక్ కోచింగ్

చోడవరం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



సంతోష్ నేతృత్వంలో ప్రతిభ కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో ప్రేమ సమాజం చోడవరంలో పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సులకు వెళ్ళే విద్యార్థులకు ఉచిత కోచింగ్ నిర్వహిస్తున్నారు. విద్యార్థులను ఉద్దేశించి వ్యక్తి వికాసానికి సంబంధించి అడ్రస్ చేస్తున్న ఎఫ్ఆర్వో రామ్ నరేష్, ఆర్క్ ప్రసాద్, ప్రేమ సమాజం ప్రసాద రాజు, రిటైర్ట్ ఆర్‌జెడి తిరుపతి రావు, నారి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



శిల్పారామం, విశాఖపట్నం నందు నిర్వహించు వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం సాయంత్రం 6గం.కు టిఎస్. కళాసమితి, హైదరాబాదు వారిచే ప్రత్యేక శాస్త్రీయ, జానపద నృత్యాలు ప్రదర్శించబడిందని పరిపాలనాధికారి టి.విశ్వనాథరెడ్డి తెలిపారు. (పీఎం పాలెం, ప్రభాతవార్త)

## ఘనంగా జూపూడి జన్మదిన వేడుకలు



చోడవరం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా మాల మహానాడు ఆధ్వర్యంలో మాన్యశ్రీ జూపూడి ప్రభాకర్ రావు 58వ జన్మదిన వేడుకలు చోడవరం గ్రామంలో ఆర్క్ ప్రసాద్ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. మాల మహానాడు నాయకులు కార్యకర్తలు, హాజరు అయ్యారు. దీనికి మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి సియ్యాద్రి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. జూపూడి ప్రభాకర్ రావు చేసిన సేవలు ఈ రాష్ట్రంలో ఎమ్మెల్సీగా ఉన్న తొమ్మిది సం.లో అనేక దళిత సమస్యలపై స్పందించి శాసనమండలిలో తీర్మానం చేయడం జరిగినది. జూపూడి పోరాట ఫలితంగా సబ్ ప్లాన్ వచ్చినది. అలాగే భూమి పంపిణీ కార్యక్రమం, పిజ్ రియాంబర్స్ మెంట్ పతాకం ఆయన ఫలితంగా వచ్చింది. ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌గా ఉన్నప్పుడు సుమారు 2860 కోట్లు అభివృద్ధి చేశారు. ఇన్నోవా కార్స్ ఇటియస్ కారు, భూమి కొనుగోల పథకం, జెసిబిలు బుల్డోజర్స్, ట్రక్స్ స్వచ్ఛభారత్ మిషన్స్, ఇంటర్ క్యాస్ట్ మ్యారేజ్ చేసుకోనున్న వారికి రూ.50 వేలు నుండి రూ.2,50,000 పెంచారు. రాష్ట్రంలో ఎక్కడ దళితలుకు అన్యాయం జరిగినా స్పందించిన మొదట వ్యకి ఎన్నో పోరాటాలు చేసిన యోధుడు దళితల హక్కుల కోసం నిరంతరం కృషి చేసిన యోధుడు అని అన్నారు. అనంతరం కేకు కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. వైఎస్ఆర్సిపి నాయకులు మేరిశెట్టి శ్రీకాంత్, జాతీయ యాదవ సంఘం కార్యదర్శి పినబోయిన అప్పారావు యాదవ్, మాల మహానాడు అనకాపల్లి జిల్లా అధ్యక్షులు, కొత్తపల్లి శ్రీనివాసరావు, యువజన అధ్యక్షులు బూసి కోటి వరహాలు ప్రధాన కార్యదర్శి పాము దాసు, మహిళా అధ్యక్షురాలు మారడపూడి భాగ్యలక్ష్మి, రాష్ట్ర దళిత స్త్రీ శక్తి అధ్యక్షురాలు మరియమ్మయోగి రాజు, మల్లేటి రమణ (అప్పా స్టేట్ ప్రెసిడెంట్) తాడి సాగర్, గంటనా అప్పారావు, గాలి అప్పారావు, జుంజురి కామరాజు, భాస్కర్ నడుపూరి, కోరుకొండ రమణ, గుమ్మాల అమ్మతల్లి తదితరులు పాల్గొన్నారు.

## పట్టపగలే మహిళా దారుణ హత్య

### సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్న సీఐ అశోక్ కుమార్, సీలేరు ఎస్ఐ రామకృష్ణ

గూడెంకొత్తవీధి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



మండలంలో సీలేరు పోలీస్ స్టేషన్ పరిధిలో దారకొండ కాలనీ గ్రామంలో పట్టపగలే మహిళ దారుణ హత్యకు గురైంది. గూడెంకొత్తవీధి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అశోక్ కుమార్, సీలేరు సబ్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ అందించిన వివరాల ప్రకారం దారకొండ కాలనీ గ్రామానికి చెందిన గడుతూరి వలసమ్మ (50) ఆదివారం ఉదయం 7గం.ల సమయంలో సమీపంలో ఉన్న అడవిలోకి కట్టెలు కొట్టేందుకు వెళ్ళింది. మధ్యాహ్నం కావస్తున్నప్పటికీ ఇంటికి చేరుకోకపోవడంతో భయభ్రాంతులకు గురైన కుటుంబ సభ్యులు ఆమె ఆచూకీ కోసం అడవిలో గాలిస్తుండగా మెడపై ముఖంపై తీవ్ర గాయాలతో కనిపించింది. మృతి చెందినట్లు నిర్ధారించుకున్న కుటుంబ సభ్యులు సంబంధిత పోలీసులకు సమాచారం అందించడంతో జీకేవిధి సర్కిల్ ఇన్స్పక్టర్ అశోక్ కుమార్, సీలేరు సబ్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి విచారణ చేపడుతున్నామని అనుమానాస్పద కేసుగా నమోదు చేసి పూర్తి వివరాలు విచారణ అనంతరం మీడియాకు తెలియజేస్తామని తెలిపారు.

## జీకేవీధి-2లో ఏడాదిగా ఉపాధి పనులు కరువాయే?

### భార్య పిల్లలతో బ్రతుకేమో బరువాయే? -ఎన్ఆర్ఈజీఎస్ వెబ్‌సైట్‌లో జాడలేని ఉపాధి హామీ పథకం పట్టాదారుల వివరాలు -తక్షణమే అల్లూరి జిల్లా కలెక్టర్ స్పందించి సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని వేడుకుంటున్న 20 గ్రామాల ప్రజలు





గూడెంకొత్తవీధి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

మండలంలో జీకేవీధి-2 సచివాలయ పరిధిలో ఏడాదిగా ఉపాధి హామీ పథకం పనులు లేక సుమారు 20 గ్రామాల ప్రజలు జీవనోపాధికి ఆధారం లేక తల్లడిల్లి పోతున్నారు. భార్య పిల్లలతో కుటుంబంతో బ్రతికేదెలాగా అంటూ ఆవేదన చెందుతున్నారు. తమ గోడును అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన పరిష్కారానికి చొరవ చూపిన దాఖలాలు లేవని నిరాశ వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే ఎన్ఆర్ఈజీఎస్ వెబ్‌సైట్‌లలో జీకేవీధి-2 ఉపాధి హామీ పథక పట్టాదారుల జాబితా దారుల వివరాలు కనుమరుగైపోవటం ఉపాధి హామీ పథక పట్టాదారులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తుంది. వ్యవసాయ పనులలో ఆశించినంతగా ఆదాయం లేకపోవడంతో కుటుంబాలను పోషించుకునే ఆధారం లేక చాలా మంది గిరిజనులు ప్రైవేటు కంపెనీల బాట పట్టి జీవనం సాగిస్తున్న దుస్థితి ఏర్పడింది. పేదరికంతో బ్రతుకుతూ చిన్నాచితక వ్యవసాయ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్న గిరిజనులకు ఇలా జరగడం అధికారుల తప్పిదమేనా? ఈ నిర్లక్ష్యానికి కారకులెవరు? తక్షణమే అల్లూరి సీతారామ రాజు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత అధికారులతో విచారణ జరిపించి ఉపాధి హామీ పథక పనులలో జాప్యాలను వెలికి తీసి ఉపాధి హామీ పథక పనులు లేక అల్లాడిపోతున్న గిరిజనానికి చేయూతనివ్వాలని పట్టాదారులు డిమాండ్ చేస్తున్నారు. గతంలో ఇదే మాదిరిగా జీకేవీధి-1 జాబితా కనుమరుగైపోవడంతో అధికారుల చొరవతో పునరుద్ధరించడం జరిగిందని అదే తరహాలో జీకేవిధి-2 జాబితాను పునరుద్ధరిం చుటకు కలెక్టర్ సుమిత్ కుమార్ చొరవ చూపాలని 20 గ్రామాల కోరుతున్నారు. ఈ విషయమై సంబంధిత ఏపీఓ చల్లంగి రాంప్రసాద్‌ను వివరణ కోరగా ఎన్ఆర్ఈజీఎస్ సంబంధిత అధికారులకు సమస్యకు సంబంధించి పూర్తి వివరాలను అందజేయడం జరిగిందని సమస్య పరిష్కారానికి తాము అన్ని విధాల కృషి చేస్తున్నామని తెలిపారు.

## నూతనంగా వాకర్స్ భీమిలీ క్లబ్ ఏర్పాటు

భీమునిపట్నం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



భీమునిపట్నం జమ్ము చెరువు పార్క్ నందు స్థానిక వాకర్స్ దత్తి ఈశ్వరరావు, శంకర్ కుమార్, లక్ష్మీనారాయణ, ఎం.శ్యాంసుందర్, నల్లి అప్పలనాయుడు, కె.వి.ఎస్. కృష్ణారావు, ప్రముఖ న్యాయవాది ఎన్.జనార్ధన్ రావు తదితర సీనియర్ వాకర్స్ ఆధ్వర్యంలో జె.సి. (జమ్ము చెరువు) వాకర్స్ భీమిలి అనే నూతనంగా వాకర్స్ క్లబ్‌ను ఏర్పాటు చేశారు. రాజకీయాలకతీతంగా ఆరోగ్యమే మహాభాగ్యం అనే అంశం మీద సీనియర్ వాకర్స్ మాట్లాడడం జరిగింది. త్వరలో బాడీ ఏర్పాటు చేయడం కోసం తీర్మానం చేయడమైనది. ఈ సందర్భంగా శ్యామ్ సుందర్ దంపతులు ప్రముఖ న్యాయవాది ఎన్.జనార్ధన్ రావుకి చిరు సన్మానం చేశారు. న్యాయవాది సునీల్ చేతుల మీదుగా మెమోంటో అందజేయడమైనది. ఈ కార్యక్రమంలో సంకురుభుక్త జోగారావు, ఎ.హేమంత్ కుమార్, తదితర వాకర్స్ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ ఎర్నిమాంబ దేవత ఆశీస్సులు పొందుకున్న మాజీ మంత్రి అవంతి



భీమునిపట్నం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

భీమిలి మండలం మంగమారి పేట గ్రామ దేవత శ్రీ ఎర్నిమాంబ ఓడ మహోత్సవాలు సందర్భంగా ఉత్సవాల్లో పాల్గొని వేద పండితులు మంత్రోచ్చారణ మధ్య పూజలు చేసి తల్లి మెండైన ఆశీర్వాదాలు పొందుకున్న మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు. అనంతరం ఆయన నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలతో కాసేపు సంభాషించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

గొలుగొండ, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



గొలుగొండ మండలం కృష్ణదేవిపేట అల్లూరి పార్కులో 2003 ఏఎల్ పురం హైస్కూల్ టెన్త్ బ్యాచ్ ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహిం చారు. వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులను సుమారు 100 మంది పాల్గొన్నారు. గత ఉపాధ్యాయులు పది మందిని ఘనంగా దుశ్శాలువాతో సత్కరించారు. అనంతరం తోటి స్నేహితులకు ఆర్థిక సాయం చేసి పలు సేవా కార్యక్రమాలు చేసేందుకు నిర్ణయించారు.

## 6వ తరగతి ప్రవేశాలకు ఎంట్రన్స్ పరీక్షలు



అరకులోయ, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూలు నందు 6వ తరగతి ప్రవేశాలకు ఎంట్రన్స్ పరీక్షలు నిర్వహించడం జరిగిందని ఎంఈఓ భారతీరత్నం తెలిపారు. ఈ పరీక్ష ఏపిటిడబ్ల్యుఆర్ఎస్ (జి) ఇండపల్లివలసలో జరిగింది. ఈ పరీక్షకు రెండు సెంటర్లలో పరీక్షలు నిర్వహించారు. ఏపిఆర్‌జెసీ రెండవ సెంటరు మూడు మండలాల నుంచి పిల్లలు హాజరయ్యారు. దీనికి 1325 మందికి గాను 1082 మంది హాజరై పరీక్షలు రాశారు. 243 మంది విద్యార్థులు హాజరుకాలేదని తెలిపారు. సిఎస్‌గా సిహెచ్. లక్ష్మణుడు, బి. ధర్మరాజు, జిల్లా అబ్జర్వరు జి.గణేష్, రాష్ట్ర పరిశీలకులుగా ఎం. శ్యాంసుందరరావు, వ్యవహరించారని ఎంఈఓ తెలిపారు.

## గోస్తనీ నదిపై వంతెన పనులు



భీమునిపట్నం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

గ్రామ అభివృద్ధి గోస్తనీ నదిపై వంతెన పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భీమునిపట్నం నియోజకవర్గం శాసన సభ్యులు అవంతి శ్రీనివాస్ రావు, మండల వ్యవసాయ కమిటీ చైర్మన్ యలమంచిలి సూర్య నారాయణ, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు వాసురాజు, గ్రామ సర్పంచ్ పోట్నూరు చాయ గౌతమి, ఎంపీటీసీ సభ్యులు, పల్ల నీలిమ, గాడు వెంకటప్పుడు జడ్పీటీసీ సభ్యులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో గ్రామ సమస్యలు మీద వినతులు ఇచ్చారు. గొల్లలపాలెం గ్రామంలో పొలాలు మధ్యలో వున్నా విద్యుత్ స్తంభాలు, వైర్లు, విద్యుత్ సరఫరా శివాలయం దగ్గర వున్న ట్రాన్స్‌ఫార్మర్‌నకు నగరపాలెం నుంచి వచ్చిన విద్యుత్ లైన్‌కు మార్చమని, బస్ స్టాండ్ కోసం అడగడంతో ప్రజలు కోరిక మేరకు ఎమ్మెల్యే సొంత నిధులతో హైవే ప్రక్కనే బస్ షెల్టర్ ఏర్పాటు చేస్తామని ప్రజలు సమక్షంలో హామీ ఇచ్చారు. విద్యుత్ అధికారులతో చర్చించి లైన్ మార్పునకు కృషి చేస్తాను అని చెప్పారు. ప్రజలు అందరూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అందరూ పాల్గొన్నారు.

## అరకులోయలో వైభవోపేతంగా ప్రారంభమైన శ్రీ వెంకన్న కళ్యాణ మహోత్సవాలు

### పుట్టమన్ను కార్యక్రమంతో ఉత్సవాలు ప్రారంభం



అరకులోయ, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

పర్యాటక కేంద్రమైన అరకులోయలో స్థానిక శాసనసభ్యులు చెట్టి పాల్గుణ నేతృత్వంలో పెదలబుడు మేజర్ పంచాయితీ సర్పంచ్ పెట్టెలి దాసుబాబు ఆధ్వర్యంలో నేటి నుండి ఘనంగా జరగనున్న శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర కళ్యాణ మహోత్సవాలు ఆదివారం స్వామి వారి దేవాలయానికి పుట్టమన్ను తీసుకువచ్చే కార్యక్రమంతో వైభవోపేతంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా పాత పోస్ట్ ఆఫీస్ వీధి దగ్గర నుండి ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్‌లు సమర్ధి రఘునాథ్ , శీలం అప్పలరాం, ప్రధాన కార్యదర్శి చందు పాడి, కోశాధికారులు కొర్రా రామారావు, వెలగా సుబ్రహ్మణ్య గుప్త, గౌరవ సలహాదారులు పాంగి మోహనరావు, ఎల్.పైడిరాజు, కమిటీ పెద్దలు లకే బొంజుబాబు, గేమ్మెలి, బాబురావు, తిరపతిరావు, అప్పు, కామేష్, నారాయణ, రాంచందర్, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్ తదితరులు వేద పండితుల మంత్రార్చనుల మధ్య పుట్టమన్నుకు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఊరేగింపుగా స్వామివారి దేవాలయానికి తీసుకువెళ్లి వెంకన్న ఉత్సవాలను ప్రారంభించారు. దీంతో అరకులోయ పట్టణంలో శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఇదిలా ఉండగా నేటి నుండి మూడు రోజులపాటు జరిగే స్వామి వారి కళ్యాణ మహోత్సవాల్లో భాగంగా నేడు సాయంత్రం ఐదు గంటల నుండి స్వామి వారి ఆలయం వద్ద వెంకన్న కళ్యాణి మహోత్సవం అంగరంగ వైభవంగా జరుగుతుందని, అలాగే రెండవ రోజు సోమవారం పండిత గోష్టి, వేద పఠనం, అలాగే చివరి రోజు మంగళవారం ఆలయంలో ఉదయం ప్రత్యేక పూజలు జరుగుతాయని, సాయంత్రం స్వామివారి ఉత్సవ మూర్తుల ఊరేగింపు అంగరంగ వైభవంగా జరగనున్నట్లు ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్‌లు విలేకరులకు తెలిపారు. భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగే శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని, స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించాలని వారు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## 100వ ఎపిసోడ్ జయప్రదం చేసిన ప్రజలకు ధన్యవాదాలు

పాడేరు, ఏప్రిల్ 30,ప్రభాతవార్త



మన దేశ ప్రధాని నరేంద్రమోదీ మాన్‌కీ బాత్ (మనసులో మాట) 100వ ఎపిసోడ్ జయప్రదం చేసిన ప్రజలకు ధన్యవాదాలని బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరావు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అల్లూరి సీతారామరాజు పాడేరు జిల్లా పాడేరు మండల పాడేరు నియోజకవర్గ కాడెలి శక్తి కేంద్ర వంజంగి 284 బూత్‌లో దేశ ప్రధాని నరేంద్ర మోదీ మాన్‌కి బాత్ 100వ ఎపిసోడ్ బూత్ అధ్యక్షులు పాంగి చిన్న ఆధ్వర్యంలో మండల ప్రధాన కార్యదర్శి కొర్ర బొంజుబాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు కొర్ర మత్స్యరాజు జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమహేశ్వరరావు పాల్గొన్నారు. మాన్ కీ బాత్ 100వ ఎపిసోడ్ కార్యక్రమంలో వచ్చిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. బీజేపీ రాష్ట్ర గిరిజన కార్యవర్గ సభ్యులు కాకరి చిన్నయ్య, రాష్ట్ర యువ మోర్చా నందోలి ఉమామహేష్, మండల యువ మోర్చా పాంగి సురేష్, వంజంగి అబ్బాయి నాయుడు, రేగం శివ కుమార్, రేగం వెంకరామన, పాంగి రాజు, 100 మంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న ఎంపీడీఓ రోణంకి వెంకటరావు



పాడేరు, ఏప్రిల్ 30,ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్యదేవత, పాడేరులో వెలసిన శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ అమ్మవారిని పాడేరు మండలపరిషత్ అభివృద్ధి అధికారి రోణంకి వెంకటరావు దంపతులు ఆదివారం దర్శించుకున్నారు. అమ్మవారిని దర్శించుకున్న ఎంపీడీఓ పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి శాలువాకప్పి ఆలయ కమిటీ ఘనంగా సత్కరించారు. పాడేరు సీనియర్ అసిస్టెంట్ డి.ఎస్.శ్రీనివాసరావు, గ్రామ సచివాలయ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు లకే నాని పాత్రుడు, ఆలయకమిటీ సభ్యులు కొట్టగుల్లి రామారావు, తమర్భ ప్రసాద్ నాయుడు, యాదగిరి శ్రీను, నరేష్, శ్రీనివాస్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవీమాత జయంతి వేడుకలు

### హాజరైన జిల్లా గవర్నర్, ప్రతినిధులు

పాడేరు, ఏప్రిల్ 30,ప్రభాతవార్త



వాసవి క్లబ్ పాడేరు హిల్స్, వనిత మోదమాంబ ఆధ్వర్యంలో వాసవి మాత జయంతి వేడుకలు ఘనంగా ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఫాస్ట్ గవర్నర్ శ్రీను గవర్నర్ వరహాలరావు, క్యాబినెట్ సెక్రెటరీ ఎస్.మధు క్యాబినెట్ ఏపీ స్వామి, వైస్ గవర్నర్ నరసింహారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వాసవీ మాత ఆలయంలో వారు ప్రత్యేక పూజలు, కుంకుమ పూజలు, పాలాభిషేకం, వాసవి పారాయణం గంటపాటు నిర్వహించారు. అనంతరం ముఖ్య అతిధులకు జ్ఞాపికలను, శాలువాలను కప్పి ఘనంగా సత్కరించారు. అతిథులు చేతుల మీదుగా పేద మహిళలకు ఆర్థిక సహాయం, నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ శ్రీనాదు శ్రీను అధ్యక్షతన జరగగా హిల్స్ ప్రెసిడెంట్ ఈ సంతోష్, పి.రమేష్, ఎస్.అప్పారావు, సత్యవరపు రాము, వనిత క్లబ్ నెంబర్లు ఎస్.మణి, ఎస్.శ్రావణ, జూన్ చైర్మన్ ఎస్.మణి, బి గౌతమి, శ్రీదేవి, సుజాత క్లబ్ నెంబర్ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమం గవర్నర్ అఫీషియల్ విజిట్‌లో భాగంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పేరుకే టూ స్టాప్... ప్రతి చోటా స్టాప్

### చార్జీ మోత.. ప్రయాణం రోత....

చింతపల్లి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

ఆర్టీసీ సర్వీసులు ప్రయాణీకులకు పట్ట పగలే చుక్కలు చూపిస్తున్నాయి. పేరుకు టూ స్టాప్ అని బోర్డు కలిగిన ఆర్టీసీ సర్వీసులు సుమారు 48 కిలోమీటర్లకు రూ.70 చార్జి వసూలు చేస్తూ నిర్ణయించిన లోతుగడ్డ జంక్షన్, లంబసింగి కూడలి ప్రాంతాలలోనే గాక వాహన చోదకులు ఎక్కడ పడితే అక్కడ బస్‌ని నిలుపుదల చేస్తూ త్వరగా ప్రయాణం సాగుతుందని టూ స్టాప్‌ను నమ్ముకున్న ప్రయాణీకులకు ప్రత్యక్ష నరకాన్ని చూపిస్తున్నారు. అధిక చార్జీలు వసూలు చేస్తున్న ఈ టూ స్టాప్ సరైన మెయింటెనెన్స్ లేక పల్లె వెలుగు సర్వీస్ కన్నా నెమ్మదిగా ప్రయాణిస్తూ ప్రయాణికులకు రోత పుట్టిస్తుంది. వాహన చోదకులు సైతం ప్రయాణీకుల సహనాన్ని పరీక్షించే విధంగా ఎక్కడపడితే అక్కడ బస్సును నిలిపి ప్రయాణీకులకు విసుగు తెప్పిస్తున్నారు. మన్య ప్రాంతంలో గ్రామాలు ఎక్కువ ఉన్నందున టూ స్టాప్‌ల వలననే మన్య ప్రాంతంలో పల్లె వెలుగు సర్వీసులను తిప్పాలని మన్య ప్రాంత ప్రయాణీకులు కోరుతున్నారు.

## విజ్ఞాన్‌లో ఘనంగా గ్రాడ్యుకేషన్ డే



మాడుగుల, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

మాడుగులలో స్థానిక శ్రీ విజ్ఞాన్ హైస్కూల్లో ఆదివారం గ్రాడ్యుషన్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆదికవి నన్నయ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ ముర్రు ముత్యాల నాయుడు శ్రీ వివేకానంద విద్యాసంస్థల చైర్మన్ పైలా ప్రసాద్ విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా విద్యా సంవత్సరం చివరి రోజున జరిగే గ్రాడ్యుయేషన్ డేలో విద్యార్థులందరికీ సర్టిఫికెట్లు, మెడల్స్ అందజేశారు. అలాగే విద్యార్థులు ఈ వయస్సు నుండి మంచి అలవాట్లు, క్రమశిక్షణ అలవాటు చేసుకో వాలని విద్యార్థులకు మార్గ నిర్దేశం చేశారు. విద్యార్థులు డాన్సులతో స్కిట్లతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ పైల కొండలరావు ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

1-05Pg5:Layout 1 5/1/23 12:45 AM Page 1



# కాంగ్రెస్ పార్టీకి బిటీమ్ కర్ణాటక జెడిఎస్

## కుమారస్వామి నియోజకవర్గంలో ప్రధాని మోడీ ర్యాలీ



**చెన్నపట్టణ(కర్ణాటక), ఏప్రిల్ 30:** కర్ణాటకలో జెడిఎస్ కాంగ్రెస్ పార్టీకి బిటీమ్ లాంటిదని, ఈ ప్రాంతీయ పార్టీలు ఒక్కకుటుంబానికి మాత్రమే పరిమితం అవుతాయని విమర్శలతో ధ్వజమెత్తారు. మే 10వ తేదీ జరిగే ఎన్నికలకు గాను ప్రధానిమోడీ విస్తృత ప్రచారం నిర్వహిస్తూ పలు చోట్ల ఎన్నికల ర్యాలీల్లో ఓటర్లను ఆకట్టుకునే విధంగా ప్రసంగాలు చేస్తున్నారు. ఇందులో భాగంగానే జెడిఎస్ అధినేత కుమారస్వామి స్వస్థలం చెన్నపట్టణలో జరిగిన ర్యాలీలో మాట్లాడుతూ కర్ణాటకలోని జెడిఎస్ కాంగ్రెస్ పార్టీకి బిటీమ్ అని ఆయన ఆరోపించారు. బిజెపి అభ్యర్థి సిపి యోగేశ్వరకు మద్దతుగా ప్రచారం చేసిన ప్రధాని జెడిఎస్‌పై విరుచుకుపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి హెచ్‌డి కుమారస్వామి ఈ నియోజకవర్గంలో గట్టిపోటీ ఇస్తుండటంతో జెడిఎస్ లక్ష్యంగా విమర్శలు వెల్లువెత్తించారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకుడు రాహుల్‌గాంధీ జెడిఎస్‌ను బిజెపి బిటీమ్ అని పేర్కొన్నారు.ఈ సారి ఏకంగా ప్రధాని మోడీ జెడిఎస్‌ను కాంగ్రెస్ బిటీమ్‌గా అభివర్ణించడం చూస్తుంటే రాజకీయాలు ఎలా మారుతున్నాయో అవగతం అవోతంది. పాత మైసూరుప్రాంతంలో జెడిఎస్‌కు మంచి పట్టు ఉండటంతో సాధ్యమైనన్ని స్థానాలను బిజెపి గెలుచుకునేందుకు మోడీ ఈప్రాంతంపై ఫోకస్ పెంచారు. కాంగ్రెస్, జెడిఎస్ పార్టీలకు కర్ణాటక ఎటిఎంలా మారిందని, బిజెపికి దేశ అభివృద్ధికి గ్రోత్ ఇంజన్ వంటిది కర్ణాటక అని మోడీ అన్నారు. జెడిఎస్ ఇప్పటికే 15నుంచి 20 స్థానాలు గెలిచి కింగ్‌మేకర్‌గా మారతామని ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే ఒక్క కుటుంబం స్వార్థరాజకీయాలు రాష్ట్రప్రజలను సమస్యల పాలు చేస్తున్నాయని మోడీ విమర్శించారు. జెడిఎస్‌కు వేసే ప్రతి ఓటు కాంగ్రెస్‌కే వెళుతుందని, కర్ణాటకలో సుదీర్ఘకాలం అస్థిర ప్రభుత్వాల తీరుతెన్నులను మనం ఎన్నో చూసామని ఈపార్టీలన్నీ రాష్ట్రాని లూటీచేసేందుకు మాత్రమే ప్రాధాన్యతనిచ్చాయని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రకటించిన గ్యారంటీ పథకాలు ఒక అబద్ధాల పుస్తకం వంటిదని ఇతర రాష్ట్రాల్లో ఇచ్చిన హామీలు ఇప్పటికీ అమలుచేయలేకపోయిందని, ఇటీవలే గెలిచిన హిమాచల్‌ప్రదేశ్‌లోకూడా ఇదేపరిస్థితిలో ఉందని ఆయన ఎద్దేవాచేసారు. గ్రామీణ మహిళలు ఇప్పటికీ నెలకు 2500 పింఛన్‌కోసం ఎదురుచూస్తున్నారని, గ్యారంటీలు ఇస్తున్న కాంగ్రెస్ పార్టీ వారంటీ పూర్తయిందని, ఆపార్టీకి ఇక కాలం చెల్లిందని పేర్కొన్నారు. పిఎం కిసాన్‌నిధి, ఆయుష్మాన్ భారత్ ఆరోగ్యస్కీం వంటివి గ్రామీణ నిరుపేద లకు ఎంతో మేలుచేసాయన్నారు. ఈ ప్రాంతంలోని పట్టురైతులకు పదివేల రూపాయల ఆర్థికసాయం అందిస్తామని, బొమ్మలను ఎగుమతిచేయడంతోపాటు సిల్క్ దిగుమతులను తగ్గిస్తామని చెప్పారు. కాంగ్రెస్‌పార్టీ చెన్నపట్టణ బొమ్మల ఎగుమతులను ధ్వంసంచేసిందని, దిగుమతులనుప్రోత్సహించి నష్టం కలిగించిందని ఆరోపించారు.ఇపుడు వారంతా బొమ్మలను ఎగుమతులు చేయగలుగుతున్నారని, 70శాతం మేర ఎగుమతులు జరుగుతుంటే మిగిలిన మొత్తం దిగుమతులవుతున్నాయన్నారు. విపక్ష పార్టీలు తనను విషసర్పం అని చేసిన వ్యాఖ్యలపై మాట్లాడుతూ అవును తానునిజంగా సర్పాన్నేనని, శివుని మెడలో ఉన్న సర్పం లాంటి వాడినని, అయితే తనకు ప్రజలంతా మహాశివులు వంటి వారని పేర్కొన్నారు.

## అవివాహిత మహిళలకు పిల్లల్ని కనే వెసులుబాటు దేశవ్యాప్తంగా అమలు చేసే యోచనలో చైనా



**బీజింగ్, ఏప్రిల్ 30:** ఇప్పటివరకూ ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా పేరుగాంచిన చైనా..ఇటీవలే భారత్ ఆ స్థానానికి ఎగబాకడంతో రెండో స్థానంలోకి నెట్టబడింది. జనాభాను తగ్గించుకునేందుకు గతంలో ఒక జంటకు ఒక్కరిని కనేందుకే అనుమతి ఇచ్చిన చైనా ఇటీవల దానిని సడలించి తిరిగి జనాభాను పెం చుకునేందుకు సిద్ధమైంది. అయినా, అక్కడి యువత త్వరగా పెళ్లిళ్ల చేసుకునేందుకు ఆసక్తి చూపడంలేదు. దాంతో, జనాభా క్రమక్రమంగా క్షీణిస్తూ వస్తోంది. ఈ నేపథ్యంలో ఇటీవల మరో ప్రణాళికకు సిద్ధమవుతోంది. పెళ్లికాకున్నా లేదా ఒంటరి మహిళలైనా సరే పిల్లల్ని కనేందుకు అనుమతించాలని యోచిస్తోంది. అందులో భాగంగా ఇటీవల భర్త నుంచి విడాకులు పొంది ఒంటరిగా ఉంటున్న ఓ మహిళకు ఐవిఎఫ్ పద్ధతిలో పిల్లల్ని కనేందుకు అనుమతిచ్చింది. సిచువాన్ ప్రొవిన్స్ రాజధాని చెంగ్డూకు చెందిన చెన్ లువోజిన్(33) అనే మహిళకు ఆ అవకాశం కల్పించింది. ఆమె ఇప్పుడు 10 వారాల గర్భవతి. తనకు కల్పించిన అవకాశాన్ని విధానపరంగా అమలులోకి తెస్తే..ఐవిఎఫ్ పద్ధతిన పిల్లల్ని కనేందుకు ఎంతోమంది మహిళలు సిద్ధంగా ఉన్నారని ఆమె తెలిపారు. చైనాలోని కమ్యూనిస్ట్ ప్రభుత్వం విధానపరంగా నిర్ణయం తీసుకొని దేశవ్యాప్తంగా అమలు చేసే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఒంటరి మహిళలు పిల్లల్ని కనేందుకు చట్టపరంగా అనుమతి ఇస్తే..వివాహిత మహిళలకు కల్పించే పలు సబ్సిడీలను వారికి కూడా ఇవ్వాల్సి ఉంటుంది. వివాహిత మహిళా ఉద్యోగులకు ఇస్తున్న ప్రసూతి సెలవులుసహా ఇంకా ఇతర సబ్సిడీలను పిల్లల్ని కనే ఒంటరి మహిళలకు కూడా కల్పించాల్సి ఉంటుంది.



## షిర్డీ బంద్‌పై వెనక్కి తగ్గిన స్థానికులు

### పూజలు సహా అన్నీ యధాతథం

**షిర్డీ, ఏప్రిల్ 30:** మహారాష్ట్రలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన షిర్డీలో మే 1నుంచి బంద్ నిర్వహించాలన్న నిర్ణయాన్ని స్థానికులు వెనక్కి తీసుకున్నారు. ఆ రాష్ట్ర రెవెన్యూమంత్రి రాధాకృష్ణ విఖేపాటిల్ హామీతో గ్రామస్థులు బంద్ ఆలోచనను విరమించుకున్నారు. స్థానికుల ఆకాంక్షకు అనుగుణంగా ప్రభుత్వం తరఫున ఈ విషయంలో హైకోర్టులో అఫిడవిట్ సమర్పిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. షిర్డీలోని సాయిబాబా ఆలయంలో కేంద్ర బలగాలు సిఐఎస్ఎఫ్‌తో భద్రత కల్పించే ప్రతిపాదనను స్థానికులు వ్యతిరేకిస్తున్నారు. అందుకు నిరసనగా స్థానికులు మే 1 నుంచి నిరవధిక బంద్ పాటించాలని పిలుపునిచ్చారు. తాజాగా మంత్రి హామీతో ఆ ఆలోచన విరమించుకున్నారు. ఆలయంలో పూజా కార్యక్రమాలు యథాతథంగా జరుగుతాయని, భక్తులు సాయినాథున్ని దర్శించవచ్చునని అధికారులు ఇప్పటికే ప్రకటించారు. ఉగ్రవాదుల నుంచి ఆలయానికి ముప్పు పొంచి ఉన్నదన్న నిఘావర్గాల సూచనమేరకు భద్రతను రెట్టింపు చేశారు. ప్రస్తుతం ఆలయ ప్రాంత భద్రతను మహారాష్ట్ర పోలీసులు చూస్తున్నారు. ఆలయ ప్రవేశద్వారం వద్ద మెటల్ డిటెక్టర్లతో తనిఖీలు ఇప్పటికే అమలవుతున్నాయి. భద్రత అవసరమనుకుంటే రాష్ట్ర పోలీసుల సంఖ్యనే మరింత పెంచడానికి తమకు అభ్యంతరం లేదని స్థానికులు చెబుతున్నారు.

## రెండంతస్తులభవనం కూలి నలుగురు మృతి,15 మందికి తీవ్ర గాయాలు



**థాణె, ఏప్రిల్ 30:** మహారాష్ట్రలోని థాణె సమీపంలోని భివాండి పట్టణంలో రెండంతస్తులభవనం కూలి నలుగురు చనిపోయారు. థాణెజిల్లాలోని బివాండిలో జరిగిన ఈఘోర ప్రమాదంలో సుమారు 15మందికిపైగా ఇప్పటికీ శిధిలాల కింద చిక్కుకున్నట్లు అధికారులు భావిస్తున్నారు. థాణే మున్సిపాలిటీకి చెందిన ఆరడిఎంసి చీఫ్ అవినాశ్ సావంత్‌మాట్లాడుతూ 12 మంది తీవ్రంగా గాయపడ్డారని, పేకమేడలా ఈ కట్టడం ఒక్కసారిగా కూలిపోయిందని, శనివారం మధ్యాహ్నం 1.45 గంటలకు ఈసంఘటన జరిగిందని ఆయన తెలిపారు. వల్పాద ప్రాంతంలోని వర్ధమాన్ కాంపౌండ్‌లో ఉన్న ఈభవనం ఒక్కసారిగా కూలిపోవడానికి గల కారణాలను దర్యాప్తుచేయాలనికోరారు. భవనం కిందిభాగంలోను, మొదటి అంతస్తులోను గోదాములున్నాయని, మరో నాలుగు కుటుంబాలు ఎగువ అంతస్తులో ఉన్నాయని అన్నారు. కొందరు వర్కర్లు కూడా దిగువ అంతస్తులో ఉన్నట్లు తెలిపారు. ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్ బృందాలుకూడా రంగంలోకి దిగి శిథిలాలకింద చిక్కుకున్నవారిని వెలికి తీస్తున్నట్లు సావంత్ తెలిపారు.ఆదివారం నాటికి ఒక మృతదేహం వెలికితీసారు. పోస్టుమార్టం కోసం ప్రభుత్వాసుపత్రికి తరలించామని చెప్పారు. ఒక కంటైనర్‌తోపాటు రెండు టెంపోలు కూడా లోడింగ్ అన్‌లోడింగ్‌కోసం గోదాముకు వచ్చాయని ఇవికూడా కూలినభవనం కిందే నలిగిపోయినట్లు తెలిపారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే మాట్లాడుతూ దురదృష్టకర సంఘటన అన్నారు. ప్రమాదం జరిగిన ప్రాంతానికి ఆయన స్వయంగా వెళ్లి తీవ్రంగా గాయపడిన బాధితులను పరామర్శించారు. పది ఫైర్ ఇంజన్లు, ట్రక్కులు, శిథిలాలు తరలించే యంత్రాలను ఆప్రాంతానికి హుటాహుటిన పంపించి రక్షణ చర్యలుచేపట్టినట్లు తెలిపారు. ఐపిసి లోని నిర్దేశిత సెక్షన్లకింద కేసునమోదుచేసినట్లు భవనం యజమానిపై చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అయితే భవన యజమాని ఇంద్రపాల్ పాటిల్‌ను మాత్రం ఇప్పటి వరకూ అరెస్టు చేయలేదని ప్రశ్నించలేదని చెప్పారు. కాగా మృతుల కుటుంబాలకు ఐదు లక్షల రూపాయలు చొప్పున పరిహారం అందచేస్తున్నట్లు సిఎం షిండే తెలిపారు.

## మహారాష్ట్రను వణికిస్తున్న 'కొడవలి గ్యాంగ్'

### 4 నెలల్లో 100 హింసాత్మక ఘటనలు



**ముంబయి, ఏప్రిల్ 30:** మహారాష్ట్ర ప్రజలిపుడు కొడవలి గ్యాంగ్ పేరు చెబితే వణికిపోతున్నారు. పుణె పరిసర ప్రాంతాల్లో ఈ ముఠా గత నాలుగు నెలల్లో 100 దాడుల వరకూ చేసింది. తాజాగా శుక్ర, శనివారం అర్ధరాత్రి 1.15 సమయంలో పింప్రీ, చించ్‌వాడ్ నగరంలోని ఓ24 గంటల మందుల దుకాణంలోకి ప్రవేశించిన ఈ ముఠా అందులోని సిబ్బందిపై కొడవళ్లు కత్తులతో దాడి చేసింది. అనంతరం దుకాణంలో విధ్వంసం సృష్టించింది. వీరి దాడిలో సిబ్బందిలోని ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ముఠాలో ఆరుగురు సభ్యులున్నట్లు బాధితులు తెలిపారు. వారంతా ముఖాలకు ముసుగులు ధరించారని బాధితులు పేర్కొన్నారు. తాజాదాడిలో ఈ ముఠా రూ.4000మేర బాధితుల నుంచి లాక్కున్నట్లు చెబుతున్నారు. ఈ దాడికి సంబంధించిన వీడియో ఫుటేజ్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఈ ఘటనకు ముందు కామ్‌గార్‌నగర్ ప్రాంతంలో ఈ ముఠా పలు వాహనాలను ధ్వంసం చేసిందని పోలీసులు తెలిపారు. తాజా ఘటనకు సంబంధించి పలువురు అనుమానితులను అదుపులోకి తీసుకొని ప్రశ్నిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ముఠా కొయ్‌తా(కొడవలి)తో దాడులు చేస్తుండటంతో కొయ్‌తా గ్యాంగ్‌గా మరాఠీలు పిలుస్తున్నారు. ఈ ముఠాపట్ల గతంలోనే ఆ రాష్ట్ర ప్రజల నుంచి ఆందో ళన వ్యక్తమైంది. ఈ యేడాది జనవరిలో కొడవలి ముఠాపై మహారాష్ట్ర అసెంబ్లీలో చర్చకూడా జరిగింది.ఈ ముఠాపై కఠినచర్యలు తీసుకుంటామని ఆ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ హామీ ఇచ్చారు.

## రెజ్లర్ల ఆందోళనకు రాబర్ట్ వాద్రామద్దతు

### వారి హక్కులు సాధించేంతవరకూ మా మద్దతు: భీమ్ ఆర్మీచీఫ్ చంద్రశేఖర్ ఆజాద్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:** భారత రెజ్లింగ్ సమాఖ్య చీఫ్ బ్రిజ్‌భూషణ్‌శరణ్‌సింగ్ లైంగికవేధింపులపై చర్యలు తీసుకోవాలని ఆయన్ను అరెస్టుచేయాలని డిమాండ్‌చేస్తూ నిర్వహిస్తున్న జంతర్ మంతర్ నిరసన ప్రదర్శనల్లోని క్రీడాకారులకు ఎఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ వాద్రా భర్త రాబర్ట్ వాద్రా, భీమ్ ఆర్మీ ఛైర్మన్ చంద్రశేఖర్ ఆజాద్‌లు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. తమ హక్కులకోసం పోరాడే బాధితులకు లక్షలాదిమంది మద్దతుగా వస్తారని, క్రీడాకారులకు న్యాయం జరగాలనే తాము కోరుతు న్నామని ఇదేమీ ప్రాంతాలవారీ ఉద్యమం కాదని, కులాల కుమ్ములాట కాదని, ఒక మతానికి సంబందించినది కాదని, కేవలం న్యాయం కోసం జరుగుతున్న పోరాటం మాత్రమేనని చంద్రశేఖర్ ఆజాద్‌పేర్కొన్నారు. వారి ఆందోళనకు సంపూర్ణ మద్దతిస్తున్నామని, వారికి న్యాయం జరిగేంతవరకూ వెన్నంటి ఉంటామన్నారు. రాబర్ట్ వాద్రా మాట్లాడుతూ మేమంతా వారికిఅండగా ఉన్నామని, వారు కోరిన సంపూర్ణ మద్దతు సహాయ సహకా రాలన్నీ వారికి అందచేస్తామని వాద్రా తెలిపారు.





ఈనెల 23వ తేదీనుంచి ప్రముఖ రెజ్లర్లు భజరంగ్‌పూనియా, సాక్షిమాలిక్, రెండుసార్లు ప్రపంచ ఛాంపియన్‌షిప్ సాధించిన వినేష్ ఫొగాట్ తదితరులు జంతర్‌మంతర్‌వద్ద నిరసన దీక్షను కొనసాగిస్తున్నసంగతి తెలిసిందే. రెజ్లింగ్ సమాఖ్య చీఫ్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఆఆయన్ను అరెస్టుచేసేంతవరకూ నిరసన విరమిం చేదిలేదని వారు పట్టు బడుతున్నారు. ఢిల్లీ పోలీసులు 28వ తేదీ రెజ్లింగ్ సమాఖ్య ఛీఫ్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు వెల్లడించారు. రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసామని, అయితే బాధిత రెజ్లర్లకు న్యాయం జరిగేంత వరకూ తమ పోరాటం ఆగదని అన్నారు. ఆయన్ను పదవినుంచి తొలగించాలని రెజ్లింగ్ సమాఖ్యకు తిరిగి ఎన్నికలు నిర్వహించాలని పట్టుబట్టారు. ఢిల్లీపోలీసులు ఈసందర్భంగా మాట్లాడుతూ నిరసన నిర్వహిస్తున్న ఏడుగురు మహిళా బాధిత రెజ్లర్లకు తాము భద్రతను పెంచామని, వారిలో ఒక మైనర్ యువతి కూడా ఉందని వారి సాక్ష్యాలను కూడా త్వరలోనే నమోదు చేస్తామని వెల్లడించారు.

## నాపై సుప్రీంకు అందించిన నివేదిక కాపీలు ఇవ్వాల్సిందే

### హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌కు కోల్‌కతా జస్టిస్ ఆదేశం



**కోల్‌కత్తా, ఏప్రిల్ 30:** పశ్చిమబెంగాల్‌లో పాఠశాల ఉద్యోగులనియామకాల కుంభకోణానికి సంబంధించిన కేసు విచారిస్తున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అభిజిత్ గంగోపాధ్యాయ్ జారీచేసిన ఆదేశాలు ఇపుడు న్యాయవ్యవస్థను కుదిపేస్తున్నాయి. తనపై సుప్రీంకోర్టు చీఫ్‌జస్టిస్‌కు సమర్పించిన నివేదిక కాపీతో పాటు తాను స్థానిక ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూ తర్జుమా కాపీలు రెండింటినీ రాత్రి 12 గంటల్లోపు తనముందు ఉంచాలని జారీచేసిన ఆదేశాలు ప్రకంపనలు సృష్టించాయి. అంతేకాకుండా తాను వీటికోసం తన ఛాంబర్‌లో 12.15 నిమిషాలవరకూ వేచి ఉంటానని స్పష్టంచేసారు. కోల్‌కత్తా హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ ఇచ్చిన అఫిడవిట్‌తోపాటు కోల్‌కత్తా హైకోర్టు తాత్కాలిక చీఫ్‌జస్టిస్‌కు ఆదేశాలిస్తూ స్కూల్ జాబ్స్ కుంభకోణం కేసు విచారణను మరొక బెంచి న్యాయమూర్తికి బదలీచేయాలని జారీచేసిన ఉత్తర్వుల కాపీని కూడా తనకు అందచేయాలని కోరారు. సుప్రీంకోర్టు అంతకుముందు కోల్‌కత్తా హైకోర్టు తాత్కా లిక చీఫ్‌జస్టిస్‌కు ఆదేశాలుఇస్తూ ఈ కేసును మరొక బెంచ్‌కు కేటాయించాలని, జస్టిస్ అభిజిత్ గంగోపాధ్యాయ్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూను పరిశీలించిన తర్వాత వెంటనే ఈనిర్ణయం తీసుకున్నట్లు తెలియజేసింది. సుప్రీంకోర్టు న్యాయమూర్తులముందుంచిన కాపీల ఒరిజినల్ రెండు సెట్లు తనకు అంద చేయాలని కోరారు. టిఎంసి సీనియర్ నాయకుడు అభిషేక్ బెనర్జీ దాఖలుచేసిన పిటిషన్‌ను విచారిస్తున్న సుప్రీం ధర్మాసనం కోల్‌కత్తా హైకోర్టు రిజిస్ట్రార్‌జనరల్, అందచేసిన నివేదికను పరిశీలించామని, అందువల్ల ఈకేసును మరొక బెంచ్‌కు బదలీచేయాలని ఆదేశించారు. సుప్రీం చీఫ్‌జస్టిస్ డివైచంద్రచూడ్, జస్టిస్ పిఎస్ నరసింహాలతో కూడిన ధర్మాసనం ఈ ఆదేశాలు జారీచేసింది. అంతకుముందు కోల్‌కత్తా న్యాయమూర్తి అభిజిత్ గంగోపాధ్యాయ్ స్థానిక న్యూస్‌ఛానల్లకు ఇంటర్వ్యూ ఇచ్చిన వైనంపై వివరణాత్మక నివేదికను కోరింది. విచారణచేస్తున్న స్కూల్‌జాబ్స్ కుంభకోణం కేసుకు సంబంధించి ఇంటర్వ్యూ ఇచ్చిన వైనం ఇపుడు విమర్శలకు దారితీసింది. దీనికితోడు టిఎంసి నేత అభిషేక్ బెనర్జీ స్వయంగా సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో ఈకేసు విచారణను మరొక బెంచ్‌కు బదలీచేయాలని సుప్రీం ఆదేశించింది. అలాగే తాజాగా కోల్‌కత్తా న్యాయమూర్తి అభిషేక్ జారీచేసిన ఆదేశాలపై సుప్రీంకోర్టు స్టే ఉత్తర్వులు కూడా జారీచేయడం కొసమెరుపు.నివేదిక కాపీలు, అఫిడవిట్ కాపీలు అందించాలని సెక్రటరీ జనరల్‌ను ఆదేశిస్తూ న్యాయమూర్తి అభిజిత్ జారీచేసిన ఆదేశాలపై వెంటనే సుప్రీం స్టే మంజూరు చేసింది.

## ఒక్కరోజులో కరోనా కేసులు 5865, మృతులు 16

### దేశంలో మొత్తం బాధితులు 4,49,45,389

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్30:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 5865 కేసులు నమోదయ్యాయి. మృతి 16మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,45,389కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమశాఖ వెల్లడించింది.మొత్తంబాధితుల్లో ఇప్పటి 4,43,64,841మంది కోలుకోగా 49,015మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,533చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.70 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,65,466కి చేరగా,80,12,873మంది వరకు కోలుకున్నారు.1,48,514మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,93,429కి చేరింది.అందులో 68,09,803 మంది కోలుకున్నారు.71,815మంది మరణించారు.కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,86,300కి చేరింది.అందులో 40,44,545 మంది కోలుకున్నారు.40,348మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 36,08,321కి చేరింది.అందులో 35,67,325మంది కోలుకున్నారు. 38,068 మంది మరణించారు.



## ప్రపంచదేశాల్లో పెరుగుతున్న కరోనా కేసులు

### *68.71 కోట్లకు పెరిగిన వైరస్ బాధితులు*

### *68.63 లక్షలకు చేరుకున్న కరోనా మృతులు*

**జెనీవా, ఏప్రిల్ 30:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు మళ్లీ పెరుగుతున్నాయి. ఉన్న కేసులకు తోడు కొత్తకేసులు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. కరోనా ఉపవేరియంట్ ఒమిక్రాన్ దానినుంచి ఉద్భవించిన మరిన్ని ఉపవేరియంట్లు ఈ ఆందోళనకు కారణం అవుతున్నాయి. ప్రపంచదేశాల్లో ఆదివారం నాటికి 68.71 కోట్లమందికి వైరస్ సోకి వారిఓల 68.63 లక్షలమందిచనిపోయారు. మరో 39,364 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.96 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.06 కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం కరోనా కేసులు 24.88 కోట్లకుపైగా ఉనానయి. వారిలో 20.51 లక్షలమందిచనిపోయారు.మరో 6419 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.46 కోట్లకుపైగా నమోదుకాగా మరో 21.45 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.61 కోట్లకుపైగా కరోనా కేసులుంటే వారిలో 16.27 లక్షలమందిచనిపోయారు. మరో 6534 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.19 కోట్లకుపైగా ఉంటే మరో 26.03 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఆసియాదేశాల్లో మొత్తం 21.65 కోట్ల మందికి కరోనాసోకి వారిలో 15.44 లక్షలమందిచనిపోయారు.మరో 15,627 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.05 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.44కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగు తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 6.85 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 13.54 లక్షలమందిచనిపోయారు.మరో 10,147 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.రికవరీలు 6.64కోట్లకుపైగా నమోదుకాగా మరో 7,58,281 మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 1.28 కోట్లకుపైగా ఉన్నాయి. వారిలో 2,58,719 మందిచనిపోయారు.రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,75,789 మంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు.19 ద్వీపకల్పదేశాల పరంగాచూస్తే మొత్తం 1.42 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 27,243 మంది చనిపోయారు.రికవరీలు 1.40కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,36,544 మంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నట్లు ఆదేశాలు హెల్త్‌బులిటెన్లు ప్రకటించాయి.

## 'మహా' మార్కెట్ కమిటీ ఎన్నికల్లో చతికిలపడ్డ బిఆర్ఎస్

### సత్తా చాటిన కాంగ్రెస్ కూటమి

**ముంబయి, ఏప్రిల్ 30:** మహారాష్ట్రలోని వ్యవసాయ మార్కెట్ కమిటీలకు జరిగిన ఎన్నికల్లో కెసిఆర్ నేతృత్వంలోని బిఆర్ఎస్‌కు చేదు అనుభవం ఎదురైంది. తెలంగాణ సరిహద్దున ఉన్న నాందేడ్ జిల్లాలోని భోకర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను పోటీకి నిలపగా ఒక్క స్థానంలోనూ గెలవలేకపోయారు. బోకర్ మార్కెట్ కమిటీలోని



18మంది డైరెక్టర్ల కోసం ఎన్నికలు నిర్వహించగా. 13 స్థానాల్లో కాంగ్రెస్, 2 స్థానాల్లో ఎన్‌సిపి, 3స్థానాల్లో బిజెపి మద్దతుదారులు గెలిచారు. 18స్థానాలకు బిఆర్ఎస్ తమ అభ్యర్థులను నిలపగా ఒక్క స్థానంలోనూ గెలవలేకపోయారు. తాము అధికారంలోకి వస్తే తెలంగాణలో అమలు చేస్తున్న రైతు బంధు, రైతు బీమా, ఉచిత విద్యుత్ పథకాలు అమలు చేస్తామని బిఆర్ఎస్ ప్రచారం సాగించింది.

మహారాష్ట్రలో మొత్తం 147 వ్యవసాయ మార్కెట్ కమిటీలకు ఎన్నికలు నిర్వహించగా కాంగ్రెస్, శివసేన(ఉద్ధవ్), ఎన్‌సిపి కూటమి (మహా వికాస్ అఘాడీ) మెజార్టీ కమిటీలను కైవసం చేసుకుంది. మహా వికాస్ కూటమి 81 కమిటీల్ని గెలుచుకోగా, బిజెపి, శివసేన(ఏక్‌నాథ్ షిండే) కూటమి 42 కమిటీల్లో, ఇతరులు 24 కమిటీల్లో మెజార్టీ స్థానాలు గెలుచుకున్నారు.

## రాజీనామాకు సిద్ధమే!

### కాంగ్రెస్‌పార్టీకి కీలుబొమ్మలయిన రెజ్లర్లు: సమాఖ్య చీఫ్ బ్రిజ్‌భూషణ్



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:** దీక్షలు నిర్వహిస్తున్న రెజ్లర్లు ఇపుడు ప్రతిపక్షాలకు ప్రత్యేకించి కాంగ్రెస్ పార్టీకి కీలుబొమ్మలుగా మారిపోయారని రెజ్లింగ్ సమాఖ్య చీఫ్ బ్రిజ్‌భూషణ్ శరణ్‌సింగ్ పేర్కొన్నారు. క్రీడాకారుల నిరసన రాజకీయరంగులోకి వెళ్లిందని, నా రాజీనామా కాదని రాజకీయ లబ్ధికోసమే జరుగుతోందని బిజెపి ఎంపి కూడా అయిన బ్రిజ్‌భూషణ్ తెలిపారు. సమాజ్‌వాది చీఫ్ అఖిలేష్ యాదవ్ ఈ నిరసనలకు దూరంగా ఉండటం ప్రశంసించదగిన అంశమని ఆయన అన్నారు. వాస్తవా లపైనే ఆయన నిలిచారని భూషణ్ వెల్లడించారు. అధ్యక్షపదవికి రాజీనామాచేసేందుకు తాను సిద్ధంగా ఉన్నానని, రాజీనామా తర్వాత రెజ్లర్లు ఇంటికివెళ్లి హాయిగా నిద్రపోయినా తనకు ఇబ్బందిలేదని సింగ్ సెటైర్లువేసాడు. ఇదికేవలం రాజకీయ కుట్ర అని అన్నారు. ఎలాంటి విచారణకైనా తాను సిద్ధమేనని బ్రిజ్ భూషణ్ వెల్లడించారు. రాజీనామా పెద్ద విషయం కాదని, వీటిలో ఎవరి హస్తం ఉందో ఈరోజే కనిపించిందన్నారు. బ్రిజ్‌భూషణ్‌పై లైంగిక వేధింపులు, మహిళా రెజ్లర్లపై వివక్ష చూపుతున్నారన్న ఆరోపణలున్నాయి.

## గుజరాత్ సిఎం సభలో కునుకు: ఉన్నతాధికారిపై సస్పెన్షన్ వేటు



**గాంధీనగర్, ఏప్రిల్ 30:** ముఖ్యమంత్రి పాల్గొన్న కార్యక్రమంలో కునుకు తీసినందుకు ఓ అధికారిపై సస్పెన్షన్ వేటు పడింది. గుజరాత్‌లోని భుజ్‌లో ఇది చోటుచేసుకుంది. 2001లో గుజరాత్‌లో సంభవించిన భూకంపంవల్ల బాధితులైనవారికి ప్రభుత్వం ఇళ్లు నిర్మించింది. భుజ్‌లో అందుకు సంబంధించిన పట్టాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఆ సందర్భంగా ముఖ్యమంత్రి భూపేంద్రపటేల్ హాజరయ్యారు. ఆ కార్యక్రమంలో సిఎం పటేల్ ప్రసంగిస్తుండగా సభాస్థలిలో ముందు వరుసలో కూర్చున్న ఓ అధికారి కునుకు తీస్తున్న దృశ్యాలు వైరల్ అయ్యాయి. ఆయన్ని భుజ్ మున్సిపాలిటీ చీఫ్ ఆఫీసర్ జిగర్‌పటేల్‌గా గుర్తించారు. ఇది జరిగిన గంటల వ్యవధిలోనే గుజరాత్ పట్టణాభివృద్ధి విభాగం ఆయన్ని విధుల నుంచి సస్పెండ్ చేసింది. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించి నందున నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## హెచ్1బి వీసాల లాటరీ రిజిస్ట్రేషన్లలో మోసాలు

### ఒకే వ్యక్తి పేరుతో ఎక్కువ దరఖాస్తులు గుర్తించామన్న అమెరికా వీసాల జారీ సంస్థ

**వాషింగ్టన్, ఏప్రిల్ 30:** హెచ్1బి వీసాదారుల ఎంపిక కోసం ఉపయోగించే కంప్యూటరైజ్డ్ లాటరీ సిస్టమ్‌లో మోసాలు జరుగుతున్నట్లు అమెరికా గుర్తించింది. కొన్ని కంపెనీలు తమ విదేశీ ఉద్యోగులకు వీసాలు దక్కే అవకాశాలను పెంచుకునేందుకు ఈ లాటరీ వ్యవస్థను మోసగిస్తున్నట్లు తేలింది. దాంతో, హెచ్ 1బి రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఆధునీకరించేందుకు అమెరికా ఫెడరల్ ఏజెన్సీ సిద్ధమైంది. ప్రతియేటా కొన్ని లక్షలమంది ఈ వీసాల కోసం దరఖాస్తు చేసుకుంటుండగా..కంప్యూటరైజ్డ్ లాటరీ ద్వారా ఎంపిక చేసి అర్హులైనవారికి వీసాలు జారీ చేస్తుంటారు. అయితే, ఈ లాటరీ ప్రక్రియలో కొన్ని కంపెనీలు మోసాలకు పాల్పడుతున్నాయని అమెరికా పౌరసత్వ వలస సేవల సంస్థ(యుఎస్‌సిఐఎస్) గుర్తించింది. దీనిపై దర్యాప్తు ప్రారంభిస్తున్నట్లు ఈ సంస్థ ప్రకటించింది.

## ఎన్‌సిపి నాయకునికే మహారాష్ట్ర సిఎం పీఠం

### పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జయంత్‌పాటిల్



**ముంబయి, ఏప్రిల్ 30:** మహారాష్ట్రలో ఇక తదుపరి ముఖ్యమంత్రి ఎన్‌సిపి నాయ కుడే అవుతారని ఎన్‌సిపి రాష్ట్ర అధ్యక్షుడు జయంత్‌పాటిల్ పేర్కొన్నారు. మహ రాష్ట్రలోని ఏక్‌నాథ్‌షిండే ప్రభుత్వం పడిపోతుందన్న ఊహాగానాల నేపథ్యంలో పాటిల్‌చేసిన వ్యాఖ్యలు ఇపుడు కీలకం అయ్యాయి. తిరుగుబాటుచేసిన 16 మంది ఎమ్మెల్యేల అర్హతపై సుప్రీం ధర్మాసనం నిర్ణయం వెలువడితే సీఎం ఏక్‌నాథ్‌షిండే భవిష్యత్తు ప్రశ్నార్థకం అవుతున్నదన్న వార్తలు వస్తున్నాయి. అత్యున్నత న్యాయస్థానం తీర్పువెలువడనున్న నేపథ్యంలో మహారాష్ట్ర ప్రభుత్వంపై జోరుగా అంచనాలు పెరుగుతున్నాయి. ఈనేపథ్యంలోనే మహారాష్ట్రలో ఇక రానున్న ముఖ్యమంత్రి ఎన్‌సిపి నాయకుడే అవుతారని చెపుతున్నారు. దీనికి తోడు ఇటీవలే మహారాష్ట్రలో షిండే వల్లప్రజల్లో పలుకుబడి తగ్గుతున్నదని, బిజెపి పరపతి కూడా క్షీణిస్తున్నందున మరాట్వాడా ప్రాంత నేత అయితే తమకు లాభిస్తుందని చెపుతున్నారు. ఇందులోభాగంగానే అజిత్ పవార్‌ను చేరదీసి చర్చలు జరిపినట్లు సమాచారం. అయితే ఇదంతా వట్టిదేనని చెపుతున్నా బిజెపి మాత్రం తన వంతు వ్యూహాలను అమలుచేస్తోంది. తమపై తిరుగుబాటుచేసిన ఉద్ధవ్‌థాకరేకు గుణపాఠం చెప్పామని బిజెపి భావిస్తున్నా షిండే వర్గం తిరుగుబాటు తర్వాతబిజెపికి ఆదరణ తగ్గుతున్నట్లు గుర్తించింది. దీనికితోడు షిండే వర్గం గుర్తు బాణం, ఆస్తులు స్వాధీనంచేయాలన్న పిటిషన్‌పై సుప్రీం ఝలక్ వచ్చింది. అలాగే ఇపుడు కీలక తిరుగుబాటు వేటు వేయాలన్న పిటిషన్ విచారణ ముగిసి తీర్పు పెండింగ్‌లో ఉంది. ఈ తీర్పువెలువడితే షిండే సీఎంపదవికి గండిపడుతుందన్న ఊహాగానాలు కూడా ఉన్నాయి. ఈనేపథ్యంలోనే మహారాష్ట్ర ఎన్‌సిపి అధ్యక్షుడు జయంత్‌పాటిల్ అజిత్‌పవార్‌కు ముఖ్యమంత్రిపగ్గాలు ఖాయం అన్న సంకేతాలిస్తూ వ్యాఖ్యలు చేసారు. పరోక్షంగాచేసినా ఎన్‌సిపి నాయకుడే సిఎం అవుతాడని చెప్పడం వెనుక అజిత్‌పవార్‌వైపే బిజెపి ఆసక్తి చూపిస్తోందన్న ప్రచారం మాత్రం బలంగా వీస్తోంది.

# మహేష్ 28 మూవీ తాజా అప్‌డేట్



టాలీవుడ్ స్టార్‌హీరో మహేష్‌బాబు హీరోగాయంగ్ అండ్ లేటెస్ట్ సెన్సేషన్ శ్రీలీల, స్టార్ హీరోయిన్ పూజా హెగ్డే హీరోయిన్లుగా ఓ సినిమా రూపొందుతున్న సంగతి తెలిసిందే.. మహేష్ కెరీర్‌లో ఇది 28వ చిత్రం.కాగా దర్శకుడు త్రివిక్రమ్ , మహేష్‌ల నుంచి హ్యాట్రిక్ మూవీ కావటంతో భారీ అంచనాలు నెలకొన్నాయి.. రీసెంట్‌గా యంగ్ నిర్మాణ నాగవ ంశీ కూడ సాలిడ్ అప్‌డేట్ అందించటంతో ఈచిత్రానికి సంబంధించి నెక్ట్స్ అప్‌డేట్‌పై అంచనాలు నెలకొన్నాయి.... మే లో రానున్న టీజర్‌పై అయితే ఇపుడు మరోక్రేజీ బజ్ నడుస్తోంది.. మేకర్స్ ఈ వీడియో ట్రీట్‌నుసుమారు 40 సెకన్ల పాటు కట్ చేశారని తెలిసింది.. త్రివిక్రమ్ మార్క్ నుంచి ఇప్పటి వరకు వచ్చిన ఏ టీజర్, గ్లింప్స్ కూడ డిజప్పాయింట్ చేయలేదు.. అదేరేంజ్‌లో ఈ వీడియోకూడ ఉంటుందని తెలిసింది..

# అక్కినేని అమల స్పందన



యువ నటుడు అఖిల్ అక్కినేని నటించిన తాజా స్పైయాక్షన్ థ్రిల్లింగ్ మూవీ ఏజెంట్.. సాక్షివైద్య హీరోయిన్‌గా నటించింది... ఈ మూవీని స్టైలిష్ సినిమాల దర్శకుడు సురేందర్‌రెడ్డి తెరకెక్కించగా, సురేందర్2 సినిమాస్‌తో కలిసి ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై అనిల్ సుంకర పాన్‌ఇండియా స్థాయిలో నిర్మించారు.. మొదటి నుంచి అందరిలో భారీ అంచనాలు ఏర ్పరచిన ఏజెంట్ మూవీ భారీస్థాయిలోప్రేక్షకులముందుకు వచ్చిన సంగతి తెలిసిందే.. విడులైన మొదటి షో నుంచి మిక్స్డ్ టాక్ అందుకుంది.. ఫ్యాన్స్‌తోపాటు ఆడియెన్స్ కూడ ఈ మూవీపై ఒకింత ట్రోల్స్ సోషల్ మీడియాలో నడస్తుండటంతో వీటిపై అక్కినేని అమల తాజాగా తన ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్ ద్వారా స్పందించారు. 'ఏజెంట్ సినిమా చూశాను.. సినిమాను ఎంతో ఎంజాయ్ చేశాను.. నిజానికి సినిమాలో లోపాలు ఉన్నప్పటికీ ఓపెన్ మైండ్‌తోకనుక చూస్తే తప్పకుండా మీరు ఆశ్చర్యపోతారు.. నేను చూసిన సినిమా థియేటర్ మహిళా ప్రేక్షకులతో నిండిపోయింది..యువతులు, మహిళలు, వృద్ధులు తమ కుటుంబంతో వచ్చి సినిమాను చూస్తున్నారని పేర్కొన్నారు.

## 'మిస్ శెట్టి... మిస్టర్ పోలిశెట్టి' టీజర్

మోస్ట్ టాలెంటెడ్ యాక్టర్స్ కాంబినేషన్‌లోవచ్చేసినిమాలపై ప్రేక్షకుల్లోవిపరీతమైన ఆసక్తి ఉంటుంది.. బాహుబలి మూవీతో ప్రపంచ వ్యాప్తంగా క్రేజ్ సంపాదించుకున్న స్వీటీ బ్యూటీ అనుష్కశెట్టి తక్కువ సినిమాలతోనే ఎక్కువ గుర్తింపుతెచ్చుకున్న నవీన్ పోలిశెట్టి కాంబినేషన్‌లో



వస్తున్న మిస్ శెట్టి మిస్టర్‌పోలిశెట్టి చిత్రంపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి.. యూవీ క్రియేషన్స్ బ్యానర్ లో రూపొందిన ఈచిత్రానికి పి. మహేష్‌కుమార్ దర్శకుడు.. రీసెంట్‌గా విడుదల చేసినీ మూవీ టైటిల్, ఫస్ట్‌లుక్‌పోస్టర్.. ఫస్ట్ లిరికల్ సాంగ్‌కు మంచి స్పందన వచ్చింది.. లేటెస్ట్‌గా మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి మూవీ టీజర్‌ను శ్రీనిధి కాలేజ్ ఇంజనీరింగ్ విద్యార్థుల మధ్య విడుదల చేశారు.. ఈ మూవీ ఒక చెఫ్ , ఒక స్టాండప్ కమెడియన్ మధ్య సాగే కథగా అల్‌రెడీ చెప్పారు. టీజర్‌లో దాన్ని మరింత ఎంటర్‌టైనింగ్‌గా చూపించారు.. రవిళి పాత్రలో నటించిన అనుష్క ప్రొఫెషల్ చెఫ్. పెళ్లి అటే ఇష్టం ఉండదు.. ఆ విషయంలో ఫ్యామిలీ సపోర్ట్ కూడ ఉంటుంది.. ఇటు పేరెంట్‌కు ఇష్టం లేకపోయినా స్టాండప్ కమెడియన్‌గా స్టాండప్ కమెడియన్‌గా రాణించాలని ప్రయత్నించే మరో కుర్రాడు.. ఈ ఇద్దరకీ అనుకోకుండా పరిచయమై ఆ పరిచయం స్నేహంగా మారుతుంది..మరి ఆ స్నేహం ఏ తీరాలకు చేరిది అనేది తెలియాలంటే సినిమాను చూడాల్సిందే అంటున్నారు. మొత్తంగా టీజర్ చాలా ఇంప్రెసివ్ గా ఉందన్నారు.. ఓ కొత్త అనుభూతి మాత్రం ఈటీజర్‌తో కలుగుతుందని అంటున్నారు.

## ఆశీర్వదించిన ప్రేక్షకులకు థాంక్స్: సాయిధరమ్‌తేజ్

సుప్రీమ్ హీరో సాయి ధరమ్‌తేజ్ హీరోగా నటించిన మిస్టికల్ థ్రిల్లర్ విరూపాక్ష.. సంయుక్తా మీనన్ హీరోయిన్‌గా నటిస్తోంది. కార్తీక్ దండు దర్శకత్వంవహిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థలు శ్రీ వెంకటేశ్వర సినీచిత్ర, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లపై బాపినీడు.బి సమర్పణలో ప్రముఖ నిర్మాత బివిఎస్ఎన్ ప్రసాద్ ఈచిత్రాన్ని నిర్మించారు.. స్టార్ డైరెక్టర్ సుకుమార్ ఈచిత్రానికి స్క్రీన్‌ప్లే అందించారు.. ఏప్రిల్ 21న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదలై బ్లాక్‌బస్టర్ అందుకుంది.. ఈసందర్భంగా యూనిట్ ఆదివారం థాంక్స్‌మీట్ నిర్వహించింది.. సాయిధరమ్‌తేజ్ మాట్లాడుతూ, థాంక్స్ అని చెప్పటంలో తెలియని ఆనందం ఉందన్నారు.. మా సక్సెసలోపార్టిసిపేట్ చేసిన దిల్‌రాజుగారికి థాంక్స్ అన్నారు. ఈచిత్రంలో ప్రతి ఆర్టిస్టు, టెక్నీషియను ఆడియెన్స్ మెచ్చుకుంటున్నారని అన్నారు. అజనీష్ సంగీతం, శ్యామ్ దత్ ఫొటోగ్రఫీ సమా ప్రతి ఒక్క క్రాఫ్టను



అప్రిసియేట్ చేస్తున్నారని తెలిపారు. మా సినిమాను సక్సెస్ చేసిన ఆడియెన్స్‌కు థాంక్స్ అన్నారు. డిస్ట్రిబ్యూటర్లు ప్రవీణ్, తులసీ, తేజ, దిల్‌రాజు గార్లకు స్పెషల్ థాంక్స్ అన్నారు. ప్రతి విషయంలో నాకు అండగా నిలబడుతున్న సతీష్ కొప్పిరెడ్డి, సతీష్ బొట్టగారు అండగా నిలబడ్డారని అన్నారు.. నా పర్సనల్ డ్రైవర్ నాగికి థాంక్స్ అన్నారు. సినిమా చేసే సమయంలో నాకు మాట సరిగ్గా రాలేదని, ఆ సమయంలో నాకు సహనటీనటులందరూ ఎంతగానో హెల్ప్ చేశారన్నారు. మా అమ్మగారికి, డైరెక్టర్ కార్తీక్ అమ్మగారికి థాంక్స్ అన్నారు. ఈసినిమాను మే 5న హిందీ, తమిళ, మలయాళ భాషల్లో విడుదల చేస్తున్నామని, అలాగే మే12న కన్నడలో రిలీజ్ చేస్తున్నామన్నారు. ఆందరూ ఆశీర్వదిస్తారని ఆశిస్తున్నామని పేర్కొనారు. చిత్ర నిర్మాత బివిఎస్ఎన్ ప్రసాద్ మాట్లాడుతూ, ఈసినిమాను నమ్మి మేం సినిమా చేస్తే మాలాగే సినిమాను నమ్మి డిస్ట్రిబ్యూటర్లు అందరూ డిస్ట్రిబ్యూట్ చేశారని అన్నారు. ఇంత పెద్ద సక్సెస్‌చేసిన మా టీంకు ఆడియెన్స్‌కు థాంక్స్ అన్నారు. చిత్ర సమర్పకుడు బాపినీడు. బి, చిత్ర దర్శకుడు కార్తీక్ చందు, దిల్‌రాజు, హీరోయిన్ సంయుక్తా మీనన్, పలువురు డిస్ట్రిబ్యూటర్లు వెస్ట్ గోదావరి-ప్రవీణ్, గుంటూరు-విఎంఆర్, కర్ణాటక-ఆదత్యరెడ్డి, ఓవర్‌సీస్- తేజ, ఇంకా కృష్ణ, సాయిబాబాతోపాటు నటీనటులు, సాంకేతిక నిపుణులు, యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

## వెంకట్ హీరోగా క్రైమ్‌థ్రిల్లర్ ప్రారంభం

మైత్రీ ఆర్ట్స్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నెం1గా తెరకెక్కుతున్న సినిమా ఆదివారం పూజాకార్యక్రమాలతో ప్రారంభమైంది.. రాజ్ తాళ్లూరి ఈసినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. ఈచిత్రం పూజాకార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా నటుడు ఆలీ, నిర్మాత రామ్‌తాళ్లూరి, దర్శకుడు వైవిఎస్ చౌదరి , వేణు ఉడుగుల, శివ బాలాజీ తదితరులు పాల్గొన్నారు. ఈచిత్రం




ప్రారంభోత్సవంలో సుచిరిండియా కిరణ్ క్లాప్ ఇవ్వగా, దర్శకుడు వేణు ఉడుగుల కెమెరా స్విచ్చాన్ చేశారు.. తొలి సన్నివేశానికి వైవిఎస్ చౌదరి దర్శకత్వం వహించారు.. క్రైమ్ కామెడీ థ్రిల్లర్‌గా ప్రేక్షకుల ముందుకు రాబో తోంది.. ఈసినిమాలో హీరో వెంకట్, రవిందర్‌రెడ్డి, ఆదిత్య, మహేష్ చిట్ట, వెంకట్, వేద్విక, చాందిని రావ్, శుభశ్రీ నటిస్తున్నారు.. త్వరలో టైటిల్ , ఫస్ట్‌లుక్‌ను యూనిట్‌ను రివీల్ చేయనుంది.. ఈసందర్భంగా దర్శకుడు రాజ్ తాళ్లూరి మాట్లాడారు.. మంచి కాన్సెప్ట్‌తో అందరికీ నచ్చే సినిమాతో మీ ముం దుకు వస్తున్నానని అన్నారు. ఈనెల 10 నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుందని అన్నారు. నిర్మాతలు ప్రవీణ్ రెడ్డిగారు వాసుదేవగార్ల సహకారం మరువలేనిదన్నారు.. నిర్మాత ప్రవీణ్‌రెడ్డి మాట్లాడుతూ, దర్శకుడు రామ్‌తాళ్లూరి మంచి స్క్రిప్టు చెప్పారని, ఈ కథ నచ్చి వెంటనే సినిమా చేద్దామని అన్నానన్నారు.. ప్రేక్షకులుఎపుడూ మంచి సినిమాలను ఆదరిస్తారనే నమ్మకం ఉందన్నారు. అందరికీ నచ్చే సినిమాతో మీ ముందుకు వస్తున్నామన్నారు.



## ఇన్‌స్టాలో రికార్డు

టాలీవుడ్ స్టార్ హీరోయిన్లలో రష్మిక మందన్న కూడ ఒకరు.. ప్రస్తుతం వరుసగా తెలుగుతోపాటు ఇతర భాషల్లో మంచి అవకాశాలతో దూసుకెళ్తోంది... ప్రస్తుతం తెలుగుతోల రెయిన్‌బో అనే లేడీ సెంట్రిక్ మూవీతోపాటు అల్లు అర్జున్‌తో పుష్ప ది రూల్ మూవీ చేస్తున్నారు.. మొదటి నుంచిఅన్ని సోషల్‌మీడియా మాధ్యమాల్లో కూడ అకౌంట్స్ కలిగి ఉన్న రష్మిక తరచూ తన సినీ, వ్యక్తిగత విషయాలను అభిమానులు, ప్రేక్షకులతో షేర్ చేసుకుంటూ ఉంటుందనే సంగతి విదితమే.. విషయానికొస్తే.. తాజాగా రష్మిక తన ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్‌లో మొత్తంగా 38 మిలియన్ ఫాలోవర్స్‌ను దక్కించుకుని రికార్డు నమోదుచేసింది.. ఇండియాలోని అత్యధిక ఇన్‌స్టాగ్రామ్ ఫాలోవర్స్ కలిగిన హీరోయిన్లలో ఒకరిగా రికార్డు సొంతం చేసుకుంది.. దీంతో ఆమెను అభిమానులు, ప్రేక్షకులు ప్రత్యేక శుభాబినందనలు తెలియజేస్తున్నారు.

## హైస్కూల్‌లో ఇబ్బందులు పడ్డా...

బాలీవుడ్‌లో స్టార్‌హీరోయిన్‌గా ఎదిగిన ప్రియాంక చోప్రా ఆ తర్వాత హాలీవుడ్ సినిమాలు, సిరీస్‌ల్లో నటించి మంచిపాపులారిటీని సొంతంచేసుకున్న సంగతి తెలిసిందే..ఇపుడామె గ్లోబర్ స్టార్‌గా ఉంది కూడ.. ప్రస్తుతం పాన్‌వరల్డ్ గుర్తింపుకూడ ఉంది.. హాలీవుడ సిరీస్‌ల ద్వారాస్టార్ ఇమేజ్ సొంతంచేసుకున్న ఈ బ్యూటీ పూర్తిగా అమెరికాలో సెటిలైంది.. సింగర్ నిక్ జోనస్‌ను వివాహం చేసుకుని అక్కడే ఉంటోంది.. కాగా అక్కడ ఇటీవల ఓ వెబ్‌సిరీస్ ప్రమోషన్‌లో భాంగా ఒక ఇంటర్వ్యూలో తన చిన్ననాటి



జ్ఞాపకాలను పంచుకుంది.. ఒకపుడు చదువుకునేందకు వెళ్లి సమయంలో అక్కడ చాలా కష్టాలు ఎదుర్కొన్నట్టు వెల్లడించింది.. హైస్కూల్ విద్యకోసం అమెరికా వెళ్లాను. వెళ్లిన కొత్తలో తాను చాలా ఇబ్బందులుపడ్డాను.. ముఖ్యంగా అక్కడివారితోఎలా మెలగాలో తెలియక ఒంటరితనం ఎదుర్కొన్నాను... అక్కడ ఎవరూ పరిచయం అవ్వకపోవటంతోరకరకాలుగా భయాలుండేవి.. క్యాంటీన్ వెళ్లి ఫుడ్ ఎలా తీసుకోవాలో తెలిసేదికాదు.. దాంతో వెండింగ్ మిషన్‌లో స్నాక్స్‌ను తీసుకుని వాటిని బాత్‌రూమ్‌లో కూర్చొని తినేసి ఆ తర్వాత క్లాస్‌కు వెళ్లేదాన్ని.. చాలా రోజులపాటు నాకు వేరే వారితోపరిచయం అవ్వకపోవటంతో ఒంటరిగానే ఉండేదాన్ని.. నాలుగు వారాల తర్వాత ప్రతివిషయాన్ని జాగ్రత్తగా పరిశీలించి ఆ తర్వాత స్కూల్‌లో పరిచయం చేసుకోవటం మొదలు పెట్టాను.. అంటూ చెప్పుకొచ్చింది.. ఇంకా చెబుతూ,, కొందరు స్నేహితులు లేట్ నైట్ పార్టీ అని, పబ్‌లంటూ వెళ్లేవారు. వారితో పాటు నన్ను పిలిచినా కూడ మా ఫ్యామిలీలో అలాంటివి ఒప్పుకోరు అంటూ.. వాటిని తప్పించుకునేదాన్ని..అంటూ పిసి తెలిపింది..

## పూణేలో సీతమ్మ అమ్మవారికి కృతిసనన్ పూజలు

పాన్‌ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా రామాయణం ఆధారంగా ప్రస్తుతం ఓం రౌత్ తెరకెక్కించిన గ్రాండియర్ మైథలాజికల్ మూవీ 'ఆదిపురుష్'... ఈ మూవీలో రాఘవగా ప్రభాస్ నటిస్తున్నారు.. సీతగా కృతిసనన్ నటిస్తోంది.. అలాగే లంకేశ్‌గా బాలీవుడ్ హీరో సైఫ్ ఆలీఖాన్ నటిస్తున్నారు.. ఇటీవల రిలీజ్ అయిన ఆదిపురుష్‌టీజర్, రెండు బిగ్ సాంగ్స్ అందరినీ ఆకట్టుకోగా,, అవి సినిమాపై భారీ అంచనాలు పెంచేశాయి... తాజాగా సీతా నవమి పురస్కరించుకుని ఇందులో సీతగా



నటించిన కృతిసనన్, ప్రత్యేకంగా పూణేలోని సీతమ్మతల్లి ఆలయాన్ని సందర్శించి ఆశీస్సులు అందుకుంది. .తమ మూవీ యూనిట్ మొత్తం కూడ ఆదిపురుష్ కోసం ఎంతో కష్టపడిందని, తప్పకుండా జూన్16న గ్రాండ్ లెవల్లో పలు భాషల్లో రిలీజ్ కానున్న ఈమూవీ అందరినీ ఆకట్టు కుంటుందని ఆమె పేర్కొంది. ఈచిత్రాన్ని రిట్రో ఫైల్స్, టిసిరీస్ సినిమాస్ సంస్థలు ప్రతిష్టా త్మకంగా నిర్మిస్తున్నాయి.

## ఆ రేంజ్‌లో 'నరకాసుర' ఉంటుంది...

సుముఖ క్రియేషన్స్, ఐడియల్ ఫిలిం మేకర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం నరకాసుర.. పలాస ఫేమ్ రక్షిత్ హీరోగా నటించిన ఈ మూవీ టీజర్ ను శనివారం టీజర్ ద్వారా లాంచ్ చేయటం జరిగింది.. ఈసంద్భంగా కొనియోగ్రాఫర్ విజయ్ యాక్షన డైరెక్టర్ రాబిన్ సుబ్బు మాట్లాడుతూ, ఇక్కడికి వచ్చిన ముఖ్యఅతిథులందరికీ సమస్కారమన్నారు. రక్షిత్‌తో పలాస మూవీ చేశానని, ఆ మూవీ లాగానే ఈసినిమా కూడ చాలా పెద్దవిజయం సాధిస్తుందని అనుకుంటున్నామన్నారు. మాకు



ఈ అవకాశం కల్గించిన సెబాస్టియన్ గారికి థాంక్స్ అన్నారు.. కార్యక్రమంలో శ్రీనిర్మాత శ్రీనివాస్ మాట్లాడుతూ, హీరో ంక్షిత తంద్ర పాత్రధారి ప్రసాద్ మాట్లాడారు.. మేకింగ్ టైమ్‌లో అందరం బాగా కష్టపడ్డారని, ఈమూవీలోపార్ట్ అయిన ప్రతి ఒక్కిరికీ పేరుపేరు.నా ధన్యవాదాలు అన్నారు. కార్యక్రమంలో ప్రసాద్,హీరోయిన్ సంగీర్కన మరో హీరోయిన్ అపర్ణ తిదతరులుమాట్లాడారు. ఇంకా నటుడు చరణ్‌రాజ,నటుడు శ్రీమాన్, దర్శకుడ సెబాస్టియన్., హీరో రక్షిత్ ముఖ్యఅతిథిగా వైవిఎస్ చౌదరి, అతిథి సెంథిల్‌కుమార్, దామోదర ప్రసాద్ మాట్లాడారు.. తెలుగుతోపాటు హిందీ, తమిల, మలయాళ, కన్నడ భాషల్లో త్వరలోవిడుదల కాబోతోంది.

## 'కల్యాణమస్తు' ట్రైలర్ రిలీజ్

శేఖర్ అయాన్ వర్మ, వైభవిరావ్ హీరోహీరోయిన్లుగా ఓసాయి దర్శకత్వంలో చేస్తున్న సినిమా కళ్యాణమస్తు.. ఇదివరకే ఈ లవ్ అండ్‌యాక్షన్ చిత్రం నుంచి వచ్చిన ప్రతి కంటెంట్‌కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చింది.. ఈచిత్రం నుంచి ఇదివరకే వేసవికాలం అనేపాటను విడుదల చేశారు.అలరాజు లిరిక్స అందించారుఎ.. ఈ పాటను యాజిన్, నజీర్ అదితి బావరాజు ఆలపించారు.. ప్రస్తుతం తాజాగా ఈచిత్రం ట్రైలర్‌ను ప్రముఖ నటుడు శివబాలాజీ లాంచ్ చేశారు.. అన్నివర్గాల ప్రేక్షకులను అలరించేలా ఈచిత్రం ట్రైలర్‌ను ప్రెజెంట్ చేశారు.. ట్రైలర్ మొదటి నుంచి



చివరి వరకు ఆసక్తికరంగా ఉంది.. అద్భుతమైన విజువల్స్‌తో క్యూట్ లవ్ స్టోరీతో కమర్షియల్ ఎలిమెంట్స్ కూడ ఉన్నాయి... ఓ సాయి దర్శకత్వంలో రాబోతున్న ఈసినిమాను బోయపాటి రఘుబాబు నిర్మించారు.. ఆర్‌ఆర్ ధ్రువన్ సంగీతం అందించారు. ఈసినిమాకు మల్లికార్జున్ నరగాని సినిమాటోగ్రఫీ అందించారు.. కల్యాణమస్తు సినిమాను మే 12న విడుదల చేయనున్నారు.. డైరెక్టర్ ఓసాయి మాట్లాడుతూ, ఈసినిమా అవకాశం కల్పించిన ప్రొడ్యూసర్ బోయపాటి రఘుబాబు, శేఖర్‌గార్లకు కృతజ్ఞుతలు అన్నారు. శివబాలాజీ మాట్లాడుతూ, ఈట్రైలర్ చాలా బాగుందన్నారు. ఈసినిమాలో ప్రతి ఒక్క టెక్నీషియన్ వారి ప్రతిభను ప్రదర్శించారని అన్నారు. అంతేకాకుండా నటీనటులు మంచిగా పెర్ఫార్మ్ చేశారన్నారు.. కార్యక్రమంలో కాశీ విశ్వనాథ్, హీరోయిన్ వైభవిరావ , హీరో శేఖర్ వర్మ తదితరులు మాట్లాడారు.

## 'రెయిన్‌బో' ఫస్ట్‌షెడ్యూల్ కంప్లీట్

నేషనల్ క్రష్ రష్మిక మందన్న, శాకుంతల ఫేమ్ దేవ్ మోహన్ ప్రధానపాత్రల్లో తెరకెక్కుతున్న చిత్రం రెయిన్‌బో... ఫిమేల్ సెంట్రిక్ మూవీగా తెలుగు, తమిళ భాషల్లో రూపొందుతున్న ఈ రొమాంటిక్ ఫాంటసీ డ్రామా మూవీని నూతన దర్శకుడు శాంతరూపన్ తెరకెకి ్కస్తున్నారు.. డ్రీమ్



వారియర్స్ బ్యానర్‌పై ఎస్ఆర్ ప్రకాష్, ఎస్ఆర్ ప్రభు సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ మూవీకి జస్టిస్ ప్రభాకరన్ సంగీతం అందిస్తున్నారు.. కెఎం భాస్కరన్ ఫొటోగ్రఫీ అందిస్తున్నారు.. విషయం ఏంటంటే.. ఇటీవల ప్రారంభమైన రెయిన్‌బో ఫస్ట్‌షెడ్యూల్ పూర్తిఅయినందని మేకర్స్‌తాజాగా రష్మిక మందన్న తన ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్‌లో పోస్ట్‌చేశారు.. తాము షూటింగ్ చేసిన పలు ప్రాంతాల్లో నెట్‌వర్క్ సమస్యల కారణంగా కొన్నాళ్లుగా సోషల్‌మీడియా లో యాక్టివ్‌గా ఉండే అవకాశం లేకుండా పోయిందని ఆమె తెలిపారు. తొలి షెడ్యూల్‌లో రెయిన్‌బో టీం అందించిన సపోర్ట్ తాను ఎప్పటికీ మర్చిపోలేనని అన్నారు. హీరో దేవ్ మోహన్‌తో కలిసి పలు పిక్స్‌తోపాటుతన షూట్ లొకేషన్ ఫిక్స్‌ను ఆమె పోస్ట్‌చేశారు.. త్వరలో మూవీకి సంబంధించి మరిన్ని అప్‌డేట్స్ రానున్నాయి.

## శివరాంపురంలో గడ్డివాములు దగ్ధం



సంతబొమ్మాళి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం శివరాంపురం గ్రామంలో ఆదివారం ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో రెండు గడ్డివాములు దగ్ధమయ్యాయి. లింగూడు చంద్రయ్యకు చెందిన సుమారు 5 ఎకరాలు గడ్డి వాములు ఈ అగ్నిప్రమాదంలో కాలి బూడిద అయ్యాయి. గడ్డివాము చెంతనే ఉన్న పెంట కుప్పకు నిప్పు పెట్టి వదిలేశారు. దీంతో పెంటకుప్పతో పాటు దగ్గరలో ఉన్న చిన్న గడ్డికుప్ప అనంతరం పశువుల శాల, పక్కనే ఉన్న పెద్ద గడ్డి కుప్ప కాలి బుడిదయ్యాయి. గడ్డివాములకు నిప్పు అంటుకుని మంటలు లేస్తున్న సమయంలో గ్రామస్తులు గుర్తించి నీరు పోసి మంటలను అదుపు చేసే ప్రయత్నం చేశారు. అయితే పరిస్థితి అదుపులోకి రాకపోవడంతో వెంటనే కోటబొమ్మాళి అగ్నిమాపక సిబ్బంది వచ్చి దరిలో ఉన్న మిగతా కుప్పలకు అగ్నిప్రమాదం జరగకుండా మంటలను అదుపులోకి తెచ్చారు. చంద్రయ్య భార్య కాంతమ్మ పాడి ఆవులు మేత కోసం దాదాపు పదివేలు రూపాయలు గడ్డి కొనుగోలు చేసి నిల్వ ఉంచిందని అదంతా బూడిద కావడంతో ఆమె కన్నీరు పర్యాంతమయ్యారు

# నేటి నుంచి వేసవి సెలవులు

గార, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

నేటి నుంచి జూన్ వరకు వేసవి సెలవులని గార ఎంఈఓ సోమేశ్వరరావు తెలిపారు. పాఠశాల సెలవులు ప్రకటించడంతో వమరవల్లి గురుకుల పాఠశాల, కెజికె పాఠశాల, హాస్టల్ విద్యార్థులను తమ తల్లిదండ్రులు వివిధ వాహనాల్లో వచ్చి పిల్లలను తీసుకెళ్లారు. ఆ తర్వాత ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు పిల్లలను చేర్పించడానికి సిద్ధమవుతున్నారు.

## లారీ క్యాబిన్‌లో ఆకస్మాత్తుగా వ్యాపించిన మంటలు



పలాస, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

పలాస మండలం రామకృష్ణాపురం గ్రామ సమీప జాతీయ రహదారిపై అర్ధరాత్రి టమాటా లోడ్‌తో విశాఖపట్నం నుంచి కలకత్తా వెళ్తున్న ఓ లారీ క్యాబిన్‌లో ఆకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. ఒక్కసారిగా క్యాబిన్ మొత్తం మంటలు అలముకున్నాయి. డ్రైవర్, క్లీనర్ అప్రమత్తమై ఒక్కసారిగా లారీ నుంచి కిందకు దూకడంతో ప్రాణాలతో బయటపడ్డారు. విషయం తెలుసుకున్న నేషనల్ హైవే సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఘటనపై కాశీబుగ్గ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తుచేయగా క్యాబిన్‌లో డ్రైవర్, క్లీనర్‌లు రాత్రి భోజనం కోసం వంట చేస్తున్న క్రమంలో స్టవ్ నుంచి మంటలు అంటుకోవడమే ప్రమాదానికి గల కారణంగా పోలీసులు నిర్ధారించారు. కాగా లారీలోని టమాటా కోసం ఉదయాన్నే స్థానికులు తెగ ఎగబడ్డారు.

## శ్రీలక్ష్మీ నారాయణస్వామి కళ్యాణం పనులు ప్రారంభం



సంతబొమ్మాళి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

మండలం నౌపడ గ్రామంలో శ్రీలక్ష్మీ నారాయణ మఠంలో వెలసిన శ్రీలక్ష్మీనారాయణ స్వామి కళ్యాణ మహోత్సవంలో భాగంగా ఆదివారం శుభరాటతో పనులు ప్రారంభమయ్యాయి. ఆలయ అర్చకులు నగేష్‌శర్మ ఆధ్వర్యంలో స్వామివారి శుభరాట పందిరి రాట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. భాస్కర్‌దాస్ దంపతులు ఈ శుభరాట పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్మీనారాయణ దేవాలయంలో ఐదు రోజుల కళ్యాణ మహోత్సవం, పూర్ణాహుతి, ఊరేగింపు తదితర కార్యక్రమాలు నిర్వహిస్తామని, దేవాదాయ ధర్మాదాయశాఖ ఆధ్వర్యంలో ఈ పూజలు జరుగుతాయని భక్తులు విశేషంగా పాల్గొంటారని తెలిపారు. ప్రతిఏటా వైశాఖ శుద్ధ ఏకాదశి నుంచి పౌర్ణమి వరకు ఈ కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నామని తెలిపారు.

## అధికారులతో కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగిన
# సమీక్షలో పాల్గొన్న ఎమ్మెల్యే రెడ్డిశాంతి

పాతపట్నం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలో కొలువై ఉన్న ఉత్కళాంధ్రుల ఇలవేల్పు శ్రీ నీలమణి దుర్గ అమ్మవారి పెద్ద పండగలు మే 21వ తేదీ నుంచి మే 30 వరకు పాతపట్నంలో నిర్వహించనున్న నేపథ్యంలో ఈ మహోన్నత కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలన్న ధృడ సంకల్పంతో పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యురాలు రెడ్డి శాంతి శ్రీనీలమణి దుర్గ ఉత్సవ కమిటీతో కలిసి శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ వారి సమావేశమందిరంలో కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లాయంత్రాంగంతో కలిసి అమ్మవారు పండుగల కార్యాచరణ సమావేశం నిర్వహించి పలు విషయాలను చర్చించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బి లాఠకర్ మరియు శాసనసభ్యురాలు రెడ్డి శాంతి అమ్మవారి పండుగల నిర్వహణ సమయంలో ఎటువంటి అంతరాయాలు తలెత్తకుండా ఈ కార్యక్రమం విజయవంతంగా ముగించేందుకు తీసుకోవల్సిన ముందస్తు చర్యలు తదితర అంశాలపై ఉత్సవ కమిటీ సభ్యులు మరియు పలు శాఖల ఉన్నతాధికారులతో చర్చించారు. అమ్మవారి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడానికి ప్రభుత్వం తరపున 5 లక్షల రూపాయలు అందజేస్తామని కలెక్టర్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దలు మిక్కిలి సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా జాయింట్ కలెక్టర్ నవీన్, టెక్కలి సబ్ కలెక్టర్ రాహుల్‌రెడ్డి, రెవెన్యూ శాఖ, పోలీస్ శాఖ, పంచాయతీరాజ్ శాఖ, విద్యుత్‌శాఖ, వాటర్ రిసోర్స్ అండ్ శానిటేషన్ డిపార్ట్‌మెంట్, అగ్నిమాపక శాఖ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, దేవాదాయశాఖ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్

టెక్కలి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

టెక్కలి నియోజకవర్గంలోని టెక్కలి మండలం కొనుసులకొత్తూరులో ముద్దప్రసాద్ కుమార్తె రజస్వల వేడుకల్లో మరియు నందిగాం మండలం దిమిలాడ గ్రామంలో పిఏసిఎస్ అధ్యక్షులు బాలక మధుసూధన్ యొక్క కంబైన్ హార్వెస్టర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో, టెక్కలిలో గ్రానైట్ ఓనర్ ఎల్.శ్రీనివాస్ కుమార్తె రజస్వల వేడుకల్లో ఎమ్మెల్సీ మరియు టెక్కలి ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ప్రారంభం

మెళియాపుట్టి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

మెళియాపుట్టి మండల కేంద్రంలో సింహగర్జన యూత్ ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ దుక్క చాణక్యరెడ్డి చేతుల మీదుగా చలివేంద్రం ప్రారంభించి పాదచారులకు చల్లని మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బస్వ భాస్కర్‌రెడ్డి, తెలుగు యువత అధ్యక్షులు బస్వ పరమేష్‌రెడ్డి, యూత్ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## రామలింగేశ్వరస్వామి ఆలయానికి మహర్దశ



బూర్జ, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

మండలంలోని ఓవిపేట గ్రామంలో కొలువై ఉన్న శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయానికి మహర్దశ పట్టిందని బూర్జ వైస్ ఎంపీపీ బుడుమూరు సూర్యారావు వెల్లడించారు. స్థానిక ఎమ్మెల్యే, ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం కృషి ఫలితంగా ఆలయ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధమవుతున్నాయన్నారు. ఇటీవల గడచిన ఆరునెలలుగా (డిసెంబర్ నెల నుంచి) ఓ.వి.పేట శివాలయం ధూప, దీప, నైవేద్యం నిమిత్తం ప్రతినెలా 5వేలు ప్రభుత్వం నుంచి ఆలయ పూజారి కొండేటి విజయకుమార్‌కు అందుతున్నాయన్నారు. అందుకు సంబంధించి బుడుమూరు సూర్యారావు,సర్పంచ్ మెట్ట అమ్మాజమ్మ, ఉపసర్పంచ్ ప్రతినిధి ఈసాయి వెంకటరావు స్పీకర్ దృష్టికి తీసుకు వెళ్లారు.ఆయన స్పందించి ఆలయ ధూప, దీప, నైవేద్యం నిమ్తిం 5వేలు రూపాయలు వచ్చేటట్లు ఆయన కృషి చేశారు. ఇదిలా ఉండగా ఆమదాలవలస నియోజకవర్గం నుంచి 14 ఆలయాల అభివృద్ధికి స్పీకర్ ఆదేశాల మేరకు ప్రణాళికలు సిద్ధం చేసి ఓ.వి.పేట శ్రీరామలింగేశ్వర ఆలయం పేరును సీతారాం చేర్చడం హర్షణీయం.

## కొండల్లో గ్రావెల్‌ను, చెరువుల్లో మట్టిని తోడేస్తున్నారు!



ఆమదాలవలస, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

జిల్లాలో లేని అక్రమార్కులు ఆమదాలవలసలో ఉన్నాయని ప్రజలను అడిగితే అవును అని చెప్పక తప్పరు. ఆమదాలవలసలో అక్రమాలకు, కొండల్లో గ్రావెల్‌ను, చెరువుల్లో మట్టిని అడ్డూ అదుపు లేకుండా పోతుంది. మొన్నటి వరకు ప్రభుత్వ స్థలాలు, చెరువులు, కాలువలను కబ్జ చేసుకుని సొమ్ము చేసుకున్న అక్రమార్కులు ఇప్పుడు కొండల్లో గ్రావెల్‌ను, చెరువుల్లో మట్టిని తవ్వి లక్షలు గడిస్తున్నారు. మండలంలోని సైలాడ పంచాయతీ పరిధి సర్వే నెంబరు 65లో 523 ఎకరాలు పరిధిలో కొండలు పూర్తిగా అక్రమార్కులు చెరలో సుమారు 300 ఎకరాలు కొండ ఎర్రమట్టిని అక్రమంగా రాత్రినకా, పగలనకా తరలిస్తున్నారు. ఈ ఎర్రమట్టిని తరలిస్తున్న వ్యక్తులు పేర్లు ట్రాక్టర్ యజమానులు ఈపరిసర ప్రాంతానికి చెందిన వ్యక్తులు అయినప్పటికి ఆ సచివాలయ సిబ్బందికిగాని, సంబంధిత అధికారులకు గాని తెలిసినప్పటికి పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ మట్టి గ్రావెల్‌ను చిట్టివలస, రామచంద్రాపురం, ధన్నానపేట, గాజుల కొల్లివలస, కామిరెడ్డిపేట, కృష్ణాపురంకుచెందిన వ్యక్తులు ఈ గ్రావెల్ మట్టిని తరలించి సొమ్ము చేసుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అలాగే చెరువులన్నీ పూర్తిగా రూపురేఖలు లేకుండా చేశారు. జెసిబితో చెరువులో పెద్దపెద్ద గోతులు తవ్వుతున్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా ఇంత భారీ ఎత్తున అక్రమంగా మట్టిని తరలిస్తుంటే రెవెన్యూ అధికారులు గాని, ఇరిగేషన్ అధికారులు గాని, మైనింగ్ అధికారులు గాని పట్టించుకునే నాథుడే లేదంటూ పరిసర ప్రాంత ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్రమార్కులు నిబంధనలు తుంగలో తొక్కి కొండలు, గుట్టలు, ప్రభుత్వ భూముల్లో చెరువుల్లో కాకుండా వంశధార, నాగావళి, నారాయణపురం పిల్ల కాలువల గట్లును కూడా తవ్వి ఈ మట్టిని గృహ అవసరాలకు, ఇటుకల తయారీకి, ఎన్‌హెచ్5 విస్తరణ పనులకు ఈ గ్రావెల్‌ను, మట్టిని తరలించి అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు కల్పించుకుని అధికారులకు దిశ నిర్దేశం చేసి ఈ అక్రమ కొండ గ్రావెల్ మట్టి దందాపై ఉక్కుపాదం మోపాలని పరిసర ప్రాంతా మట్టి దందాపై ఉక్కుపాదం మోపారని పరిసర ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## తేలీనీలాపురంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

టెక్కలి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాల మేరకు టెక్కలి మండలం వేములవాడ పంచాయతీ తేలీనీలాపురం గ్రామంలో సాయంత్రం ఇదేంఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టెక్కలి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బగాది శేషగిరిరావు, హనుమంతు రామకృష్ణ, చాపర గణపతిరావు, కోళ్ల లవకుమార్, మామిడి మారు, పైల సోమేశ్వరరావు, ఇప్పిలి జగదీష్, పేడాడ రాజారావు, కెల్లి దుర్వాసులు, రోణంకి రామకృష్ణ, డాక్టర్ రోణంకి మల్లేష్, రోణంకి వెంకటరావు, నెయ్యిల అర్జున్, రోణంకి ఓంకార్,కోళ్ల కామేష్, రెయ్యి ప్రీతీష్ చంద్ర, బసవల అప్పలస్వామి, దల్లి ప్రసాద్‌రెడ్డి, ప్రపుల్ల పోరీడా, పరపటి చిన్నయ్యరెడ్డి, చల్ల అప్పన్న, లైశెట్టి దుర్గారావు, పేడాడ బలరాం, సంపతిరావు భాస్కర్, సతీష్ కొత్తూరు, బగాది బాలకృష్ణ,తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డుపై ఇలా అయితే ప్రయాణం సాగేదెలా?



సంతబొమ్మాళి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

ప్రధాన రహదారులను రైతులు కల్లాలుగా మార్చేస్తున్నారు. వరిపైరు,చోడి, పెసర, మినుము, చేలు రోడ్లపై వేసి వాహన చోదకులకు ఇబ్బందిగా మార్చుతున్నారు. తాజాగా పసుపు పువ్వులు చెట్లు కూడా రహదారులు పైన వేసి నూర్పులు చేస్తున్నారు. ఈచెట్లు వేయడం వల్ల రహదారులు ప్రమాద భరితంగా మారుతున్నాయి. మండలంలో వడ్డివాడ గేటు నుంచి బోరుభద్ర మధ్యలో రోడ్డును రైతులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. అలాగే పెద్ద తుంగాం నుంచి చాకిపల్లి మధ్యలో కూడా రోడ్లు పసుపుపువ్వులు చెట్లు వేయడం వాహనాలు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా రోడ్లుపై ఈ పసుపుపూల చెట్లు వేయకుండా పోలీసులు చర్యలు చేపట్టాలని వాహన చోదకులు, ఆటో డ్రైవర్లు కోరుతున్నారు.

## దిగుబడి మిన్న... ధర సున్నా

గార, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

మండలంలో ఈ ఏడాది విపరీతంగా పొట్టజొన్న సాగు జరిగింది. రైతులు దీనిపై ఎక్కువ ఆసక్తితో సాగు చేశారు. అయితే ఎకరాకు 30 నుంచి 40 క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చినా ధర మాత్రం గిట్టుబాటు లేదు. దీంతో రైతులు దళారులను ఆశ్రయించక తప్పడం లేదు. తొలుత క్వింటా రెండు వేల వరకు ఉన్న ధర ఇప్పుడు 1600కు పడిపోయింది.దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.

## పాతకక్షలతోనే మూగజీవాలు బలి?



కోటబొమ్మాళి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

పాతకక్షలతోనే తనకున్న మేకల మందలోని మూడు పెద్ద మేకలను నేల బావిలో తోసేసి చంపేసారని ఈ విషయమై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయనున్నామని మండలం పట్టుపురం గ్రామానికి చెందిన తాన్ని సింహాచలం తెలిపారు. ఆదివారం స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ పట్టుపురం గ్రామానికి చెందిన పొట్టాపు రాంబాబు, తవుడు, శ్రీను, సింకయ్య, వంజరాపు కేశవలపై అనుమానం ఉందని వారు గతంలో మాకున్న చెట్లను అన్యాయంగా నరికి వేయడంతో వారిపై పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేశారన్నారు. దాన్నిదృష్టిలో ఉంచుకుని మూగజీవాలపై వారు ప్రతాపం చూపించారని ఆయన విచారం వ్యక్తం చేశారు. ఏప్రిల్ 23న గ్రామం సమీపంలో గల జగ్గయ్యపేట వద్ద పొలంలో మేకల మంద వేశామని అందులో ఉన్న మూడు పెద్దజాతి మేకలు సుమారు లక్ష రూపాయలు విలువ చేస్తాయని ఆరోజు రాత్రి నుంచి కనిపించలేదని వారం రోజుల పాటు చుట్టుప్రక్కల గ్రామాల్లో గాలించినా ఎక్కడా దొరకలేదని సింహాచలం అన్నారు. ఆదివారం అక్కయ్యవలస గ్రామ సమీపంలో గల ఒక నేలబావిలో మేక తేలియాడి ఉందని గ్రామస్తులు చెప్పడంతో వెళ్లి చూసేసరికి బావిలో మృతి చెంది ఉన్నది మా మేకేనని, మిగిలినరెండు మేకలు ఈ బావిలోనే ఉండవచ్చునని ఆయన అన్నారు. పాత కక్షలతోనే తమ మేకలను ఎత్తుకుపోయి బావిలో పడేసారని వారిని విచారిస్తే నిజాలు బయటకు వస్తాయని సింహాచలం కోరారు.

## తీర్మానం కోసం వినతిపత్రం అందజేత



కోటబొమ్మాళి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సామాజిక భవనం నిర్మాణం కోసం స్థానిక మండల పరిషత్ వాణిజ్యసముదాయాల వెనుకనున్న స్థలాన్ని కేటాయిస్తూ పంచాయతీ తీర్మానం చేయాలని కోరుతూ స్థానిక దళితనాయకులు మేజర్‌పంచాయతీ కోటబొమ్మాళి సర్పంచ్ కాళ్ల సంజీవరావుకు ఆదివారం వినతిపత్రం అందజేశారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్, స్థానిక తహశీల్దార్‌ల దృష్టికి తీసుకు వచ్చారని పంచాయతీ తీర్మానం అవసరమని అధికారులు తెలియజేశారని ఆ వినతిపత్రంలో వారు పేర్కొన్నారు. స్పందించిన సర్పంచ్ సంజీవరావు తీర్మానం ఇచ్చేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అంతకు ముందు వారంతా స్థలాన్ని పరిశీలించారు. ఈ పరిశీలనలో అంబేద్కర్ సేవా సమితి అధ్యక్ష, కార్యదర్శులు బోకర జడ్డన్న, దువ్వారపు సింహాచలం, పాతాల శ్యామలరావు, విశ్రాంత ఉద్యోగి కూన మల్లయ్య, దళిత యువనాయకులు అక్కురాడ సురేష్, మురళి, తదితరులు ఉన్నారు.

## ముస్లింలను మరోసారి మోసం చేస్తున్న చంద్రబాబునాయుడు



కోటబొమ్మాళి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

చంద్రబాబునాయుడు అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా తన స్వార్ధం కోసం ముస్లీం మైనార్టీల ప్రయోజనాలను పణంగా పెట్టడానికి ఎన్నడూ వెనుకాడడని మతతత్వ బిజెపితో చెలిమి చేసేందుకు అర్రులు చాచే విధంగా ఆయన చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనమని మండల కోఆప్షన్ సభ్యులు ఎస్.కె.రంజాన్ రాజుభాయ్ విమర్శించారు. శనివారం ఆయన మాట్లాడుతూ అధికారంలో ఉండగా మైనార్టీల సంక్షేమాన్ని ఏనాడు పట్టించుకోని చంద్రబాబునాయుడు ఎన్నికలు సమీపిస్తున్న వేళ తన సెక్యులర్ ముసుగును తొలగించి అసలు సిసలైన మతతత్వ నైజాన్ని బహిర్గతం చేయనున్నారని దుయ్యబట్టారు. గతంలో కాంగ్రెస్‌తో చెలిమి చేసి బిజెపిపై తీవ్ర విమర్శలు చేసిన చంద్రబాబునాయుడు ప్రధాని నరేంద్రమోడీపై వ్యక్తిగత విమర్శలు చేశారని, ఎన్నికలు సమీపిస్తున్న వేళ మతతత్వ బిజెపికి సాయపడడం సిగ్గులేదన్నారు. బిజెపితో చెలిమి చేసేందుకు పవన్‌కళ్యాణ్ ద్వారా ఎన్ని రాయబారాలు పంపినా బిజెపి పెద్దలు తిరస్కరించడంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో తానే స్వయంగా రంగంలోకి దిగి రాష్ట్రంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ మైనార్టీల అభీష్టానికి విరుద్దంగా భారతీయ జనతాపార్టీతో చేతులు కలిపేందుకు చంద్రబాబు ప్రయత్నించడం ఆయన దిగజారుడు తనానికి నిదర్శనమని తీవ్రంగా దుయ్యబట్టారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీ వర్గాలన్నీ జగన్మోహన్‌రెడ్డి పాలనలో సువర్ణయుగాన్ని చూస్తున్నామని ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీకి అఖండ విజయాన్ని చేకూర్చాలని వజ్ర సంకల్పంతో ఉన్నామని వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నుంచి ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీలను విడదీయలేమని నిర్దారణకు వచ్చిన చంద్రబాబునాయుడు మతతత్వ శక్తులకు రాష్ట్రంలో రాజమార్గం వేసేందుకు కుట్ర పన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు కుయుత్తులకు రాష్ట్రంలోని ముస్లీం సమాజం నిశితంగా గమనిస్తుందని, సమయం వచ్చినప్పుడు తెలుగుదేశం పార్టీని మైనార్టీలంతా ఏకతాటిపైకి వచ్చి భూస్థాపితం చేసి తన సత్తా ఏమిటో చంద్రబాబునాయుడుకు చూపిస్తామన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనలో తమకు ఎన్నో రంగాల్లోను సముచిత స్థానం లభిస్తుందని సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా అన్ని విధాలుగాను ముస్లీం సమాజం బలోపేతం అయ్యేందుకు జగన్మోహన్‌రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించి జగనన్న రుణం తీర్చుకునేందుకు ముస్లీం మైనార్టీలంతా సిద్ధంగా ఉన్నారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. నిరంతరం అసందర్భమైన విమర్శలు చేస్తూ నవ్వులపాలయ్యే టీడీపీ మైనార్టీ నేతలు సైతం చంద్రబాబునాయుడు వ్యాఖ్యలు మింగుడు పడక తేలుకుట్టిన దొంగల్లా మౌనం వహిస్తూ ముస్లీం సమాజం నుంచి మొహం చాటేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు.

## ఎమ్మెల్సీ నర్తు రామారావుకు సన్మానం



కవిటి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

కవిటి మండలం ప్రగడపుట్టుగ గ్రామానికి చెందిన యాదవ కుల పెద్దలు ఎమ్మెల్సీ నర్తు రామారావును ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్రాయి వాసుదేవరావు, ప్రగడపుట్టుగ గ్రామ కౌనారి చందాన తేజేశ్వరరావు, పెద్దలు బదకల యర్రయ్య, లావేటి ధనుంజయం,బదకల లక్ష్మణరావు, కాకర్ల మాధవరావు, నర్తు పురుషోత్తం, బదకల హరిబాబు, కడియాల రాముడు, బదకల ఈశ్వరరావు, మామిడి తిరుపతి, యాదవ యువకులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన చెవిటమ్మ తల్లి సిరిమాను పండుగలు

సారవకోట, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

సారవకోట మండలం కిన్నెరవాడ గ్రామంలో కొలువైన చెవిటమ్మ తల్లి పండుగలు ఆదివారం నుంచి ప్రారంభమయ్యాయి. ముందు రోజు ఉగ్గిడమ్మ బండిని గ్రామంలో ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఈ బండికి పసుపుకుంకుమలతో పూజ చేసి ఫలహారాలను నివేదన చేశారు. గ్రామ సర్పంచ్ మరియు గ్రామస్తులు సంయుక్తంగా చెవిటమ్మ తల్లి సిరిమాను ఉత్సవాలను నిర్వహించారు.

శ్రీకాకుళం వార్త 25

## కొత్తూరులో ఉరి వేసుకుని వివాహిత ఆత్మహత్య



కొత్తూరు, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

మండల కేంద్రమైన కొత్తూరు పెద్దవీధిలో ఆదివారం ఉదయం 11 గంటల సమయంలో ఓ వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన ఘటన చోటు చేసుకుంది. స్థానిక పోలీసుల సమాచారం మేరకు ఒడిశా కాశీనగర్‌కు చెందిన బెవర తవిటమ్మ దంపతుల కుమార్తె బెవరగీతను కొత్తూరు పెద్దవీధికి చెందిన పెద్దకోట భాస్కరరావుతో 2007లో వివాహమైంది. పెళ్లయిన కొంత కాలం వరకు భార్యాభర్తలిద్దరూ అన్యోన్యంగా జీవితాన్ని గడిపారు.అలా కొంత కాలం తర్వాత అనుమానంతో భర్తతో సహా అత్తమామలు వేధించడంతో ఇంటిలో ఎవరూ లేనిసమయంలో గీత వేధింపులకు తాళలేక ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. తల్లి ఉరి వేసుకున్న సంగతిని చూసిన మృతురాలి కూతురు అమ్మమ్మ తవిటమ్మకు చరవాణి ద్వారా సమాచారం ఇచ్చింది. కాశీనగర్ నుంచి కొత్తూరు చేరుకున్న బెవర తవిటమ్మ కూతురు శవాన్ని చూసి బోరున విలపిస్తూకొత్తూరు పోలీసులకు కూతురు మరణం పట్ల స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. భర్త అత్తమామల వేధింపులే తన కూతురు మరణానికి కారణమని ఫిర్యాదుదారు తవిటమ్మ ఫిర్యాదులో పేర్కొందని తెలిపారు. అంతకంటే ముందు పెదకోట గీత ఉరి వేసుకున్న సంగతిని తెలుసుకున్న కుటుంబ సభ్యులు తక్షణమే స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా అప్పటికే ఆమె మరణించినట్లు ఆరోగ్య సిబ్బంది తెలిపినట్లు తెలిసింది. మృతురాలి తల్లి బెవర తవిటమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొత్తూరు ఎస్సై మురపాక గోవింద హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని జరిగిన విషయం పట్ల ఆరా తీసినట్లు తెలిసింది. అనంతరం కేసు నమోదు చేసి కొత్తూరు సిఐ ఆర్.వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఎస్సై ఎం.గోవింద దర్యాప్తు చేస్తున్నారు. అనంతరం శవపంచనామా జరిపి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పాలకొండ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతురాలు పెదకోట గీతకు ఇద్దరు పిల్లలు ఉన్నట్లు తెలిసింది.

## ఇంటర్‌సైన్స్ గ్రూప్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

హిరమండలం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

మండల కేంద్రమైన హిరమండలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1984-86లో ఇంటర్‌లో సైన్స్ గ్రూప్ పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు ఆదివారం అధ్యాపకులతో కలిసి స్థానిక సాయిరూప ఫంక్షన్‌హాల్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. సుమారు 40 ఏళ్లు తర్వాత ఒక చోటుకు చేరి సరదా కబుర్లుతో సందడి చేశారు. పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం అధ్యాపకులు స్వర్ణలత, సాయిరాజు, విశ్వేశ్వరరావు, ఉపేంద్ర, రాంబాబులను సన్మానించారు. అప్పటి విద్యార్థులు గేదెల జగన్మోహన్‌రావు, విష్ణుప్రసాద్‌పండా, శివాల తేజేశ్వరరావు,బర్ల ముఖలింగం, తదితరులు, అప్పటి కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## వైఎస్సార్ బీమా పంపిణీ



ఇచ్ఛాపురం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

ఎఎస్‌పేట 3వ వార్డునకు చెందిన సయ్యద్ అన్వర్ ఆలీ అనారోగ్యంతో మృతి చెందారు. ఆ కుటుంబంనకు వైఎస్సార్ బీమా 10వేలు రూపాయలు తక్షణ పరిహారం కౌన్సిలర్ పత్రి తవిటయ్య అందజేశారు. రూ.90వేలు బ్యాంక్ ఖాతాలో జమ అవుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో సచివాలయం అడ్మిన్ సుజిత్ పాల్గొన్నారు.

## హరిజనవీధిలో కాలభైరవ రథం ఏర్పాటు



ఇచ్ఛాపురం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారి సంబరాల్లో భాగంగా కార్జివీధి, హరిజనవీధి శివుని రుద్రరూపం, కాలభైరవ రథాన్ని ఏర్పాటు చేశారు. ఈ రథం ప్రారంభోత్సవానికి 14వ వార్డు కౌన్సిలర్ నీలాపు లక్ష్మి, మాజీ కౌన్సిలర్ నీలాపు ఢిల్లీ హాజరయ్యారు. రథం నిర్వహణ కమిటీ, యువత, పెద్దలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## కార్యకర్తలు క్రమశిక్షణతో పని చేయాలి

-ఆమదాలవలస, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు క్రమశిక్షణతో పనిచేసి వైసీపీ కుయుక్తులను తిప్పికొట్టాలని జిల్లా టీడీపీ అధ్యక్షులు కూన రవికుమార్ అన్నారు.బూత్ కమిటీ సభ్యులతో ఆదివారం స్థానిక ఎస్ఎస్ఎన్ కళ్యాణ మండపంలో జరిగిన శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతూ గ్రామాల్లో పర్యటనలు చేసినప్పుడు వచ్చిన వినతులను సమగ్రంగా క్రోడికరించి పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. గ్రామస్థాయి, బూత్‌లెవల్‌లో సమగ్ర సమాచారం పొందుపర్చాలని తెలిపారు. వ్యక్తులు వద్ద నుంచి సమాచారం అందనప్పుడు స్థానికంగా ఉండే వాలంటర్ వద్ద నుంచి తీసుకోవాలన్నారు. ప్రస్తుతం సచివాలయ ఉద్యోగులు మినహా వాలంటీర్లు వైసీపీ కార్యకలాపాలకు విధానాలకు సగానికి పైగా దూరంగా ఉంటున్నారని అటువంటి వారి వద్ద నుంచి సమాచారం సేకరించాలన్నారు.

ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా...:

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కకార్యకర్త క్రమశిక్షణతో పని చేయాలని పిలుపునిచ్చారు. అందుకు తగ్గట్టుగా క్షేత్రస్థాయిలో ప్రతి వ్యక్తి సమాచారం తెలుగుదేశం పార్టీ ఏర్పాటు చేసిన యాప్‌లో క్రోడీకరించాలన్నారు. వైసీపీ నాయకులు కుయుక్తులతో వ్యవహరిస్తూ సమస్యలను తప్పుతోవ పట్టించి ప్రజలను మభ్య పెడుతున్నారని ఆ విషయాన్ని స్థానికులకు అర్ధమయ్యేలా వివరించాలన్నారు. ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా సైనికుని వలె పని చేయాలని అన్నారు. అధికార పార్టీ పట్ల స్థానికుల్లో వివక్ష పెరిగిందని ఇటువంటి వారి సమస్యలను తెలుసుకోవాలని వివరించారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా ఎదుర్కొనేందుకు మనమంతా సిద్ధంగా ఉండాలని రవికుమార్ అన్నారు. బూత్ కమిటీల శిక్షణలో పలు అంశాలపై చర్చించారు. వైసీపీ కుయుక్తులకు ధీటుగా ఉండేందుకు వ్యూహరచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మొదలవలస రమేష్, బోర గోవిందరావు, చిగురుపల్లి రామ్మోహన్‌రావు, సరుబుజ్జిలి, బూర్జ, ఆమదాలవలస, పొందూరు, బూత్‌కమిటీ సభ్యులు, పార్టీ ప్రతినిదులు పాల్గొన్నారు.

# అత్యంత భద్రత ఉన్న టాప్-5 కార్లు ఇవే..

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:** భారతదేశంలో ఎక్కువ మంది సొంతంగా కార్లను ఉపయోగించడానికి ఇష్టపడుతున్నారు. ఈ కారణంగానే కార్ల అమ్మకాలు క్రమంగా పెరుగుతున్నాయి. అయితే



కొనుగోలుదారులు ఎక్కువ సేఫ్టీ ఫీచర్స్ కలిగిన కార్లను ఎంచుకుంటున్నారు. అలాంటి వారికోసం ఆరు ఎయిర్ బ్యాగులు కలిగి తక్కువ ధరకు లభించే టాప్-5 కార్లు ఇవే. హుండాయ్ గ్రాండ్ ఐ10 నియోస్ కారు ఇందులో డ్రైవర్, ప్యాసింజర్, సైడ్ ఎయిర్ బ్యాగులను పొందుతుంది. కావున భారతదేశంలోని అత్యంత సురక్షితమైన కార్ల జాబితాలో ఇది కూడా ఒకటిగా ఉంది. గ్రాండ్ ఐ10 నియోస్ 1.2 లీటర్ పెట్రోల్ ఇంజిన్ కలిగి 83 హెచ్‌పి పవర్, 114 ఎన్ఎమ్ టార్క్ ప్రొడ్యూస్ చేస్తుంది. మారుతి సుజుకికి చెందిన బాలెనొ జీటా, ఆల్ఫా ట్రిమ్లలో ఆరు ఎయిర్ బ్యాగులు ఉంటాయి. డిజైన్, ఫీచర్ పరంగా ఉత్తమంగా ఉన్న బాలెనొ పనితీరు పరంగా కూడా మంచి పర్ఫామెన్స్ అందిస్తుంది. అదేవిధంగా ఆరు ఎయిర్ బ్యాగులతో లభించే హుండాయ్ ఆరా ఎస్ఎక్స్(ఒ) ట్రిమ్‌లో మాత్రమే ఆరు ఎయిర్ బ్యాగులు ఉంటాయి. మిగిలిన అన్ని వేరియంట్లు నాలుగు ఎయిర్‌బ్యాగులను పొందుతాయి. టయోటా గ్లాంజా ఉత్తర సెఫ్టీ ఫీచర్స్ పొందుతుంది. ఇందులోని జి,వి ట్రిమ్‌లలో ఆరు ఎయిర్ బ్యాగులు ఉంటాయి. ఇందులో 1.2 లీటర్ పెట్రోల్ ఇంజిన్ 90 హెచ్‌పి పవర్ 113 ఎన్ఎమ్ టార్క్ ప్రొడ్యూస్ చేస్తుంది. డిజైన్, ఫీచర్స్ పరంగా చాలా ఉత్తమంగా ఉంటుంది. మన జాబితాలో అత్యంత సురక్షితమైన కార్లలో ఒకటిగా ఆరు ఎయిర్ బ్యాగులు కలిగిన హ్యుండాయ్ ఐ20 ఒకటి. దీని ధర రూ.9.77 లక్షల నుంచి రూ.11.88 లక్షల మధ్య ఉంటుంది. ఆరు ఎయిర్ బ్యాంకులు హ్యుండాయ్ ఐ20 ఆస్టా (ఒ) ట్రిమ్‌లో మాత్రమే ఉంటాయి. ఐ20 రెండు పెట్రోల్ ఇంజిన్ ఆప్షన్స్ పొందుతుంది. అవి 1.2 లీటర్ పెట్రోల్, 1.0 లీటర్ టర్బో పెట్రోల్, రెండూ మంచి పని తీరును అందిస్తాయి.

# ఐటిలో 65% తగ్గిన రిక్రూట్‌మెంట్

**ముంబై, ఏప్రిల్ 30:** ఐటి ఉద్యోగులకు ఈ యేడాది అంతగా కలిసి రావడం లేదు. గతేడాది సగం నుంచి మొదలైన లేఆఫ్‌లుఅంతం లేకుండా కొనసాగుతూనే ఉన్నాయి. ఒక్క టెక్ కంపెనీలే కాకుండా వివిధ రంగాల్లోని సంస్థలు ఉద్యోగాల్లో కోతలు విధిస్తున్నాయి. ఓ పక్క లేఆఫ్‌లు, మరో పక్క నియామకాల్లో మందగమనం వెరసి ఉద్యోగార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. గంపెడు ఆశలతో చదువు పూర్తి చేసుకుని బయటకు వస్తున్న విద్యార్థులకు ఏమి చేయాలో అర్థం కావడం లేదు. మూడు టాప్ దేశీయ టెక్ కంపెనీలు టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్‌లకు గత ఆర్థిక సంవత్సరం సవాలుగా ఉంది. ఆయా కంపెనీలు నియామకాలను బాగా తగ్గించాయి. అంతకు ముందు ఆర్థిక సంవత్సరాలోని లక్షా 97 వేల మంది ఉద్యోగుల చేరికలు 2022-23లో దాదాపు 69వేలకు పడిపోయాయి. అంటే 65శాతం క్షీణత నమోదైంది. 2023 నాలుగవ త్రైమాసికంలో నియామకాల్లో తగ్గుదల స్పష్టంగా కనిపించింది. 2022లో ఇదే సమయంతో పోలిస్తే 98.7శాతం



క్షీణత నెలకొంది. మార్చి 2023తో ముగిసిన త్రైమాసికంలో టిసిఎస్, హెచ్‌సిఎల్ టెక్, ఇన్ఫోసిస్‌లు కేవలం 884 మంది ఉద్యోగులను మాత్రమే రిక్రూట్ చేసుకున్నాయి. గతేడాది ఇదే కాలంలో 68వేలకుపైగా సిబ్బంది కొత్తగా ఆయా కంపెనీల్లో చేరినట్లు గణాంకాలు చెబుతున్నాయి. నాలుగవ త్రైమాసికంలో 821, పూర్తి యేడాదికి దాదాపు 23వేల మందిని టిసిఎస్ రిక్రూట్ చేసుకుంది. మార్చి చివరి నాటికి 20.1 శాతం అట్రిషన్ రేటు నమోదు చేసింది. ఇన్ఫోసిస్ నియామకాల్లో గతసంవత్సరం దాదాపు 50 శాతం క్షీణత కనిపించింది. 2022లోనికరంగా సుమారు 22వేల మందిని చేర్చుకుంది. రాబోయే త్రైమాసికాల్లో పరిస్థితి మెరుగుపడుతుందని ఆశిస్తోంది. హెచ్‌సిఎల్ రిక్రూట్‌మెంట్ 57శాతం పడిపోయింది. గతేడాది నాలుగవ త్రైమాసికంలో 353 మందిని నియమించుకోగా, యేడాది మొత్తంగా 17వేల మందికి ఉపాధి కల్పించింది.

# ఇన్వెస్టర్స్‌కు స్టాక్ హెచ్చరికలు

**ముంబై, ఏప్రిల్ 30:** ఒడుదుడుకులు కొనసాగినప్పటికీ దేశీయ స్టాక్ మార్కెట్లు ఈ నెల చివరి ట్రేడింగ్ సెషన్లలో లాభాలతో తమ ప్రయాణాన్ని ముగించాయి. అయితే వచ్చే వారం అమెరికా మార్కెట్లలో జరగనున్న కొన్ని పరిణామాలు ఇండియన్ మార్కెట్లను తీవ్రంగా ప్రభావితం చేయవచ్చని తెలుస్తోంది. ముఖ్యంగా ఫెడ్ వడ్డీరేట్లను మళ్లీ భారీగా పెంచవచ్చని తెలుస్తోంది. అయితే దీనిని తట్టుకోవడానికి అంతర్జాతీయ మార్కెట్లు సంసిద్ధంగా ఉండాల్సి ఉంటుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. దీనికి తోడు ఫస్ట్ రిపబ్లిక్ బ్యాంకు షేర్లు దాదాపు 50శాతం ఆవిరి కావడంతో అధికారులు ట్రేడింగ్ నిలిపివేయడం ఆందోళన కలిగిస్తోంది. బ్యాంకింగ్ రంగంలో ఈ సంక్షోభం ప్రపంచ మార్కెట్లు వణికిపోతున్నాయి. అమెరికా ఫెడ్‌తో పాటు యూరోపియన్ సెంట్రల్ బ్యాంకు కూడా వడ్డీరేట్లను దాదాపు 25 బేసిస్ పాయింట్ల మేర వచ్చే వారం పెంచనున్నట్లు తెలుస్తోంది. గడచిన 40 యేళ్ల కాలంలో ఇంత వేగంగా వడ్డీరేట్లను పెంచడం ఇదే తొలిసారి కావడంతో ఆర్థిక వ్యవస్థలో లిక్విడిటీ క్రంచ్ భారీగా పెరిగింది. అమెరికాకు చెందిన టెక్ దిగ్గజ కంపెనీలు ఉద్యోగుల తొలగింపులను కొనసాగిస్తూనే ఉండడం మరింత కష్టకాలాన్ని సూచి



స్తోంది. టెక్నికల్ ఇండికేటర్లను గమనిస్తే మార్కెట్లు ఓవర్ బాట్ జోన్‌లో ఉన్నాయి. మహారాష్ట్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం దేశీయ స్టాక్ మార్కెట్లకు సెలవు. అందువల్ల మార్కెట్లు నేరుగా మంగళవారం తిరిగి తెరుచుకోనున్నాయి.

## వాణిజ్యం

# స్టాక్ మార్కెట్లకు జియో ఫైనాన్షియల్స్ !

**ముంబై, ఏప్రిల్ 30:** రిలయన్స్ ఇండస్ట్రీస్‌లో షేర్లు కలిగిన వారికి గుడ్‌న్యూస్. త్వరలోనే జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ షేర్లను లిస్ట్ చేయనున్నట్లు తెలిసింది. ఈ దీపావళి నాటికి జియో ఫైనాన్షియల్ షేర్లను లిస్ట్ చేయనున్నట్లు తాజాగా తెలిసింది. ప్రస్తుతం ఇది చాలా చిన్నస్థాయిలోనే వ్యాపారం నిర్వహిస్తోంది. కాకపోతే ముఖేష్ అంబానీ ఏ వ్యాపారంలో అయినా అగ్రస్థానంలో ఉండాలని కోరుకుంటారు. అందుకే ప్రస్తుతం రిలయన్స్‌లో భాగంగా ఉన్న దీన్ని వేరు చేసి మార్కెట్లో లిస్ట్ చేయాలని భావిస్తున్నారు. ప్రతి ఒక్క రిలయన్స్ షేరు ఉన్న వారికి ఒక జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ షేరు కేటాయించి, మార్కెట్లో లిస్ట్ చేయనున్నట్లు రిలయన్స్ ఇండస్ట్రీస్ లోగడే ప్రకటించింది. కాకపోతే అది ఎప్పటిలోగా అన్నది తెలియచేయలేదు. తాజాగా వినిపిస్తున్న సమాచారం మేరకు అక్టోబరు లోపే దీన్ని లిస్ట్ చేయవచ్చని తెలుస్తోంది. జియో లిస్టింగ్ తర్వాత రుణాలు, ఇన్సూరెన్స్, మ్యూచువల్ ఫండ్స్ తదితర సేవల ద్వారా మార్కెట్లో పెద ఎత్తున దూసుకు పోవాలన్న వ్యూహంతో పావులు కదుపుతున్నట్లు విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. టెలికంలో జియో విప్లవం సృష్టించిన మాదిరే, జియో ఫైనాన్షియల్ ద్వారా ఆర్థిక సేవల మార్కెట్లోనూ చొచ్చుకు పోవాలనే వ్యూహంతో పనిచేస్తున్నట్లు తెలుస్తోంది.

# లోన్ యాప్స్‌పై గూగుల్ యాక్షన్ షురూ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:** దేశంలో ఇటీవల సంచలనం సృష్టించిన కేసుల్లో లోన్ యాప్స్ ఒకటి. పేద, మధ్య తరగతి ప్రజలతో పాటు స్టూడెంట్స్‌ను టార్గెట్‌చేసి పెద్దఎత్తున జరిగిన మోసాలు గతంలో వెలుగుచూశాయి. చైనాకు చెందిన పలు కంపెనీలు ఈ యాప్స్ వెనుక ఉండి చట్ట విరుద్ధంగా పెద్ద మొత్తంలో వడ్డీల వసూళ్లకు పాల్పడ్డాయి. ఎట్టకేలకు ఈ కేసుకు ఆయా ప్రభుత్వాలు కొంతమేరకు కళ్లెం వేయ గలిగాయి. దీనికి గూగుల్ కూడా సహకారం అందించింది. టెక్ దిగ్గజం గూగుల్ 2022లో భారతదేశంలో 3,500 కంటే ఎక్కువలోన్ యాప్‌లపై చర్యలు తీసుకుంది. నిబంధనలను ఉల్లంఘించినందుకు వాటిని ప్లే స్టోర్ నుంచి తొలగించింది. ఈ విషయాన్ని ఆ కంపెనీ ఓ బ్లాగ్‌లో వెల్లడించింది. అదే యేడాది 14 లక్షల 30వేల యాప్‌లు గూగుల్ ప్లే స్టోర్‌లో విడుదల కాకుండా నిరోధించింది. 200 మిలియన్ డాలర్ల కంటే విలువైన మోసం, అనుమానాస్పద లావాదేవీలతో కూడిన లక్షా 73వేల ఖాతాలను నిషేధించినట్లు అందులో పేర్కొంది. గూగుల్ తన విధానాలను క్రమం తప్పకుండా సవరిస్తోందని ప్రక్రియలను సమీక్షిస్తూ నిరంతర అభివృద్ధికి ప్రయత్నాలు చేస్తుందని బ్లాగ్‌లో పేర్కొంది. 2023లో ప్రకటనలు మరియు గోప్యతకు సంబంధించి కఠినమైన నియమాలను రూపొందిస్తున్నట్లు



తెలిపింది. అయితే గతేడాది అక్టోబర్‌లో ఆండ్రాయిడ్ మొబైల్ పరికరాలకు సంబంధించిన పోటీ వ్యతిరేక పద్ధతులకు మరియు పే స్టోర్ ఆధిపత్య స్థానాన్ని దుర్వినియోగం చేసినందుకు కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా(సిసిఐ) టెక్ దిగ్గజంపై రెండు జరిమానాలు విధించింది. తన ప్రవర్తనను మార్చుకోవాలని కూడా ఆదేశించింది. స్మార్ట్ మొబైల్ పరికరాల కోసం లైసెన్స్ పొందే ఆపరేటింగ్ సిస్టమ్స్ మార్కెట్‌లలో, ఆండ్రాయిడ్ స్మార్ట్ మొబైల్ ఒఎస్ యాప్ స్టోర్‌ల మార్కెట్‌లో దేశంలో గూగుల్ ఆధిపత్యం చెలాయించినట్లు సిసిఐ తెలిపింది. యాప్ డెవలపర్‌లు తమ క్రియేషన్స్, ఇన్నోవేషన్‌లను మోనటైజ్ చేయడానికి, యాప్‌లో డిజిటల్ సేవలను విక్రయించడం ముఖ్య సాధనంగా ఉంటుందని కమిషన్ వెల్లడించింది.

# మ్యాన్‌కైండ్ ఐపిఒ లిస్టింగ్

**ముంబై, ఏప్రిల్ 30:** ప్రఖ్యాత దేశీయ ఫార్మా దిగ్గజం మ్యాన్‌కైండ్ తన తొలి పబ్లిక్ ఇష్యూని విజయవంతంగా ముగించింది. ఈ క్రమంలో ఐపిఒకి ఇన్వెస్టర్ల నుంచి విశేష స్పందన లభించడంతో 15 రెట్లుపైగా సబ్‌స్క్రైబ్ కావడంతో బలమైన నోట్‌తో ముగిం చింది. ఈ క్రమంలో ఫార్మా దిగ్గజం మే 3న షేర్ అలాట్ మెంట్ చేపట్టనుంది. ఇప్పుడు ఐపిఒలో షేర్ల కోసం అప్లై చేసిన అందరి దృష్టి దీనిపైనే ఉంది. ఈ క్రమంలో ఐపిఒ అర్హత కలిగిన సంస్థాగత పెట్టుబడిదారుల నుంచి బలమైన ప్రతిస్పందనను పొందింది. ఈ విభాగానికి కేటాయించినదాని కంటే 49.16 రెట్లు ఎక్కు వ బిడ్స్ వచ్చాయి. అలాగే హై నెట్‌వర్త్ ఇండివిద్యువల్స్ విభాగానికి రిజర్వ్ చేసిన 3.8 రెట్లు షేర్లను కొనుగోలు చేశా రు. ఇక రిటైల్ ఇన్వెస్టర్ల విషయానికి వస్తే వారికి కేటాయిం చిన మొత్తంలో కేవలం 92శాతం మాత్రమే సబ్‌స్క్రైబ్ చేయబడింది. ఏప్రిల్ 25 నుంచి 27 వరకు తెరచి ఉన్న ఆఫర్లో మొత్తం 42.95 కోట్ల ఈక్విటీ షేర్లకు బిడ్లు వచ్చా యి. సిపిపిఐబి, అబు దాబి ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ, గోల్డ్‌మన్ సాక్స్, ఫిడిలిటీ, బ్లాక్‌రాక్, సిఐఎస్, నోము రా వంటి సంస్థలు యాంకర్ రౌండ్‌లో మంచి ఆసక్తిని కనబరిచాయి. మ్యూచువల్ ఫండ్ కంపెనీలు కూడా ఇందులో పాల్గొన్నా యి. కంపెనీ ఐపిఒ బ్యాండ్ ప్రైస్‌ను ఒక్కో షేరుకు రూ.1026-1,080గా నిర్ణయించింది. రూ.4,326 కోట్ల పబ్లిక్ ఇష్యూ పూర్తిగా ప్రమోటర్లు, ఇన్వెస్టర్ల ఆఫర్ ఫర్ సేల్ వాటాలను విక్రయించడానికి ఏర్పాటు చేసింది. అంటే తాజా ఐపిఒ నుంచి వచ్చే మొత్తం డబ్బు సదరు వాటాదారులకు మాత్రమే వెళ్లనుంది. కంపెనీకి ఐపిఒ ద్వారా ఎలాంటి నిధులు అందబోవు. అందుకే రిటైల్ ఇన్వెస్టర్లు కొంత విముఖత చూపినట్లు మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి.

# చివరి బంతి వరకూ ఉత్కంఠభరితంగా మ్యాచ్



## లాస్ట్‌బాల్‌తో పంజాబ్‌కింగ్స్ గెలుపు

### నాలుగు వికెట్ల తేడాతో సీఎస్కే ఓటమి

**చెన్నై:** ఐపిఎల్ 2023 సీజన్‌లో మరో మ్యాచ్ అభిమానుల్ని ఉత్కంఠకు గురిచేసింది. చెన్నైలోని చేపాక్ స్టేడియం వేదికగా ఆదివారం జరిగిన ఈమ్యాచ్‌లోచెన్నై సూపర్‌కింగ్స్‌పై చివరి బంతికి పంజాబ్‌కింగ్స్ గెలిచింది. మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌చేసిన చెన్నై సూపర్‌కింగ్స్ నాలుగు వికెట్ల నష్టానికి 200 పరుగులు చేయగా లక్ష్యాన్ని చివరి బంతికి పంజాబ్‌కింగ్స్ ఆరువికెట్ల నష్టానికి 201 పరుగులతోఛేదించింది. సీజన్‌లో ఎనిమిదవ మ్యాచ్ ఆడిన పంజాబ్‌కి ఇది నాలుగో విజయం అయితే చెన్నై సూపర్‌కింగ్స్‌కి మూడో ఓటమి. 201 పరుగుల ఛేదనలో పంజాబ్‌కింగ్స మొదటినుంచి దూకుడుగా ఆడింది.ఓపెనర్లు శిఖర్‌ధావన్ 28 పరుగులు ప్రభసిమ్రాన్‌సింగ్ 42పరుగులు తొలివికెట్‌కి 50 పరుగుల భాగస్వామ్యం తెచ్చారు. తర్వాత వచ్చిన లివింగ్ స్టోన్ 40 పరుగులుచేసాడు. మిడిల్ ఓవర్లలో భారీ సిక్సర్లు బాదాడు. శామ్‌కరన్ 29పరుగులుచేయగా జితేశ్ శర్మ 21పరుగులుచేసాడు. బంతులు.పరుగులమధ్య అంతరం తగ్గించేలా హిట్టింగ్‌చేసారు. చివరిలో పంజాబ్ విజయానికి ఆరుబంతుల్లో తొమ్మిది పరుగులు అవసరం అయ్యాయి. ఈ దశలో చివరి ఓవర్‌వేసిన పతిరన బౌలింగ్‌లో జాగ్రత్తగా ఆడిన షారూక్‌ఖాన్ రెండుపరుగులతో నాటౌట్‌గా నిలతిచాడు. సికిందర్ రజా 13 పరుగులుచేసినా నాటౌట్‌గానే నిలిచాడు. వరుసగా ఒకటి, ఎల్వన్, రెండు, రెండు మూడు చొప్పున పరుగులుచేసి పంజాబ్‌కు గెలుపును తెచ్చారు. చివరి బంతికి మూడు పరుగులు అవసరం కాగా బ్యాక్‌వర్డ్ స్క్వేర్‌లెగ్ దిశగా బంతిని హిట్‌చేసినరజా షారూ క్‌తోకలిసి చకచకా మూడుపరుగులు చేసాడు. ఆ బంతిని చెన్నై ఫీల్డర్ థీక్షణ బౌండరీ వరకూ వెంటాడుతూ వెళ్లాడు. మ్యాచ్‌లో అంతకుముందు టాస్ గెలిచిన చెన్నై మొదట బ్యాటింగ్ చేసింది. జట్టు ఓపెనర్ దేవాన్ కాన్వె 92 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. చివరిలోక్రీజులోకి వచ్చిన ధోనీ 13 పరుగులేచేసి నాటౌట్‌గా నిలిచాడు. చివరి రెండు బంతులకు సిక్స్‌లు కొట్టాడు. దాంతో చెన్నై 200 పరుగు లమార్క్‌ని చేరుకోగలిగింది. పంజాబ్ బౌలర్లలో అర్షదీప్, కరన్, రాహుల్ ఛాహర్, సికిందర్‌రజా ఒక్కో వికెట్ తీసారు. 19 ఓవర్లు ముగిసేసరికి పంజాబ్‌కింగ్స్ ఆరువికెట్లకు 192 పరుగులుచేసింది. విజయం కోసం ఆరుబంతుల్లో తొమ్మిదిపరుగులుచేయాలి. చివరి ఓవర్ వేయడానికి జూనియర్ మలింగపతిరణ వచ్చాడు. తొలి బంతికి సికిందర్‌సింగిల్ తీసాడు. రెండో బంతి యార్కర్‌వేయగా భారీ షాట్ ఆడటంతటో షారూఖ్‌ఖాన్ విఫలం అయ్యాడు. లెగ్‌బైరూపంలో ఒకే పరుగు వచ్చింది.మూడో బంతిని స్లోగా వేయడంతో రజా షాట్ కొట్టలేదు. దాంతోమూడో బంతిక ఇపరుగురాలేదు. ఈ సమయంలో మూడు బంతులకు ఏడుపరుగులు అవసరం అవుతుంది. నాలుగు,ఐదు బంతులకు రెండేసి పరుగులుసాధించడంతో చివరి బంతికి విజయం కోసం పంజాబ్ మూడుపరుగులుచేయాలి. ఈసమయంలో పతిరణ షార్ట్‌బాల్‌వేయగా స్క్వేర్‌లెగ్‌దిశగా ఆడిన సికిందర్‌రజా మూడు పరుగులుపూర్తిచేసి పంజాబ్‌కింగ్స్‌కు సూపర్‌విక్టరీని తెచ్చాడు. ఇక ఈ మ్యాచ్‌లో ధోనీ ధనాధన్‌ప్రదర్శన చేసాడేఉ. 20 ఓవర్ తొలి బంతికి రవీంద్రజడేజా ఔట్ అయ్యాక వచ్చిన ధోనీ తొలతిబంతికి పరుగులు చేయలేదు. రెండోబంతికి సింగిల్, చివరిలో రెండు బంతులు బ్యాటింగ్‌చేసే ఛాన్స్‌రాగా సిక్సర్లు మోగించాడు. శామ్‌కరణ్ వేసిన షార్ట్‌పిచ్‌బాల్‌ను పాయింట్ దిశగా సిక్సర్ బాదిన ఆతడు చివరి బంతిన ఇమిడ్‌వికెట్‌మీదుగా భారీ సిక్సర్ సాధించాడు. దాంతో సీఎస్కే 20 ఓవర్లలో 200 పరుగులు రాబట్టింది.

# పవర్‌ప్లేలో హిట్టింగ్ చేయాల్సిందే!

## మరో 15 పరుగులుచేస్తే మెరుగయ్యేది: ధోనీ

**చెన్నై:** బ్యాటింగ్‌లో పది పదిహేను పరుగులు తక్కువ చేయడమే తమ ఓటమిని శాసించిందని చెన్నై సూపర్‌కింగ్స్ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ చెప్పాడు. పంజాబ్‌కింగ్స్‌తో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో సీఎస్కే నాలుగు వికెట్ల తేడాతో ఓటమి పాలయింది. ఈమ్యాచ్ తర్వాత తమ ఓటమికి గల కారణాలను ధోనీ వెల్లడించాడు. పవర్‌ప్లేలో తమ బౌలర్లుమెరుగ్గా బౌలింగ్‌చేయాల్సిందన్నాడు. విజయం కోసం అన్నివిధాలుగా సిద్ధం కావాల్సిన అవసరం ఉందని, బ్యాటింగ్ చివరి ఓవర్‌లో పదినుంచి 15 పరుగులు అదనంగాచేయాల్సి ఉందని, అపుడు మా బౌలింగ్‌కు రక్షణ లభించేదనిన స్లో బాల్స్ గ్రిప్ అయ్యాయని, మా బ్యాటర్లు నిలకడగా పరుగులుచేస్తున్నారని అన్నాడు. ఒకటిరెండు బ్యాడ్ ఓవర్లు దొరికి ఉంటే పరిస్థితులకు తగ్గట్లు సరైన బౌలింగ్‌చేయలేదని, సరైన ప్రదేశాల్లో బంతిని హిట్‌చేయలేదన్నాడు. జట్టులో ఉన్న సమస్య తెలుసుకోవాల్సి ఉందని, ప్రణాళిక తప్పా లేదా అమలుచేయడంలో వైఫల్యమా అన్నది గుర్తించాలని, పతిరణ అద్భుతంగా బౌలింగ్‌చేసాడని, పవర్‌ప్లేలోనే కట్టుదిట్టంగా బౌలింగ్ చేయాల్సి ఉందని ధోనీ వ్యాఖ్యానించాడు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.